శ్రీమతే రామానుజాయ నమః

ఆళవందార్ ప్రసాదించిన

# గీతార్థసంగ్రహమ్

**(తొమ్మిదవ అధ్యాయపు సంగ్రహము)**

***స్వమాహాత్మ్యం మనుష్యత్వే పరత్వం చ మహాత్మనామ్ ।***
***విశేషో నవమే యోగో భక్తిరూపః ప్రకీర్తితః ॥*** ***13***

శ్రీభగవద్యామునమునివిరచితగీతార్థసంగ్రహవ్యాఖ్యా

కవితార్కికసింహసర్వతన్త్రస్వతన్త్రశ్రీమద్వేదాన్తదేశికవిరచితా శ్రీమద్గీతార్థసంగ్రహరక్షా॥

॥నవమాధ్యాయవిషయా॥

శ్రీమాన్ వేంకటనాథార్యః కవితార్కికకేసరీ। వేదాంతాచార్యవర్యో మే సన్నిధత్తాం సదా హృది॥

మానత్వం భగవన్మతస్య మహతః పుంసస్తథా నిర్ణయస్త్రిప్రసిద్ధయ ఆత్మసంవిదఖిలాధీశానతత్త్వాశ్రయాః।

గీతార్థస్య చ సంగ్రహః స్తుతియుగం శ్రీశ్రీశయోరిత్యమూన్యర్థన్థాననుసన్దధే యతిపతిస్తం యామునేయం నుమః॥ 1 ॥

శ్రీమద్వేఙ్కటనాథేన యథా భాష్యం విధీయతే । భగవద్యామునమునేర్యోక్తగీతాసంగ్రహరక్షణమ్॥ 2 ॥

॥శ్రీ గీతార్థసంగ్రహః॥

13.తా.చం.॥ స్వమాహాత్మ్యం- మయా తతమిదం సర్వమ్(9.4) ఇత్యాదిభిః శోధితమ్। *అవజానన్తి మాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్ । పరం భావమజానన్తో మమావ్యయమనుత్తమమ్॥ (7.24) ఇతి పరత్వస్య మనుష్యదశాయామవ్యయత్వముక్తమ్।ప్రస్తుతావతారవివక్షయా మనుష్యావస్థత్వోక్తిః। తన్ముఖేన సర్వేష్వప్యవతారేషు అవ్యయః పరమో భావ ఉపలిలక్షయిషితః । ఉక్తం చ శ్రీవత్సచిహ్నమిశ్రైః- *పరో వా వ్యూహో వా విభవ ఉత వాఽర్చావతరణో భవన్వాఽన్తర్యామీ వరవరద యో యో భవసి వై । స స త్వం సన్నైశాన్వరగుణాన్ బిభ్రదఖిలాన్ భజద్భ్యో భాస్యేవం సతతమితరేభ్యస్త్వితరథా ॥(వ.స్త.18) ఇతి। *మహాత్మానస్తు మాం పార్థేత్యాదినా (9.13) మహాత్మనాం విశేషో విశోధితః। అత్ర భక్తిరూపస్య యోగస్యైవ ప్రాధాన్యం భాష్యోక్తమ్ - *ఉపాసకభేద నిబన్ధనా విశేషాః ప్రతిపాదితాః, ఇదానీముపాస్యస్య పరమపురుషస్య మాహాత్మ్యం జ్ఞానినాం విశేషం చ విశోధ్య భక్తిరూపస్యోపాసనస్య స్వరూపముచ్యతే ఇతి॥ 13 ॥

**ప్రతిపదార్థము:** ***స్వమాహాత్మ్యం*** = తన మహత్త్వము ***మనుష్యత్వే పరత్వం*** = మనుష్యునిగా ఉంటూనే పరత్వమును కలిగియుండుట, ***మహాత్మనామ్ విశేషః*** = జ్ఞానులకున్న విశేషము, (మొదలైనవాటితో కూడిన) ***భక్తిరూపః యోగః చ*** = భక్తియోగమనబడు ఉపాసనము, ***నవమే*** = తొమ్మిదవ అధ్యాయములో ***ప్రకీర్తితః*** = బాగుగా చెప్పబడినవి.

***శ్రీ పుత్తూర్‌కృష్ణస్వామిఅయ్యంగార్ సులభతమిళములో రచించిన గీతార్థవివరణము – తొమ్మిదవ అధ్యాయము.***

***వెనుకటి రెండు అధ్యాయములతో సంగతియు, ఈ అధ్యాయపు సంగ్రహము.***

వెనుకటి రెండు అధ్యాయములలో "తనను గురించిన యథార్థజ్ఞానమే చేతనుని తననిర్హేతుకకృపకు విషయముగా చేసి, పరమమోక్షమును సులభముగా పొందించును" అనే పరమరహస్యార్థాన్ని కృష్ణపరమాత్మ ప్రకటించుచున్నాడు. ఆ యథార్థజ్ఞానం పూర్తిగా పొందనివారికి ఆ జ్ఞానపూర్ణతను పొందచేయటానికి, వారువారు పొందగోరు ఐశ్వర్యము, కైవల్యము, భగవత్ప్రాప్తి అనే స్వార్థఫలములకు భక్తిని సాధనముగా విధించి, వారు తెలిసికొనవలసినవాటికిని, పొందగోరినవాటికిని గల భేదాలను ఎనిమిదవ అధ్యాయంలో చూపేడు. రెండధ్యాయాల

శ్రీః

# ॥ అథ నవమోऽధ్యాయః ॥

**భా॥** ఉపాసకభేదనిబన్ధనా విశేషాః ప్రతిపాదితాః । ఇదానీముపాస్యస్య పరమపురుషస్య మాహాత్మ్యం, జ్ఞానినాం విశేషం చ విశోధ్య భక్తిరూపస్యోపాసనస్య స్వరూపముచ్యతే ।

శ్రీభగవానువాచ-

**ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే ।**
**జ్ఞానం విజ్ఞానసహితం యజ్జ్ఞాత్వా మోక్ష్యసేऽశుభాత్ ॥ 1**

**భా॥** ఇదం తు తే గుహ్యతమం, భక్తిరూపముపాసనాఖ్యంజ్ఞానం విజ్ఞానసహితమ్- ఉపాసన-

---

1.తా.చం.॥ *స్వమాహాత్మ్యం మనుష్యత్వే పరత్వం చ మహాత్మనామ్ । విశేషో నవమే యోగో భక్తిరూపః ప్రకీర్తితః॥ (13) ఇతి సంగ్రహశ్లోకమపి వ్యాకుర్వన్ తదనుసారేణాష్టమనవమయోస్సఙ్గతిం చ దర్శయతి- **ఉపాసకే**త్యాదినా । **విశేషాః** - జ్ఞాతవ్యోపాదేయభేదాః । పరమపురుషమాహాత్మ్యస్య జ్ఞానినాం విశేషస్య చ ప్రాగేవ ప్రకృతత్వాత్ తత్ప్రభావవిశోధనమాత్రమత్రోపాసనతత్ఫలానుప్రవిష్టతయా క్రియతే; అధ్యాయప్రధానార్థస్తూపాసనస్వరూపనిష్కర్ష ఇత్యభిప్రాయేణ **విశోధ్యే**తి విచ్ఛిద్య **భక్తిరూపస్యే**త్యాది పృథగుక్తమ్। భజనోపాసనశబ్దయోరస్మిన్నేవాధ్యాయే ప్రకరణాన్తరేషు చ సమానవిషయతయైవ ప్రయోగవశాచ్ఛ్రుతిసిద్ధో-

---

సారార్థమైన "సర్వేశ్వరుడే ప్రాప్యము, ప్రాపకము, ధారక, పోషక, భోగ్యములు మొదలైన సమస్తమైనవాడు" అనే యథార్థజ్ఞానాన్ని అర్జునుడు పరిపూర్ణముగా పొందితే, "**స్థితోऽస్మి గత సన్దేహః కరిష్యే వచనం తవ**" (18-73) (నేను సందేహములు తొలగినవాడనైతిని, నీవు చెప్పినట్లు యుద్ధము చేతును") అని అప్పుడే చెప్పియుండేవాడు. అట్లు చెప్పకపోవటంచేత, ఇతడికి తనని గురించిన యథార్థజ్ఞానం పూర్ణముగా కలుగలేదని తెలిసికొని, దానికి పూర్ణత్వాన్ని కలిగించటానికి తననుగురించిన భక్తిరూపమైన ఉపాసనస్వరూపాన్ని ఈ అధ్యాయంలో ప్రధానంగా చెప్పుతున్నాడు. దానికి అంగంగా, ఉపాసింపబడే పరమపురుషుడనే తన మహత్త్వాన్ని, మహాత్ములైన జ్ఞానుల విశేషాన్ని ఈ అధ్యాయంలో వివరిస్తున్నాడు. ఈ విధంగా శ్రీయామునమునులు గీతార్థసంగ్రహంలో ఈ అధ్యాయంతాలూకు ప్రమేయంగా 1. సర్వేశ్వరుని మహత్త్వము, 2. మనుష్యరూపంలో అవతరించినా, తనపరత్వంతోనే అవతరించటం, 3. మహాత్ముల విశేషము, 4. భక్తియోగపు స్వరూపం అనే నాలుగువిషయాలున్న చెప్పబడినను, భక్తియోగస్వరూపమే ఈ అధ్యాయపు ప్రధానప్రమేయమనిన్నీ, మిగతా మూడును దానికి అంగాలుగా చెప్పబడినవని గ్రహించదగును. (గీ.సం.)13.

## తొమ్మిదవ అధ్యాయము

1.ప్రతిపదార్థము: **యత్ జ్ఞాత్వా** = దేనిని తెలిసికొని **అశుభాత్ మోక్ష్యసే** = (నన్ను పొందుటకు ఆటంకములుగానున్న) పుణ్యపాపములన్నింటినుండియు విడిపడుదువో, **ఇదం గుహ్యతమం జ్ఞానం** = ఈ అతిరహస్యమైన ఉపాసనరూపమైన జ్ఞానమును, **విజ్ఞానసహితం** = ఆ ఉపాసనముయొక్క రక(భేద)ములను గురించిన జ్ఞానముతోకూడ, **అనసూయవే తే** = నా విషయములో అసూయలేని నీకు **ప్రవక్ష్యామి** = బాగుగా చెప్పుచున్నాను.

వెనుకటి రెండు అధ్యాయాలలో, తానే ప్రాప్యము, ప్రాపకముకూడ అయినవాడని దాచిపెట్టబడిన వేదాంతార్థాన్ని వెలికితీసిచెప్పిన తరువాతకూడ, అర్జునుడు, "నువ్వు చెప్పినట్లు యుద్ధం చేస్తాను" అని చెప్పకపోవటం వలన ఇతడికి అత్యన్తపారతంత్ర్యజ్ఞానం ఇంకా కలగలేదని తెలిసికొని, అది కలగటానికి వేదాన్తరహస్యమూ, మోక్షసాధనమూ అయిన భక్తియోగాన్ని అర్జునుడు అడగకపోయినా, తన పరమకరుణచేత తనంతట తానుగా

***గతవిశేషజ్ఞానసహితమ్, అనసూయవే తే ప్రవక్ష్యామి । మద్విషయం సకలేతరవిసజాతీయమపరిమిత-***

పాసనస్యైవాత్ర భక్తిశబ్దేన విశేషణం కృతమిత్యభిప్రాయేణ **భక్తిరూపస్యోపాసనస్యేత్యుక్తమ్**।

అత్ర *ఇదం తు తే గుహ్యతమమితి జ్ఞానస్యోపక్రాన్తత్వాత్, *మన్మనా భవేతి చోపసంహ్రియ-మాణత్వాత్, మధ్యే చ బహుశో భజనస్యైవాభ్యస్యమానత్వాత్, ప్రత్యక్షరూపత్వనిరతిశయప్రియత్వ-కీర్తనయతననమస్కారరూపత్వాదీనాం, చాపూర్వాణాం భక్తిస్వరూపానుప్రవేశినాం ప్రకారాణాం ప్రతిపాద్య-మానత్వాత్, స్వరూపతస్సాద్ధ్యతయా నిరతిశయఫలప్రతిపాదనాత్, *రాజవిద్యేత్యాదినా ప్రశంసారూపార్థవాద దర్శనాచ్చాత్రోపక్రమోపసంహారాదితాత్పర్యలిఙ్గైః భక్తిస్వరూపనిష్కర్షాధ్యాయస్యతాత్పర్యమ్; తదన్వితతయాన్య-దత్రోచ్యత ఇత్యభిప్రాయః। *ఇదం తు తే ఇత్యత్ర వక్ష్యమాణమేవ బుద్ధిస్థతయా *ఇదమితి నిర్దిష్టమ్। ఏష తు వా అతివదతి (ఛా.7.16.1) ఇతి ప్రాణవిదపేక్షయా సత్యవిదోఽధికత్వవత్, తు శబ్దేన కర్మయోగ-జ్ఞానయోగాభ్యామప్యస్యాధిక్యం వివక్షితమ్। తయోర్హి గుహ్యత్వమ్, గుహ్యతరత్వం చ । ఇదం తు గుహ్యతమమ్। ఇదం చ శుశ్రూషాతిశయోత్థాపనార్థమ్, గోపనాధిక్యశిక్షణార్థం చోక్తమ్ । ఉపబృంహణీయవేదాన్తవాక్యేష్వివాత్రాపి జ్ఞానశబ్దస్య వక్ష్యమాణవిశేషపర్యవసానప్రదర్శనాయ- **భక్తిరూపముపాసనాఖ్య**మిత్యుక్తమ్ । **ఉపాసనగతవిశేష-జ్ఞానసహిత**మితి పూర్వోక్తవిజ్ఞానాత్రత్యవిజ్ఞానస్య భేదః; తద్ధ్యుపాస్యాదివిశేషజ్ఞానమ్, ఉపాసనగతవిశేషః, ఉపాసనప్రకారః । ప్రస్తుతౌపయికమనసూయత్వప్రకారం దర్శయతి- **మద్విషయ**మితి । గుణేషు దోషావిష్కరణ-చిత్తవృత్తివిశేషో హ్యసూయా; తద్విపర్యయశ్చ గుణేషు గుణాధ్యవసాయ ఏవ హీతి భావః। ఏతేనోపదేశయోగ్యా-

అతడిని ఉద్దేశించి ఉపదేశించటం కృష్ణుడు ప్రారంభించాడు. (**ఇదం గుహ్యతమం జ్ఞానం**) వేదాంతాల్లో అతిరహస్యంగా రక్షించబడేదీ, వేదనము, జ్ఞానము, ధ్యానము, ఉపాసనము అని చెప్పబడే భక్తిరూపమైన జ్ఞానాన్ని. ఇక్కడ ఆరంభంలో "**గుహ్యతమం జ్ఞానం**" అని ఎత్తుకొనబడినదే ఈ అధ్యాయపు చివరన "**మన్మనాభవ మద్భక్తః**"(9.34) అని ఎత్తుకొనటంచేతను, మధ్యలో కూడ "**భజన్త్యనన్యమనసః**"(9.13), "**నమస్యన్తశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే**"(9.14), "**యజన్తో మాం ఉపాసతే**"(9.15), "**యే జనాః పర్యుపాసతే**"(9.22), "**యో మే భక్త్యా ప్రయచ్ఛతి**"(9.26), '**యే భజన్తి తు మాం భక్త్యా**"(9.29), "**భజతే మాం అనన్యభాక్**"(9.30), "**న మే భక్తః ప్రణశ్యతి**"(9.31) అని భక్తిరూపమైన ఉపాసననే పలుసారులు చెప్పటంచేతను, ప్రత్యక్షంగా ఉన్న, చాల ప్రియమైన, కీర్తనం, ఉపాయానుష్ఠానప్రయత్నం, నమస్కారం మొదలైనవిగా పరిణమించటం మొదలైన అపూర్వమైన భక్తిలక్షణాలను చెప్పటంచేతనున్నూ, తానే చాలవిశేషమైన ఫలమై, పరమమోక్షమనే శ్రేష్ఠతమమైన ఫలాన్ని సాధించి యిచ్చేదిగా ఉన్నాడని దీనికి సాటిలేని ఫలాన్ని చెప్పటంచేతను, "**రాజవిద్యా రాజగుహ్యం**"(9.2) మొదలైనచోట్ల దీనిని గొప్పగా చెప్పటంచేతనున్నూ, ఈ అర్థాలు మనసులో స్థిరంగా నిలిచియుండటానికి ఎన్నోరకాలైన ఉపపత్తులను (యుక్తులను) చూపటంచేతను, "**ఉపక్రమోపసంహారౌ అభ్యాసః అపూర్వతా ఫలమ్। అర్థవాదోపపత్తీ చ లిఙ్గం తాత్పర్యనిర్ణయే॥**" [1.ఉపక్రమ ఉపసంహారములు(మొదలు, చివరలు); 2. అభ్యాసము (మరలమరల చదవటం); 3. అపూర్వతా(ఇదివరకు లేని ఒక కొత్తదనమును చెప్పటం); 4. ఫలము (ఫలాన్ని చెప్పటం); 5. అర్థవాదము (చెప్పబోయేదానిని కీర్తించుట); 6. ఉపపత్తి (చెప్పబోయేదానిని స్థిరపరచటానికి యుక్తు(కారణా)లను చూపటమనే ఈఆరును ఒక ప్రకరణంతాలూకు తాత్పర్యాన్ని నిష్కర్షించటానికి గురుతు(లక్షణము)లగును] అనే ఆరువిధములైన తాత్పర్యలింగములతో ఈ అధ్యాయపు ప్రకరణప్రమేయము భక్తియే అనిన్నీ, ఇతరవిషయాలు దానికి అంగాలుగా చెప్పబడుతున్నవనిన్నీ స్పష్టమగుచున్నది. '**ఇదం**' (ఇది) అని ఈ అధ్యాయంలో తాను చెప్పితీరవలసినదని తాను భావించినదానిని నిర్దేశిస్తున్నాడు. "**ఏష తు వా అతివదతి యః సత్యేన అతివదతి**" (ఛాం.7.16.1) [సత్యమనబడు పరమాత్మవస్తువుయొక్క పరత్వమును చెప్పువాడే నిజముగా అతివాదమును చేయువాడగును] అని ప్రాణం అనబడే జీవుడిని ప్రాప్యంగా ఉపాసించే

ప్రకారం మాహాత్మ్యం శ్రుత్వా ఏవమేవ సంభవతీతి మన్వానాయ తే ప్రవక్ష్యామీత్యర్థః । యత్ జ్ఞాన-మనుష్ఠానపర్యన్తం జ్ఞాత్వా మత్ప్రాప్తివిరోధినః సర్వస్మాదశుభాన్మోక్ష్యసే ॥ 1 ॥

**రాజవిద్యా రాజగుహ్యం పవిత్రమిదముత్తమమ్ ।**

**ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయమ్॥ 2**

యోగ్యవిభాగేన శిష్యశిక్షణం కృతమ్। స్మరన్తి చ విద్యాయా వచనమ్- *అసూయకాయ మాం మాదాః (భా. మో. 328.49) ఇత్యాది। వక్ష్యతి చ *ఇదం తే నాతపస్కాయేత్యారభ్య *న చ మాం యోఽభ్యసూయతి(18.67) ఇతి । **ప్రవక్ష్యామి** -కృత్స్నం లఘు వ్యక్తం చ వక్ష్యామీత్యర్థః । యత్ **జ్ఞానమనుష్ఠానపర్యన్తం జ్ఞాత్వే**తి- న హ్యనుష్ఠేయజ్ఞానమాత్రాదనుష్ఠానఫలమ్; అత ఉపాసనస్వరూపం జ్ఞాత్వా తదనుష్ఠానద్వారా మోక్ష్యస ఇత్యుచ్యత ఇతి భావః। కర్మాదిభిర్హి భక్త్యుత్పత్త్యాదివిరోధిపాపనిరసనమ్; భక్త్యా తు భగవత్ప్రాప్తివిరోధిసమస్త-పాపనిరసనంహి ప్రమాణసిద్ధమిత్యభిప్రాయేణ-**మత్ప్రాప్తివిరోధినస్సర్వస్మాదశుభా**దిత్యుక్తమ్ । అశుభశబ్దస్యాత్ర స్వర్గాద్యపరపర్యాయవ్యామోహననిరయహేతుభూతపుణ్యశబ్దాభిలప్యపాపవిషయత్వమపి సర్వస్మాదిత్యనేన వివక్షితమ్ ॥ 1 ॥

కైవల్యనిష్ఠుడికంటె, పరమాత్మనే ప్రాప్యంగా ఉపాసించే జ్ఞానికి '**తు**'శబ్దంతో విశేషతను చెప్తున్నట్లే, ఇక్కడ "**తు**"అని, మొదటి షట్కంలో చెప్పబడిన కర్మయోగ జ్ఞానయోగాలకంటే ఈ భక్తికి ఉన్న విశేషత, చెప్పబడుతున్నది. అదే '**గుహ్యతమం**'[అత్యన్తరహస్యమైనది] అనే పదంతో వివరిస్తున్నాడు. కర్మయోగమనేది **గుహ్యం** (రహస్యమైనది); జ్ఞానయోగం **గుహ్యతరం** (అతిరహస్యమైనది); భక్తియోగం **గుహ్యతమం** (అత్యన్తరహస్యమైనది) అని గమనించాలి. ఈవిధంగా దీన్ని గుహ్యతమమైనదని చెప్పటం, దీన్ని విన్నవెంటనే అర్జునుడికి ఇష్టాన్ని కలిగించటానికిన్నీ, దీన్ని అనధికారులకి (అర్హతలేనివారికి) ఉపదేశించకూడదని తెలియచెయ్యటానికే. (**జ్ఞానమ్**) వేదాంతవాక్యాలలోవలె ఇక్కడకూడా 'జ్ఞాన'శబ్దం భక్తి అనే దశని పొందిన జ్ఞానాన్ని చూపుతున్నది. (**విజ్ఞాన సహితం**) ఉపాసనాపద్ధతులని తెలిపే జ్ఞానంతో ఉన్నది. "**జ్ఞానం తేఽహం సవిజ్ఞానం**"(7.2) అన్నప్పుడు ఉపాసించబడే పరమపురుషుడిగురించిన జ్ఞాన, విజ్ఞానాలను చెప్పేం. ఇక్కడ ఉపాసననిగురించిన జ్ఞానవిజ్ఞానాలను చెప్తున్నదని అర్థభేదం గమనీయం. (**అనసూయవే తే ప్రవక్ష్యామి**) అసూయలేని నీకు బాగా చెప్తున్నాను. గుణాలనే దోషంగా భావించే మనస్సునే అసూయ అనబడే అసహిష్ణుత అంటే సహించలేకపోవటం అని అంటారు. దానికి వ్యతిరేకగుణాలను గుణాలుగానే నిశ్చయించేమనస్సు గలవాడివి నువ్వు. అంటే ఏడో అధ్యాయంలో "మిగతా చేతనులందరికంటే అపరిమితవిశేషం గలవాడిని నేను" అని నేనే చెప్పినప్పటికీ, " ఇది తగినదే" అని అనుకుంటున్నవాడివి నువ్వు. కనుకనే దీనినే నీకు తగినదని భావించి నేను తరువాత వచ్చే రహస్యార్థాన్ని వివరంగా చెప్తున్నాను. వెనుకటి రెండధ్యాయాల్లో చెప్పబడిన విషయాలను పూర్తిగాతెలుసుకొని, "నువ్వు చెప్పినట్లే చేస్తాను" అని సమాధానం చెప్పగల అత్యన్తపారతన్త్ర్యజ్ఞానం అర్జునుడికి లేకపోయినా, అతడికున్న అనసూయత్వమే అర్హతగా భావించి, ఆ అత్యన్త-పారతన్త్ర్యజ్ఞానాన్ని కలిగించటానికి వేదాన్తరహస్యమైన భక్తియోగాన్ని అర్జునుడికి ఉపదేశిస్తున్నాడు పరమకారుణికుడైన కృష్ణపరమాత్మ. (**అనసూయవే**) **అసూయకాయ మాం మాదాః**" (భా.మో. 328.49) [అసూయగలవాడికి నన్ను ఉపదేశించకు] '**న చ మాం యోభ్యసూయతి**'[18.67] [నావిషయంలో అసూయగల వాడికి దీనిని ఉపదేశించకు] అని ఇంకా చాలాచోట్లకూడా చెప్పబడిన శిష్యలక్షణం తెలుపబడుతున్నది. (**ప్రవక్ష్యామి**) ద్రౌపదిపడే పాట్లని చూపలేదు కనుక, ఆమె కోరికని ఈడేర్చటానికి వేదాంతాలలోపల జాగ్రత్తగా దాచిపెట్టబడిన రహస్యార్థాలనన్నింటినీ ఈ యుద్ధభూమిలో నీకు సులభమైన పదాలతో స్పష్టంగా పూర్తిగా తెలుపుతున్నాను. (**యత్ జ్ఞాత్వా అశుభాత్ మోక్ష్యసే**) ఈ భక్తియోగాన్ని తెలిసికొని అనుష్ఠిస్తే, నన్ను పొందటానికి ఆటంకాలైన అన్నిపాపాలనుండీ విముక్తుడివై నువ్వు సంసారంనుండి విడిపడుతావు. '**జ్ఞాత్వా**' అని భక్తియోగాన్ని తెలపటమే

**భా॥ రాజవిద్యా- విద్యానాం రాజా, రాజగుహ్యం- గుహ్యానాం రాజా । రాజ్ఞాం విద్యేతి వా రాజవిద్యా; రాజానో హి విస్తీర్ణాగాధమనసః; మహామనసామియం విద్యేత్యర్థః। మహామనస ఏవ హి గోపనీయగోపనకుశలా ఇతి తేషామేవ గుహ్యమ్। ఇదముత్తమం పవిత్రం- మత్ప్రాప్తివిరోధ్యశేష-**

2.తా.చం.। ఉపాయాన్తరేభ్యోఽస్యోపాయస్యాతిశయం దర్శయతి- **రాజవిద్యే**తి। రాజశబ్దస్యాత్ర క్షత్రియవిషయత్వే *విశేషవిధిశ్శేషనిషేధం గమయతీతి న్యాయాత్ బ్రాహ్మణాదేరనధికారప్రసఙ్గాద్రాజ్ఞాం విద్యేతి విగ్రహమనాదృత్యాహ- **విద్యానాం రాజా... గుహ్యానాం రాజే**తి । సమానాధికరణసమాసఫలమనురుధ్యేద ముక్తమ్; శబ్దార్థస్తు రాజభూతా విద్యేతి। రాజదన్తాదిషు వా పాఠో ద్రష్టవ్యః। *పవిత్రమిదముత్తమమిత్యుత్తమ-శబ్దసమానన్యాయతయా రాజశబ్దోఽత్ర శ్రేష్ఠవాచీ। ఏవమప్రసిద్ధార్థక్లేశమసహమాన ఆహ-**రాజ్ఞాం విద్యే**తి। బ్రాహ్మణాదేరధికారనిషేధపరత్వశఙ్కాపరిహారాయోపచారనిమిత్తం గుణం దర్శయతి-**రాజానో హీ**తి। ఫలిత-మాహ-**మహామనసా**మితి। అజహల్లక్షణా వా గౌణీ వా వృత్తిరిహ వివక్షితా, అన్యైర్జ్ఞాతుమశక్యత్వాదితి భావః। రాజగుహ్యమిత్యస్యాపి సప్రయోజనత్వాయౌపచారికార్థత్వం దర్శయతి- **మహామనస ఏవ హీ**తి । ఉపాయవిరోధినివర్తకకతిపయనివర్తకవ్యవచ్ఛేదార్థముత్తమశబ్దవిశేషితపవిత్రశబ్దవివక్షితమాహ-**మత్ప్రాప్తీ**తి।

ఇక్కడ చెప్పబడినప్పటికీ, అనుష్ఠానంలేని సాధనజ్ఞానమాత్రంతో సాధ్యం సిద్ధించదు గనుక, '**అనుష్ఠానపర్యన్తం జ్ఞాత్వా**' [ అనుష్ఠానపర్యంతము తెలిసికొని ] అని భాష్యం చెప్పబడింది. (**అశుభాత్ మోక్ష్యసే**) కర్మజ్ఞానయోగాలు భక్తియోగం కలగటానికి ఆటంకాలుగానున్న పాపాలనే పోగొట్టుతుంది. భక్తియోగంమాత్రం నన్ను పొందటానికి ఆటంకాలుగానున్న అన్నిపాపాలనూ తొలగిస్తుందని భావం. (**అశుభాత్**) ఈ '**అశుభ**'పదం నరకాన్ని చెప్పుతుంది గనుక ఇనుము, క్రూరమృగాలవంటి పాపాలనిమాత్రం చెప్పకుండా, స్వర్గంలో ఇతడిని బంధించేసి, సంసారంలోనే ఉంచివేసే బంగారుసంకెళ్ళవంటి పుణ్యాలనుకూడా చెప్పుతున్నది. ఈవిధంగా ఈ శ్లోకంతో సంసారంనుండి విడిపించే భక్తియోగాన్ని సప్రకారంగా ఉపదేశిస్తున్నాను అని ప్రతిజ్ఞ చేసేదన్నమాట. 1.

2. ప్రతిపదార్థం: **ఇదం** = ఈభక్తియోగం, **రాజవిద్యా** = విద్యలలోకెల్లా గొప్పది, **రాజగుహ్యం**= రహస్యాలన్నింటిలోనూ గొప్పది, **ఉత్తమం పవిత్రం** = పాపాలను పోగొట్టగలవాటన్నింటిలో ఉత్తమమైనది, **ప్రత్యక్షావగమం** = (నన్ను) ప్రత్యక్షంగా చూపేది, **ధర్మ్యం** = నన్ను పొందించే సాధనమైనది, **సుసుఖం కర్తుం**=అనుష్ఠించటానికి అతిప్రియమైనది అయిన ఈ భక్తియోగం, **అవ్యయమ్** = (ఫలాన్నిచ్చిన తరువాతకూడా) నశించనిదిగా ఉన్నది.

వ్యా. కర్మయోగం, జ్ఞానయోగం మొదలైన మిగతాఉపాయాలకంటే ఈ భక్తియోగానికున్న విశిష్టతని చూపుతున్నాడు. ఈ శ్లోకాన్ని మూలం చేసుకొని ఈ అధ్యాయానికి రాజవిద్యారాజగుహ్యయోగం అని పేరు వచ్చింది. (**రాజవిద్యా**) విద్యలకి రాజుగానున్నది. నేర్చుకొనే విద్యలన్నింటికీ ఇది శ్రేష్ఠతమమైనవిద్య అన్నమాట. రాజశబ్దానికి క్షత్రియులే ముఖ్యార్థమైనా, క్షత్రియులవిద్య అని ఇక్కడ అర్థంచెప్పితే "**విశేషవిధిః శేషనిషేధం గమయతి**" [ఒకదానికి ఒకవిశేషాన్ని విధించటం మిగతావాటికి ఆ విశేషంలేదని చూపుతుంది.] అనే న్యాయం ప్రకారం బ్రాహ్మణులు మొదలైన ఇతరవర్ణాలవారికి ఈ విద్యలో అన్వయంలేదని అర్థంరావచ్చుని, ఆవిధంగా అర్థం చెప్పకుండా రాజశబ్దానికి శ్రేష్ఠమైనది అనే ఔపచారికార్థం తీసుకోబడుతున్నది. రాజుగా (శ్రేష్ఠమైనదిగా)నున్న విద్య రాజవిద్య అన్నమాట. విద్యలకి రాజు అని విగ్రహం. అలా అయినప్పుడు "విద్యారాజః" అని ఉండాలికదా అంటే, "**రాజదన్తాదిషు పరమ్**" (అష్టా. 2. 2. 31) అనే పాణిని సూత్రం ప్రకారం దంతాలకు రాజు దంతరాజః అని రాకుండా రాజదంతః అని వచ్చినట్లుగా రాజవిద్యా అని వస్తున్నదని గమనించాలి. (**రాజగుహ్యం**) దాచవలసిన రహస్యాలలో ఈ భక్తియోగమే గొప్పది. ఈవిధంగా రాజశబ్దానికి గొప్పది అనే ఔపచారికార్థాన్ని తీసికొనకుండా, "**విస్తీర్ణాగాధ మనసో హి రాజానః**" [చాలా విశాలమైన, గంభీరమైన మనోభావాలుగలవారు కదా రాజులు!] అనే ప్రసిద్ధితో అటువంటి రాజులనీ, అజహల్లక్షణచేత అటువంటి లక్షణాలుగల మిగతావారినీ ఇక్కడ 'రాజ'శబ్దం

**కల్మషాపహమ్ । ప్రత్యక్షావగమమ్- అవగమ్యత ఇత్యవగమో విషయః; ప్రత్యక్షభూతోऽవగమో విషయో యస్య జ్ఞానస్య తత్ప్రత్యక్షావగమమ్; భక్తిరూపేణోపాసనేనోపాస్యమానోऽహం తదానీమేవోపాసితుః ప్రత్యక్షతా**

*ప్రత్యక్షావగతమిత్యత్ర ప్రత్యక్షరూపజ్ఞానపరత్వే నపుంసకత్వాయోగాజ్జ్ఞానస్యైవ విశేష్యస్య జ్ఞానమేవ విశేషణీకృత్య బహుబ్రీహ్యయోగాచ్చ కర్మణి వ్యుత్పత్త్యా బహుబ్రీహిత్వం ఘటయతి- **అవగమ్యత** ఇత్యాదినా। నన్విదమయుక్తమ్, ఉపాసనస్య స్మృతిసన్తతిరూపత్వాత్, ఉపాయస్య చాప్రత్యక్షత్వశ్రుతేః, ప్రత్యక్షస్య తు విషయాన్తరస్య భక్తావనన్వయాదిత్యత్రాహ-**భక్తిరూపేణే**తి। *భక్త్యా త్వనన్యయా శక్యః(11.54) ఇత్యాదికమిహ భావ్యమ్। **తదానీమేవే**త్యాసత్తివశాదుక్తమ్। స్వయం ఫలభూతానాం హి ఫలాన్తరసాధనత్వరూపం ధర్మత్వం

ముఖ్యంగా సూచిస్తున్నదనిగాని, అటువంటి లక్షణాలుగల అందరినీ గుణాన్నిబట్టి గౌణంగా చెప్తున్నట్టుగాని తీసుకొనవచ్చును. (**రాజవిద్యా**) ఈ విధంగా వివరించి గంభీరమైన భావాలుగలవారు తప్ప మిగతావారిచేత ఈ భక్తియోగం తెలిసికొనదగినది కాదు అన్నమాట. "**రాజ్ఞాం విద్యా రాజవిద్యా**" [రాజుల విద్య రాజవిద్య]అని విగ్రహం. విశాలమైన మనసుగలవారి విద్య అని భావం. (**రాజగుహ్యం**) వెనుకచెప్పిన విశాలమైన, గంభీరమైన మనోభావాలుగలవారి రహస్యమైనది ఈ భక్తియోగం. కాని గంభీరమైనమనసుగలవారే రహస్యంగా ఉంచవలసిన దానిని దాచిపెట్టగలవారుగనుక, ఇది వారిరహస్యం అనిచెప్పబడుతున్నది. (**ఇదం ఉత్తమం పవిత్రం**) ఇది పాపాలని తొలగించే పవిత్రమైనవాటిలో శ్రేష్ఠమైనది. మిగతా పుణ్యాలు కొన్ని పాపాలనుమాత్రమే పోగొట్టుతాయి. కర్మయోగం, జ్ఞానయోగం అనబడే భక్తియోగానికి అంగాలు, ఉపాయమైన భక్తియోగానికి అడ్డుగానున్న పాపాలనే తొలగిస్తాయి. ఈ భక్తియోగంమాత్రం నన్నుపొందటానికి అడ్డుగానున్న అన్ని పాపాలనూ తొలగిస్తుందని అర్థం. (**ప్రత్యక్షావగమం**) నన్ను ప్రత్యక్షంగా చూపేది ఈ భక్తియోగం. "**అవగమ్యతే ఇత్యవగమః**" [ఏది తెలియబడుతున్నదో అది **అవగమః** అనబడుతుంది] అనే వ్యుత్పత్తిచేత '**అవగమ**'శబ్దం జ్ఞానానికి విషయమైనదానిని చెప్తున్నది. ప్రత్యక్షమైన విషయంగలది ఏ జ్ఞానమో, అది ప్రత్యక్షావగమం అవుతున్నది. భక్తిరూపంగా పక్వమైన జ్ఞానమైన ఈ ఉపాసనచేత ఉపాసించబడే విషయమైన నేను అప్పుడే(తొందరగా) ఉపాసించేవాడికి ప్రత్యక్షంగా కనబడు-తున్నాను అని భావం. దీనివలన తనను ప్రత్యక్షంగాచూపేది ఈ భక్తియోగమని చెప్పినట్టన్నమాట. జ్ఞానాన్ని చెప్పే '**అవగమ**'శబ్దం పుంలింగంగనుక, "**ప్రత్యక్షావగమం**" అనే పదానికి 'ప్రత్యక్షమైన అవగమమనే జ్ఞానము' అని అర్థంచెప్పుకున్నట్లైతే, 'ప్రత్యక్షావగమః' అని పుంలింగంగా రావాలేతప్ప 'ప్రత్యక్షావగమం'అని నపుంసకలింగంగా రాకూడదు. ఈ ఆక్షేపానికి అవకాశం లేకుండా "**ప్రత్యక్షః అవగమః యస్య తత్ ప్రత్యక్షావగమమ్**" [ప్రత్యక్షమైన జ్ఞానం దేనినిగురించి ఉన్నదో, అది ప్రత్యక్షావగమం] అని బహుబ్రీహిగా చెప్పాలనుకున్నట్లైతే విశేషణమైన ప్రత్యక్షమూ, విశేష్యమైన జ్ఞానము అనే రెండూ జ్ఞానమైఉండటం కుదరదు. కనుక వెనుక చెప్పినట్లుగా 'అవగమ'శబ్దానికి కర్మణివ్యుత్పత్తితో 'విషయం' అని అర్థం చెప్పుకొని "ప్రత్యక్షమైన విషయాన్నిగలది ప్రత్యక్షావగమం" అని అర్థం చెప్పటమే తగియుంటుంది. ఉపాసనకి విషయమైన పరమాత్మవస్తువు ప్రత్యక్షమైనదికాదు అని శాస్త్రాలు చెప్తున్నప్పుడు, ఇక్కడ దాన్ని భక్తివలన ప్రత్యక్షంగా కనబడేది అని చెప్పటం ఎలా కుదురుతుంది? అంటే, "**న చక్షుషా గృహ్యతే నాపి వాచా**" (ముం.3.1.8) [పరమాత్మవస్తువు కంటిచేతగాని వాక్కులచేతగాని తెలిసేది కాదు] అని కన్ను మొదలైన బాహ్యేంద్రియాలతో తెలిసేదికానిదిగా చెప్పబడే పరమాత్మస్వరూపమే భక్తికి స్థానమైన పరిశుద్ధమైన మనస్సనిన్నీ, అంతఃచక్షువువలన తెలియబడేది అని "**మనసా తు విశుద్ధేన**" [పరిశుద్ధమైన మనసుచేతనే కనబడేది పరమాత్మవస్తువు] ఇత్యాది వేదవాక్యాలూ, "**భక్త్యా త్వనన్యయా శక్యః అహమేవంవిధోऽర్జున! జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప!**" (11.54) [వీరుడివైన అర్జునా! ఇటువంటి నేను అనన్యభక్తిచేతనే యథావస్థితంగా తెలుసుకొనటానికి, దర్శించటానికి, ప్రవేశించటానికి తగినవాడను] ఇత్యాది గీతావాక్యాలుకూడా ఘోషిస్తున్నవి గనుక, కుదురుతుంది. "ఈ విధంగా నిన్ను ప్రత్యక్షంగా

**ముపగతో భవామీత్యర్థః। అథాపి ధర్మ్యం-ధర్మాదనపేతమ్; ధర్మత్వం హి నిశ్శ్రేయససాధనత్వమ్; స్వరూపేణైవాత్యర్థప్రియత్వేన తదానీమేవ మద్దర్శనాపాదనతయా చ స్వయం నిశ్శ్రేయసరూపమపి నిరతిశయనిశ్శ్రేయసరూపాత్యన్తిక మత్ప్రాప్తిసాధనమిత్యర్థః। అత ఏవ సుసుఖం కర్తుం-సుసుఖోపాదనమ్।**

దుర్లభమిత్యభిప్రాయేణాహ- **అథాపి ధర్మ్య**మితి । *ధర్మపథ్యర్థన్యాయాదనపేతే (అష్టా.4.4.92) ఇతి సూత్రానుసారేణ ధర్మశబ్దం నిర్వక్తి-**ధర్మా**దితి। అభిప్రేతం వివృణోతి-**ధర్మత్వం హీ**త్యాదినా। ప్రీతిపర్యాయధృతి-వాచకే కరణవివక్షయా వ్యుత్పన్నోఽయం ధర్మశబ్ద ఇతి భావః। ఉక్తం చాభియుక్తైః ధర్మ ఇత్యుపసంహార్యే యచ్ఛ్రేయస్కరభాషణమ్। తద్ధర్మపదవాచ్యార్థనిరూపణవివక్షయా ॥ ఇత్యాది। శ్రేయసోఽత్రావచ్ఛేదకాభావాత్ *ముక్తిః కైవల్యనిర్వాణశ్రేయోనిశ్శ్రేయసామృతమ్ (నామ.1.ధీ.46) ఇతి నైఘణ్టుకపాఠాచ్చ **నిరతిశయే**త్యాదిక ముక్తమ్। **అత ఏవే**తి-స్వరూపతస్సాధ్యతశ్చ పురుషార్థరూపత్వాదిత్యర్థః । కర్తుం సుసుఖం-కరణే సుసుఖమిత్యర్థః।

చూపేదిగనుక స్వయంప్రయోజనమైన ఈ భక్తి మోక్షసాధనమై ఉండటం సాధ్యమా? లోకంలో స్వయంప్రయోజనమైన ఒక ఫలానికి సాధనమైనట్టుగా కనబడేదిగా లేదూ?" అనే ప్రశ్నకి ముందు సమాధానం ఇవ్వబోతున్నాడు. (ధర్మ్యం)ధర్మాన్ని వదలనిదిగా ఉన్నది "**ధర్మపథ్యర్థన్యాయాదనపేతః**" (అష్టా. 4. 4. 92.) ['ధర్మంనుండి దూరము కానిది' అనే అర్థంలో ధర్మ, పథిన్, అర్థ, న్యాయ అనే పదాలమీద 'య' అనే అంత్యం చేరుతుంది]అనే సూత్రం ప్రకారం ధర్మాన్నుండి దూరంకానిది ధర్మ్యం అనబడుతుంది. శిరోభూతమైన ఫలానికి సాధనమైనది ధర్మం. ఈ భక్తియే చాలాసుఖమైనదే అయినా, నన్నే ప్రత్యక్షంగా చూపటంచేతనూ, స్వయంప్రయోజనమైనప్పటికీ, ఫలములన్నింటికీ తలమానికమైన నన్ను పొందటమనే మోక్షానికీ సాధనమైనదని భావం. ధృతి అనబడే ప్రీతిని సూచించే ధాతువునుండివచ్చిన ఈ 'ధర్మ'"శబ్దం, తానే ఆనందరూపంగానూ, ఆనందానికి కారణంగా ఉన్నదానినీ చూపుతుంది గదా! "**ధర్మ ఇత్యుపసంహార్యే యచ్ఛ్రేయస్కరభాషణమ్। తద్ధర్మపద వాచ్యార్థనిరూపణవివక్షయా॥**" [మీమాంసా శ్లోకవార్తికమ్ 2.190] ["**చోదనాలక్షణః ధర్మః**" అనే సూత్రంలోవలె ధర్మశబ్దంతో పూర్తి చెయ్యకుండా, "**చోదనాలక్షణః శ్రేయస్కరః**" అని భాష్యకారులు ధర్మపథస్థానంలో శ్రేయస్కరశబ్దాన్ని ప్రయోగించటం ధర్మపదం తాలూకు అర్థాన్ని తెలుపటానికే]అని మీమాంసకులుకూడా మంచిని కలిగించేది ధర్మం అని లక్షణం చెప్తారుకదా! "**ముక్తిః కైవల్యనిర్వాణశ్రేయోనిశ్శ్రేయసామృతమ్**" (అమరకోశం 1. 5. 6) అని నిఘంటువులలోకూడా తనకంటే గొప్పదైనదిలేని మంచిఫలం సంసారంనుండి విడుదలపొందటమనే మోక్షమేనని చెప్పబడినదానిని అనుసంధించ దగును. (ధర్మ్యం) "నన్ను దర్శించటం ఒకప్రక్కనైతే, అధర్మ్యమైనా, మీదబడవలెను. ఇది అలాకాకుండా, ధర్మాదనపేతము కూడా అయినది" అని ఈడులో (1.7 అవతారికలో)సాదించినప్రకారం తగని కార్యం చేయటం పొందవలసిన శిరోభూతమైన ఈ పురుషార్థలాభంకొఱకు ధర్మాన్ని మీరని మార్గమైన ఈ భక్తియోగం అనే అర్థం చెప్పుకొనవలెను. ఈ భక్తియోగం అనుష్ఠించేటప్పుడు చాలా ఆయాసాన్ని కలిగిస్తుందా అంటే (సుసుఖం కర్తుం) ఈ విధంగా భక్తియే స్వయంప్రయోజనమైనా, పరమపురుషార్థసాధనమైనందువలననూ, అనుష్ఠించేటప్పుడు ఆయాసం లేనిదవటం మాత్రమేకాకుండా, చాలా సుఖమైనదిగాకూడా ఉన్నది. "చెయ్యటానికి చాల సులభమైనది" అని అర్థం చెప్పటంకంటే, "అనుష్ఠించేటప్పుడు చాల సుఖమైనది" అని అర్థం చెప్పటమే స్వరసంగానూ, ప్రకరణానికి తగినదిగనుకనూ, ఆ విధంగానే భాష్యప్రయోగమున్నది. (సుసుఖమ్) ప్రీతిని కలిగించేదిగనుక ఇదే ప్రియమైనది. ఆపైన, ఈ భక్తియోగంచేత తలుచుకొనబడే నేను చాలా ప్రియమైనవాడిని గనుకనూ, ఇది చాలా సుఖమైనదని భావం. "ఇతరసాధనాలన్నీ ఫలం ఇవ్వటంతో నశించిపోతాయి. అదేవిధంగా ఇది కూడా ఫలం లభించగనే నశిస్తుందా?" అంటే, (అవ్యయం) ఫలం లభించిన తరువాతకూడా నశించనిది. సాధనదశలోనే "అచ్చువై పెఱినుమ్ వేణ్డేన్ – ఈ అనుభవాన్నివదలి, బహుదూరగతమైన పరమపదాన్ని నిర్వహించటమనే పదవి లభించినా నేను దానిని కోరలేను."[తిరుమాలై-2]అని చెప్పేటట్టు సుఖమైనభక్తి అనేది ఫలదశలోకూడా స్వయంప్రయోజన

**అత్యర్థప్రియత్వేనోపాదేయమ్। అవ్యయం-అక్షయం; మత్ప్రాప్తిం సాధయిత్వాపి స్వయం న క్షీయతే। ఏవం రూపం ఉపాసనం కుర్వతో మత్ప్రదానే కృతేఽపి న కిఞ్చిత్కృతం మయాఽస్యేతి మే ప్రతిభాతీత్యర్థః॥ 2॥**

**అశ్రద్దధానాః పురుషా ధర్మస్యాస్య పరన్తప! ।**
**అప్రాప్య మాం నివర్తన్తే మృత్యుసంసారవర్త్మని ॥ 3**

**భా॥ అస్య-ఉపాసనాఖ్యస్య ధర్మస్య నిరతిశయప్రియమద్విషయతయా స్వయం**

సుసుఖమిత్యస్య తుమునన్తక్రియాకర్మీభావభ్రమవ్యుదాసాయాహ-**సుసుఖోపాదాన**మితి। ఉపసర్గసుఖశబ్దయో-రత్రాభిప్రేతమాహ-**అత్యర్థే**తి। స్వరూపతో విషయతశ్చాత్యర్థానుకూలత్వాత్సుఖేనానుష్ఠేయమిత్యర్థః । ఫలవినాశ్యం హి సర్వమన్యత్కర్మ; ఇదం తు సుకరమపి ఫలేనాపి న క్షీయతే; అపవర్గరూపం ఫలమప్యేతస్య నాలమిత్యతిశయపరోఽవ్యయశబ్ద ఇత్యభిప్రాయస్త్రనాహ-**అక్షయ**మితి। తద్వివృణోతి-**మత్ప్రాప్తి**మితి। తర్హి కిమన్యదధికం సాధ్యమితి శఙ్కాయామభిప్రేతమాహ-**ఏవంరూప**మితి॥ 2 ॥

3.తా.చం.॥ ఉక్తప్రకారశ్రద్ధేయజ్ఞానానుష్ఠానాభావే మోక్షో న సిద్ధ్యతీతి దర్శయన్ స్వరూపతః ఫలతశ్చ నిరతిశయసుఖరూపస్య సర్వైరనుష్ఠానాభావే హేతుం చ వదన్ *నాన్యః పన్థా అయనాయ(పు)

పురుషార్థంగా ఉంటూన్నందున, ఇతరసాధనాలవలెకాకుండా ఫలదశలోకూడా నాశంలేకుండా ఉంటూవస్తున్నది. స్వతంత్రుడైన సర్వేశ్వరుడు దీనిని ఇంకా ఉండకుండా నశించేటట్లు చేస్తే ఏంచెయ్యటం? అంటే "**ఉన్నడియార్క్కు ఎన్శెయ్వనెన్ఱే ఇరుత్తి నీ** – నీపై ప్రేమగలవారికి ఏమి ఉపకారం చేయగలను అని ఆలోచించేవాడవు నువ్వు" (పెరియ తిరువం.53) "**ఋణం ప్రవృద్ధమివ మే హృదయాన్నాపసర్పతి**" [భార.ఉద్యో.47.39] [ద్రౌపది 'గోవిందా' అని అనటంతో, వడ్డీతో పెరిగిపోతున్న ఋణంవలె నామనసును వదలటంలేదు.] అన్నట్లు భాగవతులకు ఎంతచేసినా ఏమీ చేయలేదే అనే భావించేవాడుగా నేనున్నందున, ఇది ఫలదశలోకూడా, నాశంలేనిదిగనే ఉంటుందని భావం. ఇట్లు కర్మజ్ఞానయోగాలు మొదలైన ఇతరోపాయాలకంటె భక్తియోగానికున్న విశిష్టతలు వివరించబడినవి. 2.

3.ప్రతిపదార్థం: **పరన్తప!** = శత్రువులను తపింపజేయువాడా! **అస్య ధర్మస్య అశ్రద్దధానాః పురుషాః** = భక్తియోగమనే ఈ ఉపాయవిషయంలో శ్రద్ధలేని మనుష్యులు **మాం** = నన్ను **అప్రాప్య** = పొందక, **మృత్యుసంసారవర్త్మని** = ఆత్మవినాశాన్ని కలిగించే సంసారమార్గంలో **నివర్తన్తే** = సంచరిస్తూ మిక్కిలి శ్రమపడుచున్నారు.

వ్యా. వెనుక చెప్పిన భక్తియోగాన్నిఅనుష్ఠించకపోతే మోక్షం సిద్ధించదు అని చూపించి, అది శిరోభూతమైన సుఖరూపమై శిరోభూతసుఖమైన మోక్షాన్ని కలిగించే ఈ భక్తియోగాన్ని అందరూ అనుష్ఠించకపోవటానికి కారణం శ్రద్ధలేకపోవటమే అని స్పష్టపరిచి, "**నాన్యః పన్థా అయనాయ విద్యతే**" అనే పురుషసూక్తమంత్రాన్ని వివరిస్తున్నాడు ఈ శ్లోకంలో. (**అస్య ధర్మస్య**)చాలా గొప్ప సుఖమే రూపంగాగల, నా విషయమైనందువనన అదే తలమానికమైన సుఖరూపమైనదీ, నన్ను పొందటమనే నిరతిశయఫలానికి సాధనంగానూ ఉన్న ఈ భక్తియోగవిషయంలో. (**అస్య ధర్మస్య**) "**అస్య ధర్మస్య ఎన్ఱానితే తనక్కుమ్ ఇనిదాయిరుక్కైయాలే** – తనకు కూడా ఈ భక్తియోగమంటే ప్రీతిగనుక, అస్య ధర్మస్య అని అన్నాడుగదా!" అని 1-7 తిరువాయ్మొழி ఈడువ్యాఖ్యానావ-తారికలోని శ్రీసూక్తి ఇక్కడ అనుసంధేయం. (**అస్య ధర్మస్య అశ్రద్దధానాః**) ఈ మోక్షోపాయమైన భక్తిని స్వీకరించదగిన అర్హతపొందికూడా దానిమీద సమ్యకంతోనుండవలసిన త్వర లేనివాళ్ళు. ఈ భక్తియోగాన్ని అనుష్ఠించటానికి అర్హతలేని శూద్రాదులున్నూ, "**వాసుదేవః సర్వమ్**" (7.19) (సమస్తమూ కృష్ణుడే) అని భావించిన మహాత్ములూ,

**నిరతిశయప్రియరూపస్య పరమనిశ్శ్రేయసరూపమత్ప్రాప్తిసాధనస్యావ్యయస్య ఉపాదానయోగ్యదశాం ప్రాప్య అశ్రద్ధధానాః-విశ్వాసపూర్వకత్వరారహితాః పురుషాః మామప్రాప్య మృత్యురూపే సంసారవర్త్మని నితరాం వర్తన్తే । అహెూ మహదిదమాశ్చర్యమిత్యర్థః ॥ 3**

ఇత్యాదికముపబృంహయతి *అశ్రద్ధధానా ఇతి శ్లోకేన । అస్యేతి పూర్వోక్తసర్వాకారపరామర్శ ఇత్యాహ- **నిరతిశయే**త్యాదినా । ధర్మస్యేతి సంబన్ధసామాన్యవిషయాయాః షష్ఠ్యాః ఫలితాన్వయప్రదర్శనాయాహ-**ఉపాదాన యోగ్యదశాం ప్రాప్యే**తి । యద్వా శ్రద్ధానిషేధస్తత్ప్రసఙ్గే సతి హీత్యభిప్రాయః। కారణనివృత్తేః కార్యానుష్ఠాననివృత్తి- పర్యన్తత్వప్రదర్శనాయోక్తం- **విశ్వాసపూర్వకత్వరారహితా** ఇతి। **మృత్యురూప** ఇతి బాధకస్వరూప ఇత్యర్థః । అథవా మరణగర్భత్వాదేవ మృత్యురూపతా। *నివర్తన్తే ఇత్యత్ర ప్రతినివృత్తివివక్షాయామవధిసాకాఙ్క్షత్వాదత్ర చ తన్నిర్దేశాభావాత్, *మామప్రాప్యేతి పృథఙ్నిర్దిష్టత్వేన పరమపురుషస్యావ్యవధిత్వకల్పనాయోగాత్, *సంసార- వర్త్మనీతి సప్తమ్యాస్స్వరసత ఆధేయసాకాఙ్క్షత్వాత్, ఉపసర్గాణాం చానేకార్థత్వాత్ **నితరాం వర్తన్త** ఇత్యుక్తమ్। స్వరూపతః ఫలతశ్చ నిరతిశయపురుషార్థం సుకరం చోపాసనం స్యేశ్వరస్య ఇదం వచనమిత్యభిప్రాయేణాహ- **అహెూ** ఇతి । ఆశ్చర్యతమో దుష్కర్మప్రభావ ఇత్యభిప్రాయేణాహ- **మహదిదమాశ్చర్య**మితి । అశ్రద్ధాహేతవ ఆన్తరశత్రవోఽపి త్వయా నిరాకార్యా ఇతి *పరన్తపేతి సంబుద్ధేర్భావః ॥ 3 ॥

దీనిని అనుష్ఠించకపోతే నష్టమేమీ లేదుగనుక, వాళ్ళకంటే వేరైన ఇతరులనే ఇక్కడ శ్రద్ధనిమరిచిన వారుగా చెప్పుకోవాలి. “ధర్మస్య” అనే షష్ఠీవిభక్తి సంబంధసామాన్యేషష్ఠిగనుక. ఈ ‘ధర్మవిషయంలో శ్రద్ధలేనివారు’ అని అర్థం వస్తూంది. ఈ భక్తియోగంలో నమ్మకంతో త్వరతో అనుష్ఠించనివాళ్ళు అన్నమాట. “కర్మణి షష్ఠిగాకూడా, తీసుకొనవచ్చును” అని వెనుక ఉదాహరించిన ఈడు అవతారికకి అరుంబదవ్యాఖ్యలో చూపబడింది. (మాం అప్రాప్య) నన్ను పొందక. (మృత్యుసంసారవర్త్మని నివర్తన్తే) ఆత్మనే అసత్సమంగాభావిస్తున్నవారుగానో, జన్మమరణాలనే సహజమైనవిగా భావించినవారుగానో, మృత్యువనదగిన సంసారమార్గంలోనే పూర్తిగా సంచరిస్తున్న వారు. “నివర్తన్తే” అన్నపదానికి నితరాం వర్తన్తే (బాగా సంచరిస్తున్నారు) అనే అర్థం చెప్పుకోవాలి. ‘ఎక్కడినుండి తిరిగి వస్తున్నారు’ అని ప్రశ్నించటం లేదుగనుక “తిరిగి వస్తున్నారు” అనే ప్రసిద్ధమైన అర్థం ఇక్కడ కుదరదు. “మృత్యుసంసార వర్త్మని” అనే వాక్యఖండంకూడా ఒక క్రియాపదాన్నే ఎదురుచూస్తున్నది. కనుక, మృత్యురూపమైన సంసారమార్గంలో బాగా సంచరిస్తున్నారు అని అర్థం చెప్పుకొనటమే ఇక్కడ సందర్భోచితంగా ఉంటుంది. (మాం అప్రాప్య మృత్యుసంసార వర్త్మని నివర్తన్తే) “**శెయ్ద కుఱ్ఱఙ్గళైయడైయ పొఱుత్తు తఙ్గళై నల్వழிప్పోక్కుమ్ ఎన్నైవిట్టు, తన్నాముడైయ వినాశత్తై శూழ்ప్పతాన సంసారత్తై విరుమ్బి అవ్వழிయే పోకానిఱ్పర్కళ్**

-చేసిన పాపాలన్నింటిని క్షమించి, వారిని మంచిమార్గాన నడిపించే నన్ను వదలి, తమకి వినాశాన్నే చుట్టుముట్టించే సంసారాన్ని కావాలని ఆ దారిలోనే పోతూంటారు” అని తి.వా.మొ. 1.7 అవతారిక ఈడులో సాయించినదానిని ఇక్కడ అనుసంధించుకోదగును. (పురుషాః నివర్తన్తే) “స్వయం ప్రయోజనమూ, పురుషార్థసాధనాలలో తలమానిక మైనదీ, చాల సుఖకరమైనదీ అయిన ఈ భక్తియోగాన్ని తెలిసికొనికూడా, పురుషార్థాలలో భేదాలని తెలిసికొనగల జ్ఞానమున్న పురుషులు, పురుషార్థాలలో తలమానికమైనదీ అయిన నన్ను వదలివేసి, అతిహేయమైన సంసారంలో ఎంతో ప్రీతిగా మునిగి తేలుతున్నారే! వారి పాపాల బలం ఎంత ఎక్కువగా ఉన్నదో కదా!” అని తన ఆశ్చర్యాన్ని “పురుషాః మాం అప్రాప్య నివర్తన్తే” ఇత్యాది ఒక్కొక్క పదంలోనూ చూపుతున్నాడు. “ఇది ఎలా ఉందో చూడు!” అని ఈడులో అంటున్నారన్నమాట. (పరన్తప) శత్రువులని తపింపజేసేవాడా! బయటి శత్రువులని తపింప చేయటంతో ఆగక, ఈ శ్రద్ధలేకపోవటానికి కారణమైన అంతశ్శత్రువులనికూడా నువ్వు జయించాలి సుమా అని భావం. “విరోధివర్గాన్ని ఊదరగొట్టగలవాడివి కదా నువ్వు!” అని ఈడులో ఈ పదం వివరించబడింది. ఇట్లు ఈ శ్లోకంతో “తమేవం విద్వాన్ అమృత ఇహ భవతి నాన్యః పన్థా అయనాయ విద్యతే” [పు.సూ.] [ఆ

భా॥ శృణుతావత్ప్రాప్యభూతస్య మమాచిన్త్యమహిమానమ్ -

మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా ।
మత్స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః ॥ 4

4,5.తా.చం.। ఏవమధ్యాయప్రధానార్థస్య ప్రాపకస్య మాహాత్మ్యముక్తమ్; అథ ప్రాప్యమాహాత్మ్య ద్వారాపి తదేవ స్థిరీక్రియత ఇత్యభిప్రాయేణాహ- **శృణు తావ**దితి। ఇదం సర్వమితి నిర్దేశః ప్రమాణసిద్ధసమస్త-వస్తుపర ఇత్యభిప్రాయేణ -**ఇదం చేతనాచేతనాత్మకమి**త్యుక్తమ్ । *అవ్యక్తమూర్తినేత్యస్య విగ్రహవిషయత్వే ఽత్రానుపయోగాత్స్వరూపవిషయో ఽయమౌపచారికః ప్రయోగ ఇతి దర్శయితుం **అప్రకాశితస్వరూపేణే**త్యుక్తమ్। ఆకాశాదివత్సన్నిధిమాత్రరూపవ్యాప్తివ్యుదాసాయ బహుప్రమాణసిద్ధో వ్యాప్తిప్రకారో *మయేత్యనేనాభిప్రేత ఇత్యాహ- **అన్తర్యామిణే**తి। ఉక్తప్రకారావ్యాప్తేః ప్రయోజనం తన్నిదానం చ దర్శయతి-**అస్యే**తి। అత్ర ధారణమనన్తరగ్రన్థసిద్ధమ్। అత ఏవ నియమనమప్యర్థసిద్ధమ్। ధారణం హి

పరమపురుషుడిని ఈ విధంగా ఉపాసించేవాడే మోక్షాన్ని పొందుతాడు; మోక్షాన్ని పొందటానికి వేరు మార్గం లేదు.] అనే వేదవాక్యార్థం వివరించబడింది. 3

4,5. ప్రతిపదార్థం:- ఇదం సర్వం జగత్ = (చేతనాచేతనాత్మకమైన) ఈ లోకమంతయు అవ్యక్తమూర్తినా మయా = బయలుపడని స్వరూపముగల అన్తర్యామినైన నాచే తతమ్ = వ్యాపించబడియున్నది. సర్వభూతాని = సమస్తపదార్థములును మత్స్థాని = (అంతర్యామినైన) నాలో ఉన్నవి. అహం తేషు న చ అవస్థితః = నేను(వాటివలన ధరించబడి) వాటియందు నిలచినవాడను కాను. భూతాని = పదార్థములు మత్స్థాని న చ = (ఘటము మొదలైనవాటిచే నీరు మొదలైనవాటివలె ధరించబడి) నాయందులేవు. (నా సంకల్పముచేత ధరించబడియే నాయందు అవి యున్నవి) ఐశ్వరం = ఈశ్వరుడనైన నాకే చెందిన మే యోగం = నా సంకల్పమును పశ్య = చూడుము. (అది ఏది అనగా) భూతభృత్ = సమస్త భూతములను ధరించినవాడను నేనే. భూతస్థః న చ = (నేను) భూతములచే ధరించబడినవాడను కాను. మమ ఆత్మా ఏవ = నా సంకల్పమే భూతభావనః = భూతములకు సత్తాకారణముగను, ధారకముగను, నియామకముగను ఉన్నది.

వ్యా.- ఇంతవరకును ఈ అధ్యాయపు ముఖ్యార్థమైన భక్తియోగమను ఉపాయముయొక్క మహత్త్వము చెప్పబడినది. ఇక దీనివలన పొందబడే ప్రాప్యమైన సర్వేశ్వరుని నిరతిశయమైన మహత్త్వము చెప్పటంద్వారా ఆ ఉపాయంతాలూకు మహత్త్వం స్థిరపరచబడుతున్నది. (ఇదం సర్వం) చేతనాచేతనాలతో నిండియున్న ఈ లోకమంతా. (అవ్యక్తమూర్తినా మయా తతమ్)నా స్వరూపం బయటికి తెలియకుండా, అంతర్యామిగా నేను దీనంతటినీ వ్యాపించియున్నాను. ఈ ప్రకరణం స్వరూపవ్యాప్తిని చెప్పేదిగనుక, మూర్తిశబ్దం శరీరాన్ని చెప్పటం ఉచితం కాదు. కనుక, 'అవ్యక్తమూర్తినా' అన్నదానికి 'బయలుపడని స్వరూపంగల అంతర్యామిచేత' అని అర్థం చెప్పబడింది. (మయా తతమ్) వేదాంతాలు ఇతడి వ్యాప్తిని ఆకాశానికున్న వ్యాప్తివంటిది కాదు, అన్నింట్లోనూ లోపల ప్రవేశించి నియమించటానికి వ్యాప్తియే అని ఘోషించటంచేత 'అన్తర్యామియైన నాచే వ్యాపించబడియున్నది' అని అర్థం చెప్పబడింది. ఎందుకని ఏకారణంచేత ఈ విధంగా వ్యాపించేడు? ఈ లోకానికి స్వామిగా ఉన్నందున దానిని రక్షించవలసినది ఈయన బాధ్యతగనుక వ్యాపించియున్నాడు. వ్యాప్తియొక్క ప్రయోజనమైన ధారణం ఉత్తరార్థంలో చెప్పబడుతున్నది. నియమనం అందులో ఉండే అర్థసిద్ధంగా లభిస్తుంది. "ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః" [బృహ.5.8.9] [ఓ గార్గీ! ఈ పరమాత్మయొక్క నియమనం చేతనే సూర్యచంద్రులు నిలబడియున్నారు] అని ధారణం నియమనాధీనంగా చెప్పబడియున్నది. వ్యాప్తికి కారణమైన శేషిత్వం (స్వామిత్వం) ఏడవ అధ్యాయంలోనే చెప్పబడింది. ఇక్కడ చెప్పబడే శరీరిత్వంచేత అర్థసిద్ధమైంది.

న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్ ।
భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః ॥ 5

**భా॥ ఇదం-చేతనాచేతనాత్మకం కృత్స్నం జగత్, అవ్యక్తమూర్తినా- అప్రకాశితస్వరూపేణ మయా అన్తర్యామిణా, తతమ్-అస్య జగతో ధారణార్థం నియమనార్థం చ శేషిత్వేన వ్యాప్తమిత్యర్థః। యథాన్తర్యామిబ్రాహ్మణే *యః పృథివ్యాం తిష్ఠన్... యం పృథివీ న వేద(బృ.5.7.3) *య ఆత్మని తిష్ఠన్... యమాత్మా న వేద(బృ.5.7.22మా) ఇతి చేతనాచేతనవస్తుజాతైరదృష్టేనాన్తర్యామిణా తత్రతత్ర**

ప్రశాసనాధీనం శ్రూయతే। శేషిత్వం తు ప్రాగుక్తమ్, శరీరిత్వేనార్థసిద్ధం చ। అప్రకాశితస్వరూపత్వేన నియామకత్వేన చ సర్వవ్యాప్తిం శ్రుతౌ దర్శయతి-**యథే**తి। పృథివ్యుదాహరణం తత్ప్రకరణోక్తసర్వాచేతనోపలక్షణార్థమ్। ఉక్తప్రకారవ్యాపకత్వవశాత్ మత్స్థానీత్యనేన జగతః పృథక్సిద్ధతా నిరస్యత ఇత్యభిప్రాయేణాహ-**తత** ఇతి। శ్రీవిశ్వరూపాదిషు విగ్రహాశ్రితత్వమపి సర్వస్యోచ్యతే; అత్ర తు స్వరూపనిష్ఠతే- త్యపౌనరుక్త్యాయ **మయ్యన్తర్యామిణీ**త్యుక్తమ్। అనయోర్ధారణనియమనయోరపి వ్యాప్త్యా సహాధీతతాం దర్శయితుమాహ -**తత్రై**వేతి। **స్థితినియమనే**-స్థితిప్రవృత్తీత్యర్థః। శరీరశరీరిత్వవచనాత్ ధృతిశ్శేషిత్వం చ తత్రార్థసిద్ధే ఇత్యభిప్రాయే-

అంతర్యామిబ్రాహ్మణంలో "**యః పృథివ్యాం తిష్ఠన్.... యం పృథివీ న వేద**"[బృ.5.7.3], "**య ఆత్మని తిష్ఠన్ ...యమాత్మని తిష్ఠన్ .... యమాత్మా న వేద**" [బృ.5.7.22] [ఏ పరమాత్మ భూమిలో నిలచియున్నాడో.... ఎవనిని (తనలోనున్నట్లు)భూమి తెలిసికొనలేదో.... ఎవడు ఆత్మయందు నిలచియున్నాడో..... ఎవనిని (తనలోనున్నట్లు) ఆత్మ తెలిసికొనలేదో] అని 'చేతనాచేతనవస్తువులకు కనబడకుండనే పరమాత్మ(సర్వేశ్వరుడు) వాటిలో అంతర్యామిగా వ్యాపించి ఉన్నాడు' అని ఉపనిషత్తుకూడా చెప్పుతున్నది. ఈ అంతర్యామిబ్రాహ్మణ-వాక్యాలలో పృథివ్యాద్యచేతనపదార్థాల్లోనూ, చేతనపదార్థాలలోనూ సర్వేశ్వరుడికి అంతర్వ్యాప్తి, బహిర్వ్యాప్తి ఉద్ఘోషించబడటం ప్రసిద్ధం. (**మత్స్థాని సర్వభూతాని**) ఇప్పుడు చెప్పిన కారణాలవలననే నాకు శరీరమైన సమస్తపదార్థములును అంతర్యామినైన నాలో ఉన్నాయి. ఆ అంతర్యామిబ్రాహ్మణంలోన "**యస్య పృథివీ శరీరం... యః పృథివీమన్తరో యమయతి..... యస్యాత్మా శరీరం ... యః ఆత్మానమన్తరో యమయతి**" [బృ5.7.3-22] [ఏ పరమాత్మకి భూమి శరీరమో... ఎవడు భూమిని లోపలినుంచి నియమిస్తున్నాడో.... ఎవనికి ఆత్మ శరీరమో... ఎవరు ఆత్మలోనుండి నియమిస్తున్నాడో] అని పరమాత్మకి మిగతా సమస్తచేతనాచేతనపదార్థాలూ శరీరమై అతడిచేత నియమించబడుతున్నవని ఉద్ఘోషించబడినందున సమస్తపదార్థాల స్థితిప్రవృత్తులుకూడా పరమాత్మయొక్క అధీనమై ఉంటాయని చెప్పబడిందిగదా! దీనివలన స్వతంత్రంగానిలిచే లోకం స్తంభాలవలన దూలం నిలచి ఉంటున్నట్లుగా, పరమాత్మవలన నిలబెట్టబడియుంది అనే భావన తొలగించబడుతున్నది. శ్లోకపూర్వార్ధంతో సర్వేశ్వరుడి వ్యాప్తి చెప్పబడింది. మూడవ పాదమైన దీనిచేత సర్వేశ్వరుడి ధారణ, నియమనాలు చెప్పబడుతున్నాయి. శరీరశరీరిభావం చెప్పగానే సర్వేశ్వరుడి ధారకత్వం, శేషిత్వమూ అర్థసిద్ధంగా లభిస్తున్నాయి. (**న చాహం తేష్వవస్థితః**) 'నేను వాటిలో నిలబడియుండలేదు' అని ఉత్పన్నమౌతున్న అర్థంగా దీనికి అర్థం చెప్పితే, శ్లోకపూర్వార్ధంలో "**మయా తతమ్**" [నాచే వ్యాపించబడినవి] అని చెప్పటంతోబాటు "**యః పృథివ్యాం తిష్ఠన్**" [ ఎవరు భూమిలో నిలచియున్నాడో] ఇత్యాది పూర్వోక్త వేదవాక్యాలతో భేదంవస్తుంది. కనుక దీనికి [నా ఉనికి వాటి అధీనం అని చెప్పగలిగేవిధంగా నేను వాటిలో లేను] అని అర్థం చెప్పుకోవాలి. నా ఉనికికి ఆ పదార్థాలవలన ఏవిధమైన ఉపకారమూ లేదని భావం. ముందరిపాదంలో "సమస్తపదార్థాలూ నాలో ఉన్నాయి" అని చెప్పినప్పుడు నాకు వాటినిగురించి ధారణ,నియమనాదులు సిద్ధించినట్లు "నేను వాటిలో ఉన్నాను" అని అన్నప్పుడు, వాటికి నా ధారణనియమనాదులను చెప్పకూడదని తాత్పర్యం. "**స భగవః కస్మిన్ ప్రతిష్ఠితః..... స్వే మహిమ్ని యది వా న మహిమ్ని**" [ఛాం.7.24.1] [ఆచార్యా! ఆ పరమాత్మ ఎందులో స్థిరంగా ఉన్నాడు? తన మహిమలోనే స్థిరంగా

**వ్యాప్తిరుక్తా। తతో మత్స్థాని సర్వభూతాని-సర్వాణి భూతాని మయ్యన్తర్యామిణి స్థితాని। తత్రైవ బ్రాహ్మణే *యస్య పృథివీ శరీరం... యః పృథివీమన్తరో యమయతి, *యస్యాత్మా శరీరం... య ఆత్మానమన్తరో యమయతీతి శరీరత్వేన నియామ్యత్వప్రతిపాదనాత్తదాయత్తే స్థితినియమనే ప్రతిపాదితే, శేషిత్వం చ। నచాహం తేష్వవస్థితః-అహం తు న తదాయత్తస్థితిఃచ మత్స్థితౌ తైర్న కశ్చిదుపకార ఇత్యర్థః। న చ మత్స్థాని భూతాని-న ఘటాదీనాం జలాదేరివ మమ ధారకత్వమ్; కథమ్? మత్సఙ్కల్పేన । పశ్య**

ణాహ-**శేషిత్వంచే**తి। *మయా తతమిదం సర్వమిత్యభిధాయైవ *న చాహం తేష్వవస్థితః ఇతి వచనం వ్యాహతమ్, *యః పృథివ్యాం తిష్ఠన్నిత్యాదిశ్రుతివిరుద్ధం చ్యేత్రాహ-**అహంత్వి**తి। మత్స్థానిసర్వభూతానీతి ప్రస్తుతప్రకారా స్థితిరత్ర నిషిధ్యతే। *స భగవః కస్మిన్ ప్రతిష్ఠితః ఇత్యత్ర *స్వే మహిమ్ని యది వా న మహిమ్ని(ఛాం.7.24.1) ఇతి హి శ్రూయత ఇతి భావః। ఉక్తం వివృణోతి **మత్స్థితా**వితి। **న కశ్చి**దితి-స్వరూపతస్సఙ్కల్పాద్వృష్టాదినా దేతి భావః। మత్స్థాని, న చ మత్స్థానీత్యేతద్వ్యాహతమిత్యత్రాహ-**న ఘటాదీనా**మితి। మూర్తం హి మూర్తాన్తరం పతనప్రతిఘాతినా సంయోగన ధారయతి; న తథాత్రేతి భావః। లోకదృష్టవిపరీతం న సంభవతీత్యభిప్రాయేణ శఙ్కతే **కథ**మితి। శరీరశరీరిణోరివ సంభవమభిప్రేత్యాహ-**మత్సఙ్కల్పేనే**తి। స్వేచ్ఛాధీనధారకత్వం హి విహితమ్। అస్వతన్త్రతయా ధారకత్వం తు నిషిధ్యత ఇత్యవిరోధత ఇతి భావః। ఉ *ఐశ్వరమిత్యనేనానన్యసాధారణత్వం ఫలితమ్, పశ్యేత్యనేన చాశ్చర్యతాద్యోతితేత్యభిప్రాయేణాహ **అన్యత్రే**తి। *యోగస్సన్నహనోపాయధ్యానసఙ్గతియుక్తిషు(నామ.3.నా.109) ఇతి పాఠాత్సఙ్కల్పరూపం ధ్యానమిహ యోగః, యుజ్యమానస్స్వభావాదిర్వా। *పశ్య మే యోగమిత్యుక్తే యోగస్వరూపమేవానన్తరం వక్తవ్యమితి తదాకాంక్షాం దర్శయతి-**కోఉసా**వితి। *భూతభృన్న చ భూతస్థః ఇత్యత్రార్థాచిత్యాదహమిత్యేవ విశేష్యమ్।

ఉన్నాడా? వేరొక మహిమ దేనిలోనూ స్థిరంగా లేడా?] అని ఉపనిషత్తులో ఉన్నది ఇక్కడ అనుసంధించదగును. 4

5. వెనుకటి శ్లోకంలో చెప్పినదే ఈ శ్లోకంలో మళ్ళీ వివరిస్తున్నాడు (**న చ మత్స్థాని భూతాని**) భూతములు నా యందు లేవు. వెనుకటి శ్లోకంలో భూతాలు నాలో ఉంటున్నాయి అని చెప్పి, దానినే ఇక్కడ ఖండించినట్లుగా కనబడుతున్నదిగదా! అంటే, కుండ మొదలైనవి నీటిని భరించినట్లుగా నాచేత ఇతరపదార్థాలు భరించబడలేదు అనే ఇక్కడ భావం గనుక, ముందరచెప్పినదానికీ దీనికీ వ్యతిరేకత లేదు. అంటే లోకంలో కుండ, స్తంభం మొదలైన స్థూలపదార్థాలు జలం(నీరు), దూలం మొదలైనవాటిని ధరించి నిలబెడుతున్నాయి కాని పరమాత్మ ఈ భూతాలన్నింటిలోపలా ఉన్నప్పటికీ, పరమాత్మని ఈ భూతాలేవీ నిలబెట్టగలిగినవి కావు అని ఉద్దేశ్యం. మరైతే ఈయన లోపల ఉండి ఏంచేస్తున్నాడు అంటే "ఆత్మ తనశరీరాన్ని తన సంకల్పంతో ఎలా నిలుపుకుంటున్నదో, అదే విధంగా ఈ చేతనాచేతనపదార్థాలన్నింటిలోనూ తాను ఉండి వాటిని తన సంకల్పంచేత నిలబెట్టుతున్నాడేతప్ప అవి ఆయనని నిలబెట్టటానికి సమర్థత గలవికావు అన్నమాట. ఈ విషయమే తరువాతి పాదంలో వివరిస్తున్నాడు - (**మే ఐశ్వరం యోగం పశ్య**) వేరు ఎవరికీ లేనిదీ, ఈశ్వరుడనైన నాకే చెందినదీ అయిన నా యోగం అనబడే సంకల్పాన్ని చూడు. "**యోగస్సన్నహనోపాయధ్యానసఙ్గతియుక్తిషు**" [అమరం 3.109], [సన్నహనం (సన్నాహం), ఉపాయం, ధ్యానం, సంగతి, యుక్తి అనబడే అర్థాలుగలది యోగశబ్దం] అనే నిఘంటువుప్రకారం యోగశబ్దం ఇక్కడ ధ్యానరూపమైన సంకల్పాన్ని చెప్తున్నది. లేదా, "**మే యోగం**" అన్నదానికి 'నా స్వభావమైన సంకల్పం' అనికూడా అర్థం చెప్పవచ్చు. ఆ సంకల్పం ఎటువంటిది అనేవిషయాన్ని ఈ శ్లోకం ఉత్తరార్ధంలో తెలుపుతున్నాడు. (**భూతభృత్ న చ భూతస్థః**) అన్నిపదార్థాలనీ ధరించినవాడను నేనే. కాని, వాటివలన నాకు ఏవిధమైన ఉపకారమూ లేదుగనుక, నేను వాటిలో లేను అనే చెప్పవచ్చును. "**మత్స్థాని సర్వభూతాని**" అని ఇదివరకే చెప్పిన అర్థాన్ని "**భూతభృత్**" అనిన్నీ, "**న చాహం తేష్వవస్థితః**" అన్నదానిని "**న చ భూతస్థః**" అనిన్నీ అనువదిస్తున్నాడు. '**అహం**'(నేను) అనే పదాన్ని అధ్యారోపం చేసుకోవాలి. లేదా, తరువాత ఉన్న "**మమాత్మా**" అన్నదాన్నే దీనికికూడా

**మమైశ్వరం యోగం-అన్యత్ర కుత్రచిదసంభవనీయం మదసాధారణమాశ్చర్యం యోగం పశ్య। కోఽసౌ యోగః? భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః- సర్వేషాం భూతానాం భర్తాఽహం, నచ తైః కశ్చిదపి మమోపకారః। మమాత్మైవ భూతభావనః- మమ మనోమయస్సఙ్కల్ప ఏవ భూతానాం భావయితా ధారయితా నియన్తా చ॥4,5॥**

అథవా *భూతభావనః ఇతివత్ *మమాత్మేతి నిర్దిష్టసఙ్కల్పవిశేషణత్వేఽపి ఫలితకథనం **సర్వేషాం భూతానాం భర్తాఽహ**మిత్యాది। *ఆత్మేతి విశేషనిర్దేశః పరిసఙ్ఖ్యాన్యాయాత్తదతిరిక్తసహకారివ్యవచ్ఛేదార్థం ఇత్యభిప్రాయే ణాహ- **మమాత్మైవే**తి। *మమాత్మేతి వ్యధికరణనిర్దేశస్వారస్యసిద్ధమాత్మశబ్దార్థమాహ- **మమ మనోమయస్సఙ్కల్ప** ఇతి। ఏతేన *దేహాదిసఙ్ఘాతేఽహఙ్కారమధ్యారోప్య లోకబుద్ధ్యనుసారేణ*మమాత్మేతి వ్యపదేశ ఇతి శఙ్కరోక్తం ప్రత్యుక్తమ్। సఙ్కల్ప ఏవ మనఃకార్యతయాన్యత్ర ప్రసిద్ధో మనఃప్రతిపాదకేనా-త్మశబ్దేనాత్ర వ్యపదిష్టః। యద్వా ఆత్మశబ్దోఽత్ర సఙ్కల్పరూపమనఃపర ఏవ, *మనసైవ జగత్సృష్టిం (వి.పు.5.22.15) *మనోఽకురుత స్యామితి (బృ.1.2.1) ఇత్యాదేః। తదర్థజ్ఞాపనాయ తు మనోమయశబ్దః। ధారణనియమనయోరేవ ప్రకృతత్వాత్, అనన్తరశ్లోకే చ నిర్దిశ్యమానత్వాత్, సృష్టేశ్చ తతోఽప్యనన్తరం వక్ష్యమాణత్వాదత్ర భూతభావన ఇత్యేతత్ సత్తాతాదధీన్యనియమనాద్యుపలక్షణమిత్యభిప్రాయేణాహ- **ధారయితా నియన్తా చే**తి। అథవా *భూతభృన్న చ భూతస్థ ఇత్యస్యైవాయమర్థః॥ 4.5 ॥

విశేష్యంగా తీసికొని 'నా సంకల్పమే భూతములను ధరించుచున్నది -నిలబెట్టుచున్నది. దానికి వాటివలన ఏ ఉపకారమూ లేదు' అనికూడా చెప్పవచ్చును. తాత్పర్యం రెండింటికీ ఒక్కటే. (**మమాత్మా భూతభావనః**) నా సంకల్పమే సమస్తపదార్థాలనూ సృష్టిస్తున్నది అని చెప్పినదానిని ముందువెనుకలుగా చెప్పబడే ధారకత్వానికీ, నియన్తృత్వానికీ ఉపలక్షణం. "**పఞ్చ పఞ్చనఖా భక్ష్యాః**" [శ్రీరా.కి17.37] [ ఐదు గోళ్ళుగల మృగాల్లో అయిదురకాల మృగాలే భుజించ దగినవి] అన్నప్పుడు అయిదు అన్నది పరిసంఖ్యాన్యాయంచేత అయిదురకములు తప్ప మిగిలినవి భుజించదగినవి కావు అని తెలుపుతున్నట్లే ఇక్కడకూడా 'నా ఆత్మ అన్ని పదార్థాలనూ సృష్టించటం, ధరించటం, నియంత్రించటం చేస్తుంది' అంటే మిగతా పదార్థాలు ఏవీకూడా అన్ని పదార్థాలనూ సృష్టించటం, ధరించటం, నియమించటం చేయవు, చేయటానికి సమర్థములు కావు' అనే అర్థం గలది. "**మమాత్మా**" అన్నప్పుడు, 'ఆత్మశబ్దం' మనస్సుని చెప్పి, ఆ మనసుచేత చెయ్యబడే సంకల్పాన్ని ఇక్కడ చూపుతున్నది. లేదా సంకల్పంతోనున్న మనసునే ఆత్మశబ్దం చెప్తున్నదని చెప్పవచ్చు. "**మనోఽకురుత స్యామితి**" [బృ. 1. 2. 1] [నేను అన్నిపదార్థములుగను అగుదునుగాక అని పరమాత్మ మనసులో సంకల్పించెను] అని ఉపనిషత్తులోనూ, "**మనసైవ జగత్సృష్టిం సంహారంచ కరోతి యః**" [వి. పు. 5. 22. 15] [ఏ పరమాత్మ ఈ లోకసృష్టిసంహారాలను మనసుచేతనే చేస్తున్నాడో] అని ఉప బృంహణాలలోకూడా మనసుచేతనే జగత్సృష్టి మొదలైనవాటిని చేస్తున్నట్లు చెప్పబడటం ఇక్కడ అనుంధించుకొన దగినది. దీనివలన "**కథం ను పునః ఉచ్యతే 'అసౌ మమ ఆత్మా' ఇతి? విభజ్యదేహాదిసంఘాతం, తస్మిన్ అహంకారం అధ్యారోప్య లోకబుద్ధిం అనుసరన్ వ్యపదిశతి 'మమ ఆత్మా' ఇతి**" ['ఇది నా ఆత్మ' అని ఎట్లు చెప్పబడుతున్నది? దేహం మొదలైన భూతేంద్రియసంఘాతాన్ని విభజించి అందులో అహంకారాన్ని తెచ్చిపెట్టి, లోకబుద్ధిననుసరించి 'నా ఆత్మ' అంటున్నాడు కృష్ణుడు] అని శంకరులుభాష్యం చెప్పటం పరమాత్మ అయిన కృష్ణుడివిషయంలో కుదరదుగనుక ఆదరించదగినదికాదు అని స్పష్టమౌతున్నది. ఈ విధంగా ఈ రెండు శ్లోకాలతో ఇతరవస్తువులకి తెలియకుండనే వాటిలో పరమాత్మ వ్యాపించియుంటున్నాడు అనిన్నీ, అన్నింటినీ ధరించేవాడై నియమించేవాడై, సృష్టించేవాడై సమస్తానికీ శరీరిగా శేషిగా ఉన్నాడనిన్నీ సంకల్పంచేతనే సమస్తమునూ సృష్టించటం, ధరించటం, నియమించటం మొదలైనవాటిని చేస్తున్నాడు అనిన్నీ, ఇతరవస్తువులకి వేటికీ ఈ మహత్త్వాలు లేవనిన్నీ చెప్పబడింది. 4,5

**భా॥ సర్వస్యాస్య స్వసఙ్కల్పాయత్తస్థితిప్రవృత్తత్వే నిదర్శనమాహ-**

***యథా౽౽కాశస్థితో నిత్యం వాయుస్సర్వత్రగో మహాన్ ।***
***తథా సర్వాణి భూతాని మత్స్థానీత్యుపధారయ॥ 6***

**భా॥ యథా ఆకాశే అనాలమ్బనే మహాన్ వాయుస్స్థితస్సర్వత్ర గచ్ఛతి; స తు వాయుర్నిరాలమ్బ (స్థితో)నో మదాయత్తస్థితిరిత్యవశ్యాభ్యుపగమనీయః [మయైవ ధృత ఇతి విజ్ఞాయతే]; ఏవమేవ సర్వాణి**

6.తా.చం. యథా౽౽కాశస్థిత ఇతి శ్లోకే స్వస్మిన్ సర్వభూతస్థితోరాకాశే వాయుస్థితిర్దృష్టాన్త ఇతి కేచిదాహుః; తదయుక్తమ్; ఆకాశస్య వాయ్వపేక్షయా నియమనధారణయోరభావాత్తథావిధస్థితేరిహ ప్రకృతత్వేన తన్నిదర్శనార్థత్వస్యైవౌచిత్యాచ్చేత్యభిప్రాయేణాహ- **సర్వస్యే**తి। *ఆకాశస్థితస్సర్వత్రగ ఇత్యాభ్యామీశ్వరైకధార్యత్వం తదేకప్రేర్యత్వం చ వివక్షితమిత్యభిప్రాయేణాహ-**యథా౽౽కాశే౽నాలమ్బన** ఇతి। మహత్త్వం చాన్యాశక్యత్వాయోక్తమ్। అభిప్రేతం నిదర్శనప్రకారం విశదయతి-**స త్వి**తి। యథా నిరాలమ్బనే విహాయసి విహఙ్గమశరీరాదేశ్చేతనవిశేషాధిష్ఠేయత్వమ్; ఏవమేవ వాయ్వాదేరపీతి భావః। తైరదృష్ట ఇత్యనేన

6. ప్రతిపదార్థం:***సర్వత్రగః*** = అంతటను, ***మహాన్*** = పెద్దదైన ***నిత్యం ఆకాశస్థితః*** = (దేనికిని ఆధారముకాని) ఆకాశమందు ఎల్లప్పుడునుయుండు ***వాయుః*** = వాయువు ***యథా*** = ఎట్లు నన్నే ధారకముగను, నియంతగను గలదిగానున్నదో, ***తథా*** = అట్లే ***సర్వాణి భూతాని*** = సమస్త వస్తువులును ***మత్స్థాని ఇతి*** = నన్నే ధారకముగను, నియంతగను గలవి అని ***ఉపధారయ*** = తెలిసికొనుము.

వ్యా: సమస్తవస్తువులును తన సంకల్పముచేతనే స్థితిప్రవృత్తులను పొందుతున్నాయని వెనుకటి శ్లోకంలో నిరూపించబడింది. ఆ విషయంలో ఒక దృష్టాంతాన్ని ఈ శ్లోకంలో చూపుతున్నాడు. (**మహాన్ నిత్యం ఆకాశస్థితః సర్వత్రగః వాయుః యథా**) పెద్దదై, ఏపదార్థానికీ పట్టు ఇవ్వని ఆకాశంలో ఎప్పుడూ ఉంటున్నదైన వాయువు ఎలాగో, అంటే ఎలాగ సర్వేశ్వరుడినే తన స్థితిప్రవృత్తులకి కారణంగా గలిగి ఉన్నదో; దీనికి మీదవచ్చినదానిగా అర్థంచెప్పే కొందరు "ఎలాగ వాయువు ఆకాశంలో ఉంటున్నదో, అలాగనే అన్ని పదార్థాలూ నాలోనే ఉన్నాయి" అని ఆకాశంలో వాయువు ఉండటం తనలో అన్నిపదార్థాలూ ఉండటానికి దృష్టాంతంగా చేసుకున్నారు వారు. అన్ని పదార్థాలకీ స్థితిప్రవృత్తులకి కారణంగా ఉన్న సర్వేశ్వరుడికి వాయువుయొక్క స్థితిప్రవృత్తులకి కారణం కాని ఆకాశాన్ని దృష్టాంతంగా చెప్పటం సరికాదు, కుదరదు గనుక, ఆ విధంగా అర్థం చెప్పకూడదు. ఆకాశమనేది ఏ పదార్థానికీ ఆధారంగా ఉండటానికి తగనిది. అందులో వాయువు ఉన్నది. ఆకాశం వాయువుని నియమించగల సామర్థ్యం లేనిది. అయినప్పటికీ చాలా పెద్దతత్త్వమైన వాయువు అందులో అంతటా సంచరిస్తున్నది. కనుక ఈ వాయువుతాలూకు స్థితిప్రవృత్తులకి సర్వశక్తిగల పరమాత్మే కారణమై ఉన్నవాడు అని ఒప్పుకొని తీరాలి అన్నది శ్లోకం పూర్వార్ధం తాత్పర్యం. ఇక్కడ మరొక దృష్టాంతాన్నికూడా మనం చూడగలం. దేనికీ ఆధారంకాలేని ఆకాశంలో పక్షిశరీరం ఎగరటం చూస్తున్నాం. ఆ పక్షిశరీరానికి ఆకాశం ఆధారంకాదనిన్నీ, ఆ పక్షి ఆత్మే ఆధారమనీ మనకి తెలుస్తోంది. చిన్నదైన ఆ పక్షిశరీరానికి దాని ఆత్మ ఆధారమైనట్లే, ఆకాశంలో ఉంటూ అందులో సంచరించే చాలా పెద్దదైన వాయువుకి చాలాగొప్పశక్తిగల పరమాత్మే కారణమై ఉండాలి అనే ఈ దృష్టాంతంతో తెలుసుకొనవచ్చు. పక్షిశరీరంలో ఆత్మ ఉంటూ పనిచేస్తున్నది అనేవిషయం ప్రత్యక్షానుమానాలవలన తెలుసు కొంటున్నాం. వాయువులో ఉంటూ అలాగ పరమాత్మ నియమించటం మనం తెలుసుకొనలేకపోతున్నామే అంటే, "**యో వాయౌ తిష్ఠన్ యం వాయుర్నవేద, యో వాయుం అన్తరో యమయతి**" [ ఎవడు వాయువులో ఉన్నాడో, ఎవనిని వాయువు తెలిసికొనలేదో, ఎవడు వాయువుని దానిలోపలనుండి నియమిస్తున్నాడో] అని వెనుక ఎత్తుకొన్న బృహదారణ్యకశ్రుతినుండి ఈ అర్థం సిద్ధిస్తున్నదిగనుక, ప్రత్యక్షానుమానాలవలన తెలియక పోయినా శాస్త్రసిద్ధమైన దీనిని అంగీకరించటానికి అభ్యంతరం లేదు. (**తథా సర్వాణి భూతాని మత్స్థాని ఇత్యుపధారయ**) వెనుక చెప్పినట్లుగా వాయువు తన స్థితిప్రవృత్తులకు నన్నే కారణముగా గలిగియున్నట్లే, అన్ని పదార్థములును(వస్తువులును) తమ

**భూతాని తైరదృష్టే మయి స్థితాని, మయ్యేవ ధృతాని ఇత్యుపధారయ। యథాऽऽఽహుర్వేదవిదః- మేఘోదయస్సాగరసన్నివృత్తిరిన్దోర్విభాగః స్ఫురితాని వాయోః। విద్యుద్విభఙ్గో గతిరుష్ణరశ్మేర్విష్ణో ర్విచిత్రాః ప్రభవన్తి మాయాః॥ ఇతి; విష్ణోరనన్యసాధారణాని మహాశ్చర్యాణీత్యర్థః। శ్రుతిరపి *ఏతస్య వా అక్షరస్య**

అనుపలమ్భబాధనిరాసాయ పూర్వోక్తశ్రుత్యాదిసిద్ధాయోగ్యత్వప్రదర్శనమ్। ఈశ్వరానుమానమనభ్యుపగచ్ఛతాం కథమిదం నిదర్శనమిత్యత్రాహ- **యథాऽऽఽహుర్వేదవిద** ఇతి। ఆగమమూలసంభావనాతర్కపరమితి భావః। వేదవిద ఇత్యనేనాధీయమానానధీయమానవేదోపబృంహణరూపతా ద్యోతితా। అస్మదాద్యగోచరోపాదానోపకరణసంప్రదానాదీనాం తత్క్షణాదేవ సకలదిఙ్ముఖవ్యాపినాం ధారాధరాణాముత్పత్తిః, సకలభువనాప్లావనలంపటస్యైవ జలనిధేరమ్బురాలమ్బినాం తరఙ్గాణాం వేలాతలే నివృత్తిః, ప్రతినియతకలావృద్ధిక్షయశృఙ్గోన్నమనాదిరూపశ్చన్ద్రమసో విభాగః, అశఙ్కితాగమానామనియతదిగ్విశేషాణాం తృణగిరితరుషణ్డలుణ్టకానాం చణ్డమారుతాదీనాం విస్ఫూర్తయః, ప్రశాన్తదహనమిహిరహిమకరాదిమహసి ప్రావృషి నిశీథేష్వవిదితపూర్వోత్తరక్షణానాం క్షణరుచీనాం విభఙ్గః, నిరాలమ్బనే విహాయసి మహీయసో మిహిరమణ్డలస్య ప్రతినియతదినరజనిమాసాయనసంవత్సరాదివైదేశికస్సఞ్చారః, ఏవంవిధాన్యన్యే చ పరివేషోపరాగేన్ద్రచాపపకరకస్తనితాశనిభూకమ్పప్రభఞ్జనభ్రమణాదయోత్యద్భుతప్రకారాస్సర్వే సర్వవ్యాపినస్సర్వశక్తేర్విష్ణోరేవ విచిత్ర-

స్థితిప్రవృత్తులకు నన్నే కారణముగాగలవి అని తెలిసికో. 'మత్స్థాని అని ఇక్కడ స్థితిని చెప్పటం ప్రవృత్తికికూడా ఉపలక్షణం. దృష్టాన్తంలో 'ఆకాశస్థితః' అని స్థితిని, 'సర్వగతః' అని ప్రవృత్తిని చెప్పటంచేత దార్ష్టాన్తికమైన ఇక్కడకూడా ఆ రెండింటినీ చెప్పాలిగదా. 'సర్వేశ్వరుడిని అనుమానంచేత సాధించటం కుదరదు' అన్నది శాస్త్రయోనిత్వాధికరణంలో చెప్పబడింది. అది అట్లుండగా ఇక్కడ దృష్టాన్తంతో అనుమానంచేత సర్వేశ్వరుడిని సాధించవచ్చా? అంటే శ్రుతిస్మృతులవలన స్పష్టమైన అర్థాన్ని తర్కంతో నిర్ధారణచేయవచ్చునుగనుక సాధ్యమే అని చెప్పవచ్చు. వేదాన్ని వివరించిన ఋషులుకూడా ఈ విధంగా శ్రుతిస్మృతులసహాయంతో స్పష్టమైన అర్థాన్ని తర్కంతో దృఢపరుస్తున్నారు. "**మేఘోదయస్సాగరసన్నివృత్తిరిన్దోర్విభాగః స్ఫురితాని వాయోః। విద్యుద్విభఙ్గో గతిరుష్ణరశ్మేర్విష్ణో ర్విచిత్రాః ప్రభవన్తి మాయాః॥**" [మేఘం కనిపించటం, సముద్రం చెలియలికట్టని దాటకపోవటం, చంద్రుడు వృద్ధిపొందటం, గాలి వీచటం, మెరుపు మెరవటం, సూర్యుడి సంచారం అనేవన్నీ విష్ణువుయొక్క ఆశ్చర్యకరమైన శక్తిచేతనే జరుగుతున్నవి] అనే ప్రమాణం ఇక్కడ అనుసంధించుకొనదగినది. దీని భావమేమిటంటే, 1. మనకి తెలియసాధ్యంకాని ఉపాదానం, ఉపకరణం, ఆశ్రయం మొదలైనవిగల ఒకక్షణకాలంలోఅన్ని దిక్కుల్లోనూ వ్యాపించగల నీటి మేఘాలు ఉండటం, 2. అన్ని లోకాలనీ ముంచివేసి నశింపజేయగల శక్తిగల సముద్రంలో, ఆకాశాన్నంటే కెరటాలు పుట్టి ఒడ్డుని కొట్టివేసి వెనక్కి పోవటం, 3. ఒకపద్ధతి ప్రకారం వృద్ధిచెందటం, క్షీణించటం, చంద్రవంక ఒకప్రక్కకి పెరగటం మళ్ళీ తగ్గిపోవటం చంద్రుడి లక్షణాలు, 4. ఎక్కడినుంచి ఏదిక్కునుంచి వస్తున్నదో తెలియకుండా గడ్డి, కొండలవంటి భవనాలని, చెటల్ని మొదలైనవాటిని విసిరే గాలి వీయటం, 5. అగ్ని, సూర్యుడు, చంద్రుడు మొదలైనవాటి తేజస్సులను కప్పియుంచే వర్షాకాలంలో అర్ధరాత్రికూడా ఏక్షణం ఏమవుతుందో తెలియకుండా క్షణంసేపు మెరుపులు మెరవటం, 6. దేనికీ ఆలంబనం కాని ఆకాశంలో చాలా పెద్దదైన సూర్యమండలం కాలానికి కట్టుబడి పగలు రాత్రి, పక్షం, మాసం, అయనం, సంవత్సరం మొదలైనవాటిని కలిగిస్తూ సంచరించటం, 7. సూర్యచంద్రులకి చుట్టూ గుండ్రంగా పరివేషాలు కలగటం, 8. సూర్యచంద్రులకి గ్రహణాలు రావటం, 9. ఎన్నోరంగుల ఇంద్రధనుస్సులు ఆకాశంలో రావటం, 10. కుండపోతగా వర్షాలు తెలిపిలేకుండా కురవటం, 11. పిడుగులు పడటం, 12. అక్కడక్కడ భూకంపాలు రావటం, 13. సుడిగాలులు వీచటం మొదలైన మహాశ్చర్యకరమైనవన్నీ, అన్నింటినీ, అంతటా వ్యాపించియుండే సర్వశక్తిమంతుడైన విష్ణువుయొక్క ఆశ్చర్యకరమైన శక్తిచేత కలుగుతున్నవే కావాలన్నది ఈ ప్రమాణం సారాంశం. "విష్ణువుయొక్క విచిత్రమైన

ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠతః (బృ.5.7.9), *భీషాస్మాద్వాతః పవతే, భీషోదేతి సూర్యః, భీషాస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ (ఆ.8) ఇత్యాదికా॥ 6 ॥

భా॥ సకలేతరనిరపేక్షస్య భగవతస్సఙ్కల్పాత్సర్వేషాం స్థితిః ప్రవృత్తిశ్చోక్తా; తథా తత్సఙ్కల్పాదేవ సర్వేషాముత్పత్తిప్రలయావపీత్యాహ-

సర్వభూతాని కౌన్తేయ! ప్రకృతిం యాన్తి మామికామ్ ।
కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్ ॥ 7

భా॥ స్థావరజఙ్గమాత్మకాని సర్వాణి భూతాని, మామికామ్- మచ్ఛరీరభూతాం, ప్రకృతిం- తమశ్శబ్దవాచ్యాం నామరూపవిభాగానర్హాం, కల్పక్షయే- చతుర్ముఖావసానసమయే మత్సఙ్కల్పాద్యాన్తి;

సృష్టిశక్తిమూలా భవితుమర్హన్తీతి శ్లోకార్థః। మాయాశబ్దస్య మిథ్యార్థత్వనిరసనాయాహ-**విష్ణో**రితి। సంబంధ-సామాన్యస్య నియామ్యత్వధార్యత్వాదివిశేషపర్యవసానాయ యథాహుర్వేదవిదః ఇత్యనేనాభిప్రేతం వివృణోతి-**శ్రుతిరపీ**తి। ప్రశాసనమత్ర సఙ్కల్పవిశేషః। భీషేతి- భయాదిత్యర్థః ॥ 6 ॥

7.తా.చం.- అప్రస్తుతసృష్టిప్రలయాభిధానస్య సఙ్గతిమాహ-**సకలే**తి। ప్రకృతిశ్చేత్యర్థసిద్ధోక్తిః। ప్రవృత్తిశ్చేత్యర్థసిద్ధోక్తిః। *మామికామిత్యనేన శేషత్వం సిద్ధమ్; తచ్చ శరీరతయేత్యవగతం యస్య తమశ్శరీరమ్ (బృ.5.7.13) ఇతి; అతో **మచ్ఛరీరభూతామి**త్యుక్తమ్। సర్వభూతశబ్దేన సమస్తకార్యావస్థాసంగ్రహాత్ -**తమశ్శబ్ద**

మాయలే కావాలి" అని చెప్పటం కుదరదు గనుక మాయాశబ్దానికి ఆ పదం ఎక్కడవచ్చినా, ప్రతీచోటాకూడా అర్థం మిథ్య అని కొందరు చెప్పటం సరికాదు అనికూడా దీనినుండి మనకి తెలుస్తున్నది. "ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠతః"[బృ. 5. 8. 9] [ఓ గార్గీ! నాశంలేని ఈ పరమాత్మవస్తువుయొక్క నియమనంచేతనే సూర్యచంద్రులు ధరించబడి నిలిచియున్నారు], "భీషాస్మాద్వాతః పవతే, భీషోదేతి సూర్యః, భీషాస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ" [తై. ఆనం. 8] [ఈ పరమాత్మభయంచేతనే వాయువు వీస్తున్నది, సూర్యుడు ఉదయిస్తున్నాడు, అగ్ని, ఇంద్రుడు మొదలైన దేవతలుకూడా తమతమ కార్యాలను చేస్తున్నారు] అని వేదంకూడా సర్వేశ్వరుడే అన్నింటినీ నియమించి, ధరించి, నడిపిస్తున్నాడు అని ఘోషిస్తున్నది. ఇట్లు ఇంతవరకూ సమస్తపదార్థముల స్థితిప్రవృత్తులుకడా తన అధీనమైనవే అని కృష్ణుడు దృష్టాంతం చూపి నిరూపించేడు. 6.

7.ప్రతిపదార్థం: కౌన్తేయ! = కుంతీపుత్రా! కల్పక్షయే = చతుర్ముఖబ్రహ్మ ఆయుస్సుచివరన, సర్వభూతాని = సమస్తపదార్థములును మామికాం = నాకు శరీరమైన ప్రకృతిం = మూలప్రకృతిని యాన్తి = పొందుతున్నవి. తాని = వాటిని అహం = నేను కల్పాదౌ = సృష్టికాలం ప్రారంభంలో పునః విసృజామి = తిరిగి సృష్టిస్తున్నాను.

వ్యా. - వేరెవరినీ ఎదురుచూడని జ్ఞానాదిగుణపరిపూర్ణుడైన సర్వేశ్వరుడి సంకల్పంచేత సమస్తపదార్థాల స్థితిప్రవృత్తులు నడుస్తున్నవని ఇంతవరకు చెప్పబడింది. ఈ శ్లోకంలో అతడి సంకల్పంచేతనే సమస్తపదార్థముల ఉత్పత్తి ప్రళయాలుకూడా నడుస్తున్నవి అని చెప్పబడుతున్నది. (సర్వాభూతాని)స్థావరములుగను, జంగమములుగను ఉన్న సమస్తపదార్థములును. (మామికాం ప్రకృతిం) నాకు శరీరమైన మూలప్రకృతిని. 'మామికాం' అనటంచేత నాది అని చూపబడుతున్నది. 'యస్య తమః శరీరం" [బృ. 5. 7. 13] [ఎవనికి తమస్ అనబడే మూలప్రకృతి శరీరమో] అనే వేదవాక్యంనుండి, మూలప్రకృతి అనేది ఇతడికి శరీరముగా ఉంటూ ఆయనకి చెందినదిగా ఉన్నదని చెప్పటంవలన 'మామికాం' అన్నదానికి 'నాకు శరీరమైన' అని అర్థం గ్రహించబడింది. (ప్రకృతిం) సమస్తపదార్థాలూ లయంపొందే స్థానంగా చెప్పబడటంచేత, ఇక్కడ ప్రకృతి అని నామరూపవిభాగానర్హమైనదీ, తమస్ అనబడేదీ అయిన మూలప్రకృతినే చెప్తున్నది. 'తమః పరే దేవ ఏకీ భవతి" (సుబాలోపనిషత్తు)

**తాన్యేవ భూతాని కల్పాదౌ పునర్విసృజామ్యహమ్; యథాऽऽహ మనుః- *ఆసీదిదం తమోభూతం... సోభిధ్యాయ శరీరాత్స్వాత్(1,4)ఇతి। శ్రుతిరపి*యస్యావ్యక్తం శరీరం(సు.7) ఇత్యాదికా, *అవ్యక్తమక్షరే**

**వాచ్యామి**త్యుక్తమ్। *తమ....ఏకీ భవతి(అష్ట.2.8.9) ఇత్యుక్తప్రదర్శనం **నామరూపవిభాగానర్హామి**తి। సర్వభూతశబ్దాత్, ప్రకృతిం యాన్తీతి వచనాచ్చ ప్రాకృతప్రలయ ఏవాత్ర వివక్షిత ఇత్యాహ- **చతుర్ముఖావసాన-సమయ** ఇతి। **కల్పక్షయే**-అన్తిమబ్రహ్మదివసావసాన ఇత్యర్థః। కల్పానాం క్షయ ఇతి వా వివక్షితమ్। బ్రహ్మాయుః పరో వాऽత్ర కల్పశబ్దః, *సంహర్తా చ స్వయం ప్రభుః (వి.పు.1.2.67), *మనసైవజగత్సృష్టిం సంహారం చ కరోతి యః (వి.పు.5.2.15) ఇత్యాద్యుక్తేః, అత్రైవ పునస్తాని విసృజామీతి వచనాచ్చ। మదీయాం ప్రకృతిం యాపయామీత్యభిప్రాయః। తదాహ-**మత్సఙ్కల్పాద్యాన్తీ**తి।తాని-తత్సజాతీయానీత్యర్థః; తదభిప్రాయేణ **తాన్యేవే**త్యుక్తమ్। యథర్తుష్వృతులిఙ్గాని నానారూపాణి పర్యయే। దృశ్యన్తే తాని తాన్యేవ తథా భావా యుగాదిషు॥" (వి.పు.1.5.66) ఇతివత్। యథా కున్తీశరీరాత్తవోత్పత్తిస్త్వయాऽనుపలబ్ధాऽప్యాప్తవాక్యాద్దృఢప్రతిపన్నా, తథా మచ్ఛరీరాత్ప్రపఞ్చస్యోత్పత్తిం మమైవ వాక్యాదభ్యుపగచ్ఛేతి *కౌన్తేయ ఇత్యస్య భావః। *మచ్ఛరీరభూతాం.... తమశ్శబ్ద వాచ్యమితి స్వోక్తమర్థం భేషజాయమానయత్కిఞ్చనోక్తేర్మనోర్వచనేన సంవాదయతి-**యథాऽऽహేతి**। ఆసీదిదమ్ (మను1.8) ఇత్యాదికాయాం సప్తశ్లోక్యాం నారాయణస్యైవ పరమకారణత్వం బ్రహ్మాదేరశేషస్య తత్సృష్టత్వం చ

[తమస్ పరమాత్మలో ఏకీభవిస్తున్నది(ఒకటిగా అన్నట్లు కలిసిపోతుంది)] అని తమస్సనేది నామరూపవిభాగానర్హమై భగవత్స్వరూపంలో ఒకటిగా చెప్పబడుతున్నదికదా! (**కల్పక్షయే**) చతుర్ముఖుడి ఆయుస్సుచివర అయిన ప్రాకృత ప్రళయకాలంలో. 'సర్వభూతాని అని అన్నిపదార్థాలూ లయించటాన్ని ఎత్తుకొనటంచేతను, అవి మూలప్రకృతిలో లయిస్తాయని చెప్పటంచేతనూ ఇక్కడ బ్రహ్మయొక్క ఆయుస్సు అయిపోగానే కలిగే ప్రాకృతప్రళయమే భావించబడు తున్నదని స్పష్టం. 'కల్ప'శబ్దం బ్రహ్మయొక్క చివరిరోజుని చెప్పుతున్నట్టుగా చెప్పవచ్చు. లేదా, "కల్పముల చివరను" అనిప్రాకృతప్రళయాన్ని చెప్తున్నట్టుగాకూడా చెప్పవచ్చును.లేదా, కల్పశబ్దం బ్రహ్మయొక్క ఆయుస్సుని చెప్తుందనికూడా చెప్పవచ్చు. (**యాన్తి**)పొందుతున్నవి. "**సంహర్తా చ స్వయం ప్రభుః**" [వి.పు. 1.2.67] [సర్వేశ్వరుడే సమస్తాన్నీ సంహరిస్తున్నాడు] "**మనసైవ జగత్సృష్టిం సంహారం చ కరోతి యః**"[వి.పు. 5.22.15] [ఏ పరమాత్మ తన మనసుచేతనే(సంకల్పంచేతనే) లోకాన్ని సృష్టించటం, సంహరించటం కూడా చేస్తున్నాడో] అని ప్రమాణాలు చెప్పటంచేత, 'నా సంకల్పంచేత నేనే అన్నిపదార్థాలనూ మూలప్రకృతిలో లయించేటట్లు చేస్తున్నాను' అని అర్థం చెప్పుకోవాలి. అవి తామే లయిస్తున్నట్లు అర్థం చెప్పుకొనకూడదు. ఈ శ్లోకంలోనే ఉత్తరార్ధంలో '**అహం విసృజామి**' అని తానే వీటిని సృష్టిస్తున్నట్లు చెప్పటంచేత, సంహరించేవాడూ ఇతడే అని దానంతట అదే తెలుస్తుంది. (**తాని**) లయించిన ఆ పదార్థాలవంటి పదార్థాలనే. "**యథర్తుష్వృతులిఙ్గాని నానారూపాణి పర్యయే। దృశ్యన్తే తాని తాన్యేవ తథా భావా యుగాదిషు॥**"[వి.పు. 1.5.66] [ ఆయా ఋతువులలో ఆయా ఋతువులకు తగిన పలురకముల ఆయా చిహ్నాలు తిరిగి తిరిగి వస్తున్నట్లే, సృష్టికాలంలోకూడా పదార్థాలు ఒకే రీతిలో మళ్ళీమళ్ళీ వస్తున్నవి] అని చెప్పబడింది గదా! (**కల్పాదౌ అహం విసృజామి**)సృష్టికాలం ప్రారంభంలో నేనే ఈ పదార్థాలను సృష్టిస్తున్నాను. (**కౌన్తేయ!**) కుంతీపుత్రా! కుంతికి కుమారుడవై పుట్టినవాడివి నువ్వు అని నీకు తలంపు రాకపోయినా, ఆప్తుల వాక్యంవలన నువ్వు నిశ్చయంగా తెలిసికొన్నట్లే, నాశరీరంలోంచి ఈ లోకం సృష్టింపబడిందని నా మాటవలన తెలిసికొను అని భావం. ఈ విషయం సర్వేశ్వరుడు చెప్పటం మాత్రమేకాదు, "**యద్వై కిఞ్చ మను రవదత్ తద్భేషజమ్**"[యజు][మనువు చెప్పినదంతా ఔషధమే] అని వేదంవలనకూడా కీర్తించబడిన మనుభగవానుడుకూడా తమ స్మృతి ఆరంభంలో "**ఆసీదిదం తమోభూతమ్**" అని ప్రళయకాలంలో ఇవన్నీ మూలప్రకృతిలో లయించియున్నాయని చూపి, "**సోభిధ్యాయ శరీరాత్ స్వాత్**' అని నారాయణుడు తన శరీరంనుండి సంకల్పించి సమస్తపదార్థాలనీ సృష్టించేడని చూపే ఏడు శ్లోకాలలో ఘోషించేడు గదా! ఈ విధంగా ప్రళయకాలంలో

**లీయతే, అక్షరం తమసి లీయతే (సు.2) *తమ ఆసీత్తమసా గూఢమగ్రే ప్రకేతమ్(అష్ట.2.8.9) ఇతి చ ॥7॥**

**ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునఃపునః।**
**భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్॥ 8**

**భా॥ స్వకీయాం విచిత్రపరిణామినీం ప్రకృతిం అవష్టభ్య- అష్టధా పరిణమయ్య ఇమం చతుర్విధం దేవతిర్యఙ్మనుష్యస్థావరాత్మకం భూతగ్రామం మదీయాయా మోహిన్యా గుణమయ్యాః**

సువ్యక్తముక్తమనుసన్ధేయమ్। కారణావస్థస్యాప్యచిద్ద్రవ్యస్య పరమాత్మశరీరతయాత్యన్తభిన్నత్వే తమశ్శబ్దవాచ్యత్వాదౌ చ మనోరుపబృంహణీయాం శ్రుతిం దర్శయతి-**శ్రుతిరపీ**తి॥ 7 ॥

8.తా.చం.। *విసృజామీత్యుక్తాయాస్సమష్టివ్యష్టిరూపాయాస్సృష్టేః ప్రకారః ప్రదర్శ్యతే- *ప్రకృతిం స్వామితి శ్లోకేన। *వికారజననీమజ్ఞరూపామజాం ధ్రువామ్। ధ్యాయతేఽధ్యాసితా తేన తన్యతే ప్రేర్యతే పునః। సూయతే పురుషార్థం చ తేనైవాధిష్ఠితం జగత్। గౌరనాద్యన్తవతీసా జనిత్రీ భూతభావినీ (మం.ఉ)ఇత్యాదిశ్రుత్యనుసారేణాస్య శ్లోకస్యార్థమాహ- **స్వకీయా**మితి। ఉపాదానద్రవ్యస్య కర్త్రాఽవష్టమ్భో హ్యధిష్ఠానమ్; తచ్చాభిమతకార్యవిశేషానుగుణమధ్యమావస్థాప్రాపణ మేవేత్యభిప్రాయేణోక్తమ్- **అష్టధా పరిణమయ్యే**తి। *భూమిరాపః(7.4) ఇత్యాదినా ప్రాగుక్తమష్టవిధత్వమ్। ఏవమర్థసిద్ధ- స్సమష్టిసృష్టిప్రకార ఉక్తః; భూతగ్రామశబ్దోఽత్ర దేవతాదిజాత్యవచ్ఛిన్నవ్యష్టిజీవస్తోమపరః, అచేతనపరత్వే ప్రకృతేర్వశాత్

సూక్ష్మమైయున్న ప్రకృతికూడా సర్వేశ్వరుడికి శరీరమై, ఆయనకంటే వేరైనదిగా ఉన్నదని "**యస్యావ్యక్తమ్ శరీరమ్**" [సుబాల.7][ఎవనికి అవ్యక్తం శరీరమైయున్నదో] "**అవ్యక్తం అక్షరే లీయతే, అక్షరం తమసి లీయతే**" [సుబాల.2] [అవ్యక్తదశలోనున్న అచిత్తు అక్షరదశలోనున్న అచిత్తులో లయిస్తున్నది. అక్షరదశలోనున్న అచిత్తు తమస్ అనబడే మూలప్రకృతిలో లయిస్తున్నది] "**తమ ఆసీత్ తమసా గూఢమగ్రే ప్రకేతమ్**"[యజు.అష్ట.2.8.9] [అప్పుడు తమస్ అనబడే మూలప్రకృతియే ఉండెను. పరమాత్మ తమస్సనే శరీరముతో ఉండెను] అని ఈ మనుస్మృతికి మూలమైన వేదవాక్యాలుకూడా చెప్తున్నవి కదా! ఈవిధంగా సమస్తపదార్థాలకూ ఉత్పత్తిలయములు(సృష్టి, సంహారములు) తనవలననే కలుగుతున్నవని కృష్ణుడిచేత చెప్పబడినది. 7

8.ప్రతిపదార్థం:- **స్వాం ప్రకృతిం** = (పలువిధములుగా పరిణమించు) నా మూలప్రకృతిని **అవష్టభ్య** = (ఎనిమిది విధములుగా) పరిణమించునట్లు చేసి, **ఇమం కృత్స్నం భూతగ్రామం** = (దేవాది చతుర్విధములుగా) ఈ జీవరాసులు పూర్తిగా **ప్రకృతేః వశాత్ అవశం** = మూలప్రకృతికి వశపడినందున తన వశమును కోల్పోవునట్లు **పునః పునః విసృజామి** = మరల మరల సృష్టిస్తున్నాను.

వ్యా.- వెనుకటి శ్లోకంలో "విసృజామి" అని చెప్పబడిన సమష్టివ్యష్టిరూపంలోనున్న సృష్టిప్రకారం ఈ శ్లోకంలో తెలుపబడుతున్నది."**వికారజననీమజ్ఞరూపామజాం ధ్రువామ్। ధ్యాయతే ఽధ్యాసితా తేన తన్యతే ప్రేర్యతే పునః। సూయతే పురుషార్థం చ తేనైవాధిష్ఠితం జగత్। గౌరనాద్యన్తవతీసా జనిత్రీ భూతభావినీ॥** [మంత్రికోపనిషత్ 1-3,4,5] [(పదకొండు ఇంద్రియాలు, అయిదు భూతములు అనే) వికారాలకు జన్మస్థానమై, ప్రకృతి మహదహంకారాలు, అయిదుతన్మాత్రలు అనే ఎనిమిదిరకాలదీ, జ్ఞానం లేనిదీ, ఉత్పత్తివినాశాలు లేనిదిగానున్న మూలప్రకృతి; అది పరమపురుషుడివలన సృష్టిసంకల్పమైన జ్ఞానంచేత తెలియబడుతున్నది; అతడిచేత అధిష్ఠించబడి విస్తరిస్తున్నది. సమష్టిభూతములుగా సృష్టించబడుతున్నది; ఆ పరమాత్మచేత అధిష్ఠించబడి (జీవులకి) భోగ్య భోగోపకరణభోగస్థానములైన పురుషార్థాలను సృష్టిస్తున్నది. ఆదిగాని అంతంగాని లేనిదీ పశువువంటి అది సమష్టిపదార్థాలనూ, వ్యష్టిపదార్థాలనూ సృష్టించుచున్నది] అని ఉపనిషత్తులో చెప్పబడిన అర్థాన్నే ఈ శ్లోకంలో వివరిస్తున్నాడు కృష్ణుడు. (**స్వాం ప్రకృతిం**) ఉపనిషత్తులో చెప్పినట్లు విచిత్రంగా పరిణమించేదై, నా ఈ మూల ప్రకృతిని. (**అవష్టభ్య**) ఎనిమిదివిధాలుగా పరిణమింపజేసి. ఉపాదానవస్తువైన ప్రకృతిని నిమిత్తకారణమైన

**ప్రకృతేర్వశాదవశం పునఃపునః కాలే కాలే విసృజామి ॥ 8 ॥**

**భా॥ ఏవం తర్హి విషమసృష్ట్యాదీని కర్మాణి నైర్ఘృణ్యాపాదనేన భగవన్తం బధ్నన్తీత్యత్రాహ-**

అవశమిత్యనేనానన్వయాత్। తస్య చతుర్విధస్య సావాన్తరభేదస్య సంగ్రహార్థః కృత్స్నశబ్దః। ఏవంవిధకార్యత్వే ప్రకృతిపరవశత్వే చ యోగ్యతాప్రదర్శనార్థం- *ఇమమితి నిర్దేశ ఇత్యభిప్రాయేణోక్తమ్-**ఇమం చతుర్విధ**మిత్యాది। చాతుర్విధ్యమేవ వివృణోతి-**దేవే**తి। ప్రకృతేర్వశాదిత్యనేనాభిప్రేతః- *ప్రకృతిం మోహినీం శ్రితాః(12) ఇత్యత్ర చ కణ్ఠోక్తో ఽవశత్వహేతుః- **మోహిన్యా** ఇత్యుక్తః। తత్రాపి హేతుర్గుణమయత్వం *త్రిభిర్గుణమయైః(7.13) ఇత్యాదినోక్తమ్। పునఃపునరిత్యనేన తదుత్పత్తిప్రలయోచితద్విపరార్ధసహస్రయుగాదిప్రతినియతానాద్యనన్తప్రవాహకాలావచ్ఛేదవిశేషో వివక్షిత ఇత్యభిప్రాయేణాహ- **కాలేకాల** ఇతి। **విసృజామి**-వివిధం సృజామి, విచిత్రనామరూపదేశకాలభోగాదియుక్తం కరోమీత్యర్థః ॥8 ॥

సర్వేశ్వరుడు అధిష్ఠించటమే అవష్టభ్యశబ్దంచేత చెప్పబడేదే అయినప్పటికీ, అది తాను కోరే వ్యష్టిసృష్టికి పూర్వమున్న మధ్యమసమష్టిసృష్టిదశని పొందించేదేగనుక, "ప్రకృతిని ఎనిమిదివిధాలుగా పరిణమింపచేసే సమష్టిసృష్టిని చేసి" అని ఇక్కడ అర్థం తీసుకొనబడింది. "అష్టరూపాం" అని ఇదివరకు ఉదహరించబడిన శ్రుతిలోనూ, '**భూమిరాపః**" (7.4) అనే గీతాశ్లోకంలోనూ ఈ సమష్టిసృష్టి చూపబడింది. ఇట్లు దీనివలన "**అవష్టభ్య**" అనే శబ్దంచేత అర్థసిద్ధమైన సమష్టిసృష్టి చెప్పబడింది. ఇక వ్యష్టిసృష్టిని తరువాత చూపుతున్నాడు. (**ఇమం కృత్స్నం భూతగ్రామం**) శాస్త్రాలవలననూ, ప్రత్యక్షంగానూ కనబడే దేవ, మనుష్య, తిర్యక్ (పెరగటం అంటే రూపం కుంచించుకొని వేరువిధంగా మారిపోయే జంతువులు, పక్షులు), స్థావరం(చెట్లు, తుప్పలు,లతలు) అనబడే నాలుగురకములైన జీవరాసులన్నింటిని. భూతగ్రామశబ్దం పంచభూతాలనే అచేతనపదార్థాలనో, లేక చేతనాచేతనపదార్థాలన్నింటినో చెప్తున్నట్టు అర్థం చెప్పుకొంటే, "**అవశం**"(తనవశము లేనిది), '**ప్రకృతేర్వశాత్**" (ప్రకృతికి వశపడినది) అని చెప్పటం అచేతనాలవిషయంలో కుదరదుగనుక, "భూతగ్రామ'శబ్దం ఇక్కడ పలువిధాలైన శరీరాలుగల జీవ సమూహాన్ని చెప్తున్నట్లుగా అర్థంతీసుకోవాలి. "కృత్స్నం" అని ఒక్కొక్కరకంలోనూ వేరువేరురకాలైన దేవ,మనుష్య, తిర్యక్,స్థావరాలనే నాలుగురకాల శరీరాలుగల జీవులందరినీ చూపుతున్నది. "**ఇమం**" అని ప్రత్యక్షం, అనుమానం, శాస్త్రం అనే మూడు ప్రమాణాలచేతనూ వీరు తెలియబడుతున్నారు అని తెలుపబడుతున్నది. మున్ముందు చెప్పబడే వీరందరూ ప్రకృతికి వశపడినవారుగను, సృష్టించబడేవారుగానూ ప్రమాణాలవలన తెలియబడుతున్నారని భావం. (**ప్రకృతేః వశాత్ అవశం**) "**త్రిభిర్గుణమయై ర్భావైః**"(7.13) అనే శ్లోకంలో ఏడవ అధ్యాయంలోనున్నూ, "**ప్రకృతిం మోహినీం శ్రితాః**"[9.12], [మత్తుకలిగించే రాజస,తామస స్వభావాన్ని పొందినవారు] అని తరువాతరాబోయే శ్లోకంలోకూడా చెప్పినట్లు మూడుగుణాలచేతనూ మోహంలో పడేటట్లుచేసే నాయొక్క మూలప్రకృతికి వశపడి యున్నందున తమతమ వశంఅనేది వాటికి పోయిందన్నమాట. (**పునఃపునః విసృజామి**) వెయ్యి చతుర్యుగాలను ఒకరోజుగాగల నూరుసంవత్సరాలుగల బ్రహ్మగారి ఆయుస్సైన ఒక్కొక్క కల్పంలోనూ మళ్ళీమళ్ళీ పలువిధాలుగా సృష్టిస్తున్నాను. అనాదీ అనంతమూ అయిన కాలంలోనున్న ప్రతీ బ్రహ్మకల్పంలోనూ, విచిత్రమైన నామము, రూపమూ, దేశం, కాలం, భోగం మొదలైనవాటిని కలిగియుండేటట్లు సృష్టిస్తున్నాను. (**ప్రకృతేర్వశాత్ అవశం విసృజామి**) ప్రకృతికి వశపడియున్నందువలన తనవశాన్ని పోగొట్టుకొన్న విధంగా నా లీలకి అంగంగా సృష్టిస్తున్నాను అని క్రియావిశేషణంగా తీసుకొన్నప్పుడు, అర్థం. (**ప్రకృతేర్వశాత్ అవశం భూతగ్రామం**) అని భూతగ్రామవిశేషణంగా తీసుకొన్నప్పుడు, "**పునఃపునః విసృజామి**" అంటే- విచిత్రమైన శరీరేంద్రియాలు మొదలైనవాటిని గలవిగా జీవ సమూహాన్ని, అని అర్థం. 'వీరు ఎప్పటికైనా నన్నుపొందలేరా?' అనే ఆశచేత మళ్ళీ మళ్ళీ సృష్టిస్తాను అని అర్థం వస్తుంది. "**శోమ్బాతు ఇప్పల్లురువైయెల్లామ్ పడర్విత్త విత్తా** – ఈ బాధలన్నింటినీ తలుచుకొని భయపడి వెనక్కి తగ్గిపోకుండా, దేవ,మనుష్యాదిరూపాలుగల ఈ జీవులను సృష్టించి, వ్యాపింపజేసిన జగత్కారణభూతుడా!" (పె.తి.వం.18), "**ఒన్డియొన్డి ఉలకమ్ పడైత్తాన్**– మనసును మళ్ళీమళ్ళీసమాధానపరచుకొని, లోకాలను సృష్టించిన వాడు" (తి.వా.మొ. 3.9.10) ఇత్యాది శ్రీసూక్తులు ఇక్కడ అనుసంధేయాలు. 8.

**న చ మాం తాని కర్మాణి నిబధ్నన్తి ధనఞ్జయ!**
**ఉదాసీనవదాసీనమసక్తం తేషు కర్మసు ॥ 9**

**భా॥ న చ తాని- విషమసృష్ట్యాదీని కర్మాణి మాం నిబధ్నన్తి- మయి నైర్ఘృణ్యాదికం నాపాదయన్తి; యతః క్షేత్రజ్ఞానాం పూర్వకృతాన్యేవ కర్మాణి దేవాదివిషమభావహేతవః; అహం తు**

9.తా.చం.॥ *న చ మాం తాని కర్మాణీత్యనేన పుణ్యాపాపరూపకర్మవిషయమ్. తస్యాప్రస్తుతత్వేన *తానీతి పరామర్శాయోగాత్; సృష్టిసంహారాదేశ్చ ప్రసక్తత్వాత్తత్పరామర్శ ఏవోచితః; తస్య దోషరూపత్వమపి సృజ్యదేవాది-వైషమ్యాదినా దోయతితమితి తన్నిరాసార్థోఽయం శ్లోక ఇత్యభిప్రాయేణాహ-**ఏవం తర్హీ**తి। **సృష్ట్యాదీనీ**త్యాదిశబ్దేన స్థితిసంహారనిగ్రహానుగ్రహాదిసంగ్రహః। **నైర్ఘృణ్యాదీ**త్యాదిశబ్దేన పక్షపాతిత్వావ్యవస్థితత్వాది సంగృహ్యతే। నిబధ్నన్తీతి న సంసారరూపో బన్ధ ఉచ్యతే, జగత్సృష్ట్యాదేస్సంసారహేతుత్వాశ్రవణాత్. పరోక్తధర్మాధర్మసంబన్ధశఙ్కాప్రసఙ్గాభావాత్, దౌర్జన్యే సత్యపీశ్వరస్యనియామకాభావాత్; అతో నైర్ఘృణ్యాదిరూపదోషానుబన్ధ ఏవాత్ర శఙ్కితః ప్రతిషిధ్యత ఇత్యాహ-

9. ప్రతిపదార్థం: ***ధనఞ్జయ!*** = అర్జునా! ***తాని కర్మాణి*** = ఆ (సృష్టి మొదలైన) కర్మలు ***ఉదాసీనవత్ ఆసీనం*** = ఉదాసీనుడువలె ఉన్న ***తేషు కర్మసు అసక్తం*** = ఆ(సృష్టి మొదలైన) కర్మలవలన కలుగు వైషమ్యంలో ఆసక్తిలేనివాడనైన ***మాం*** = నన్ను ***న చ నిబధ్నన్తి*** = (వైషమ్యం, నైర్ఘృణ్యం మొదలైన దోషాలను కలిగించి) బంధించుట లేదు.

వ్యా. "వెనుకటి శ్లోకాల్లో చెప్పినట్లుగా, ఎన్నో రకాలైన హెచ్చుతగ్గులుగల జీవులను నువ్వే సృష్టించి, రక్షించి, సంహరించేవాడివైతే, ఆ సృష్టి మొదలైన కార్యాలు నీకు కారుణ్యరాహిత్యాన్ని, పక్షపాతం మొదలైన ఎక్కువతక్కువలను కలిగించి, నిరతిశయమైన నీ మహత్త్వాన్ని నాశం చేస్తాయే" అని అర్జునుడికి అనిపించిట్లు భావించి, ఆ దోషాలు తనకి కలగలేవని వివరిస్తున్నాడు ఈ శ్లోకంలో వివరిస్తున్నాడు. "**న చ మామ్**" అన్నచోట 'చ'కారం, తుకారార్థం గలది, వెనుకటి శ్లోకంమీద వచ్చే ఈ అనుమానాన్ని తొలగిస్తున్నది. (**తాని కర్మాణి**) వెనుకటి శ్లోకాల్లో చెప్పబడిన ఎక్కువతక్కువలుగల సృష్టి, స్థితి, సంహారం, నిగ్రహం, అనుగ్రహం, వాటి కారణంగా నరకాన్నివ్వటం, మోక్షం మొదలైన గొప్పపదవులని ప్రసాదించటం మొదలైన కార్యాలు. పుణ్యాపాపకర్మలగురించి వెనకటి శ్లోకాల్లో ప్రస్తావించలేదుగనుక ఇక్కడ "**తాని కర్మాణి**" (ఆ కర్మలు) అని వాటిని చెప్పటం కుదరదు. కనుక, వెనుకటి శ్లోకంలో చెప్పబడిన సృష్టిసంహారాది కర్మలనే ఇక్కడ "**తాని కర్మాణి**" అని చెప్పుకొనటమే ఉచితం. (**మాం న నిబధ్నన్తి**) కరుణలేకపోవటం, పక్షపాతం, చాంచల్యంగల మనస్సుగలవాడిగా ఉండటం, మొదలైన దోషాలువచ్చి నన్నుబంధించవు. నా మహత్త్వాన్ని నశింపచేయవని భావం. (**న నిబధ్నన్తి**) ఇక్కడ 'సంసారరూపమైనబంధాన్ని కలిగించటం లేదు' అని అర్థం చెప్పటం పరమాత్మవిషయంలోగనుక కుదరదు. ఎందుకంటే, జగత్సృష్ట్యాది పరమాత్మకార్యాలను ఆయనకి సంసారానికి కారణమౌతున్నాయని ఏ శాస్త్రంలోనూ చెప్పబడలేదు. శంకరభాష్యంలో చెప్పబడినట్లు ధర్మాధర్మసంబంధం కలుగుతున్నట్లు అనుమానించటానికికూడా ఆస్కారమే లేదు. అధర్మంగాకనిపించే కార్యాలను సర్వేశ్వరుడుచేసినా, ఆయనని బంధించటానికిఎవరికీ సాధ్యంకాదు అనేవిషయం స్పష్టం. కనుక, "ఎక్కువతక్కువలున్న సృష్టి మొదలైవాటివలన పరమాత్మకి కరుణారాహిత్యం మొదలైన దోషాలువచ్చి, సర్వేశ్వరుడి మహత్త్వాన్ని నాశనంచేస్తాయే" అనేసందేహం కలగటానికి ఆస్కారమే ఇక్కడ తొలగించ బడుతున్నదనే మనంచెప్పుకోవాలి. (**ధనఞ్జయ**) క్షత్రియధర్మాన్ననుసరించి నువ్వు ఎంతోమంది రాజులను జయించి, వారి సంపదలను మీవిగా చేసుకొన్నప్పటికీ, స్వధర్మమై ఈ కార్యం నీకు పాపాన్ని ఎలా కలిగించదో, అదేవిధంగా నేను చేసే ఈ సృష్ట్యాదికార్యాలుకూడా నాకు దోషాలను కలిగించలేవు అని భావం. వైషమ్యాది దోషాలు ఎలా కలిగించవో ఉత్తరార్ధంలో వివరిస్తున్నాడు. (**తేషు కర్మసు అసక్తం మాం**) ఆ సృష్ట్యాదికార్యాలవలన కలిగే ఎక్కువ-తక్కువలలో ఆసక్తిలేని నన్ను. ఆ ఎక్కువతక్కువలకి ముఖ్యకారణం కానివాడిని నేను అని అర్థం. దేవ, మనుష్య

**తత్ర వైషమ్యే అసక్తః తత్ర ఉదాసీనవదాసీనః; యథాహ సూత్రకారః– వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్**

**మయీతి।** **చ**శ్శఙ్కానివృత్త్యర్థః। సృష్టివైషమ్యే ప్రయోజకమభిప్రేతమాహ-**యత** ఇతి। *స్వశక్త్యా వస్తు వస్తుతాం (వి.పు.1.4.52) *కర్మభిర్భావితాః పూర్వైః (వి.పు.1.5.28), *ఆబ్రహ్మస్తమ్బపర్యన్తా జగదన్తర్వ్యవస్థితాః। ప్రాణినః కర్మజనితసంసారవశవర్తినః॥ (వి.ధ.104.23) *వాచికైః పక్షిమృగతామ్ (మను.12.9), *అవిద్యాకర్మసంజ్ఞాఽన్యా తృతీయాశక్తిరిష్యతే। యయా క్షేత్రజ్ఞశక్తిస్సా వేష్టితా నృప సర్వగా। సంసారతాపానఖిలానవాప్నోత్యతిసన్తతాన్। తయా తిరోహితత్వాచ్చ శక్తిః క్షేత్రజ్ఞసంజ్ఞితా । సర్వభూతేషు భూపాల తారతమ్యేన వర్తతే॥(వి.పు.6.7.62,63) ఇత్యాదిభిస్సిద్ధోఽయమర్థః। *తేషు కర్మస్వసక్త(మ్) ఇత్యుక్తే సతి, అకర్తృత్వాదిభ్రమస్స్యాదితి తన్నిరాసాయోక్తం-**తత్ర వైషమ్య** ఇతి। **అసక్తః**- ప్రయోజకత్వరూపసంబంధరహిత ఇత్యర్థః। అసక్తత్వే దృష్టాన్త ఉచ్యతే **ఉదాసీనవదాసీన** ఇతి। యథా

ఇత్యాది ఎక్కువతక్కువలకి వారివారి పూర్వజన్మలలో వారు చేసిన పుణ్యపాపకర్మలే ముఖ్యకారణాలవుతున్నాయిగనుక, వాటికి నేను ముఖ్యకారణం కాదని అంటున్నాడన్నమాట. **"నిమిత్తమాత్రమేవాసౌ సృజ్యానాం సర్గకర్మణి। ప్రధానకారణీభూతా యతో వై సృజ్యశక్తయః॥... నీయతే తపతాం శ్రేష్ఠ! స్వశక్త్యా వస్తు వస్తుతామ్॥"** [వి.పు. 1.4.51,52] [సృష్టించబడే దేవాదులను సృష్టించేవిషయంలో సర్వేశ్వరుడు నిమిత్తమాత్రుడుగనే (ఎక్కువతక్కువలకు అప్రధానకారణంగానే) ఉన్నాడు. జీవుల పూర్వకర్మలు, వాసనలే ఎక్కువతక్కువలకు ప్రధానమైన కారణాలు. మునిశ్రేష్ఠా! దేవాదిజీవులు తమతమపూర్వకర్మలనే శక్తిచేతనే ఆయా దేవాదిరూపాలను పొందుతున్నారు] **"కర్మప్రభావితాః పూర్వైః.... స్థావరాన్తాః సురాద్యస్తు ప్రజా బ్రహ్మన్! చతుర్విధాః"**[వి.పు. 1.5.28,29] [ఓ బ్రాహ్మణా! తమతమపూర్వకర్మవాసనలతోనున్న దేవ, మనుష్య, తిర్యక్, స్థావరములు అనబడే నాలుగురకాల జీవులును (సృష్టిసంహారాలకు) విషయమైనవారు], **"ఆబ్రహ్మస్తమ్బపర్యన్తా జగదన్తర్వ్యవస్థితాః। ప్రాణినః కర్మజనిత-సంసారవశవర్తినః॥"**[వి.ధ. 104.23] [బ్రహ్మనుండి గడ్డిపోచవరకును ఈ లోకములోనున్న జీవులందరునుతమ పూర్వకర్మలవలన కలిగిన సంసారజీవనములోనే తిరుగుచున్నారు] , **"వాచికైః పక్షిమృగతాం మానసైరన్త్యజాతితామ్। శరీరజైః కర్మదోషైః యాతి స్థావరతాం నరః॥"**[మను. 12.9] [మనుజుడు మనసుచే చేసిన పాపముచే మరుజన్మలో అల్పజాతిమనుజుడుగా పుట్టుచున్నాడు. వాక్కుచే పాపముచేసినచో, మరుజన్మలో పక్షి, మృగము, మొదలైన తిర్యక్కులుగా పుట్టుదురు. శరీరముచే చేసిన పాపకర్మలచే మరుజన్మలో చెట్లు, తుప్పలు, మొదలగు స్థావరములుగా పుట్టుదురు], **"అవిద్యాకర్మసంజ్ఞాఽన్యా తృతీయాశక్తిరిష్యతే। యయా క్షేత్రజ్ఞశక్తిస్సా వేష్టితా నృప సర్వగా। సంసారతాపానఖిలానవాప్నోత్యతిసన్తతాన్। తయా తిరోహితత్వాచ్చ శక్తిః క్షేత్రజ్ఞసంజ్ఞితా । సర్వభూతేషు భూపాల తారతమ్యేన వర్తతే॥[వి.పు. 6.7.62,63]** [ఓ రాజా! అన్ని శరీరములలోనూ వ్యాపించియున్న జీవులనెడి విష్ణుశక్తి, అవిద్య, కర్మ అనిచెప్పబడు శక్తులచే ఆవరింపబడియున్నది. అందువలన చాల క్రూరమైన సంసారతాపము లన్నింటిని అనుభవించును. ఆ కర్మచే ఆవరించబడినందున జీవులనెడి శక్తి, దేవాదిశరీరములలోనుండి, జ్ఞానానందములలో ఎక్కువతక్కువలను గలిగినదిగా కనబడుచున్నది] ఇత్యాది ప్రమాణాల్లో ఎక్కువతక్కువలకు కర్మమే ముఖ్యకారణమని తెలుపబడుతున్నది గదా! ఆ ఎక్కవతక్కువలలో తనకు ఆసక్తిఉండటానికి దృష్టాంతాన్ని చూపుతున్నారు– (**ఉదాసీనవత్ ఆసీనం మాం**) ఆ ఎక్కువతక్కువల విషయంలో ఉదాసీనుడివలె ఉండే నన్ను, సృష్ట్యాది కర్మలు వైషమ్య నైర్ఘృణ్యాదులను కలిగించి బంధించటం లేదని పూర్వార్థంతో కలిపి చెప్పుకోవాలి. ఒక కార్యంలో ఉదాసీనుడైనవాడు, ఆ కార్యానికి ఎలా ముఖ్యకారణంకాకపోతాడో, అలాగనే జగత్సృష్ట్యాదులని చేసేవాడినైనా, నేను ఉదాసీనుడివలె ఎక్కువతక్కువల విషయంలో ముఖ్యకారణంకానివాడినై ఉన్నానని భావం. సృష్ట్యాదులకి ప్రధానకారణం సర్వేశ్వరుడే అయినప్పటికీ, వాటిలోనున్న ఎక్కువతక్కువలకి ఆయా జీవులు చేసే పుణ్యపాపకర్మలు ప్రధానకారణం అవుతున్నాయేతప్ప, సర్వేశ్వరుడు ప్రధానకారణంకాదని గమనించాలి. ఈ విషయాన్ని బ్రహ్మసూత్రకారులుకూడా 1.**"వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్ తథా హి దర్శయతి"** [బ్ర.సూ. 2.1.34]

**(బ్ర.సూ.2.1.34) న కర్మావిభాగాదితి చేన్నానదిత్వాత్ (35) ఇతి ॥ 9 ॥**

**మయాఽధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్ ।**
**హేతునాఽనేన కౌన్తేయ! జగద్ధి పరివర్తతే ॥ 10**

**భా॥ తస్మాత్ క్షేత్రజ్ఞకర్మానుగుణం మదీయా ప్రకృతిస్సత్యసఙ్కల్పేన మయాఽధ్యక్షేణ ఈక్షితా** కస్మింశ్చిత్కర్మణి ఉదాసీనస్తత్ర ప్రయోజకత్వరూపసంబంధ- రహితః;తథా కర్తాఽప్యసౌ తస్మిన్నంశే ఉదాసీనవదాసీన ఇత్యర్థః। తేన కర్మానుష్ఠానదశాయామీశ్వరస్య వైషమ్యాదుదాసీనత్వమేవోచ్యతే। విషమసృష్టేః కర్మసాపేక్షత్వే జీవానాం తత్కర్మ-ప్రవాహాణాం చ అనాదితయా ప్రలయాకాలేఽపి తత్సద్భావే సూత్రద్వయం దర్శయతి **యథాఽఽహేతి** ॥ 9 ॥

10.తా.చం.॥ యది కర్మానుగుణా విషమసృష్టిః, తర్హి ప్రకృతిరవ పరిణామశీలా తదనుగుణం పరిణమతాం, కిం త్వయేత్యత్రోచ్యతే-**మయాఽధ్యక్షేణే**తి। *సర్వభూతానీత్యుపక్రాన్తస్వసఙ్కల్పాధీనసృష్టిప్రలయోపసంహారతాద్యోతనా-యాహ--**తస్మా**దితి। *మయాఽధ్యక్షేణేతి పదద్వయాభిప్రేతం శ్రౌతమర్థమాహ-**సత్యసఙ్కల్పేన....ఈక్షితా**-ఇతి। *కర్మాధ్యక్షస్సర్వభూతాధివాసః (శ్వే.6.11) *యో అస్యాధ్యక్షః (ఋ.7.7.10.1.17), *ధ్యాయతేఽధ్యాసితా తేన(మం,ఉ)

[(దేవాది తారతమ్యాలున్న సృష్టిచేత) పక్షపాతమూ, కరుణారాహిత్యము (పరబ్రహ్మానికి) కలుగవు; ఎందువలన అంటే, (ఎక్కువతక్కువలున్న సృష్టి) కర్మనిబట్టి ఉంటుందిగనుక; శ్రుతికూడా ఈ విషయాన్నే చూపుతున్నది గదా!], 2. "**న కర్మావిభాగాదితి చేన్నానాదిత్వాదుపపద్యతే చాప్యుపలభ్యతే చ**"[బ్ర.సూ. 2.1.35] ["సృష్టి కాలంలో కర్మం లేదు, ఆకాలంలో బ్రహ్మం తప్ప మరేదీ లేదని శ్రుతి చెప్పటంతో (జీవుడులేడు అని స్పష్టమవటం చేత)" అనిచెప్పటం సరికాదు; జీవుడు అనాదిగనుక(అనాది అయినప్పటికీ, బ్రహ్మమొక్కటే ఉన్నదనే శ్రుతికూడా) ఒప్పుకొంటుంది. (జీవుడు అనాది అని) శ్రుతిలోకూడా కనబడుతున్నది గదా!]. ఈవిధంగా ఎక్కువతక్కువలుగల సృష్ట్యాది తనకర్మలు కారుణ్యరహితత్వం, పక్షపాతం మొదలైన దోషాలని కలిగించి తన మహత్త్వాన్ని తగ్గించదని కృష్ణుడు చెప్పేదన్నమాట. 9

10.ప్రతిపదార్థం:**కౌన్తేయ!** = ఓ కుంతీపుత్రా! **ప్రకృతిః** = (నాదైన) మూలప్రకృతి **అధ్యక్షేణ మయా** = నాయకుడనైన నాచేత(నిలబెట్టబడినదియు) **సచరాచరం జగత్** = చరాచరములతోనున్న జగత్తు **సూయతే** = (జీవుల కర్మకు అనుగుణముగా) సృష్టిస్తున్నది **అనేన హేతునా** = (జీవుల కర్మానుగుణమైన నా సంకల్పమనెడి) ఈ కారణముచేత **జగత్** = వెనుక చెప్పబడిన లోకము **పరివర్తతే హి** = పుట్టటం, పెరగటం, నశించటంగా మారుతూంటుందికదా!

వ్యా.- "వెనుకటి శ్లోకంలో చెప్పబడినట్లు, కర్మానుగుణంగానే ఎక్కువతక్కువలుగల సృష్టి జరుగుతుంటే, పరిణామమే సహజలక్షణంగాగల మూలప్రకృతే కర్మానుగుణంగా మార్పుని పొందవచ్చుగదా! ఈశ్వరుడివైన నీకిక్కడ ఏంపని?" అని అర్జునుడు శంకించేదని ఈ శ్లోకాన్ని చెప్తున్నాడు. (**అధ్యక్షేణ మయా ప్రకృతిః సూయతే**) నాదైన ప్రకృతి జీవులకర్మానుగుణంగానే పరిణమిస్తూన్నా, అప్రతిహతసంకల్పం గల స్వామిని అయిన నాచేత నిలబెట్టబడే ప్రకృతి సృష్టిని చేస్తోంది. "కర్మాధ్యక్షః సర్వభూతాధివాసః"[శ్వే. 6.11] [సృష్ట్యాది కర్మలకు నాయకుడనై, సమస్తపదార్థములలోనూ వ్యాపించిన పరమాత్మ],"**యోస్యాఽధ్యక్షః పరమే వ్యోమన్**"[ఋ. అష్ట. 2.8.9.66] [ఎవడు ఈ లీలావిభూతికి స్వామిన్నీ, నిత్యవిభూతి అయిన పరమపదంలో వేంచేసియున్నాడో], "**ధ్యాయతే అధ్యాసితా తేన తన్యతే**"[మం. ఉ. 1.4] [ఆ పరమాత్మవలన అధిష్ఠించబడిన మూలప్రకృతి ఆయన సంకల్పంవలన తెలియబడి విస్తరింపబడుచున్నది] ఇత్యాది ప్రమాణాలు ఇక్కడ అనుసంధేయాలు. అధ్యక్షశబ్దం "నాయకుడు" అనే అర్థంగలది. '**అధికం అశ్నుతే ఇతి అధ్యక్షః**' [ఎక్కువభాగాన్ని పొందేవాడు ఎవడో అతడు అధ్యక్షుడు]అని కొందరు చెప్తారు. ప్రకృతి దేనిని సృష్టిస్తున్నది? అంటే (**సూయతే సచరాచరం జగత్**) ఉత్తరార్థంలో ఉన్న

**సచరాచరం జగత్సూయతే। అనేన క్షేత్రజ్ఞకర్మానుగుణ మదీక్షణేన హేతునా జగత్పరివర్తత ఇతి మత్స్వామ్యం సత్యసఙ్కల్పత్వం నైర్ఘృణ్యాదిదోషరహితత్వమిత్యేవమాదికం మమ వసుదేవసూనోః ఐశ్వరం యోగం పశ్య। యథాऽऽహ శ్రుతిః– అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః।**

ఇత్యాదికమత్ర భావ్యమ్। అధికమశ్రుత ఇతి అధ్యక్ష ఇతి కేచిత్। జగచ్ఛబ్దస్త్వత్రాప్యన్వేతవ్యః, పూర్వార్ధగతసచరాచరశబ్ద ఉత్తరత్రాపీత్యభిప్రాయేణ– **సచరాచరం జగది**త్యుక్తమ్। *సూయతే ఇత్యనేన *సూయతే పురుషార్థం చ(మం.ఉ) ఇత్యాదిశ్రుతిః స్మారితా। పూర్వార్ధే సృష్టిహేతుతయోక్తమేవోత్తరత్రాపి సంహారహేతుతయా *అనేన హేతునేతి పరామర్శార్థమ్; న పునః ప్రధానతయోపస్థితాऽపి సృష్టిః, తస్యాః ప్రలయాదికం ప్రత్యహేతుత్వాదిత్యభిప్రాయేణాహ –**అనేనే**తి। తేనాధ్యక్షశబ్దస్యాత్ర అవిక్రియదృశిమాత్రపరతాం వదన్తః ప్రత్యుక్తాః। కర్మవశాజ్జీవశేషభూతం ప్రపఞ్చం ప్రతి కథం తవ స్వామ్యమ్, కథం చ కారుణికస్యాపి కర్మపరతన్త్రతయా దుఃఖముత్పాదయితుస్సత్యసఙ్కల్పతేత్యత్రాహ– **మత్స్వామ్య**మితి। *పశ్య మే యోగం(5) ఇత్యుపక్రాన్తనిర్వహణరూపతాప్రదర్శనాయ **మమే**త్యాదికమ్। *అవజానన్తి మామిత్యనన్తరశ్లోకస్థాస్మాచ్ఛబ్దానుసన్ధానవశాత్ *మే ఇత్యేతన్నిరతిశయసౌలభ్యసంఛాదితేశ్వరభావమవతారమభిప్రైతీతి

"జగత్"అనే పదాన్ని ఇక్కడను, ఇక్కడున్న సచరాచరం అనే పదాన్నిఅక్కడనూ కలిపి చెప్పుకోవాలి. అచరములు (కదలనివి, స్థావరములు), చరములు (కదులుతూండేవి, జఙ్గమములు)–వీటితో నిండియున్న లోకాన్ని మూలప్రకృతి సృష్టించిందన్నమాట. సూయతే అనే శబ్దంతో "సూయతే పురుషార్థమ్ చ తేనైవాధిష్ఠితం జగత్" [మం.ఉ.1.4] [ఈ పరమాత్మచేత అధిష్ఠించబడిన మూలప్రకృతి– అంటే పదార్థాలూ, ప్రేమ అనే పురుషార్థాలూ, (వీటిని ప్రసాదించే లోకాన్నీ సృష్టిస్తున్నది)]అనిచెప్పే ఉపనిషద్వాక్యం జ్ఞప్తికి వస్తున్నది. ఈ భగవత్సంకల్పమే లోకసంహా–రాదులకు కారణమౌతున్నదని శ్లోకోత్తరార్థంలో ఇక చూపుతున్నాడు. (అనేన హేతునా) జీవుల కర్మానుగుణంగా నా సంకల్పమనే వెనుకచెప్పిన కారణంవలననే. పూర్వార్ధంలో ప్రకృతిచేత చెయ్యబడే సృష్టియే ప్రధానంగా చెప్పబడినప్పటికీ, ఆ సృష్టి అనేది సంహారానికి కారణంకాదుగనుక, ఆ సృష్టికి కారణమైన సంకల్పమే ఇక్కడ సంహారానికి కారణంగా చెప్పబడుతున్నదని గ్రహించాలి. ఈవిధంగా ఈ లోకంలో లోకంతాలూకు సృష్టిసంహారాలకి మూలకారణమైనవాడే అధ్యక్షుడనే పరమాత్మ అని చెప్పబడుతున్నందువలన వికారంలేని కేవలజ్ఞానమాత్రమైనది 'అధ్యక్ష'శబ్దంచేత చెప్పబడుతున్నదని చెప్పే అద్వైతులపక్షం ఇక్కడ అనాదరించ బడిందన్నమాట. (జగత్ పరివర్తతే హి) లోకం స్థితి,సంహారాది ఇతరదశలనికూడా మరలమరల పొందుతున్నదిగదా! ఏడవ శ్లోకంలో "సర్వభూతాని ....'అని "తన సంకల్పాధీనంగానే ప్రకృతియొక్క సృష్టిసంహారాదులు జరుగుతున్నవి" అని ఆరంభించబడిన విషయం దీనితో పూర్తి అవుతున్నది. అయిదవ శ్లోకంలో "పశ్య మే యోగమైశ్వరమ్"[ఈశ్వరుడనైన నాకు చెందిన మహత్త్వాన్ని చూడవయ్యా!] అని ఆరంభింపబడిన మహత్త్వాల నిరూపణంకూడా ఈ శ్లోకంతో పూర్తవుతున్నది. అవి ఏవి అంటే – కర్మానుగుణంగా లోకం సృష్టించబడి, రక్షించబడి. సంహరించబడుతున్నప్పటికీ, ఇతడే మూలప్రకృతికి అధ్యక్షుడై, వీటిని చెయ్యటంచేత ఇతడి స్వామిత్వానికీ, అప్రతిహతమైన సంకల్పంగలిగి యుండటమనే లక్షణానికీ అడ్డు లేదు. కర్మానుగుణంగానే ఇతడు ఎక్కువతక్కువలున్న సృష్టులని చెయ్యటంచేత కారుణ్యరాహిత్యమూ మొదలైన దోషాలూ ఇతడికి కలుగవు. తరువాతిశ్లోకంలో చెప్పబడేదీ, వసుదేవుడికి కుమారుడుగా పుట్టటం అనే అవతారసౌలభ్యమూ ఇక్కడ చెప్పబడే పరత్వంతో కలిసి ఇతడికి పూర్తిని కలిగించింది. "ఈ గుణాలన్నింటినీ చూడవయ్యా"అని ఈ ఆరుశ్లోకాల్లో కృష్ణుడు అర్జునుడికి చూపేడన్నమాట. "యుజ్యతేఇతి యోగః" [ఏది స్వరూపంతో చేరుతున్నదో అది యోగమైనది] అనే వ్యుత్పత్తితో యోగశబ్దం గుణాలని చూపుతున్నది. (హి) మూలప్రకృతి ఈశ్వరుడిచేత నిలబెట్టబడియే పరిణామాన్ని పొందుతున్నది అనిన్నీ, జీవులు కర్మానుగుణంగా ప్రకృతివశులైనారనీ ఇక్కడ చెప్పబడే అర్థం శ్రుతిప్రసిద్ధం అని "హి"శబ్దం చూపుతున్నది. "అస్మాన్ మాయీ సృజతే విశ్వమేతత్ తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః। మాయాంతు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్।।"

**మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్॥ (శ్వే.4.9) ఇతి॥ 10 ॥**

**అవజానన్తి మాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్।**
**పరం భావమజానన్తో మమ భూతమహేశ్వరమ్ ॥ 11**

**భా॥ ఏవ మాం భూతమహేశ్వరం- సర్వజ్ఞం సత్యసఙ్కల్పం నిఖిలజగదేకకారణం పరమ-కారుణికతయా సర్వసమాశ్రయణీయత్వాయ మానుషీం తనుమాశ్రితం స్వకృతైః పాపకర్మభిర్మూఢా**

**వసుదేవసూనో**రిత్యుక్తమ్। ఏతేన *మనుష్యత్వే పరత్వం చ(13)ఇతి సంగ్రహశ్లోకాంశోఽనుసంహితః। యుజ్యత ఇతి వ్యుత్పత్త్యా స్వామ్యాదేరత్ర యోగశబ్దార్థతోక్తా। ప్రకృతేరీశ్వరాధీనపరిణామత్వే జీవానాం కర్మానుగుణప్రకృతివశత్వే చ శ్రుతిముదాహరతి-**యథాహే**తి॥ 10 ॥

11.తా.చం॥ మహాత్మనాం విశేషం వక్తుం మూఢానాం స్వభావ ఉచ్యతే- *అవజానన్తీతి శ్లోకద్వయేన। ప్రకృతసఙ్గత్యర్థమేవం శబ్దః॥ *భూతమహేశ్వరమిత్యస్య భావవిశేషణత్వాయోగాత్ వ్యవహితేనాపి, *మామ్ ఇత్యనే-నాన్వయః। భూతమహేశ్వరాదిశబ్దేనాభిప్రేతప్రదర్శనమ్-**సర్వజ్ఞ**మిత్యాది। మానుషీం-మనుష్యసంబంధినీమ్। మనుష్య సజాతీయసన్నివేశవతీమిత్యర్థః। యథా హిరణ్మయమృణ్మయఘటయోర్ద్రవ్యవైజాత్యేఽపి సంస్థానసామ్యమ్, తద్వదత్రాపి।

[శ్వే.4.9][ఈ మూలప్రకృతినుండి ఆశ్చర్యకరమైన చేష్టలుగల పరమాత్మ ఈలోకాన్ని సృష్టిస్తున్నాడు. ఆ లోకంలో పరమాత్మకంటే వేరైన జీవుడు మాయ అనే ఆ ప్రకృతివలన బంధించబడియున్నాడు. మాయనిగల మాయావియే మహేశ్వరుడు అని తెలియవలెను] అని ఉపనిషత్తులో చెప్పబడిందిగదా! (**కౌన్తేయ!**) నువ్వు పాండురాజపత్నియైన కుంతియొక్క పుత్రుడవని ఎలా సత్యమో, అదేవిధంగా నన్ను అధ్యక్షుడిగాగల ప్రకృతివలననే ఈ లోకమంతా సృష్టించబడింది అనేదికూడా సత్యమని భావం. ఈవిధంగా ఈ శ్లోకంవరకు "**స్వమాహాత్మ్యం మనుష్యత్వే పరత్వం చ**"[గీ.సం.13]అని యామునులచే అనుసంధించబడిన సర్వేశ్వరమాహాత్మ్యం అనుసంధించబడిందన్నమాట.10

11. ప్రతిపదార్థం:**మూఢాః** = అజ్ఞానులు, **మమ** = నాయొక్క **పరం భావం** = గొప్పదైన స్వభావమును **అజానన్తః** = తెలియనివారై **భూతమహేశ్వరం** = అన్నిపదార్థములకును గొప్ప ఈశ్వరుడనై **మానుషీం తనుం ఆశ్రితం** = మనుష్యరూపమును ధరించినవాడనైన **మాం** = నన్ను **అవజానన్తి** = అవమానించుచున్నారు.

వ్యా. "**స్వమాహాత్మ్యం మనుష్యత్వే పరత్వమ్**" [గీ.సం.13] [తన మహత్త్వమును, మనుష్యుడై యున్నా, పరత్వంతోయుండే లక్షణమును]అని యామునులచే వెనుకటి శ్లోకమువరకును అనుసంధించుకొనబడినవి వివరించబడ్డాయి. ఈ రెండింటిలో మనుష్యత్వే పరత్వమును ఈ శ్లోకంలో వివరిస్తున్నాడు కృష్ణపరమాత్మ. పదమూడవ శ్లోకంనుండి "**మహాత్మనాం విశేషః**"[గీ.సం.13] అని యామునులచే అనుసంధించబడిన మహాత్ముల విశేషాన్ని వర్ణించటానికి ఉపకరించేవిధంగా మహాత్ములకు విరుద్ధంగాఉండే మూఢుల లక్షణాన్ని ఈ శ్లోకం, తరువాతి శ్లోకంలోనూ చూపుతున్నాడు. (**భూతమహేశ్వరం మాం అవజానన్తి**) సమస్తభూతాలకీ ఏకైకమైన సర్వనియంతగా ఉండే నన్ను అవమానిస్తున్నారు. ఇక్కడ 'భూత'శబ్దం "**భూ-సత్తాయాం**" అనే ధాతువునుండి వచ్చింది కనుక, సత్త(ఉనికి)గల సమస్తపదార్థాలనూ చెప్తున్నది. భూతాలన్నింటికీ ఈశ్వరుడు భూతమహేశ్వరుడైనాడు. కేవలం మహేశ్వరశబ్దం ప్రయోగిస్తే శివుడినిచెప్పేదిగా కొంతమంది భ్రమపడవచ్చునుగనుక "**భూతమహేశ్వరం**" అంటున్నాడు. "**యద్వేదాదౌ**"[తై.నా.10.24] అని ఆరంభమయే తైత్తిరీయ నారాయణవల్లి మంత్రంలో వేదానికి ఆదిలోనూ, అంతంలోనూ వచించబడే ఓంకారానికి కారణమైన అకారానికి అర్థమైన విష్ణువే మహేశ్వరుడు అని నిశ్చయించేసి, తరువాతిదైన 11వ అనువాకంలో అతడే బ్రహ్మ, రుద్రుడు, శివుడు, ఇంద్రుడు మొదలైనవారికి అంతర్యామిగా ఉండి పరబ్రహ్మమై, పరతత్త్వమై, పరమాత్మయైన నారాయణుడని నిర్ణయించబడిందిగదా! సమస్తలోకానికీ ఏకైకమైన సర్వనియామకుడుగా ఇక్కడ తనని చెప్పటంచేత పరత్వమునకు

**అవజానన్తి – ప్రాకృతమనుష్యసమం మన్యన్తే। భూతమహేశ్వరస్య మమ అపారకారుణ్యౌదార్యసౌశీల్య-వాత్సల్యనిబన్ధనం మనుష్యత్వసమాశ్రయణలక్షణమిమం పరం భావమజానన్తో మనుష్యత్వసమాశ్రయణ-మాత్రేణ మామితరసజాతీయం మత్వా తిరస్కుర్వన్తీత్యర్థః॥ 11 ॥**

ఇదం చ మత్యాదితన్వాశ్రయణస్యాప్యుపలక్షణమ్ । మౌఢ్యస్యాపీశ్వరాధీనత్వేనతద్దోషవ్యుదాసాయ-**స్వకృతైః పాపకర్మభిః** ఇత్యుక్తమ్। అవజ్ఞాకారణం దర్శయతి-**ప్రాకృతే**తి। పరం భావమజానన్త ఇత్యనేన భ్రమహేతోర్భేదాగ్రహస్య కథనమ్। మానుషీం తనుమాశ్రితమితి తు సాదృశ్యస్య; తాభ్యాం ప్రాకృతమనుష్యసజాతీయతాభ్రమః; తతశ్చ యథాకథఞ్చి-త్తృతీయమానోత్కర్షాపహ్నవేన నికర్షాపాదనరూపావజ్ఞా; తదేతదఖిలం విశదయతి- **భూతమహేశ్వరస్యే**తి। మనుష్యత్వసమాశ్రయణలక్షణమితి-అజహత్స్వస్వభావస్య అనితరసాధారణమేవంవిధమనుష్యత్వాశ్రయణమపి వస్తుతః పరత్వానుప్రవిష్టమితి భావః॥ 11 ॥

12.తా.చం.॥ *మోఘాశా ఇతి శ్లోకేన ప్రస్తుతస్య హేతుఫలే ప్రతిపాద్యేతే। మోహనప్రకృత్యాశ్రయణం హి

అంగమైన సర్వజ్ఞత్వం(అన్నింటినీ తెలిసినవాడుగా ఉండం), సత్యసఙ్కల్పత్వం(అడ్డులేనిసంకల్పం గలవాడుగా ఉండటం), సమస్తలోకానికీ ఒకే కారణుడై ఉండటం మొదలైన గుణాలు ఇక్కడ తెలుపబడుతున్నాయి. "**భూత-మహేశ్వరమ్**" అనే ధర్మిని చెప్పే శబ్దాన్ని "**పరం భావం**" అనే ధర్మాన్ని చెప్పే శబ్దంతో చేర్చి అర్థం చెప్పటం కుదరదుగనుక, పూర్వార్ధంలోనున్న '**మాం**' అనే శబ్దంతో చేర్చి అర్థం చెప్పబడింది. (**మానుషీం తనుం ఆశ్రితం మాం మూఢా అవజానన్తి**) పరమకారుణికుడుగనుక, ఈ లీలావిభూతిలోనున్నవారు ఆశ్రయించటానికి మనుష్య-రూపంవంటి రూపంతో జన్మించిన నన్ను తమ పాపకర్మలవలన అజ్ఞానులు అవమానిస్తున్నారు. ప్రాకృతమనుష్యుల వంటివాడేనని భావిస్తున్నారు. (**మూఢాః అవజానన్తి**) బంగారుకలశాన్ని కుండగా ఉండే లక్షణంతో అదికూడా సామాన్యమైన మట్టికుండే అని భావించినట్లు నా అప్రాకృతదివ్యశరీరాన్నీ మిగతా మనుష్యుల ప్రాకృతశరీరంవలెనే చూడటానికి ఒకలాగే ఉన్నదిగనుక వాటితో సమానమైనదేనని భావిస్తున్నారు. ఇక్కడ "మానుషీం తనుం" అన్నది "**మీనోడు ఆమై, కేళ్ఴల్ అరి**-మీనరూపియై, కూర్మరూపమై, వరాహరూపమై, నరసింహరూప" [పె.తి.మొ. 8. 8. 10] అని చెప్పబడిన చేప, తాబేలు, వరాహము, సింహము మొదలైన రూపాలకిన్నీ ఉప-లక్షణం. "**మూఢాః**" అని చెప్పబడిన వీరి అజ్ఞానానికి, వీరిని సృష్టించిన సర్వేశ్వరుడైన ఇతడే కారణమంటే, వీరి పూర్వజన్మలలో వీరు చేసిన పాపాలే వీరిని ఈవిధంగా పుట్టించేడుగనుక, వీరి అజ్ఞానానికి వీరు చేసిన పాపాలే కారణమౌతున్నవి. కనుక, ఇతడి దోషంలేదు. ఇక వీరు ఈవిధంగా భ్రమపడటానికి కారణాన్ని శ్లోకంలో మూడవపాదం చెప్తున్నది. (**మమ పరం భావం అజానన్తః**) ఏడులోకాలూ ఏకఛత్రాధిపత్యంగా నడిపిస్తూండే సర్వనియంతయై, అపారమైన కరుణ, ఔదార్యం, తక్కువవారితో సులువుగా కలిసిమెలిసిపోయే సౌశీల్యము, ఆశ్రితుల దోషాలని లెక్కలోకి తీసుకొనకపోవటం, గమనించినా వాటిని గుణాలుగా స్వీకరించటం మొదలైన లక్షణాలుగల వాత్సల్యమనే నాగుణాలవలన నేను మనుష్యరూపాన్ని స్వీకరించటమనే ఈ మహత్త్వాన్ని తెలియనివారు వీరు. దీనివలననే ఇతరమనుష్యులరూపానికీ,నాయొక్క అప్రాకృతవిగ్రహానికీ భేదం తెలియక భ్రమిస్తున్నారు అని భావం. ఈ భ్రమచేతనే, నేను మనుష్యరూపాన్ని ధరించియుండటాన్నిమాత్రం దర్శించి, పరత్వంతోనున్న నా ఈ సౌలభ్యం నాకు మహత్త్వాన్నే ఇస్తున్నది అని తెలియక, నన్ను ఇతరప్రాకృతమనుష్యులతో సాటియైనవాడుగా భావించి, అవమానిస్తున్నారు అని శ్లోకానికి పరమతాత్పర్యం. "**పితా పుత్రేణ పితృమాన్ యోనియోనౌ నావేదవిన్మనుతే తం బృహన్తమ్॥**" [యజు.కాటక. 3. 9. 55] [సమస్తలోకాలకీ తండ్రియై యున్నవాడు తనపిల్లలలో ఒకడిని తండ్రిగా భావించి ఒక్కొక్క జన్మలోనూ పుడుతున్నాడు. వేదం తెలియనివాడు అతడే పరమాత్మ అని తెలిసికొనలేడు] అనే వేదవాక్యపు అర్థం ఈ శ్లోకంలో వివరించబడింది. 11

**మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః ।**
**రాక్షసీమాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః ॥ 12**

**భా॥ మమ మనుష్యత్వే పరమకారుణ్యాదిపరత్వతిరోధానకరీం రాక్షసీమాసురీం చ మోహినీం ప్రకృతిమాశ్రితాః, మోఘాశాః-మోఘవాఞ్ఛితాః-నిష్ఫలవాఞ్ఛితాః, మోఘకర్మణః-మోఘారమ్భాః, మోఘజ్ఞానాః-సర్వేషు మదీయేషు చరాచరేష్వర్థేషు విపరీతజ్ఞానతయా నిష్ఫలజ్ఞానాః, విచేతసః- తథా సర్వత్ర**

మోఘాశత్వాదౌ హేతురితి పూర్వముత్తరార్ధవ్యాఖ్యా। **రాక్షసీం**-రక్షస్సమ్బన్ధినీం తామసీమ్; ఆసురీన్-అసురసంబంధినీం రాజసీం క్రోధలోభాదిమయీమిత్యర్థః। **ప్రకృతిం** - స్వభావమిత్యర్థః। *యజన్తే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః। ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజన్తే తామసా జనాః॥ (17.4) *మన్యే త్వాం రాక్షసం క్రూరమథవా తామసాత్మకమ్। యస్మాత్ క్షిపసి గోవిన్దం పాణ్డవం చ ధనఞ్జయమ్॥ (భా.భీ.66.31) ఇత్యాదిష్వివేతి ద్రష్టవ్యమ్। *మోహినీమిత్యనేన భగవత్పరత్వతిరోధానాదికమభిప్రేతమ్। *మోఘాశాః ఇతి సమాశాంశద్వయార్థకథనమ్ **మోఘవాఞ్ఛితా। నిష్ఫలవాఞ్ఛితా** ఇతి ఫలపర్యన్తకర్మస్వరూపాసిద్ధ్యభిప్రాయేణ **మోఘారమ్భా** ఇత్యుక్తమ్ । ఉపక్రమప్రభృతి నిష్ఫలప్రవృత్తయ ఇత్యర్థః। జ్ఞానస్య మోఘత్వం హి స్వాధీనప్రవృత్త్యభిమతఫలరాహిత్యమ్। తచ్చాయథార్థత్వనిబన్ధనమ్। తస్య చాత్ర విషయవిశేష

12. ప్రతిపదార్థం:-**మోహినీం** = (నాయొక్క గొప్పతనమును) కప్పివేయునది, **ఆసురీం రాక్షసీం ప్రకృతిం** = అసుర, రాక్షస స్వభావమును ***శ్రితాః*** = పొందినవారై **మోఘాశాః** = ప్రయోజనములేని కోరికలు గలవారై, ***మోఘకర్మాణః*** = ప్రయోజనములేని కర్మలను చేయువారై ***మోఘజ్ఞానాః*** = ప్రయోజనములేని(విపరీత)జ్ఞానముగలవారుగ ***విచేతసః చ ఏవ (భవన్తి)*** = యథార్థజ్ఞానరహితులుగనే అగుచున్నారు.

వ్యా. - వెనుకటిశ్లోకంలో మనుష్యరూపమును కలిగియుండుటనుబట్టి తనను అజ్ఞానులు అవమానిస్తున్నారు అని చెప్పేడు. ఆవిధంగా అవమానించటంవలన కలిగే ఫలితాన్ని ఈ శ్లోకంలో వివరిస్తున్నాడు. (**రాక్షసీం ఆసురీం చ మోహినీం ప్రకృతిం శ్రితాః**) సర్వేశ్వరుడనైన నేను పరమకరుణచేతనే మనుష్యరూపమును ఎత్తియున్నాననే విషయాన్ని కప్పివేసే రాక్షసస్వభావమైన తమోగుణాన్ని, ఆసురస్వభావమైన రజోగుణాన్ని పొందియున్నవారు. తమోగుణాన్ని ఎక్కువగాను, రజోగుణాన్ని తరువాతిదిగాను కలిగియుండటం రాక్షసస్వభావం, రజోగుణంఎక్కువగాను, తమోగుణం అంతకంటె తక్కువగానూ కలిగియుండటం ఆసురస్వభావం. ఇద్దరికీ సత్వగుణం చాలా తక్కువగా ఉంటుంది. రజస్తమోగుణాలచేత తొక్కివేయబడి బయటపడకుండా ఉంటుంది. "**యజన్తే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః। ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజన్తే తామసా జనాః॥**[17.4) [సాత్త్వికులు దేవతలను, రాజసులు యక్షులను, రాక్షసులను, వీరికంటెను వేరైన తామసులు భూతగణాలను, ప్రేతాలను ఆరాధిస్తారు]అనిన్నీ, "**మన్యే త్వాం రాక్షసంక్రూరమథవా తామసాత్మకమ్। యస్మాత్ క్షిపసి గోవిందం పాండవం చ ధనజయమ్॥**[భార.భీష్మ.66.31] [నువ్వు గోవిందుడిని, పాండుపుత్రుడైన అర్జునుడినీ, ఎదుర్కొంటున్నావు గనుక, తమోగుణంగల క్రూరమైన రాక్షసుడిగానే నేను భావిస్తాను] అని ఉద్ఘోషించే ప్రమాణాలు ఇక్కడ అనుసంధేయాలు. ఈవిధంగా, అజ్ఞానాన్ని కలిగించే తమోగుణాన్నీ, కామక్రోధలోభమోహమదమాత్సర్యాలని కలిగించే రజోగుణాన్నీ పొందినవారుగనుక సర్వేశ్వరుడినైన నేనే పరమకరుణచేత మనుష్యరూపాన్ని ధరించేను అనేవిషయం తెలియకనే కామం, క్రోధం మొదలైన దుర్గుణాలవలన నన్ను అవమానిస్తున్నారని భావం. ఇట్లు ఉత్తరార్ధంతో వెనుకటి శ్లోకంలో చెప్పిన అవమానించటానికి కారణం తెలుపబడుతున్నది. (**మోఘాశాః**) ప్రయోజనంలేని కోరికలుగలవారు. అన్ని కోరికలను ప్రత్యక్షంగాను, ఒక్కొక్కరి ద్వారాను నెరవేర్చే ఇతడిని అవమానించటంవలన, వీరికోరికలు నెరవేరకనే పోతాయి అని భావం. "జ్యోతిష్టోమం మొదలైన ఆయా కర్మలను

**విగతయాథాత్మ్యజ్ఞానాః, మాం సర్వేశ్వరమితరసమం మత్వా మయి యత్కర్తుమిచ్ఛన్తి, యదుద్దిశ్యానన్యాన్ కుర్వతే, తత్సర్వం మోఘం భవతీత్యర్థః॥ 12 ॥**

*మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతిమాశ్రితాః ।*
*భజన్త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాదిమవ్యయమ్ ॥ 13*

నిర్దేశాభావాద్యథాసంభవం సర్వవిషయత్వముచితమిత్యభిప్రాయేణాహ- **సర్వేష్వితి** వైపరీత్యం చలస్వతన్త్రే స్వతన్త్రత్వమ్, అన్యదీయే స్వకీయత్వమ్, అజడే నిత్యే జడత్వానిత్యత్వాదికమ్, అస్థిరే స్థిరత్వమిత్యాదిక ద్రష్టవ్యమ్। *మోఘజ్ఞానాః ఇతి జ్ఞానవిశేషస్య విహితత్వాత్తత ఏవ తత్కారణస్య చ నిషేద్ధుమశక్యత్వాత్ *విచేతసః ఇతి నిషేధస్తదతిరిక్తజ్ఞానపర ఇత్యభిప్రాయేణాహ- **సర్వత్ర విగతయాథాత్మ్యజ్ఞానా** ఇతి। నను మోఘాశత్వాదికమసిద్ధమ్, స్వర్గపశ్వాద్యభిలషితసిద్ధేః, తదుపాయభూతయాగాదిషు యథార్థజ్ఞానాచ్చేత్యత్రాహ-**మామితి**। అత్ర యథార్థజ్ఞానాభావాన్మోఘజ్ఞానత్వమ్, తత ఏవ మోఘాశత్వమోఘారమ్భత్వే ఇతి క్రమః ॥ 12 ॥

శాస్త్రప్రకారంగా చేస్తే స్వర్గాది ఫలాలు నెరవేరే తీరాలిగదా!" అంటే (**మోఘకర్మణః**) అన్నికర్మలకును ప్రత్యక్షంగానో లేక ఒక్కొక్కదేవత ద్వారానో ఫలాన్నిచ్చే ఇతడిని అవమానించటంవలన వీరు చేసే జ్యోతిష్టోమాది కర్మల ఆరంభంనుంచి క్రమంగా సిద్ధించకపోతుంది. కనుక, ఆ కర్మఫలమైన కోరికలును సిద్ధించవు. "జ్ఞానమున్న ప్రతివాడికీ అతడిజ్ఞానమే కోరికలను సాధిస్తుందిగదా!" అంటే (**మోఘజ్ఞానాః**) నా వైన చరాచరములన్నింటిలో విపరీతజ్ఞానమే గలవారేగనుక ప్రయోజనంలేని జ్ఞానం గలవారే వీరందరును. విపరీతజ్ఞానంగనుక, వీరి జ్ఞానం వీరికోరికలను సాధించివ్వదదని భావం. సాధారణంగా "**మోఘజ్ఞానాః**" అంటే అన్నివిషయాల్లోనూ విపరీతజ్ఞానమే గలవారు వీరని గ్రహించవలెను. సర్వేశ్వరుడిని అవమానించటంవలన వీరి జ్ఞానం స్వతంత్రంకాని చేతనాచేతనాలను స్వతంత్రవస్తువులుగా, నాకు చెందిన వీటినన్నింటినీ తమకి చెందినవిగా, జడంకాని అప్రాకృతమైన, నిత్యమైన నా దివ్యమంగళవిగ్రహాన్ని జడమైన ప్రాకృతమని, అనిత్యమని అస్థిరమైన ప్రాకృతవస్తువులను స్థిరములనిన్నీ భ్రమించి, ప్రయత్నాల్లో ఆశపెట్టుకొని, కోరిక నెరవేరనివారే అవుతారని గమనించవలెను. (**విచేతసః**) వెనుక చెప్పినట్లుగా, విపరీతజ్ఞానమేనిండుగా గలవారుగనుక, యథార్థజ్ఞానం అసలే లేనివారౌతారు. చేతస్ శబ్దం మనస్సుని చెప్తుందని అనుకొంటే, "మనసులేని వారు" అని బద్ధచేతనులను చెప్పటం కుదరదు. చేతస్శబ్దం చైతన్యాన్ని చెప్పుతుందని తీసికొంటే, విపరీతజ్ఞానమనే చైతన్యం వీరికి ఉన్నది గనుక చైతన్యం లేనివారని వీరిని చెప్పటమూ కుదరదు. కనుక, చేతస్ శబ్దం యథార్థజ్ఞానాన్ని చెప్తున్నదని తీసికొని, 'విచేతసః' అన్నపదానికి యథార్థజ్ఞానం లేనివారని అర్థం కుదురుతున్నది. వీరికి యథార్థజ్ఞానం లేదుగనుక, అన్నివిషయాల్లోనూ విపరీతజ్ఞానమే కలిగి, వీరు చేసే కర్మలు నిష్ప్రయోజనాలై, కోరికలు నెరవేరక పోతున్నవని పూర్వార్ధానికి తాత్పర్యం. ఇట్లు, సర్వేశ్వరుడనైన నన్ను ఇతరులతో సరిసమానమైనవాడని భావించి వీరు ఏకర్మని ఆరంభించినా, అవన్నీ నిష్ప్రయోజనాలై, వీరికోరికలు ఏఒక్కటీకూడా నెరవేకపోతాయన్నమాట. 12

13. ప్రతిపదార్థం: *పార్థ!* = కుంతీపుత్రా! *దైవీం ప్రకృతిం ఆశ్రితాః* = దేవస్వభావమును కలిగినవారయిన *మహాత్మానః తు* = మహాత్ములైన జ్ఞానులు అయితే,*మాం* = నన్ను *భూతాదిం* = సమస్త పదార్థములకును ఆదికారణమును, *అవ్యయం* = నాశములేనివాడును అని *జ్ఞాత్వా* = తెలిసికొని *అనన్యమనసః* = (భక్తితప్ప) వేరొకదానిపై మనస్సు పోనివారై *భజన్తి* = (నాయందు) భక్తికలిగి నన్నేభజింతురు.

వ్యా. – అర్జునుడికి భక్తియోగంలో రుచి కలిగించటానికి భక్తులలో అగ్రేసరులును, స్వయంప్రయోజనభక్తిని గలవారును, "వాసుదేవస్సర్వమితి స మహాత్మా"[7.19] అని చెప్పబడినవారును శ్రేష్ఠులైనజ్ఞానుల మహాత్మ్యమును

**భా॥ యేతు స్వకృతైః పుణ్యసఞ్చయైః మాం శరణముపగమ్య విధ్వస్తసమస్తపాపబన్ధాః దైవీం ప్రకృతిమాశ్రితాః మహాత్మానః, తే భూతాదిమవ్యయమ్- వాఙ్మనసాగోచరనామకర్మస్వరూపం పరమకారుణికతయా సాధుపరిత్రాణాయ మనుష్యత్వేనావతీర్ణం మాం జ్ఞాత్వానన్యమనసో మాం**

13.తా.చం.॥ ఏవమవజ్ఞాప్రవృత్తమూఢభూయిష్ఠే లోకే నిష్ఫలస్తవావతార ఇతి శఙ్కాయామవతారసాఫల్య-కారిణాంమహాత్మనాం వృత్తకథనవ్యాజేన భక్తిం ప్రసఞ్జయతి- *మహాత్మనస్త్వితి। మహాత్మశబ్దేన, తుశబ్దేన చ సిద్ధం భజనౌపయికమతిశయం దర్శయన్ ఉద్దేశ్యోపాదేయాంశం చ విభజతే-**యే త్వితి**। *జనాస్సుకృతినః (7.16), *మామేవ యే ప్రపద్యన్తే(7.14) ఇత్యాది ప్రాగుక్తం ప్రతిసంధాపయతి-**స్వకృతైః పుణ్యసంచయైర్మాం శరణముపగమ్యేతి। దైవీం-**సాత్త్వికీమ్। *భూతాదిమిత్యనేనాశక్యోపాసనం పరత్వం వివక్షితమిత్యాహ-**వాఙ్మనసేతి**। *మామిత్యనేనావతారపర్యవసితం

ఈశ్లోకంలో చెప్పుతున్నాడు. తరువాతిశ్లోకాల్లో మహాత్ములవటానికి పూర్వదశలోనున్న ఉపాసకజ్ఞానులగొప్పతనాన్ని కూడా వివరిస్తున్నాడు. వెనుటి రెండు శ్లోకాల్లోనూ చూపబడిన అజ్ఞానులతో నిండిపోయిన ఈలోకంలో నీ అవతారం వ్యర్థమైపోతుందేమో? అనే శంక ఉదయించగా, అవతారాన్ని సఫలంగా చేసే మహాత్ముల మాహాత్మ్యాన్ని వర్ణిస్తున్నాడు. "**నా వేదవిన్మనుతే తం బృహన్తమ్**"[యజు.కాటక.3.9.55][వేదాన్ని తెలియనివాడు అన్నిజన్మల లోనూ అవతరించేవాడు సర్వలోకపితయైన పరమాత్మే అని తెలిసికొనలేకపోతున్నాడు] అనే శ్రుత్యర్థాన్ని వెనుకటి రెండుశ్లోకాల్లో చెప్పబడింది. "**తస్య ధీరాః పరిజానన్తి యోనిమ్**"[పు.సూ.2.3],[జ్ఞానులైనవారిలో శ్రేష్ఠులే ఆయన యొక్క అవతారరహస్యాన్ని తెలికొన్నవారు]అన్న శ్రుత్యర్థం ఇకరాబోయే శ్లోకాల్లో వివరించబడుతుంది. (**మహాత్మానస్తు**) మహాత్ములయితే. '**తు**'శబ్దం వెనుకటి రెండు శ్లోకాల్లో చెప్పబడినవారికి వ్యతిరేకమైనవారు వీరు అని చూపుతున్నది. "**దుష్కృతినః**"(7.15) అని చెప్పబడిన నాలుగురకాలైన పాపాత్ములలో ఉచ్చవర్గానికి చెందినవారు.సర్వేశ్వరుడినే అవమానించే పాపులు వారు. '**సుకృతినః**"[7.16] అని చెప్పబడిన పుణ్యశాలులలో ఉచ్చవర్గానికి చెందినవారు. "**వాసుదేవస్సర్వమ్**"[7.19], "**మామేవ యే ప్రపద్యన్తే**"[7.14]అని చెప్పినట్లుగా సర్వేశ్వరుడినే అన్నీ అని ఆశ్రయించి, అన్ని పాపాలూ తొలగినవారు వీరు. భ్రమింపజేసే అసురరాక్షసస్వభావంగల వారు వారు. అజ్ఞానగంధంకూడాలేని భక్తిరూపాపన్నజ్ఞానంగల దేవస్వభావాన్నిగలవారు వీరు. (**దైవీం ప్రకృతి-మాశ్రితాః భజన్తి**) దేవతలకి చెందిన సాత్త్వికస్వభావం చాలా ఎక్కువగా ఉన్నవారుగనుక, నామీద భక్తిగలవారు. ఈ భక్తిని మోక్షోపాయంగా భావించి అనుష్ఠించేరా? అంటే (**అనన్యమనసః**) భక్తి తప్పిస్తే వేరొకదానిని తలచను కూడా తలచనివారు. నేనే వారికి అతిప్రియమైనవాడిని గనుక, నామీద ప్రేమనిగాని కలిగియుండకపోతే, తమ మనసు, ఆత్మస్వరూపము, బాహ్యేంద్రియాలూ నిలవలేవుగనుక, నామీది భక్తియే స్వయంప్రయోజనంగా గలిగి దానిని మోక్షోపాయంగాకూడా భావించక నామీద భక్తిని కలిగినవారు అని భావం. "**స మహాత్మా**"[7.19]అని చెప్పబడిన 'మహాత్ముడు" అనే పదాన్ని ప్రయోగించినా, "**అనన్యమనసః భజన్తి**" అని భక్తితప్ప వేరొకప్రయోజనాన్ని భావించనివారు అని చెప్పియుండటంవలన ఆళ్వారులవంటి సాధ్యభక్తినిష్ఠులే ఇక్కడ చెప్పబడినవారని తెలుస్తున్నది. అందువలననే భాష్యకారులుకూడా "**మత్ప్రియత్వాతిరేకేణ మద్భజనేన వినా మనసశ్చాత్మనశ్చ బాహ్యకరణానాం చ ధారణమలభమానా మద్భజనైకప్రయోజనా భజన్తే**"[నేనేవారికి చాలాప్రియమైనవాడిని గనుక, నాపై ప్రేమ లేకుండా, తమమనసుగాని, ఆత్మస్వరూపంగాని, బాహ్యేంద్రియాలుగాని నిలువలేక నామీది భక్తినే స్వయం-ప్రయోజనంగా (దానిని మోక్షోపాయంగాకూడా భావించక) నామీద భక్తిగలవారు]అని సాదించేరు. "**శివనొడు పిరమన్ వణ్తిరుమడన్దై శేర్ తిరువాకమ్ ఎమ్మావియారుమ్**- ఈశ్వరాభిమానియైన రుద్రుడితోబాటు, అతనికి తండ్రిఅనే విశేషంగల బ్రహ్మతోబాటు సమస్తకల్యాణగుణాత్మిక, నిరతిశయించిన సంపదే రూపుగాగల, స్త్రీలందరిలో ఉత్తమురాలైన లక్ష్మీదేవితో తేడా లేకుండా అపాశ్రయంగా ఆశ్రయించేటట్లుగానున్న శీలసంపదగల తిరుమేనినే తలుచుకొంటూ నా ఆత్మ ఆ తిరుమేనినే కావాలని ఉవ్విళ్ళూరుతున్నది[తి.వా.మొ.9.9.6], "**వేమ్ ఎనతుయిర్**

**భజన్తే; మత్ప్రియత్వాతిరేకేణ మద్భజనేన వినా మనసశ్చాత్మనశ్చ బాహ్యకారణానాం చ ధారణ-మలభమానా మద్భజనైకప్రయోజనా భజన్తే॥ 13 ॥**

సౌలభ్యం సహేతుకమాహ- **పరమకారుణికతయే**తి। అవతారస్య దయాదిమూలకత్వేన కర్మమూలకత్వాభావాత్ జ్ఞానసఙ్కోచాద్యభావోఽవ్యయశబ్దేనోచ్యతే। అనన్యమనస్త్వం సహేతుకం వివృణోతి-**మత్ప్రియత్వే**తి। ఆర్తాద్యధికార్యన్తర వ్యవచ్ఛేదార్థత్వాదనన్యప్రయోజనత్వవివక్షాఽత్రోచితా। పార్థశబ్దేనేన్ద్రసూనుస్త్వమపి దైవప్రకృతిరితి సూచితమ్ ॥ 13 ॥

"అళ్లల్ మెళుకిల్ ఉక్కే" - మా ఆత్మ నిప్పులోపడిన మైనమువలె కరిగిపోవునుగదా! [తి.వా.మొ. 10.3.6], "వేట్కై నోయ్ మెల్లావి ఉళ్ళులర్త్త - కొన్నిరోజులుబాధించివదలివేయటంకాక, ఇంకా ఇంకా ఎక్కువ బాధించే ఆశ అనే విరహబాధ విరహంచేత బలహీనమైన నాఆత్మను లోలోపలనే ఎండింపచేస్తున్న[తి.వా.మొ. 2.1.10]అని ఆళ్వారుకూడా సర్వేశ్వరుడిని పొందకపోతే తమ ఆత్మస్వరూపం ఛేదించబడుతున్నట్లు, నిప్పులో పడి కరిగిపోతున్నట్లు, ఎండిపోతున్నట్లు వణికిపోయేరు. "కాలాళుమ్ నెఞ్జళియుమ్ కణ్ శుళలుమ్- నాకాళ్ళు తడబడుతున్నవి, మనసు గతి తప్పుతున్నది, కళ్ళు గిరగిరా తిరుగుతున్నవి"[పెరియతిరువం. 34] "**కాలుమెళా కణ్ణనీరుమ్ నిల్లా ఉడల్ శోర్న్దు నడుఙ్గి, కురల్ మేలుమెళా మయిర్ కూచ్చుమఱా ఎన తోళ్కళుమ్ వీళ్వు ఒళ్ళియా, మాలుకళా నిఱ్కుమ్ ఎన్ మనమే**-చుట్టూ చేల్ అనే చేపలు తుళ్ళుతున్న, విశాలమైన నీటిగుంటలతో నిండియున్న తిరుమాలిరుంజోలై స్వామీ! నా కాళ్ళూ ముందుకు సాగటంలేదు, కన్నీరూఆగకుండా అలా ధారకట్టుతునే ఉన్నది ఇక శరీరమూ స్వాధీనంలోలేక తడబడుతూ కంఠధ్వనికూడా మీదికి లేవటం లేదు రోమాలు గగుర్పాటుతో నిక్కబొడుచుకొంటున్నవి, భుజములు నిర్వికారమైనవి, నా మనసు నీ ఉపకారాన్ని తలుచుకొని పిచ్చెత్తుతున్నది. [పెరియా.తి.మొ. 5.2.5]అనిన్నీ, "ముడియానే"(తి.వా.మొ. 3.8) పాశురాలలోకూడా మనసు, బాహ్యేంద్రియాలూ సర్వేశ్వరుడిమీద భక్తిగాని లేకపోతే నిలబడలేకపోవటంగురించి చెప్పేరు ఆళ్వారు. ఈ విధంగా భక్తి కలిగియుండవలసినంతటి మహత్త్వం నీలో ఉన్నదా? అంటే చెప్తున్నాడు- (**భూతాదిం అవ్యయం మాం జ్ఞాత్వా**)సమస్తపదార్థాలకూ ఆదికారణమై, నాశంలేని కృష్ణుడుగా అవతరించిన నన్ను తెలిసికొని. "**భూతాదిమ్**" అని కారణత్వాన్ని చెప్పటంద్వారా తన పరత్వాన్ని చూపుతున్నాడు. '**మాం**' అని తన దివ్యమంగళవిగ్రహాన్ని స్పృశించి చూపి, అవతారసౌలభ్యాన్ని చూపుతున్నాడు. ఈ అవతారం కరుణని కారణంగా గలది, కర్మం కారణంగా జన్మించే ఇతరులకివలె తనజ్ఞానం ప్రతీ జన్మతో తగ్గుతుందా అంటే తగ్గనిది అని "**అవ్యయ**"శబ్దంతో చూపుతున్నాడు. "**బహుధా విజాయతే**"(పుసూ. 2)[ఎన్నో విధాలుగా విశేషమైన విధంగా పుట్టుతున్నాడు]"**స ఉ శ్రేయాన్ భవతి జాయమానః**"[యజు.అష్ట. 3.6.1.3] [అతడు జన్మించిన వెంటనే మహత్త్వమును పొందుతున్నాడు] అని వేదమున్నూ, "**జన్మకర్మ చ మే దివ్యమ్**"(4.9) [నా జన్మలు, కర్మలు అప్రాకృతమైనవి] అని ఈ కృష్ణుడున్నూ, "**పలపిఱప్పాయ్ ఒళివరుముళునలమ్**"- అనేకవిధములైన అవతారములుగలవాడై ప్రతి అవతారంలోనూ శోభని పొందించే పూర్ణమైన కల్యాణగుణములు[తి.వా.మొ. 1-3-2]అని ఆళ్వారులుకూడా ఈ మహత్త్వాన్నే సాదించేరు గదా! ఇట్లు వాక్కుకీ, మనసుకీ అందని తిరునామాలనూ చేష్టలను, స్వరూపాన్నీగలవాడైయుండటం అనే పరత్వంతో ఉన్నప్పటికీ, పరమకారుణికుడు గనుక, పుణ్యాత్ములను రక్షించటానికి మనుష్యుడై అవతరించిన సౌలభ్యం గలవాడనిన్నీ, సొత్తునుగల స్వామిగనుక, తనసొత్తును వదలలేక ఈ లోకంలోపుట్టి పడరానిపాట్లు పడేవాడు అనిన్నీ తెలిసికొని, నాపై స్వయంప్రయోజనమైన ప్రీతిని చూపుతారు అని భావం. ఈ శ్లోకం ఉపాసకజ్ఞానులనే చెప్పుతున్నదని, "**ఆర్తాద్యధికార్యన్తర వ్యవచ్ఛేదార్థత్వాత్ అనన్యప్రయోజనత్వవివక్షా అత్ర ఉచితా**"[ఆర్తుడు, అర్థార్థి, జిజ్ఞాసువు అనబడే ఇతర ముగ్గురు అధికారులనూ ప్రక్కనుబెట్టుటకే "**అనన్యమనసః**" అని గీతలోనూ, "**మద్భజనైకప్రయోజనాః**" అని భాష్యంలోనూ ఉన్న పదాలు వచ్చినవిగనుక ఉపాసనని చెప్పే ఈ ప్రకరణానుసారం సర్వేశ్వరుడు తప్ప వేరెవరినీ ప్రయోజనంగా గ్రహించని ఉపాసకజ్ఞానులను ఇక్కడ చెప్పుతున్నట్లుగా స్వీకరించటమే

**సతతం కీర్తయన్తో మాం యతన్తశ్చ దృఢవ్రతాః।**
**నమస్యన్తశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే ॥ 14**

**భా॥ అత్యర్థమత్ప్రియత్వేన మత్కీర్తనయతననమస్కారైర్వినా క్షణాణుమాత్రేప్యాత్మధారణ**

14.తా.చం.॥ భజన్తీత్యుపాసనం ప్రసక్తమ్; అథ తదేవ కీర్తనయతననమస్కారేషు ప్రేరయన్త్యాऽత్యర్థ-ప్రియత్వలక్షణావస్థయా విశేష్యతే-**సతత**మితి। కీర్తనాదీనాం త్రయాణాం వాఙ్మనఃకాయకర్మరూపతాం తేషామేవ

ఉచితం] అని తాత్పర్యచంద్రికలో దేశికులవారు సాదించియున్నారు. (పార్థ!) నా మేనత్తయైన పృథ అనబడే కుంతికి ఇంద్రుడి అనుగ్రహంవలన పుట్టిన నువ్వు దేవప్రకృతియే గనుక, నువ్వును, ఇటువంటి మహాత్ముడైన జ్ఞాని కావాలని భావం. ఇట్లా, ఈ శ్లోకంతో, జ్ఞానుల్లో అగ్రేసరులైన మహాత్ముల గొప్పదనాన్ని చెప్పేదన్నమాట. 13.

14. ప్రతిపదార్థం: **మాం** = నన్ను **భక్త్యా** = భక్తితో **సతతం** = ఎల్లప్పుడును **కీర్తయన్తః** = సంకీర్తనము చేయువారై **దృఢవ్రతాః** = నిశ్చయమైనసంకల్పమును గలవారుగా **యతన్తః చ** = (నా విషయమైన అర్చనము మొదలైన క్రియలలో) ప్రయత్నించుచు **మాం నమస్యన్తః చ** = నన్ను నమస్కరించుచు **నిత్యయుక్తాః** = నాతో చేరియుండవలెనని కోరుచు **ఉపాసతే** = ఉపాసించుచున్నారు.

వ్యా. – ఉపాసకుల పరిపక్వదశయైన స్వయంప్రయోజనభక్తిగల మహాత్ముల మాహాత్మ్యం వెనుకటి శ్లోకంలో వర్ణించబడింది. ఇక రెండు శ్లోకాలతో సాధనభక్తినిష్ఠులైన ఉపాసకుల మాహాత్మ్యం వివరించబడుతున్నది. ఈ శ్లోకంలో '**యతన్తః దృఢవ్రతాః ఉపాసతే**" అనే పదాలు వీరు సాధనభక్తినిష్ఠులు అనిన్నీ, తరువాతి శ్లోకంలోనున్న '**అన్యే**' అనే పదం 13వ శ్లోకంలోచెప్పబడిన స్వయంప్రయోజనభక్తినిష్ఠులకంటే వేరైనవారు అన్నవిషయమును చూపుతున్నది. ఈ శ్లోకం, ఉపాసకులనిగురించే చెప్తున్నది అని స్పష్టంగనుక, తరువాతి శ్లోకంలోనున్న '**అన్యే**' అనే పదాన్ని ఇక్కడకూడా అధ్యాహరించుకొనాలి. ఈ శ్లోకంలోఉపాసనారంభదశలోనున్నవారిని, తరువాతి శ్లోకంలో ఉపాసనయొక్క చివరిదశలోనున్నవారిని, వెనుకటి శ్లోకంలో ఉపాసనం పరిపక్వదశని పొంది, స్వయం-ప్రయోజన (సాధ్య) భక్తినిష్ఠులనూ చెప్పుతున్నాడని గమనించదగును. '**వాసుదేవస్సర్వమితి స మహాత్మా**'[7.19] [వాసుదేవుడే సమస్తము అనిభావించేవాడే మహాత్ముడు] అని ఏడవ అధ్యాయంలో కృష్ణుడిచేత కీర్తించబడినవాడు, సిద్ధోపాయనిష్ఠుడు, స్వయంప్రయోజనభక్తినిష్ఠుడు అయిన అధికారియే '**మహాత్మ**' అనే శబ్దానికి ముఖ్యార్థంగనుక, వెనుకటి శ్లోకంలో '**మహాత్మానః**' అని వారిని చెప్పేడు. ఈ రెండుశ్లోకాల్లోనూ ఎత్తుకొనబడిన సాధనభక్తినిష్ఠులు, వారికంటే వేరైనవారు అనేవిషయం తెలియటానికి తరువాతి శ్లోకంలో '**అన్యే**' అనే పదం కనబడటానికి తరువాతి శ్లోకంలో '**అన్యే**' అనే పదం ప్రయోగించబడింది. అయినప్పటికీ, వారును, మహాత్ములు కావటానికి ముందరి దశలోనున్నవారు, తొందరలోనే మహాత్ములుగా చేరినవారు, ఈకారణంచేతనే మహాత్మకల్పులుగానున్నారుగనుక, తరువాతి శ్లోకపు భాష్యంలో '**అన్యేపి మహాత్మానః**" అని భాష్యకారులు సాదించేరు. ఉపాసకులకు చెప్పబడే కీర్తననమస్కారాదులు వారి పరమపరిపక్వదశయైన స్వయంప్రయోజన భక్తిగల మహాత్ములైన ఆళ్వారులకిని, బాగా తగియుంటుంది గనుక, ఈ శ్లోకాల్లో అందరు ఆళ్వార్లను దృష్టిలోనుంచుకొనే, రామానుజులు భాష్యాన్ని సాదించేరు అన్నది గమనించదగును. కనుకనే సాధనభక్తినిష్ఠులైన ఉపాసకులుకాకపోయినా అక్కడక్కడ భాష్యకారులు దృష్టిలోనుంచుకొని ఆళ్వారుల శ్రీసూక్తులను ఎత్తి చూపుతున్నాం. భట్టరువారు తమ శ్రీరంగరాజస్తవం ఉత్తర భాగంలో "**నిత్యం కామ్యం**"(84)అని ఆరంభమయే శ్లోకంలో కర్మయోగనిష్ఠులనీ, "**ప్రత్యఞ్చం స్వమ్**"(85) అని ఆరంభమయే తరువాతి శ్లోకంలో జ్ఞానయోగనిష్ఠులనూ వర్ణించినతరువాత ఆ గీతాశ్లోకాన్నీ, ఈ అధ్యాయపు 29వ శ్లోకంలోఉన్న "**మయి తే తేషుచాప్యహమ్**" అనే భాగాన్నీ మనులో పెట్టుకొని

**"అథ మృదితకషాయాః కేచిదాజానదాస్యత్వరిత శిథిలచిత్తాః కీర్తిచింతానమస్యాః।**
**విదధతి నను పారం భక్తినిఘ్నా లభన్తే త్వయి కిల తతమే త్వం తేషు రంగేన్ద్ర! కిం తత్॥ 86**

[స్వామీ శ్రీరంగనాథా! (కర్మజ్ఞానయోగాలతో భక్తియోగం ఆరంభించటానికి అడ్డుగోడగానున్న) పాపాలు తొలగిన వారై, సహజమైన దాస్యంలో తడబడుతూన్నవారై, మనసు శిథిలమైయున్న భక్తియోగనిష్ఠులు కొందరుసంకీర్తనము, చింతనము, నమస్కారము అనేవాటిని చేయుచున్నారు. దీనికి ఫలముగా పరమపదాన్ని పొందుతున్నారు. దేవరవారివద్దనే గదా వారున్నారు. ఇది బాగున్నది. దేవరవారు వారితోనున్నారని(గీతలో) చెప్పుచున్నారే! అది ఎట్లు కుదురును?] అనే తరువాతి శ్లోకంలో భక్తియోగనిష్ఠులను వర్ణించటం ఇచ్చట అనుసంధేయం. (**సతతం మాం కీర్తయన్తః**)ఎల్లప్పుడును నా గుణచేష్టితాలను వర్ణించే నారాయణ, కృష్ణ, వాసుదేవాది తిరునామాలను సంకీర్తనం చేస్తూండేవారు. ఇక్కడ '**కీర్తయన్తః**' అనే పదానికి విశేషణమైన '**సతతం**' అనే శబ్దాన్ని తరువాతనున్న '**యతన్తః**' '**నమస్యన్తః**' '**నిత్యయుక్తాః**','**ఉపాసతే**' అనే ఒక్కొక్క శబ్దంతో చేర్చి అర్థం చెప్పుకోవలెను. '**భక్త్యా**' అనే పదంకూడా ఇదేవిధంగా ఒక్కొక్కపదంతో చేరుతుంది. భక్తితో ఎప్పటికీ ఇదేవిధంగా నా తిరునామాలను సంకీర్తనం చేసేవారై, ఎల్లప్పుడూ నాగురించే ప్రయత్నాలు చేస్తూన్నవారు, ఎల్లప్పుడూ నన్ను నమస్కరిస్తున్నవారు నాతో ఎప్పటికీ చేరియుండటమే కోరుతూండేవారు, ఎల్లప్పటికిని నన్ను ఉపాసించుతారు అని భావం. ఎందుకు ఈవిధంగా చేస్తున్నారు అంటే, భక్తిచే నన్ను చాలాప్రియమైనవానిగా భావించేవారుగనుక నాగురించి సంకీర్తనం చేయటం, వదలకుండా చేస్తూండటం, నమస్కరించటం మొదలైనవాటిని చెయ్యకపోతే "**తృటి యుగాయతే త్వా మపశ్యతాం**"[భాగవతం గోపికాగీతం][నిన్ను చూడకపోతే ఒక్కక్షణకాలంకూడా ఒక్కొక్క యుగమౌతున్నది] "**ఒరు పకల్ ఆయిరమ్ ఊళ్ియాలో**"–ఒకపగలు వెయ్యియుగాలసమయంగా ఉన్నదిగదా! అయ్యో[తి.వా.మొ. 10.3.1] అన్నట్లుగా ఒకక్షణంలోని ఒక బిందువుకూడా తమ స్వరూపం ధరించియుండలేనివారై కీర్తనాదులను చేస్తూంటారు అని గమనించదగును. (**సతతం కీర్తయన్తః**) నా స్వరూపం, రూపం, గుణం, విభూతి, చేష్టితాలు, మొదలైనవాటిని చెప్పే తిరునామాలను తలుచుకొని అన్ని అవయవాల్లోనూ గరి పొడిచి, ఆనందంతో గద్గదమైన గొంతుకతో నారాయణపరత్వాన్ని చెప్పే తిరునామాలను, కృష్ణవాసుదేవాది సౌలభ్యాన్ని చెప్పే తిరునామాలను, వెనుకచెప్పిన స్వరూపరూపగుణవిభూతిచేష్టితాలను చెప్పే తిరునామాలను, ఆ తిరునామాల శబ్దమాత్రమే చాల మధురమైనదిగా ఉన్నందున మరల మరల వాటిని చెప్పటమే జీవయాత్రగా వారికి ఉంటుందని భావం. "**సతతమ్**" అన్నపదంతో ఒంటరిగా ఉన్నప్పుడు సంకీర్తనం చేసినట్లుగానే చాలామంది మధ్యన ఉన్నప్పుడుకూడా సిగ్గుపడకుండా "**ఆడిప్పాడి అరంగవో**"– ఆనందాతిశయంతో ఆడి, పాడి ఓ రంగనాథా"[పెరుమాళ్ తిరు. 2]అని పిలవాలి అని తెలుపుతున్నది. ఇక్కడ "**తన్నామస్మరణోద్భూతపులకశ్చేదిపుఙ్గవః**" [వి.ధ.74.48] [సర్వేశ్వరుని తిరునామాలను తలచుకొంటే ఒళ్లు గగుర్పాటుచెందిన చేదిరాజ్యాధిపతి]

**మద్భక్తజనవాత్సల్యం పూజాయాంచానుమోదనమ్। స్వయమభ్యర్చనంచైవ మదర్థే దమ్భవర్జనమ్॥**
**మత్కథాశ్రవణే భక్తిః స్వరనేత్రాఙ్గవిక్రియా। మమానుస్మరణం నిత్యం యచ్చ మాం నోపజీవతి॥**
**భక్తిరష్టవిధా హ్యేషా యస్మిన్ మ్లేచ్ఛేపి వర్తతే। స విప్రేన్ద్రో మునిః శ్రీమాన్ స యతిః స చ పణ్డితః॥**
**తస్మై దేయం తతో గ్రాహ్యం స చ పూజ్యో యథా హ్యహమ్॥**[గారుడం-219.6-9][1. నా భక్తులపై వాత్సల్యం, 2. నన్ను ఆరాధనం చేయటాన్ని ఆమోదించటం, 3.తానే నన్ను పూజించటం, 4.నా విషయంలో ఆడంబరంలేకుండా ఉండటం, 5. నా కథలను వినటంలో ప్రీతి, 6. (నా కథలను వింటున్నపుడు) గొంతుక గదగదలాడటం, కళ్ళవెంట నీరు స్రవించటం, శరీరం గగుర్పాటు చెందటం 7. ఎల్లప్పుడు నన్నే తలచుకొనుచు ఉండటం, 8. నానుండి వేరొకప్రయోజనాన్ని అడగక ఉండటం, అనే ఈ ఎనిమిది విధాలైన భక్తి అనేది ఏ మ్లేచ్ఛుడిలో కనబడతాయో అతడే బ్రాహ్మణశ్రేష్ఠుడు, అతడే ముని, అతడే ధనవంతుడు, అతడే యతి, అతడే పండితుడు అతడికి జ్ఞానాన్ని ఉపదేశించవచ్చును, అతడినుండి జ్ఞానోపదేశం పొందదవచ్చును అతడు నావలెనే పూజించదగినవాడు. "**యజ్ఞేశాచ్యుత గోవిన్ద మాధవానన్ద కేశవ। కృష్ణ విష్ణో హృషీకేశ వాసుదేవ, నమోస్తు**

**మలభమానాః, మద్గుణవిశేషవాచీని మన్నామాని స్మృత్వా పులకాఞ్చితసర్వాఙ్గాః, హర్షగద్గదకణ్ఠాః, నారాయణకృష్ణవాసుదేవేత్యేవమాదీని సతతం కీర్తయన్తః, తథైవ యతన్తః-మత్కర్మస్వర్చనాదికేషు తదుపకారకేషు**

---

ప్రకరణాన్తరేషు సిద్ధం ప్రకారమ్, సతతమిత్యస్య చ కీర్తనయతననమస్కారనిత్యయుక్తత్వోపాసనేష్వవిశేషేణాన్వయమాహ-అత్యర్థేతి। అత్యర్థమత్ప్రియత్వం భక్త్యేత్యస్యార్థః। క్షణే మహాపృథివ్యాదివత్కల్పితే తస్య చరమావయవతయా కల్పితోఽంశః-**క్షణాణుమాత్రేఽపీ**త్యుక్తః। నామ్నాం స్వాదుత్వాదతిశయసిద్ధ్యర్థం **మద్గుణవిశేషవాచీనీ**త్యుక్తమ్। నామకీర్తనం చేష్టితాది-కీర్తనస్యోపలక్షణమ్। గుణానుసన్ధానాభావేఽపి స్వరూపతః ప్రీతిజననాయ పునః **మన్నామానీ**తి వ్యపదేశః। పులకాఞ్చిత-సర్వాఙ్గా ఇత్యాదికం తత్తత్ప్రదేశోక్తశబ్దోపాదానమ్; *యథా తన్నామసంస్మరణోద్భూతపులకశ్చేదిపుఙ్గవః(వి.ధ.74.48) ఇతి। హర్షగద్గదకణ్ఠా ఇత్యనేన *స్వరనేత్రాఙ్గవిక్రియా(భార.ఆశ్వ.114) ఇత్యాది భక్తిలక్షణగ్రన్థస్మారణమ్। కృషిర్భూవాచక-శ్శబ్దో ణశ్చ నిర్వృతివాచకః(భా.ఉ.69.5) ఇతి కృష్ణశబ్దోఽపి పురుషార్థహేతుత్వప్రతిపాదనముఖేన పరవ్యూహాదిసమస్తావస్థా-

---

**తే। ఇతి రాజాఽఽహ భరతో హరేర్నామాని కేవలమ్॥**"[వి.పు. 2.13.9][“యజ్ఞనాథా! అచ్యుతా! గోవిందా! మాధవా! అనన్తా! కేశవా! కృష్ణా! విష్ణో! హృషీకేశా! వాసుదేవా! నీకు నమస్కారము” అని రాజైన భరతుడు హరినామములను మాత్రము చెప్పెను] “**నామ్నస్తే యావతీ శక్తిః పాపనిర్హరణే హరేః। శ్వపచోపి నరః కర్తుం క్షమస్తావన్న కిల్బిషమ్॥**”[హరియైన నీ తిరునామములకున్న పాపాన్ని తొలగించే శక్తియొక్క పరిమితికి మించిన పాపాలను చేయుటకు, పాపాలనిచేసే కుక్కమాంసమును తినేవాడికికూడ సాధ్యముకాదు]“**కమలనయన! వాసుదేవ! విష్ణో! ధరణిధరాచ్యుత! శంఖచక్రపాణే!**”[వి.పు. 3.7.33][తామరలవంటి నేత్రములలు గలవాడా! వాసుదేవా!, హే విష్ణో! భూమిని ధరించువాడా! అచ్యుతా! శంఖచక్రధారీ!] “**ఏతావతాలమఘనిర్హరణాయ పుంసాం సంకీర్తనం భగవతో గుణకర్మనామ్నామ్। విక్రుశ్య పుత్రమఘవాన్ యదజామీళోపి నారాయణేతి మ్రియమాణ ఉపైతి ముక్తిమ్॥**”[భాగ. 6.3.24][సర్వేశ్వరుడి గుణము, చేష్టలను చెప్పు తిరునామాలే సంకీర్తనం చేయటమొక్కటే మనుష్యుల పాపాన్ని పోగొట్టుటకు చాలును. మహాపాపియైన అజామీళుడును చనిపోవునపుడు “నారాయణా” అని తనకుమారుని పిలచుటద్వారా, ముక్తినే పొందెనుగదా!], “**ఆర్తా విషణ్ణాః శిథిలాశ్చ భీతాః ఘోరేషు చ వ్యాధిషు వర్తమానాః। సంకీర్త్య నారాయణశబ్దమాత్రం విముక్తదుఃఖాః సుఖినో భవన్తి॥**” [సహస్ర-నామాధ్యాయం][దేహాన్నిబట్టి వచ్చే ఆధ్యాత్మికము, అగ్ని, జలము మొదలైనవాటివలన వచ్చు ఆధిభౌతికము, దైవకృతములుగా వచ్చు ఆధిదైవికము అనబడు మూడురకముల తాపములచేత బాధింపబడు వారును, విరోధులను చూచి భయపడువారును, ఘోరవ్యాధులబారిన పడినవారును, నారాయణశబ్దమును కీర్తించినంతమాత్రముచే దుఃఖముతీరి సుఖముగానుందురు] “**ఆహ్లాదశీతనేత్రాంబుః పులకీకృతగాత్రవాన్। యదా పరగుణావిష్టః ద్రష్టవ్యః సర్వదేహిభిః॥**”[విష్ణుతత్త్వము][ఆనందముచేత చల్లని కన్నీరుపెట్టువాడును, పులకీకృతగాత్రుడునగు, ఎల్లప్పుడును సర్వేశ్వరుని గుణములకు వశపడిన భక్తుడు శరీరమును పొందినవారందరిచేతను దర్శింపదగినవాడు.] మొదలైన ఋషివాక్యాలు, “**ఉళ్ళెఞ్జోర ఉకన్దెదిర్ విమ్మి ఉరోమకూపఙ్గళాయ్, కణ్ణనీర్కళ్ తుళ్ళఞ్జోర త్తుయిలణైకొళ్ళేన్ శొల్లాయ్ యానున్నైత్తత్తుఱుమాఱే**- మనసునశించుటకును, మిక్కిలి సంతోషముతో ఎదురగు అతిశయించిన శరీరమంతటను రోమములు నిక్కబొడుచు అనుసంధానముచేత శరరమే పాలిపోయి చేతులు చాపి, కౌగలించుటకు వెతకి కనబడకపోవుటచే కలిగిన అవసాదముచే కన్నీరు ధారలుగా స్రవించగా, పడకచేరి నిద్రరానివాడనైతిని దాసుడు దేవరవారినిచేరుమార్గమును చెప్పుమా!”[పెరియా.తి.మొ. 5.1.7]“ **కాలుమెళ్గా కణ్ణనీరుమ్ నిల్లా, ఉడల్ శోర్న్దు నడుఙ్గి, కురల్ మేలుమెళ్గా, మయిర్కూచ్చుమఱా ఎన తోళ్కళుమ్ వీళ్వొళ్ళియా, మాలుకళానిఱ్కుమ్ ఎన్ మననే**- నా కాళ్లను అడుగు ముందు పడుటలేదు, కన్నీరును ధారకట్టు చున్నది, శరీరము పరవశమై తడబడుచు గొంతునుండి శబ్దమును మీదికి వచ్చుట లేదు, శరీరమును పులకించుట మానదు, భుజములును నిర్వికారములైనవి, నామనసు నీవు చేసిన ఉపకారములు తలచుకొని పిచ్చెత్తుతున్నది,[పెరియా.తి.మొ. 5.3.5]

**భవననన్దనవనకరణాదికేషు చ దృఢసఙ్కల్పా యతమానాః, భక్తిభారావనమితమనో- బుద్ధ్యభిమాన పదద్వయకరద్వయశిరోభి రష్టాభిరఙ్గైరచిన్తితపాంసుకర్దమశర్కరాదికే ధరాతలే దణ్డవత్ప్రణి- పతన్తః, సతతం**

సాధారణ ఇతి జ్ఞాపనాయ వ్యాపకయోర్మధ్యే పఠితః। అవతారాన్తరేష్వపి కృష్ణశబ్దః ప్రయుజ్యతే- ఉద్ధృతాఽసి వరాహేణ కృష్ణేన శతబాహునా (నా) ఇతి। యద్వా నారాయణేతి పరత్వానుసంధానమ్, కృష్ణవాసుదేవేతి తు అవతారవిశేషపరతయా సౌలభ్యానుసన్ధానమ్; *యజ్ఞేశాచ్యుత గోవిన్ద మాధవానన్త కేశవ। కృష్ణ విష్ణో హృషీకేశ వాసుదేవ నమోస్తుతే। ఇతి రాజాఽఽహ భరతతో హరేర్నామాని కేవలమ్॥ (వి.పు.2.13.9) *నామ్నోఽస్తి యావతీ శక్తిః పాపనిర్హరణే హరేః, *కమల- నయన వాసుదేవ విష్ణో ధరణిధరాచ్యుత శఙ్ఖచక్రపాణే॥ (వి.పు.3.7.33) *ఏతావతాఽలమఘనిర్హరణాయ పుంసాం(భాగ. 6.3.24) *సఙ్కీర్త్య నారాయణశబ్దమాత్రం ఇత్యాదిషు సర్వత్ర సఙ్కీర్తనప్రభావః ప్రసిద్ధః। రహసి జనసన్నిధౌ చ వ్రీడాదిరాహిత్యమపి సతతశబ్దేన వ్యఞ్జితమ్। **తథైవ**-సతతం భక్త్యేత్యర్థః। **మత్కర్మకృత్**ఇత్యాదికం భక్తియోగాసాధారణ-

**ఉళ్ళెలామురికి కురల్ తళుత్తొళిన్దేన్ ఉడమ్బెల్లామ్ కణ్ణీర్ శోర, నళ్ళిరుళళవుమ్ పకలుమ్ నానళైప్పన్ నారాయణా ఎన్నుమ్ నామమ్**-హృదయమంతా నీరయి గొంతు తడబడి, ఆనందబాష్పాలు శరీరమంతా ప్రవహించి అహోరాత్రవిభాగంలేని సర్వకాలమూ నారాయణనామాన్ని చెప్పి నేను మొఱపెడుతున్నాను[పెరియతి.మొ. 1.1.5] “**మళైపెయ్‌తాలొక్కుమ్ కణ్ణనీరినొడు అన్ఱు తొట్టుమ్ మైయాన్దు ఇవళ్ నుళైయుమ్ శిన్దైయళ్ అన్నైమీర్ తొళుమ్ అత్తిశై ఉత్తు నోక్కియే** – వర్షముపడినట్లుగానున్న కంటినీటితో ఆనాటినుండి మైకంచెంది, అట్టి స్థితిలోకూడా, అతడిసౌందర్యంలో ప్రవేశించిన మనసుగలిగి, అతడున్నదిక్కున ఏకాగ్రచిత్తయై అంజలిచేస్తూంటుంది [తి.వా.మొ. 6.5.5], “**కెడుమిడరాయవెల్లామ్ కేశవా ఎన్న**- కేశవా అని కేశవనామమును చెప్పగనే సకలదుఃఖములను ఎచ్చటనున్నవో కూడ తెలియనట్లు నశించి పోవును” [తి.వా.మొ. 10.2.1], “**నారణన్దమ్మన్నై నరకమ్పుకాళ్**- నారాయణశబ్దాన్ని చెప్పిన తల్లి నరకమునకు పోనే పోదు[పెరియా. తి.మొ. 4.6.1], “**ఎమ్మానై చ్చొల్లిప్పాడి ఎళున్దుమ్ పరన్దుమ్ తుళ్ళాదార్ తమ్మాల్‌కరుమమెన్**- స్వామిని నోరార చెప్పి, ఆనందంతో పాడి, ఉన్నచోట ఉండలేక నేలపై కాలు నిలవనివిధముగా ససంభ్రమనృత్యాన్ని చేయనివారివలన ప్రయోజన మేమి?[తి.వా.మొ. 3.5.1], “**తలైయినోడాతనమ్ తట్ట త్తడుకుట్టమాయ్ ప్పఱవాతార్ అలైకొళ్ నరకత్తళున్ది క్కిడన్దుళైక్కిన్ఱ వమ్బరే**- శిరస్సుతోసాష్టాంగనమస్కారముచేయనివారు అనేకదుఃఖములకు స్థానమైన మహానరకములో ఒడ్డెక్కలేనివిధముగా పడి మునిగి బాధపడుచున్న నరకమునకు పాతవారేగదా! [తి.వా.మొ. 3.5.3], **కుమ్బిదునట్ట- మిట్టాడి క్కోకుకట్టుణ్డు ఉళలాతార్ తమ్ పిఱప్పాల్ పయన్ ఎన్నే**- తలక్రిందులుగా నృత్యము చేసి, అక్రమమైన ఆరవారము చేసి తిరగనివారికి తమజన్మవలన ఏమి (ప్రయోజనము?) [తి.వా.మొ. 3.5.4], **వేదముతల్వనైప్పాడి వీతికళ్‌తోఱుమ్ తుళ్ళాతార్ ఓతియుణర్న్దవర్ మున్నా ఎన్ శవిప్పార్ మనిశరే**- వేదప్రతిపాద్యమైన అవతార వైలక్షణ్యం గల ప్రధానభూతుని ఈ వైలక్షణ్యమును పాడి అన్నివీధులలో నృత్యము చేయనివారు శాస్త్రములను చదివిన జ్ఞానాధికుల సన్నిధిలో మనుష్యులవలె ఏమి జపము చేయుదురు(అనగా వీరు మనుజులును కారు, వారుచేయు జపమును వ్యర్థమేగదా!)[తి.వా.మొ. 3.5.5], “**వడతిరువేఙ్గడత్తెన్దై పేర్పల శొల్లిప్పితత్తి ప్పిత్తరెన్ఱే పిఱర్కూఱ ఊర్పలపుక్కుమ్ పుకాతుమ్ ఉలోకర్ శిరిక్క నిన్ఱాడి ఆర్వమ్ పెరుకి కునిప్పార్ అమరర్ తొళప్పడువారే**- భగవత్ప్రేమలేని ఇతరులు పిచ్చివారని చెప్పునట్లు ఎన్నో ఊళ్ళలో ప్రవేశించుచు, మనుజులే లేనిగ్రామములలో ప్రజలు నవ్వుకొనునట్లు పరవశులై తిరుగుతుండు అభినివేశము ఎక్కువయి, ససంభ్రమనృత్యము చేయువారు నిత్యసూరులచే ఆదరించబడువారు [తి.వా.మొ. 3.5.8], “**ఉళ్ళమ్ కుళైన్దు ఎళున్దాడి ప్పెరుమైయుమ్ నాణుమ్ తవిర్న్దు పితత్తుమిన్ పేతైమై తీర్న్దే** – మనసు శిథిలమైపోయి లేచినృత్యము చేసి దురభిమానమును, సిగ్గును వదలి, ఈ పారవశ్యము తప్పని భావించు అజ్ఞానము తొలగి, ఆసర్వేశ్వరుని కల్యాణగుణగణములను అక్రమముగా వల్లించుడు.[తి.వా.మొ. 3.5.10] మొదలైన ఆళ్వారుల శ్రీసూక్తులను ఇచ్చట అనుసంధింపదగును. (**భక్త్యా**

**మాం నిత్యయుక్తాః-నిత్యయోగం కాంక్షమాణా ఆత్మాన్తం మద్దాస్యవ్యవసాయిన ఉపాసతే॥14**

యతనవిషయప్రదర్శనమ్। తత్కర్మయతనే దృఢసఙ్కల్పత్వం మహత్యామాపది సంపది చాన్యాశ్రయణపరిహారార్థమ్। **భక్తిభారే**త్యాదికం ప్రణామస్య రాగప్రాప్తత్వకథనమ్। *మనోబుద్ధ్యభిమానేన సహన్యస్య ధరాతలే। కూర్మవచ్చతురః పాదాచ్ఛిరస్తత్రైవ పఞ్చమమ్॥(సా.సం.6.187) ఇత్యుక్తోऽష్టాఙ్గప్రణామః। *నిత్యయుక్తాః ఇతి ఆశంసాయాం క్త ఇత్యాహ- **నిత్యయోగం కాంక్షమాణా** ఇతి। కాంక్షమాణశబ్దశ్చానశ్రుత్యయాన్తః, *తాచ్ఛీల్యవయోవచనశక్తిషు చానశ్(అష్టా.3.2.129) ఇత్యనుశాసనాత్। *దాసభూతాః(పఞ్చ) ఇత్యాద్యుక్తస్వరూపానురూపేణ నిత్యయోగం విశినష్టి-**ఆత్మాన్తం మద్దాస్యవ్యవసాయిన** ఇతి।14॥

**సతతం మాం యతన్తశ్చ**) ప్రీతితో ఎల్లప్పుడును నన్ను గురించి ప్రయత్నించుచున్నవారు. ఇక్కడ చెప్పబడు ప్రయత్నము "**ధృవా స్మృతిః**' [ఛాం.7. 26.2][స్థిరమైన తలంపు] అని ఉపనిషత్తులలో పఠించబడిన తైలధారవలె ఎడతెగని ప్రీతితోనున్న స్మృతియే. ఇదియే భక్తియోగమని చెప్పబడుచున్నది. అందుచేతనే "**కీర్తి చిన్తా నమస్యాః విదధతి**"[శ్రీరంగరాజస్తవము-2-86] అని **యతన్తః** అనే పదానికి "చింత" అని వివరణమిచ్చేరు భట్టరువారు. ఈ భక్తిరూపమైన తలంపు- సర్వేశ్వరుని అర్చనము, స్తోత్రం మొదలైనవాటిలోకూడ దానికి ఉపకరించే ఆలయాన్ని ఏర్పాటు చెయ్యటం, నన్దవనం ఏర్పాటు చెయ్యటం, మొదలైన ప్రయత్నాలను ప్రేరేపించటంచేత, వాటిని కూడా "**యతన్తః**" అనే పదానికి అర్థంగా భాష్యకారులు సాదించేరు. (**దృఢవ్రతాః**) వెనుక చెప్పిన కీర్తనయత్నాలలోకూడా తరువాత చెప్పబోవు నమస్కారంలోకూడా దృఢమైన సంకల్పంగలవారైయున్నవారు. ఎంతపెద్ద ఆపద వచ్చినను, ఈ సంకల్పము తడబడదు. దృఢంగా ఉంటుంది. సంపదలలో శ్రేష్ఠమైన మోక్షసంపదను పొందటమే వీరి లక్ష్యంగనుక, దానిని పొందించే సాధనానుష్ఠానాలవలన, ఎటువంటి ఆపద అయినా, సంపదయు వీరిని కదల్చలేదు అని భావం. సర్వేశ్వరుని గురించి విన్నా, తలుచుకొన్నా, "**కాలాఴుమ్ నెఞ్జఴియుమ్ కణ్శుఴలుమ్**" కాళ్ళు తడబడుతాయి, మనసు శిథిలమౌతుంది, కళ్ళు గిరగిరా సుళ్ళు తిరుగుతాయి [పె.తి.వం.34] అని చెప్పినట్లు సర్వాంగములును తడబడునట్లుచేయు భక్తిపారవశ్యముగల ఆళ్వారులకు ఇట్టి దృఢసంకల్పము అందదుగనుక వారు అందుచేతనే భక్తినిష్ఠులుగాక ప్రపత్తినిష్ఠులుగానున్నారని గమనించదగును. (**భక్త్యా సతతం మాం నమస్యన్తః**) ప్రీతితో నన్నుగురించి ఎల్లప్పుడును నమస్కరించుచున్నవారు. "**మనోబుద్ధ్యభిమానేన సహన్యస్య ధరాతలే। కూర్మవచ్చతురఃపాదాన్శిరస్తత్రైవ పఞ్చమమ్॥**"[సాత్వతసంహిత.6.187][మనసు,జ్ఞానము, అభిమానములతో నాలుగు కాళ్ళనుతాబేలు ఎట్లా పెట్టుకొంటుందో కాళ్ళను, చేతులను, తలనుచేర్చి భూమిపైనుంచి నమస్కరించుటయే అష్టాంగప్రణామమగును] అనే ప్రమాణాన్ననుసరించిప్రాప్తమైన భగవద్విషయమందు నమస్కారముగనుక, మిక్కిలి భక్తితో మనసు, బుద్ధి, అభిమానము, రెండుచేతులు, రెండు కాళ్ళు, తల అనే ఎనిమిది అంగములును నేలపై బూడిదగాని, రాళ్లుగాని బురదగాని ఉన్నదే అని సందేహించక భూమిపై దండమువలె పడి (ఆనించి) నమస్కరిస్తున్నారని భావం.(**భక్త్యా సతతం మాం నిత్యయుక్తాః**) ప్రీతితో ఎల్లప్పుడు నాతో సతతము చేరియుండాలని కోరుతున్నవారు) పరమపదంలో ఎల్లప్పుడు నాతో కలసి ఉండటాన్నికోరుతున్నారని చెప్పుకోవటమే ప్రకరణానికి తగినది గనక 'నిత్యయుక్తాః' అన్నప్పుడు "ఆశంసాయాం క్తః" అన్న వ్యాకరణప్రయోగంప్రకారం క్తప్రత్యయం కోరుకొనటాన్ని చూపుతున్నదని తీసికొనబడింది. (**భక్త్యా సతతం మాం ఉపాసతే**) ప్రీతితో నన్ను ఎల్లప్పుడును ఉపాసిస్తున్నారు. "**దాసభూతాః స్వతః సర్వే హ్యాత్మానః పరమాత్మనః। అతోహమపి తే దాస ఇతి మత్వా నమామ్యహమ్॥**" (మంత్రరాజ-పదస్తోత్రమ్) [అన్ని ఆత్మలును పరమాత్మునకు సహజముగా దాసభూతులే గనుక, నేనును నీకు దాసుడనే అని భావించి నీకు నమస్తరిస్తున్నాను]అని చెప్పినట్లు ఆత్మ ఉన్నంతవరకును పొందే పరమపురుషార్థమైన దాస్యములో కోరికగలవారై దానిని పొందటానికి సాధనంగా భక్తియోగమనే ఉపాసనని చేస్తున్నారు. ఈవిషయాన్నే భట్టరువారు '**ఆజానదాస్యత్వరితశిథిలచిత్తాః**'(శ్రీరం.స్త.2-86)[సహజమైన దాస్యంలో త్వరగలవారై మనసు శిథిలమైన వారు]అని సాదించేరు. ఈవిధంగా ఈ శ్లోకంలో ఉపాసనారంభదశలోనున్నవారి లక్షణాలు వివరించబడినాయి. 14

**జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజన్తో మాముపాసతే ।**
**ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్ ॥ 15**

**భా॥ అన్యేఽపి మహాత్మానః పూర్వోక్తైః కీర్తనాదిభిః జ్ఞానాఖ్యేన యజ్ఞేన చ యజన్తో మాముపాసతే। కథమ్? బహుధా పృథక్త్వేన–జగదాకారేణ, విశ్వతోముఖమ్–విశ్వప్రకారమవస్థితం మామేకత్వేనోపాసతే।**

---

15.తా.చం.॥ భజన్త్యనన్యమనసః ఇత్యనన్యమనస్త్వేన ప్రమముపాసనం విశేషితమ్; తతశ్చ కీర్తనాదిభిరన్తరఙ్గైః। అథ వేద్యాకారవిశేషప్రదర్శనేనాపి తదేవ విశేష్యతే–*జ్ఞానయజ్ఞేనేత్యాదినా *సదసచ్చాహమర్జునేత్యన్తేన । చకారః పూర్వోక్తకీర్తనాదిసముచ్చయార్థః । అపిస్త్వన్య ఇత్యనేనాన్వితః, అన్యథానైరర్థక్యాదిత్యభిప్రాయేణాహ–**అన్యేఽపీ**తి। అన్యశబ్దోఽత్ర పూర్ణోపాసకపరః। యజ్ఞేన యజన్తః–యజ్ఞేన ప్రీణయన్త ఇత్యర్థః। *బహుధా *పృథక్త్వేన ఇత్యనేన సమష్టి-వ్యష్టితదవాన్తరరూపసమస్తసంగ్రహ ఇత్యాహ–**జగదాకారేణే**తి। విశ్వతోముఖశబ్దస్యాత్ర సమభివ్యాహారానుగుణం వివక్షితమాహ– **విశ్వప్రకార**మితి। నన్వేకత్వేన పృథక్త్వేన చోపాసత ఇత్యన్వయః కిం నోచ్యతే? కథం చైకస్యైవ సతో బహుత్వేన-

---

15. ప్రతిపదార్థం:–**అన్యే అపి** = మరికొందరు మహాత్ములు **జ్ఞానయజ్ఞేన చ** = (వెనుక చెప్పిన కీర్తనాదులతో)జ్ఞానమనే యజ్ఞంచేతకూడా **యజన్తః** = ఆరాధించేవారై **బహుధా పృథక్త్వేన** = వేరువేరు వస్తువులుగా అనేకవిధములైన ఈ లోకరూపములుగా గలవాడుగనుక, **విశ్వతోముఖం మాం** = సమస్తవస్తువులను ప్రకారముగాగల నన్ను **ఏకత్వేన** = (కారణదశలోని)ఒకటేగానున్నవానిగా **ఉపాసతే** = ఉపాసిస్తున్నారు.

వ్యా.– ఉపాసనారంభదశలో కీర్తనము, స్మరణము, నమస్కారాదులవలననే భక్తి కలిగి ఉంటున్నారని వెనుకటి శ్లోకంలో చెప్పబడింది. దీనితో ఒకరకమైన జ్ఞానంతో ఉపాసించే ఉపాసన పక్వమైనదశలో నున్నవారి లక్షణాలు ఇందులో విరించబడుతున్నాయి. లేదా, వెనుకటి శ్లోకంలో చెప్పబడిన ఉపాసనతాలూకు అంగములూ, ఈ శ్లోకంలో ఉపాసించబడే భగవత్స్వరూపమూ వివరించబడుతున్నవని, రెండు శ్లోకాలూ ఒకే రకమైన అధికారులని చెప్తున్నట్లు తీసుకొనవచ్చు. అప్పుడు "అన్యే" అన్న పదం రెండు శ్లోకాలకీ సామాన్యమై, 1వశ్లోకంలో చెప్పబడిన స్వయంప్రయోజనభక్తినిష్ఠులైన శ్రేష్ఠులైన మహాత్ములకంటే వేరైన సాధనభక్తినిష్ఠులను చెప్తున్నది. ఈ శ్లోకంనుండి 19వ శ్లోకంవరకు ఉపాసించబడే భగవత్స్వరూపం వివరించబడుతున్నది. (**అన్యేఽపి**) ఇంకనుమరికొందరు మహాత్ములు. 13వశ్లోకంలో చెప్పబడిన స్వయంప్రయోజనభక్తినిష్ఠులైన సిద్ధోపాయనిష్ఠులే "మహాత్ములు" అనేశబ్దానికి ముఖ్యార్థంగా ఉన్నప్పటికీ, ముందరి శ్లోకంలోనూ, ఈ శ్లోకంలోనూ చెప్పబడే ఉపాసకులు ఇటువంటి మహాత్ములు కావటానికితగినవారని మహాత్మకల్పులని (సాధారణంగా మహాత్ములకి సరిసమానులై) తగినటువంటివారుగనుక, వీరుకూడా భాష్యంలో మహాత్ములుగానే వ్యవహరింపబడుతున్నారు. (**జ్ఞానయజ్ఞేన చ**) వెనుక చెప్పుకొనిన కీర్తనయత్నసమస్కారాదులతోకాకుండా, జ్ఞానమనే యజ్ఞంతో ఉపాసించేవారు. "**చ, అపి**" అనే పదాలని ఒకేచోట చేరిస్తే ఒక పదం ప్రయోజనరహితమౌతుంది గనుక '**అన్యే**' అన్నపదంతో **అపి** అనే పదమున్నూ, '**జ్ఞానయజ్ఞేన యజన్తః**" అన్నపదసముచ్చయంతో చకారం చేర్చబడింది. (**జ్ఞానయజ్ఞేన యజన్తః**) జ్ఞానమనే యజ్ఞంతో నన్ను ఆనందపరుస్తున్నవారు. (**బహుధా పృథక్త్వేన విశ్వతోముఖం మాం**) కార్యదశలో సమష్టివస్తువులుగానూ, వ్యష్టివస్తువులుగానూ వాటిరకములుగానూ ఉండే సమస్తవస్తువులనూ రూపంగాగల నన్ను. (**ఏకత్వేన ఉపాసతే**) కారణదశలో ఒంటరిగానున్నవానిగా ఉపాసిస్తున్నారు. ఇక్కడ కొన్ని ప్రశ్నలు వస్తున్నవి. 1. కారణదశలో ఒకడుగా ఉన్నవాడు కార్యదశలో అనేకములుగా కావటం ఎలా సంభవం? 2. సరే అలా అవుతాడు అని ఒప్పుకొనినా, పరమాత్మ వికారములుగలవాడుగానూ, సంసారవశమైనవాడుగానూ ఉండవలసివస్తుందిగదా! 3. అనేకములుగా ఉన్నవానిని ఒకడుగా ఉపాసించటం అంటే అది భ్రాన్తియే కదా? 4. అన్వయాన్ని ముందరిది వెనుకదానిగా మార్చకుండా '**ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖం ఉపాసతే**' అని తీసికొని కొందరు, వేరువేరుగా అని

**ఏతదుక్తం భవతి-భగవాన్ వాసుదేవ ఏవ నామరూపవిభాగానర్హాతిసూక్ష్మచిదచిద్వస్తుశరీరస్సన్ సత్యసఙ్కల్పో వివిధవిభక్తనామరూపస్థూలచిదచిద్వస్తుశరీరః స్యామితి సంకల్ప్య స ఏక ఏవ దేవతిర్యఙ్మ-నుష్యస్థావరాఖ్యవిచిత్రజగచ్ఛరీరోऽవతిష్ఠత ఇత్యనుసందధానాశ్చ మాముపాసతే- ఇతి ॥ 15 ॥**

అవస్థానమ్? తథా చ సవికారత్వసంసారిత్వాదిదోషాశ్చ స్యుః; బహుధావస్థితస్యైకతేవనోపాసితుర్దృష్టివిధివద్భ్రాన్తిశ్చ స్యాదిత్యత్రాహ-**ఏతదుక్త**మితి। ఏతేన పరోక్తప్రక్రియయోపాసనవిధాత్రయపరత్వం భేదాభేదాదివర్ణనం చ ప్రత్యుక్తమ్। భగవానిత్యనేన సృష్ట్యాద్యౌపయికగుణప్రపఞ్చప్రదర్శనమ్। వాసుదేవశబ్దే ప్రథమాంశేన సర్వసామానాధికరణ్యవ్యపదేశ-నిదానసర్వశరీరకత్వపర్యవసితవ్యాప్తివిశేషః, ద్వితీయాంశేన సృష్టిప్రయోజనం క్రీడాదిరేవేత్యుచ్యతే। ద్వాభ్యాం చ పదాభ్యాం అనన్యోపాసకైకాన్తిజనశీలితమన్త్రవిశేషోऽపి స్మారితః। పృథివ్యాదిబహుత్వమాత్రస్యప్రత్యక్షాదిసిద్ధత్వాదేకస్యైవ సతో బహుత్వం హి శాస్త్రవేద్యమ్; తతశ్చ తథాభూతైకత్వ ఏవాత్ర వాక్యతాత్పర్యమ్; తచ్చైకస్య సర్వశరీరత్వేన నిర్వ్యూఢమితి న కశ్చిద్దోషః ॥ 15 ॥

మరికొందరు అనేకములుగా ఉన్నవాడు విశ్వరూపుడు అయినాడు ఇంకాకొందరు ఉపాసిస్తారని శంకరులు భాష్యం చెప్పటం ఉన్నదిగదా! 5. పరదశలో ఒకడుగా ఉండే సర్వేశ్వరుడు వ్యూహ, విభవ,అర్చా, అంతర్యామి అనే దశలలో అనేకముగా కావటాన్ని ఇక్కడ చెప్పినట్లు చెప్పవచ్చుగదా! అన్నవే ఆ ప్రశ్నలు. వాటికి సమాధానాలు ఈ క్రిందనివ్వబడుతున్నవి. 1. నామరూపవిభాగము లేని అతిసూక్ష్మమైన చేతనవస్తువులున్న మూలప్రకృతిని కారణదశలో శరీరంగాగలవాడు సర్వేశ్వరుడు. జ్ఞానశక్త్యాది గుణములు గల భగవానుడైన ఆయన అన్ని వస్తువులలో ఉండటంచేతను, వాటిని సృష్టించటం, రక్షించటం, సంహరించటం అనే లీలగా ఉన్నందున ఆయనను వాసుదేవుడు అని చెప్పబడుతున్నాడు. కారణదశలో వెనుకచెప్పినట్లు ఒకడుగా ఉండే ఆయన తన అప్రతిహతసంకల్పంచేత "అనేకవిధములైన, వేరువేరు నామరూపాలు గల, స్థూలచేతనాచేతనవస్తువులను శరీరంగా గలవాడుగా కావలెను" అని సంకల్పించి ఒకడుగానున్న తానే దేవ, మనుష్య, తిర్యక్ స్థావరములు అని అనేకవిధములుగా ఉండే లోకాన్ని శరీరంగా కలవాడుగా అయినాడు. ఈ విధంగా కారణదశలో ఒకడుగానున్న పరమాత్మే కార్యదశలో అనేకములుగా ఉండటానికి ఆటంకంలేదు. 2. పరమాత్మకి శరీరమైన చేతనాచేతనములకే వికారాన్ని అంగీకరించటంవలన, వికారంగలదిగా ఉండటం సంసారిగా ఉండవలసిరావటం, మొదలైన దోషాలు పరమాత్మకి అంటవు. 3. వెనుక చెప్పినట్లు సృష్టికాలంలో అనేకవస్తువులను తనకి శరీరంగా గలవాడే ప్రళయకాలంలో ఒకటైన సూక్ష్మజగత్తుని రూపంగా కలిగియుండటం ద్వారా ఒకడుగా ఉన్నాడు గనుక, ఈవిధంగా ఉపాసించటంలో భ్రాన్తి అనటానికి అవకాశమేలేదు. 4. శంకరులు గ్రహించిన అర్థంలో ఒకటిగా ఉపాసించటం ఒక్కటే సత్యమౌతుంది. మిగతా రెండు ఉపాసనలు మిథ్యలౌతాయి. కనుక ఈవిధంగా అర్థంచెప్పటంకంటే, అన్వయక్రమాన్ని ముందువెనుకలుగా మారినా, యతార్థమైన ఉపాసనాన్నే చెప్పుతున్నట్లు తీసుకొనటమే తగినది. మనం ప్రత్యక్షంగా అనేకవస్తువులను చూస్తున్నాం. అ అనేకవస్తువులనుకూడా శరీరంగా గల పరమాత్మయే కారణదశలో మూలప్రకృతి ఒక్కదానినే శరీరంగా గలవాడై యుంటాడు అని చెప్పే వేదవాక్యాలకి కూడా ఈ అర్థం తగియే ఉంటుంది. కనుక మూడువిధాలుగా ఉపాసనని చెప్పుతున్నట్లు శంకరులు భాష్యం చెప్పటంకూడా భేదాభేదాన్ని చెప్పేదిగా కొందరు భాష్యం చెప్పటంకూడా ప్రమాణ,యుక్తులకు కుదిరేవికావుగనుక ఇక్కడ భాష్యంలో చెప్పినదే తగిన అర్థం. 5. "ఏకత్వేన పృథక్త్వేన" అనేదాన్ని వివరించే తరువాతి శ్లోకాల్లో పర,వ్యూహాదులని చెప్పక కార్యకారణదశలనే చెప్పటంచేత పరవ్యూహాదులను ఇక్కడ అర్థంగా చెప్పటం కుదరదు. ఈవిధంగా కారణదశలోనూ, కార్యదశలోనూకూడా సమస్తవస్తువులనీ శరీరంగా గలవాడు పరమాత్మయే అనే జ్ఞానమైన యజ్ఞంచేత పరిపక్వాన్ని చెందిన ఉపాసకులు ఉపాసిస్తున్నారు అని చెప్పినట్లు అయినది. 15.

**భా॥** **తథా హి విశ్వశరీరోహమేవావస్థిత ఇత్యాహ–**

**అహం క్రతురహం యజ్ఞః స్వధాऽహమహమౌషధమ్।**
**మన్త్రోऽహమహమేవాజ్యమహమగ్నిరహం హుతమ్ ॥ 16**

**భా॥** **అహం క్రతుః– అహం జ్యోతిష్టోమాదికః క్రతుః; అహమేవ మహాయజ్ఞః; అహమేవ పితృగణపుష్టిదా స్వధా; ఔషధమ్– హవిశ్చాహమేవ; అహమేవ చ మన్త్రః; అహమేవ చాజ్యమ్; ప్రదర్శనార్థ**

16.తా.చం.॥ యద్యపి పరవ్యూహాదిరూపేణైకత్వపృథక్త్వేవక్తుం శక్యే; తథాऽపి అనన్తరగ్రన్థానుసారాదుక్త ఏవార్థ ఇత్యభిప్రాయేణ *అహంక్రతురిత్యాది శ్లోకచతుష్టయస్య ప్రకృతసఙ్గతిమర్థం చాహ-**తథా హీతి**। **జ్యోతిష్టోమాదిక** ఇత్యనేన **మహాయజ్ఞ** ఇత్యనేన చ *విషయవిశేషప్రదర్శనాత్క్రతుయజ్ఞశబ్దయోః పౌనరుక్త్యపరిహారః। శారీరమానసశ్రౌత-స్మార్తాదివిభాగస్తు న ప్రసిద్ధ్యనుసారీతి భావః। మహాయజ్ఞః-బ్రహ్మయజ్ఞాది పఞ్చవిధః । అవిశేషాదేవకారస్సర్వత్రాన్వేతవ్యః। క్రతుతదవయవాదిప్రసఙ్గాత్ స్వధాశబ్దసహపాఠాదాజ్యస్య చ పృథగుక్తత్వాదోషధివికారహవిర్విశేషవిషయోయమౌషధశబ్ద

16. ప్రతిపదార్థం:– **అహం** = నేను **క్రతుః** = (జ్యోతిష్టోమము మొదలైన) యాగమగుచున్నాను **అహం యజ్ఞః** = నేను పంచమహాయజ్ఞాలవుతున్నాను **అహం స్వధా** = నేనే (పితరులకు పుష్టినిచ్చే) స్వధ యగుచున్నాను, **అహం ఔషధమ్** = నేనే హవిస్సునవుతున్నాను **అహం మన్త్రః** = నేనే మంత్రమగుచున్నాను **అహం ఏవ ఆజ్యమ్** = నేనే నేయి మొదలగు హవిస్సుగను అగుచున్నాను **అహం అగ్నిః** = నేనే (ఆహవనీయము మొదలైన) అగ్నిని అగుచున్నాను. **అహం హుతమ్** = నేనే హోమాన్నికూడా అవుతున్నాను.

వ్యా. కార్యదశలో అనేకవిదాలుగా ఉండే ఈ పరమాత్మవస్తువు, కారణదశలో ఒకటిగాఉన్నది అని సాధనభక్తినిష్ఠులు ఉపాసిస్తారు అని వెనుటి శ్లోకంలో చెప్పబడింది. ఒక్కడే అయినతాను కార్యదశలో ఈ లోకంలోనున్న అనేకవస్తువులను శరీరంగా కలిగియుంటాడనే విషయాన్ని ఇక నాలుగు శ్లోకాలలో వివరిస్తున్నాడు. అందులో ఉపాసకులకు అతిగా ఆవశ్యకమైన(కావలసిన) యాగాలతో సంబంధించినవన్నీ తనకు ప్రకారములే (శరీరములే) అని అంటున్నాడు ఈ శ్లోకంలో. (**అహం క్రతుః**) స్వర్గాదిఫలాలను సాధించి ఇవ్వగల జ్యోతిష్టోమాది యాగములుకూడా నేనే. అవికూడా నన్నువిడచిపెట్టియుండలేని ప్రకారములే శరీరములే అన్నమాట. (**అహం యజ్ఞః**) బ్రహ్మయజ్ఞము, దేవయజ్ఞము, పితృయజ్ఞము, భూతయజ్ఞము, మనుష్యయజ్ఞము అని (తై.ఆర. 2.10) శాస్త్రాలలో చెప్పబడిన అయిదు మహాయజ్ఞములును నేనే. అవికూడా నాకుప్రకారమై నావశములోనివే అన్నమాట. కొంతమంది క్రతు,యజ్ఞశబ్దాలు శరీరముతోచేయబడే యజ్ఞాలనిన్నీ, మనసుచే చెయ్యబడే యజ్ఞాలనీ చెప్పుతారని, మరికొందరు శ్రుతిలో చెప్పబడిన యజ్ఞములను, స్మృతుల్లో చెప్పబడే యజ్ఞాలనీ చెప్పున్నట్లు చెప్తారు. క్రతు,యజ్ఞ,శబ్దాలు వాటిని చెప్పున్నట్లు ఎక్కడను ప్రసిద్ధిలేదు. కనుక, క్రతుశబ్దం ఆ శబ్దంచేత ప్రసిద్ధిచెందిన జ్యోతిష్టోమాది యాగాలనూ, యజ్ఞశబ్దం పంచమహాయజ్ఞాలను చెప్పున్నట్లు చెప్పుకొనటమే తగును. ఒకదానినుండి మరొకదానికి తేడా ఎక్కడా కనబడదు గనుక, శ్లోకం ఉత్తరార్ధంలోనున్న ఏవకారాన్ని ఒక్కొక్క అహంశబ్దంతో చేర్చుకొనవలెను. (**అహం స్వధా**) పితృగణాలకుపుష్టిని ఇచ్చే స్వధాపిండము, శబ్దమూ నేనే. (**అహం ఔషధమ్**) ఓషధివికారమైన హవిస్సుకూడా నేనే. ఇవికూడా నా అధీనములోనున్నవే అన్నమాట. శంకరులు 'స్వధా' అని అన్నము, 'ఔషధం' అని మందు చెప్పబడుతాయని అన్నారు. యాగాలనూ, వాటి అవయవాలనూ చెప్పున్నట్లు స్పష్టంగా తెలిపే ఈశ్లోకంలో ఆవిధంగాచెప్పటం సరికాదు, కనుక, స్వధాశబ్దం ఆపేరులో యాగాలలో సామాన్యంగా చెప్పబడే స్వధాపిండశబ్దాలనూ వాటితోబాటుగా చెప్పబడుతున్న ఔషధశబ్దమూ స్వధాశబ్దాన్ని చెప్పి హోమం చెయ్యబడే ఓషధులవికారమైన హవిస్సునీ చెప్పున్నదని గ్రహించటమే తగియుంటుంది. (**అహం మన్త్రః**) యాగాల్లో

**మిదమ్; సోమాదికం చ హవిరహమేవేత్యర్థః; అహమాహవనీయాదికోఽగ్నిః; హోమశ్చాహమేవ ॥ 16**

**పితాహమస్య జగతో మాతా ధాతి పితామహః ।**

ఇత్యాహ-**ఔషధం హవిశ్చాహమేవే**తి। ఏతేన స్వధౌషధశబ్దయోరన్నభేషజాదిపరత్వవ్యాఖ్యా ప్రయుక్తా। *విశేషవిధిశ్శేష-నిషేధార్థ ఇతి శఙ్కాం పరిహరతి-**ప్రదర్శనార్థ**మితి। ఏవముత్తరేష్వపి పితామహాదికథనం ప్రపితామహాదిప్రదర్శనార్థం గ్రాహ్యమ్। అత్రాగ్నిశబ్దస్య ప్రకరణవిశేషాద్భూతతృతీయాదిమాత్రవిషయత్వం న యుజ్యత ఇత్యభిప్రాయేణాహ-**అహమాహవనీయాదికోఽగ్ని**రితి। హవిషాం పృథగుక్తత్వాదత్ర హుతశబ్దో భావార్థ ఇత్యాహ-**హోమశ్చే**తి॥ 16 ॥

17.తా.చం.॥ పితాహమస్యేత్యాదౌ న స్వస్వరూపేణ పితృత్వాదికమిహోచ్యతే; అపి తు పితృత్వాదిరూపేణ ప్రతిపన్నానాం స్వాన్తర్యామికత్వమ్; తథా సతి హి ప్రకృతసఙ్గతిరిత్యభిప్రాయేణాహ- **అస్యే**తి। స్థావరేష్వపి, తాని తాని కారణానీశ్వరశరీరాణీతి తత్రాపితస్య పితృత్వాదివ్యవహారః। ఏకస్యైవ సర్వపితృత్వాద్యభావాత్ ప్రతినియతప్రదర్శనాయ-

ప్రయోగించే మంత్రమున్నూ నా అధీనములోనివే. (**అహమేవ ఆజ్యమ్**) నెయ్యి అనే హవిస్సుకూడా నా అధీనమే. సర్వవస్తువులును తనకు ప్రకారమని చెప్పే ప్రకరణంగనుక, ఇక్కడ ఔషధం, ఆజ్యం అని రెండురకాలైన హవిస్సులను చెప్పటం, సోమరసం మొదలైన ఇతరహవిస్సులకి ఉపలక్షణం. "**విశేషవిధిః శేషనిషేధార్థః**"[ప్రత్యేకంగా కొన్నింటిని విధించటం ఇతరములను నిషేధించుటకే]అనే న్యాయం ఇక్కడ కుదరదు. (**అహం అగ్నిః**) ఆహవనీయము, గార్హపత్యము, దక్షిణాగ్ని అనబడే మూడురకాలైన యాగాగ్నులును నా అధీనమైనవే. ప్రకరణంలో యాగోపకరణాలనే ఎత్తుకొనటంచేత ఇది మూడవ భూతమైన సామాన్యాగ్నిగా చెప్పటం కుదరదు. (**అహం హుతమ్**) యాగంలో హోమరూపమైన క్రియకూడా నా అధీనమే. హుతశబ్దం హోమం చెయ్యబడే హవిస్సును చెప్పేదే అయినా, ఔషధాజ్యశబ్దాలచేత అవి చెప్పబడినాయి గనుక "**హూయతే ఇతి హోమః**" అనే వ్యుత్పత్తిచేత హోమరూపక్రియని చెప్తున్నట్లుగా అర్థం చెప్పటమే ఉచితం. ఈ విధంగా ఉపాసకులకు అత్యావశ్యకమైన యజ్ఞాలూ, వాటి అవయవాలూ తన అధీనమైనవే అని వివరించబడింది. 16.

17. ప్రతిపదార్థం:**అస్య జగతః** = ఈ జీవరాశులకు, **పితా** = తండ్రిగను, **మాతా** = తల్లిగను, **ధాతా** = సృష్టికి ఉపయోగపడే మరియొక చేతనుడిగను **పితామహ** = తాతగను, **వేద్యం పవిత్రం** = వేదమునుండి తెలిసికొనదగిన పవిత్రముగా చేయు వస్తువుగను, **ఓంకారః** = (జ్ఞానాన్ని ఇచ్చే) ఓంకారముగను **ఋక్ సామ యజుః చ** = ఋగ్యజుస్సామవేదములుగను ఉన్నవాడను **అహం ఏవ** = నేనే.

వ్యా.- ఈలోకంలోనున్న జీవరాశులకి ఉపకరించే వస్తువులన్నింటికి అంతర్యామిగానుండువాడు తానే అని చూపుతున్నాడు ఈ శ్లోకంలో. శ్లోకం పూర్వార్థంలో ఒక్కొక్క జీవుడికీ ఉత్పత్తిమొదలైనవాటిని చేసి, మహోపకారం చేసే తల్లి, తండ్రి మొదలైన చేతనులకు అంతర్యామియై యున్నవాడు తానే అని చూపుతున్నాడు. (**అహమేవ అస్య జగతః పితా**)ఈ లోకంలో చరాచరములుగానున్న జీవులు ఒక్కొక్కరికిని ఒక్కొక్క జన్మలో పుట్టించే తండ్రిగాఉంటూ హితాన్ని చేసేవాడను నేనే. తండ్రికి అంతర్యామిగానున్న వాడను నేనే అని భావం. ఈ అర్థాన్నే తరువాత వచ్చే వాక్యాలలో తీసుకొనవలెను. "**అహమేవ**", "**అస్య జగతః**" అనే పదాలు ఈశ్లోకంలో తరువాతనున్న ప్రతిపదంతోను, తరువాతి శ్లోకంలోనున్న ఒక్కొక్క పదంతోనూ అన్వయిస్తున్నవి. (**మాతా**) ఈ జీవులలో ప్రతిజీవికీ కన్నతల్లిగానుండి ప్రియాన్ని చేసేవాడను నేనే. స్థావరరూపంలోనున్న జీవులకును ఆయా కారణాలు పరమాత్మను ఆత్మగా కలిగియుండటంవలన మాతా, పితా అని వ్యవహరించదగినవే. (**ధాతా**) ఈ జీవులు ప్రతి ఒక్కడూ గర్భంలో ధరించి నిలబడటానికి, పెరగటానికి కారణమైన చేతనులును నేనే. (**పితామహః**)ఈ జీవులు ప్రతిఒక్కడికీ తండ్రిని సృష్టించిన తండ్రిని, ఉత్పత్తికి కారణుడైన తాతగానున్నవాడిని నేనే. ఇది

**వేద్యం పవిత్రమోఙ్కార ఋక్సామ యజురేవ చ ॥ 17**

**భా॥ అస్య- స్థావరజఙ్గమాత్మకస్య జగతః, తత్రతత్ర పితృత్వేన, మాతృత్వేన, ధాతృత్వేన, పితామహత్వేన చ, వర్తమానోఽహమేవ । అత్ర ధాతృశబ్దో మాతాపితృవ్యతిరిక్తే ఉత్పత్తిప్రయోజకే చేతనవిశేషే వర్తతే। యత్కిఞ్చిద్వేదవేద్యం పవిత్రమ్- పావనమ్, తదహమేవ। వేదకశ్చ వేదబీజభూతః**

---

**తత్రతత్రే**త్యుక్తమ్। ధాతృశబ్దో హి స్రష్టృచేతనవిశేషపరతయా ప్రసిద్ధః; తతశ్చాత్ర పౌనరుక్త్యమిత్యాశఙ్క్యాహ-**అత్రే**తి। పిత్రా సమభివ్యాహృతత్వాదిత్యర్థః; గోబలీవర్దన్యాయాదితి భావః। రుద్రేన్ద్రాదిసహపాఠే హి చతుర్ముఖపరతేతి భావః। ధాత్వర్థభూతధారణాదిద్వారోత్పత్తిప్రయోజకత్వమ్। వేద్యత్వమాత్రస్య సర్వసాధారణ్యాత్ వేద్యపవిత్రశబ్దయోర్విశేషణ-విశేష్యభావేన అన్వయస్సమ్భవన్నప్రతీయమానో బాధకాభావాన్న త్యాజ్య ఇత్యభిప్రాయేణాహ- **యత్కిఞ్చిది**తి । వేదనస్యానన్తరమభిధీయమానత్వాత్పవిత్రత్వసామర్థ్యాచ్చ-**వేదవేద్యమి**త్యుక్తమ్। నపుంసకనిర్దేశాద్విశేషకాభావాచ్చ

---

ప్రపితామహుడు మొదలైనవారందికీ ఉపలక్షణం. 'ధాతృ'శబ్దమూ, 'పితామహ' శబ్దమూ బ్రహ్మని చెప్పేవే అయినా ఆ రెండుపదాలకీ పునరుక్తిదోషంరాకుండటానికి '**అస్య జగతః**' అనే పదానికి బ్రహ్మవరకూ ఉన్న అందరుజీవులును అర్థమేగనుకను, 'పితామహః' అని తాతను, 'ధాతా' అని మాతాపితరులవలె వెనుక చెప్పినట్లు వేరువిధంగా సృష్టికి కారణమైయున్న ఇతరచేతనులను చెప్తున్నట్లు తీసుకొనబడింది. రుద్రుడు, ఇంద్రుడు మొదలైన పదములతో చేర్చి చెప్పకుండా మాతా పితా అనే పదాలతోచేర్చి చెప్పటంవలన, ధాతృ, పితామహ శబ్దాలు బ్రహ్మను చెప్పకుండా వెనుక చెప్పినట్లు ఉత్పత్తికారణాలనే చెప్తున్నవి అని స్పష్టమౌతున్నది. ఈ అర్థాన్నే "**పెఱ్ఱ తాయి నీయే పిఱప్పిత్త తన్దై నీ, మఱ్ఱైయారావారుమ్ నీ పేశిల్**- స్వామీ! నీవలన నేను పొందిన ఉపకారాలను చెప్పాలని ఆరంభిస్తే, కనిపెంచిన తల్లివలె ప్రియాన్ని చేసేవాడవు నువ్వే, నా జన్మకు కారణభూతుడైన తండ్రివలె హితాన్ని చేసేవాడవు నువ్వే, ఆత్మకు మంచిని చేసేవారైన మిగిలిన ఆచార్యులును నువ్వే[పె.తి.వం.5], "**తఞ్జమాకియ తన్దై తాయొడు తానుమాయ్ అవైయల్లనాయ్**- రక్షకుడును, తల్లితండ్రులవలె ప్రియమును హితమును చేయు తానును అయినవాడై, అంతమాత్రమేగాక తనకు వినాశకరుడుకాక రక్షకుడై తనకు హితమును చూచు సర్వవిధబంధువై [తి.వా.మొ.3.6.9], "**తాయాయ్ త్తన్దైయాయ్ మక్కళాయ్ మఱ్ఱుమాయ్ ముఱ్ఱుమాయ్**- అణ్డాన్తర్వర్తులలో ఒకరు చేసేది మరియొకరు చేయని తల్లితండ్రి మొదలగువారును, వారికి సంబంధించినవారుగా నున్న సమస్త పదార్థములును నీ యిష్టప్రకారమైనట్లు వారందరును నీకు ప్రకారమై[తి.వా.మొ.7.8.1] అని నమ్మాళ్వారును ప్రసాదించేరు. వీటన్నింటికీ మూలమైన సుబాలోపనిషత్తులోకూడా తల్లిగానూ, తండ్రిగానూ, ధాతగాను, ఉన్న వాడు నారాయణుడే అని చెప్పబడింది. ఇక శ్లోకం ఉత్తరార్ధంతో ఈ లోకులకు వేదాలనుండి తెలిసికొనదగిన పావనమైన వస్తువులును, వాటిని తెలిపే వేదసారమైన ఓంకారమూ, వేదాలన్నీకూడా నేనే అంటున్నాడు. (**వేద్యం పవిత్రం**) ఈ లోకులకు వేదాలనుండి తెలియబడేవాడును, వీరిని పరిశుద్ధి చేసే పావనపదార్థాలూ నేనే. '**వేద్యం**' అనే పదాన్నివేరుగా తీరుకొని తెలియబడేవస్తువులను చెప్పేదిగా అనుకొంటే, సమస్తపదార్థాలనూ చెప్తున్నట్లు అవుతుంది. అప్పుడు కొన్నికొన్ని వస్తువులను చేర్చి ఒకరకంగా చెప్పే ఈ ప్రకరణానికి తగినట్లవదు. కనుక, **వేద్యం, పవిత్రం** అనే రెండు పదాలనీ విశేషణవిశేష్యాలుగా కలిపి చెప్పి అర్థం చెప్పటం జరిగింది. 'వేద్యం' అని సాధారణంగా విశేషణంతోచెప్పుకున్నా, తరువాత వేదాలను చెప్పటాన్ని గుర్తుంచుకొని, 'పవిత్రం' అనే విశేష్యానికి తగినది కాబట్టి వేద్యశబ్దానికి వేదంనుండి తెలియదగిన అని అర్థం చెప్పబడింది. 'వేద్యం, పవిత్రం' అని నపుంసకలింగప్రయోగం చెయ్యటంవలన "సామాన్యే నపుంసకమ్" అనే న్యాయంచేత వేదంనుండి తెలిసికొనదగిన పావనవస్తువు ఒక్కొక్కదానినీ ఈ పదసముచ్చయం చెప్తున్నది. పవిత్రశబ్దం దర్భపవిత్రంలో రూఢిని కలిగినప్పటికీ, ఇక్కడ ఆవిధంగా చెప్పటంలో ప్రయోజనం లేదుగనుక, వేద్యశబ్దానికి తగినట్లు

ప్రణవోऽహమేవ। ఋక్సామయజురాత్మకో వేదశ్చాహమేవ ॥ 17 ॥

*గతిర్భర్తా ప్రభుస్సాక్షీ నివాసశ్శరణం సుహృత్ ।*
*ప్రభవప్రలయస్థానం నిధానం బీజమవ్యయమ్ ॥ 18*

భా॥ గమ్యత ఇతి గతిః- తత్రతత్ర ప్రాప్యస్థానమిత్యర్థః; భర్తా- ధారయితా, ప్రభుః-శాసితా,

అనుక్తసమస్తవేదవేద్యసంగ్రహవిషయోయమితి జ్ఞాపనాయ-**యత్కిఞ్చి**చ్ఛబ్దః। సజ్కోచకసంజ్ఞాపరత్వవ్యుదాసాయ-**పావనమి**త్యుక్తమ్। సప్రతిసమ్బన్ధినిర్దేశమధ్యపాతాద్వేద్యప్రతిసమ్బన్ధినిర్దేశరూపత్వజ్ఞాపనాయ-**వేదకశ్చే**త్యుక్తమ్। ఋక్సామయజుషాం పృథగభిధానేపి తదనుప్రవిష్టస్య పృథగుక్తిః కిమభిప్రాయేత్యత్రాహ-**వేదబీజభూత** ఇతి॥ 17 ॥
18.తా.చం॥ గతిశబ్దస్యాగ్ర్యప్రాయన్యాయేన ద్రవ్యపరత్వౌచిత్యాన్నాత్ర భావార్థపరత్వమిత్యభిప్రాయేణ స్థానపరత్వమాహ-**గమ్యత ఇతీ**తి। సర్వజనసాధారణేషు అర్థేషు నిర్దిశ్యమానేషు తన్మధ్యే స్త్రీవిశేషమాత్రప్రతిసమ్బన్ధి-

పావనవస్తువులను చెప్తున్నదని అర్థం చెప్పబడింది. (**ఓంకారః**) లోకులకు జ్ఞానాన్నిచ్చే వేదవిత్తైన ఓంకారంకూడా నేనే. ముందువెనుకలు ఒకదానికొకటి సంబంధించిన వస్తువులను ఒకరకానికి చెప్పిన ప్రకరణంగనుక, వేదంనుండి తెలియదగిన పదార్థాలను చెప్పినవెంటన వాటిని తెలిపే వస్తువులను చెప్పటమే ఉచితంగనుక, ఓంకారానికీ, వేదాలకీ "వేదకమైన" (జ్ఞానాన్నిచ్చే) అనే విశేషణం అధ్యాహరించబడింది. (**ఋక్ సామ యజుః చ అహమేవ**) లోకులకు జ్ఞానాన్ని ప్రసాదించే ఋగ్యజుస్సామవేదములను నేనే. "**మఱైయాయ నాల్వేదత్తుళ్ నిన్ఱ మలర్చ్చుడరే**-రజస్తమస్సులు ఎక్కువగానున్నవారికి స్వార్థాన్ని దాచి, సత్త్వప్రకృతులైనవారికి అర్థాన్ని తెలియజేసే ఋగ్యజుస్సామాదివేదాలకు అన్తరార్థతాత్పర్యమైయున్న వికాసముగల జ్యోతిస్వరూపుడైనవాడా [తి.వా.మొ. 3.1.10] అన్నారు ఆళ్వారుకూడా. ఋగ్యజుస్సామవేదాలని వేరువేరుగా చెప్పినప్పుడు, వాటిలో భాగమైన ఓంకారాన్ని వేరుగా చెప్పటానికి కారణం-అది వేదాలన్నింటికీ విత్తనం, వేదంలో చెప్పబడిన సారార్థాన్ని తనలో గలది, ఈవిధంగా "లోకంలోనున్న జీవరాసుల ఉత్పత్తికి ఉపకరించే చేతనులకీ, జ్ఞానాన్ని ప్రసాదించి ఉపకరించే వేదాలకీ, వాటిలో తెలియదగినవై, చేతనుడిని పరిశుద్ధిపరిచి ఉపకరించే వస్తువులకీ, అంతర్యామిగా ఉన్నవాడిని నేనే" అని చెప్పటం జరిగిందన్నమాట. 17.

18.ప్రతిపదార్థం: *(అస్య జగతః* = ఈ లోకులకు*) గతిః* = పొందే స్థానంగాను, *భర్తా* = ధరించే చేతనులుగను *ప్రభుః* = నియమించే చేతనులుగను *సాక్షీ* = ప్రత్యక్షంగా కనబడే చేతనులుగను, *నివాసః* = నివసించే స్థలమైన గృహం మొదలైనవిగను *శరణం* = ఇష్టాన్నిచ్చి, అనిష్టాన్ని తొలగించే చేతనులుగను *సుహృత్* = హితమును కోరుచేతనులుగను, *ప్రభవప్రలయస్థానం* = (ఈ లోకులకు) పుట్టి, లయించు స్థానముగను *నిధానం* = (ఈ లోకమునుండి పుట్టి (అందులోనే) లయించే వస్తువులుగను, *అవ్యయం బీజం* = (ఈ లోకానికి) మారని కారణంగా ఉన్నవాడు (*అహం ఏవ*= నేనే.)

వ్యా. ఈ లోకంలోనున్న చేతనాచేతనాలన్నింటితో అనేకవిధాలుగా సంబంధంగల చేతనాచేతనా లన్నింటికి అంతర్యామిగా ఉన్నవాడను నేనే అంటున్నాడు ఈ శ్లోకంలో. దీని పూర్వార్ధంలోచేతనులతో అనేకవిధాలైన సంబంధంగల చేతనాచేతనవస్తువులన్నింటికీ అంతర్యామి నేనే అంటున్నాడు. (**గతిః**)ఈ లోకులకు అక్కడక్కడున్న ప్రాప్యస్థానం, అంటే పొందవలసినస్థానం నేనే. ఈ ప్రకరణ మంతా, లోకులతో సంబంధమున్న అనేకద్రవ్యాలగురించే చెప్తున్నందున, ఇక్కడ 'గతి' శబ్దం నడవటమైన క్రియారూపమైన అద్రవ్యాన్ని చెప్పకుండా "**గమ్యత ఇతి గతిః**" (పొందబడుతున్నది గనుక పొందబడే స్థానం 'గతి' అనబడుతున్నది.) అనే వ్యుత్పత్తివలన పొందే స్థానం "**గతి**" అనబడుతున్నది. (**భర్తా**) లోకంలోనున్న వారివారిని ధరించే(నిలబెట్టే) చేతనులుగా నున్నవాడను నేనే. "**అస్య జగతః**" (ఈ లోకులకు) అని వెనుకటి శ్లోకంలోనున్న పదములను ఇక్కడ ప్రతి

**సాక్షీ-సాక్షాద్ద్రష్టా, నివాసః-వాసస్థానం వేశ్మాది, శరణమ్-ఇష్టస్య ప్రాపకతయానిష్టస్య నివారణతయా చ సమాశ్రణీయశ్చేతనశ్శరణమ్, స చాహమేవ? సుహృత్- హితైషీ, ప్రభవప్రలయస్థానమ్- యస్యకస్యచిద్యత్రకుత్ర చిదుత్పత్తిప్రలయయోర్యత్ స్థానమ్, తదహమేవ, నిధానం- నిధీయత ఇతి**

పదార్థో న వక్తుముచితః, ధారణార్థత్వం చ బిభర్తిధాతోః ప్రసిద్ధమిత్యభిప్రాయేణాహ- **భర్తా ధారయితే**తి। ప్రభుశబ్దస్యాత్ర ప్రభూతతామాత్రపరత్వే *జగతః ఇత్యనేనాన్వయో న స్యాదిత్యభిప్రాయేణాహ- **శాసితే**తి । సాక్షాద్ద్రష్టేతి- సాక్షాద్ద్రష్టరి సంజ్ఞాయామ్ (అష్టా.5.2.91) ఇతి హి సాక్షిశబ్దోఽనుశిష్యతే । **వాసస్థాన**మితి। అత్ర భావాదిపరత్వానౌచిత్యాదధికరణార్థోఽయం ఘఞితి భావః। గతిశబ్దేన పౌనరుక్త్యనిరాసాయోక్తం **వేశ్మాదీ**తి । గతిశబ్దస్తు స్వర్గపృథివ్యాదిగన్తవ్యదేశపర ఉక్తః, తత్తద్దేశానుభావ్యభోగ్యపరో వా । శరణశబ్దస్యాత్ర నివాసశబ్దనిర్దిష్టగృహాద్యచేతనపరత్వవ్యుదాసాయాహ-**ఇష్టస్యే**తి। ఇష్టప్రాప్త్యనిష్టనివారణయోర్యథేచ్ఛం ప్రత్యేకసముదాయాభ్యామన్వయః । శరణం గృహరక్షిత్రోః (నామ.3.నా.209) ఇతి పాఠాదత్ర రక్షితృపరశ్శరణశబ్దః। **హితైషీ**తి-శోభనహృదయయుక్తో హి సుహృత్, శోభనత్వం చ హృదయస్య హితగోచరత్వ

పదంతో చేర్చుకొనవలెనుగనుక, "భర్తృ"శబ్దానికి ఒక స్త్రీని మాత్రమే భరించే భర్తని అర్థంగా చెప్పకుండా, లోకంలోనున్న వారివారిని భరించే చేతనులందరినీ అర్థంగా చెప్పబడుతున్నారు. వెనుకటి శ్లోకంలో "ధాతృ"శబ్దంచేత ధారణం మొదలైనవాటివలన ఉత్పత్తికారణమైనవారిని చెప్పటంచేత, ఇక్కడనున్న "భర్తృ" శబ్దంతో పునరుక్తి లేదు. (ప్రభుః) ఈ లోకంలోనున్న వారివారిని నియమించే చేతనులైయున్నవాడిని కూడా నేనే. 'ప్రభు'శబ్దానికి సమృద్ధిగలవాడు అని అర్థం చెప్పుకొంటే, ఈ లోకులకి ప్రభు అనేది కుదరదు గనుక ప్రభువులకు లోకంలో ప్రసిద్ధమైన నియమించేవారు అను గొప్పదనం అర్థంగా గ్రహించబడింది. (సాక్షీ) ఈ లోకంలోనున్న వారివారిని ప్రత్యక్షంగా చూసే చేతనుడుగా ఉండేవాడను నేనే. 'సాక్షాత్ ద్రష్టరి సంజ్ఞాయామ్" [అష్టా. 5. 2. 91] ['సాక్షి'శబ్దం సంజ్ఞచేతనే(రూఢివలన) ప్రత్యక్షంగా చూసేవాడిని చెప్తున్నది] అనే పాణిని సూత్రం గమనీయం. (నివాసః)లోకులకు నివసించే స్థానమైన గృహము, మొదలైనవైయున్నవాడుకూడా నేనే. గతిశబ్దవ్యాఖ్యానంలో చెప్పబడినపద్ధతిలో నివాసశబ్దంకూడా నివసించుట అనే క్రియారూపమైన అద్రవ్యాన్ని చెప్పకుండా వసించే స్థానమైన ద్రవ్యాన్ని చెప్పేదిగా గ్రహించవలెను. గతిశబ్దంతో పునరుక్తి లేకుండా ఉండటానికి, వసించటానికి స్థానాలైన గృహాదులు నివాసశబ్దంచేతను స్వర్గాది ప్రాప్యస్థానములును గతిశబ్దంచేతను చెప్పబడేవిగా తీసుకొనబడింది. గతిశబ్దంచేత స్వర్గాదులలో అనుభవించబడే భోగ్యవస్తువులైన ప్రాప్యములు చెప్పబడుతున్నట్లుగా కూడా చెప్పవచ్చు. (శరణం) ఈ లోకంలోనున్నవారిచేత ఇష్టప్రాప్తికో, అనిష్టనివృత్తికో లేక రెండింటికిన్నీ ఉపకరించే ఉపాయంగా ఆశ్రయించదగిన చేతనులుగా ఉండేవాడనుకూడా నేనే. "శరణం గృహరక్షిత్రోః" (అమరం. 3. 3. 53)[శరణశబ్దం గృహాన్ని, రక్షించేచేతనుడిని చెప్తుంది.] అనే రెండు అర్థాల్లో గృహమైన అర్థం నివాసశబ్దానికి అర్థంగా తీసికొనబడింది గనుక, ఇక్కడ రక్షించే చేతనుడు అర్థంగా తీసికొనబడింది. (సుహృత్) లోకులకు వారివారికి హితాన్ని కోరే చేతనులుగా నున్నవాడిని నేనే. "హృత్" అన్నది హృదయాన్నీ, దానికి విశేషణమైన "సు"శబ్దం శోభనాన్నీ చెప్తాయి. కనుక శోభనమైన హృదయము గలవాడు "సుహృత్" అవుతాడు. హృదయం శోభనమై ఉండటం అంటే- ఇతరులకు మంచిని కోరటం. ఇట్లు ఇతరులకు మంచిని కోరేవాడు సుహృత్ అనబడుతున్నాడు. వెనుకటి శ్లోకంలో మాతాపితరులు మొదలైనవారిని, ఈ శ్లోకంలో నివాసః, శరణం, సుహృత్, గతిః మొదలైన వాటిని ఎత్తుకొని "సమస్తము నేనే" అని ఇక్కడ కృష్ణపరమాత్మ చెప్పటం "మాతా పితా భ్రాతా నివాసః శరణం సుహృత్ గతిర్నారాయణః" అనే సుబాలోపనిషద్వాక్యం ఉపబృంహణం చెయ్యబడుతున్నది అని స్పష్టం. ఈ విధంగా పూర్వార్ధంతో "చేతనులతో అనేకవిధాలైన సంబంధంగల చేతనాచేతనపదార్థాలన్నింటికిని అంతర్యామియైన వాడు నేనే" అని అంటున్నాడు. ఇక ఉత్తరార్ధంతో "ఈ లోకంలో నున్న చేతనాచేతనపదార్థాలన్నింటికీ అంతర్యామిని

**నిధానమ్, ఉత్పాద్యముపసంహార్యం చాహమేవేత్యర్థః; అవ్యయం బీజమ్- తత్ర తత్ర వ్యయరహితం యత్కారణమ్, తదహమేవ ॥ 18 ॥**

మితి భావః। **యస్యకస్యచి**దితి । న కేవలం బ్రహ్మాదేరవ్యక్తాదేర్వా యదుత్పత్తిప్రలయస్థానమిత్యభిప్రాయః। *ప్రభవః ఇతి న్యస్తం పరోక్తం పాఠాన్తరమప్రసిద్ధేరనార్జవాచ్చానాదృతమ్। *ప్రభవప్రలయస్థానమితి ప్రసక్తత్వాత్ తత్ర యత్ప్రభవతి, యచ్చ ప్రలీయతే, తదత్ర నిధానశబ్దేన వివక్షితమిత్యభిప్రాయేణాహ-**నిధీయతే ఇతి నిధాన**మితి । కర్మార్థోఽయం ల్యుట్ ప్రత్యయః। ఏతేన నిధానశబ్దస్య ప్రలయస్థానవిశేషణత్వేన అవ్యాకృతపరత్వయోజనా నిరస్తా। *ప్రభవప్రలయస్థాన-మిత్యస్యోపాదానవివక్షాయాం బీజశబ్దః కారణమాత్రపరః, తస్యోపాదానపరత్వవివక్షాయాం బీజాధారక్షిత్యాదిదేశపరః పూర్వ ఇత్యభిప్రాయేణాహ-**తత్రతత్రే**తి ॥ 18 ॥

నేనే" అని అంటున్నాడు. వెనుకటి శ్లోకంనుండి ఈ శ్లోకపు పూర్వార్థం వరకూ ఒక్కొక్క పదంతోటీ కలిపి చెప్పుకొనేటప్పుడు "**అస్య జగతః**" అనే పదసముచ్చయానికి ఈ లోకంలోనున్న చేతనులు అర్థం. ఈ శ్లోకం ఉత్తరార్థంలో నున్న ప్రతి పదంతో చేర్చి చెప్పినప్పుడు ఆ పదసముచ్చయానికి ఈ లోకంలోనున్న చేతనాచేతనాలన్నీ అని అర్థం. (**ప్రభవప్రళయస్థానమ్**) బ్రహ్మనుండి గడ్డిపోచ, ఎముకలు వరకూనున్న సమస్తచేతనులకును, అవ్యక్తమునుండి ఘటపటాదులవరకునున్నసమస్త అచేతనపదార్థములకును అవి ఎక్కడున్నను ఏదైతే జన్మస్థానమని ఉన్నదో, ఏదైతే లయస్థానమని ఉన్నదో వాటన్నింటికిని అంతర్యామిగానున్నవాడను నేనే అని భావం. ఇక్కడ "ప్రభవః ప్రళయః స్థానమ్" అని వ్యస్తమైన పాఠం శంకరులచేత గ్రహించబడింది. ఆ పాఠం అప్రసిద్ధమైనందున, సమస్తపాఠాన్నే భాష్యకారులు తీసుకొన్నారని తాత్పర్యచంద్రికలో చూపబడింది. (**నిధానమ్**) ఈ లోకంలోనున్న చేతనాచేతనపదార్థాలలో ప్రతిదానినుండి పుట్టి, వాటిలోనే లయించే ప్రతి పదార్థానికీ అంతర్యామిగానున్న వాడను నేనే అని భావం. ఈ లోకంలోనున్న పదార్థాలు పుట్టి కప్పబడే స్థానాలను పూర్వపదం చెప్పటంవలన ఆయా స్థలాలలో పుట్టినవిన్నీ, లయించేవిన్నీ ఇక్కడ చెప్పబడుతున్నాయని గ్రహించటం ఉచితం. "**నిధీయతే ఇతి నిధానమ్**" అనే వ్యుత్పత్తిచేత పుట్టటానికి ముందును, లయించినతరువాతను కారణపదార్థంలో సూక్ష్మస్థితిలో ఉండేవై, సృష్టికాలంలో ఆ కారణవస్తువునుండి పుట్టి, ప్రళయకాలంలో అందులోనే ఒదిగిపోయే వస్తువులని ఈ పదం చూపుతున్నది. (**అవ్యయం బీజం**) ఈ లోకంలోనున్న పదార్థాలకు నశించని కారణపదార్థమైయున్న పదార్థాలకూ నేనే అంతర్యామిని అని భావం. "ప్రభవప్రళయస్థానమ్" అన్నప్పుడు ఉపాదానకారణమూ, "అవ్యయం బీజమ్" అన్నప్పుడు నిమిత్తము, సహకారి అనే మిగతా రెండుగా సామాన్యకారణాలు చెప్పబడుతున్నవి గనుక పునరుక్తి లేదు. ఉపాదానకారణమైన మట్టి మొదలైనవి, ఘటం మొదలైన కార్యవస్తువులు సృష్టింపబడినప్పుడు వికారాన్ని చెందుతాయి. కుమ్మరి మొదలైన నిమిత్తకారణము, దండం, చక్రం మొదలైన సహకారికారణాలూ, ఘటాది కార్యములు సృష్టించబడినప్పుడు మార్పు చెందవు. అందుచేతనే వీటిని చెప్పుతున్నవి. "బీజ"శబ్దానికి అవ్యయం అనేది విశేషణంగా ప్రయోగించబడింది. బీజం అనే శబ్దస్వారస్యతని అనుసరించి, ఇక్కడ ఉపాదాన కారణం చెప్పబడుతున్నదని తీసికొన్నట్లైతే, ఆ బీజానికి ఆధారమైన భూమి మొదలైన దేశాలను "ప్రభవప్రళయ-స్థానమ్" అనే శబ్దం చెప్తున్నట్లు తీసికోవలెను. బీజశబ్దానికి 'అవ్యయం'అనే విశేషణం ప్రయోగించబడటం - విత్తనంనుండి చెట్లు, చెట్టునుండి విత్తనం మారిమారి పుట్టటం అనే బీజాంకురన్యాయంచేత విత్తనాలు మొదలైన ఉపాదానకారణాలు ప్రవాహరూపేణ నశించనివిగా గ్రహించబడాలి. ఇట్లు "ఈ లోకంలోనున్న చేతనాచేతనములు సమస్తముతో పలురకముల సంబంధంగల చేతనాచేతనపదార్థాలకంతర్యామిగానున్న వాడను నేనే" అని ఈ శ్లోకంలో చెప్పబడింది. పదహారవశ్లోకంనుండి ఈపద్దెనిమిదవశ్లోకంవరకూ కొన్ని ముఖ్యమైన పదార్థాలను ఎత్తి చూపటంద్వారా, లోకంలోనున్న సమస్తపదార్థాల సత్త(ఉత్పత్తి), స్థితులు తన అధీనమని చెప్పబడిందన్నమాట. 18

19. ప్రతిపదార్థం:- **అర్జున!** = అర్జునా! **అహం** = నేను **తపామి** = (అగ్ని, సూర్యుడు, మొదలైనవారిని

**తపామ్యహమహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ ।**
**అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున ! ॥ 19**

**భా॥ అగ్న్యాదిత్యాదిరూపేణాహమేవ తపామి; గ్రీష్మాదావహమేవ వర్షం నిగృహ్ణామి। తథా వర్షాసు చాహమేవోత్సృజామి। అమృతం చైవ మృత్యుశ్చ- యేన జీవతి లోకో యేన చ మ్రియతే,**

19.తా.చం.॥ ఏవ *ప్రాధాన్యతః(10.19) ఇతి వక్ష్యమాణప్రకారేణ లోకే తత్తచ్ఛబ్దవాచ్యతయా ప్రసిద్ధానాం ప్రకృష్టపదార్థానాం సత్తాయాస్స్వాధీనత్వప్రదర్శనమ్; అథ ప్రవృత్తితాదధీన్యమనేనోచ్యతే- *తపామీతి । స్వరూపతస్తాప-హేతుత్వాభావాద్విశిష్టే తద్దర్శయతి-**అగ్న్యాదిత్యాదీ**తి। ఆదిశబ్దేనఅగ్న్యాదితప్తద్రవ్యవివక్షా। ఏకకర్తృకయోర్విరుద్ధయోః కాలాదిభేదేన వ్యవస్థేత్యభిప్రాయేణాహ-**గ్రీష్మాదా**వితి, **వర్షాస్వి**తి చ। అత్ర పర్జన్యాదిరూపేణేతి భావ్యమ్। ఏవం రశ్మివిశేషోపి గ్రాహ్యః। అహం క్రతుః(16) ఇత్యుపక్రమ్య ఏతావతాధియజ్ఞాధిప్రజాధివేదాధ్యాత్మాధిదైవతవివక్షేతి కేచిత్। అథ సాధక-బాధకరూపేణ సంగృహ్యోచ్యతే- *అమృతం చైవ మృత్యుశ్చేతి। మృతికారణాభిధాయిమృత్యుశబ్దసహప్రయోగాన్మృతి-ప్రతిబన్ధకమాత్రవిషయోఽయమమృతశబ్దః; సుధాపరత్వే తు విషేణ సహ పఠితవ్యమ్; అమృతసహపాఠాచ్చ మృత్యుశబ్దస్య

శరీరముగా కలిగి) తాపాన్ని(వేడిని) ఇస్తున్నాను. **అహం** = నేను **వర్షం నిగృహ్ణామి** = (కిరణములు మొదలైనవాటిని శరీరముగాగలిగి, వేసగిలో)వర్షపునీటిని తీసుకొనివచ్చుచున్నాను. **(వర్షమ్) ఉత్సృజామి చ** = (వర్షకాలములో మేఘము మొదలైనవాటిని శరీరముగా గలిగి) వర్షమును కురిపించుతున్నాను. **అహం** = నేను, **అమృతం చైవ** = లోకులనుబ్రతికించు వస్తువుగాను, **మృత్యుః చ** = లోకులను నశింపజేయు వస్తువుగను ఉన్నాను. **సత్** = వర్తమాన కాలంలో ఉన్న సమస్తవస్తువులుగను **అసత్ చ** = గతంలోనూ, భవిష్యత్తులోనూ సమస్తవస్తువులుగను ఉన్నవాడను.

వ్యా. లోకంలోనున్న అన్నివస్తువుల ప్రవృత్తియు తన అధీనమైనవే అని చెప్పి, పదిహేనవ శ్లోకంనుండి వివరించబడిన ఉపాస్యమైన భగవత్స్వరూపముయొక్క సర్వాత్మకత్వవర్ణనను పూర్తి చేస్తున్నాడు. (**అహం తపామి**) అగ్ని, ఆదిత్యుడు, దీపం మొదలైనవాటిని శరీరముగగల నేను లోకానికి వేడిని ఇస్తున్నాను. వారియొక్క వేడిని ఇచ్చే ప్రవృత్తి నా అధీనమే అని అంటున్నాడన్నమాట. సహజంగా సర్వేశ్వరుడి స్వరూపానికి వేడిని అందించే స్వభావం లేదుగనుక, అగ్ని, సూర్యుడు, దీపం మొదలైనవాటిద్వారా వేడిని ఇస్తున్నాడన్నమాట. (**అహం వర్షం నిగృహ్ణామి ఉత్సృజామి చ**) నేనే వేసగికాలం మొదలైనవాటిలో కిరణాలు మొదలైనవాటిని శరీరంగాగలనేను మేఘాలు బయటికి పోకుండా లాగిపెట్టి వర్షాలను ఇక్కడ కురిపిస్తున్నాను. ఒక్కడే వర్షాన్ని లాగిపట్టించటం, వర్షాన్ని కురిపించటం ఒకే దేశకాలములలో కుదరదు గనుక, కాలభేదంచేత రెండూ తగియుండేటట్లు చెయ్యబడింది. "అహం క్రతుః' అని ఆరంభమయే 16వ శ్లోకంలో యజ్ఞసంబంధులైన అధియజ్ఞములు,'పితాహమ్' అని ఆరంభమయే 17వ శ్లోకం పూర్వార్థంలో ప్రజాసంబంధులైన అధిప్రజలును, 'వేద్యం పవిత్రం' అని ఆరంభమయే ఉత్తరార్ధంలో వేదసంబంధులైన అధివేదములును, 'గతిర్భర్తా' అని ఆరంభమయే 18వ శ్లోకంలో ఆత్మసంబంధులైన అధ్యాత్మలును, "తపామ్యహం' అనే ఈ శ్లోకం పూర్వార్ధంలో దేవసంబంధులైన అధిదైవతములును, తన అధీనములే అని నిరూపించబడినది అన్నవిషయం కొందరి వ్యాఖ్యానం అని తాత్పర్యచంద్రికలో చూపబడింది. ఈవిధంగా, ఇంతవరకు ముఖ్యమైన కొన్ని అర్థాలను ఎత్తి, వాటి సత్తా,స్థితి ప్రవృత్తులు తన అధీనమైనవి అని చూపేడు. తరువాతి పాదంలో సాధకపదార్థాలూ, బాధకపదార్థాలూ తన అధీనంలోనివే అని చూపుతున్నాడు- (**అమృతం చైవ మృత్యుశ్చ**) లోకులు మరణించకుండా బ్రతికించే సాధకపదార్థాలూ, నాశనంచేసే బాధకపదార్థాలూ నేనే; వాటి సత్తాస్థితిప్రవృత్తులును నా అధీనమైనవే అని అంటున్నాడన్నమాట. మరణాన్ని కలిగించే పదార్థాలను చూపించే మృత్యుశబ్దానికి వ్యతిరేకమైన అమృతశబ్దమును ప్రయోగించినందువలన ఇక్కడ అమృతశబ్దం మరణించకుండా కాపాడే సాధకపదార్థాలని చూపుతున్నది. విషానికి విరుగుడుగా చెప్పకపోయినందువలన

**తదుభయమహమేవ। కిమత్ర బహునోక్తేన; సదసచ్చాహమేవ-సద్యద్వర్తతే, అసద్యదతీతమనాగతం చ, సర్వావస్థావస్థితచిదచిద్వస్తుశరీరతయా తత్తత్ప్రకారోఽహమేవావస్థిత ఇత్యర్థః। ఏవం బహుధా పృథక్త్వేన విభక్తనామరూపావస్థితకృత్స్నజగచ్ఛరీరతయా తత్ప్రకారోఽహమేవావస్థిత ఇత్యేకత్వజ్ఞానేనానుసన్దధానాశ్చ మాముపాసతే ॥19 ॥**

**భా॥ ఏవం మహాత్మనాం జ్ఞానినాం భగవదనుభవైకభోగానాం వృత్తముక్త్వా తేషామేవ విశేషం దర్శయితుమజ్ఞానాం కామకామానాం వృత్తమాహ-**

***త్రైవిద్యా మాం సోమపాః పూతపాపాః యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయన్తే ।***
***తే పుణ్యమాసాద్య సురేన్ద్రలోకమశ్నన్తి దివ్యాన్దివి దేవభోగాన్ ॥ 20***

వైవస్వతాదిపరత్వమయుక్తమిత్యభిప్రాయేణాహ-**యేనేతి**। త్రైకాల్యవర్తిసర్వసంగ్రహేణ ఉపసంహారపరతాం దర్శయతి-**కిమత్రేతి**। అత్ర సచ్ఛబ్దవదసచ్ఛబ్దోఽపి భావాన్తరాభావవాదాద్వస్తువిశేషపరః, అన్యథా అహమితి సామానాధికరణ్యాయోగా-దిత్యభిప్రాయేణాహ-**యద్వర్తతే యదతీతమనాగతం చేతి**। అసచ్ఛబ్దోఽత్ర వర్తమానాన్యవిషయః। నను ప్రకరణాన్తరేష్విప చేతనాచేతనాదివిషయత్వమనయోః కిం నోచ్యత ఇత్యత్రాహ-**సర్వావస్థేతి**। సర్వస్య భగవదాత్మకత్వం హి ప్రకృతమ్; త్రైకాలికసమస్తసంగ్రహౌచిత్యాయ వర్తమానత్వాదివివక్షాయామపి చిదచితోర్న త్యాగః; తయోరేవ తత్తదవస్థావిశేషవిశిష్ట-స్వరూపవిషయత్వాత్। అథవా సర్వేత్యాదికమ్, *అహం క్రతురిత్యాద్యుక్తకృత్స్నవాక్యార్థకథనమనుసన్ధేయమ్। సర్వతా-దధీన్యవచనం ప్రకృతేనోపాసనేన సంగమయతి-**ఏవం బహుధేత్యాదినా**। విశిష్టైకత్వమిహ వివక్షితమ్; న పునః ప్రలయ-దశాపన్నమవిభక్తత్వలక్షణమ్। ప్రస్తుతజ్ఞానయజ్ఞత్వస్మారణాయ జ్ఞానేనానుసన్దధానా ఇత్యుక్తమ్ ॥ 19 ॥

దేవామృతాన్ని చూపదు. అమృతశబ్దానికి వ్యతిరేకంగా చెప్పబడినందువలన మృత్యుశబ్దమూ యమాదులని చెప్పకుండా, నాశంచేసే బాధకపదార్థాలను సామాన్యంగా చూపుతున్నది. ఇక చివరి పాదంలో "ఈవిధంగా ముఖ్యమైన పదార్థాలనెన్నింటినో ఎందుకు చెప్తున్నాడు? అంటే, అన్నికాలాల్లోనూ ఉండే అన్ని పదార్థాలును నా అధీనమే' అంటున్నాడు. (**సత్ అసత్ చ అహమ్**) వర్తమానకాలంలోనున్న సమస్తపదార్థాలును, వర్తమానంకాని భూతకాలంలోను, భవిష్యత్తులోను ఉండే అన్నిపదార్థాలూ నేనే. అన్నిదేశాల్లోనూ, అన్నికాలాల్లోనూ, అన్నిదశలలో నున్న సమస్తచేతనాచేతనపదార్థాలనూ శరీరంగా కలవాడు గనుక, అవన్నీ వేరుగా ఉండలేని ప్రకారములుగా గలవాడను నేనే అనిభావం. సామాన్యంగా సచ్ఛబ్దం చేతనాన్నీ, అసచ్ఛబ్దం అచేతనాన్నీ చెప్పేవే అయినా, మూడు కాలాల్లోనూ ఉన్న చేతనాచేతనాలన్నీ తన అధీనంలోనే ఉన్నాయని చూపటంలో స్వారస్యం ఎక్కువగనుక సచ్ఛబ్దంతో వర్తమానంలోనున్న సమస్తచేతనాచేతనవస్తువులును, అసచ్ఛబ్దంతో వర్తమానాన్ని చూపినా, వేరైన భూతకాలంలోనూ, భవిష్యత్తులోనూ ఉన్న సమస్తచేతనాచేతన వస్తువులును చెప్పబడుతున్నట్లు గ్రహించబడింది. ఈ విధంగాఎన్నో విధాలలో ఒక్కొక్కటిగా విడదీయబడి నామరూపములతో కూడిన వస్తువులతో నిండిన సమస్తలోకాన్నీ శరీరంగా గలవాడుగా ఉన్నాడుగనుక, ఆయా వస్తువులను శరీరంగా గలవాడను నేనే అనే కారణంతో 15వ శ్లోకంలో చెప్పబడినట్లు నన్ను కార్యదశలో అనేకములుగానూ, కారణదశలో ఒకటిగానూ ఉన్నటువంటివాడినని అనుసంధించి ఉపాసిస్తున్నారు అని భావం. (**అర్జున!**) తెల్లనివాడా! తెలుపువర్ణముచేత చెప్పబడే సత్త్వగుణం గల నువ్వు ఇటువంటి ఉపాసకుడివి కావలెను అని భావం. 19.

20,21.ప్రతిపదార్థం:-**త్రైవిద్యాః** = (వేదాన్తములు కాకుండగ) మూడు వేదములలో (పూర్వభాగమందు) చెప్పబడిన ధర్మములలో మాత్రము స్థిరముగానిలచినవారు, **సోమపాః** = (ఇంద్రుడు మొదలైనవారిని గురించియే చేయబడిన యాగముల శేషమైన సోమరసమును త్రాగుచున్నవారు, **పూతపాపాః** = స్వర్గాదులను పొందుటకు ఆటంకములైన పాపములు తొలగినవారు, **యజ్ఞైః** = (ఇంద్రాదిదేవతలనుమాత్రమే లక్ష్యముగాగల) యజ్ఞములచేత

**తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి ।**
**ఏవం త్రయీధర్మమనుప్రపన్నాః గతాగతం కామకామా లభన్తే ॥ 21**

భా॥ ఋగ్యజుస్సామరూపాస్తిస్రో విద్యాస్త్రివిద్యమ్; కేవలం త్రివిద్యనిష్ఠాస్త్రైవిద్యాః, న తు త్రయ్యన్తనిష్ఠాః। త్రయ్యన్తనిష్ఠా హి మహాత్మానః పూర్వోక్తప్రకారేణ నిఖిలవేదవేద్యం మామేవ జ్ఞాత్వాతిమాత్ర-

20,21.తా.చం.॥ సదసచ్చాహమర్జునేత్యస్యానన్తరం త్రైవిద్యా ఇత్యాదికమసఙ్గతమితి శఙ్కాయాం పూర్వోత్తరానువృత్తప్రఘట్టకార్థం ప్రదర్శయన్ సంగతిమాహ- **ఏవం మహాత్మనా**మితి।**మహాత్మనాం జ్ఞానినాం భగవదనుభవైకభోగానా**మితి త్రిభిః *మహాత్మానస్తు, *జ్ఞాత్వా, *అనన్యమనసః(13)ఇతి ప్రాగుక్తస్మరణమ్। *అవజానన్తి(11) ఇత్యాద్యపేక్షయా *మహాత్మానస్తు ఇత్యాదేః విశేషకథనరూపత్వేఽపి భజనకీర్తనాదేర్భక్తస్వరూపనిరూపకతయా వృత్తముక్త్వేత్యుక్తమ్। ఏవం నిరూపితస్వరూపాణాం తేషాం నిరతిశయఫలసౌకర్యాదికమభిధాస్యమానం విశేషో భవితుమర్హతీతి **తేషామేవ విశేషం దర్శయితు**మిత్యుక్తమ్। **అజ్ఞానా**మిత్యనేన *పరం భావమజానన్తః(11) ఇతి ప్రాగుక్తా ఏవాత్ర ఫల్గుఫలయాగాదిభిః ప్రపఞ్చ్యన్త ఇతి సూచితమ్। త్రైవిద్యాః ఇత్యత్ర సంఖ్యావిశేషప్రసిద్ధ్యా *త్రయీధర్మమితి

**మాం ఇష్ట్వా** = (ఆ దేవతలకు అంతర్యామిగానున్న)నన్నుగురించియే (యథార్థముగా) యాగముచేసి **స్వర్గతిం ప్రార్థయన్తే** = (ఇంద్రాదిదేవతలనుండి)స్వర్గమును కోరుచున్నారు. **తే** = వారు **పుణ్యం** = ఈ లోకపు కష్టములు లేని **సురేన్ద్రలోకం** = దేవేంద్రలోకమును **ఆసాద్య** = పొంది, **దివి** = అక్కడనున్న పలు స్థలములలో **దివ్యాన్** = ఈ లోకపు అనుభవములకంటే శ్రేష్ఠమైన, **దేవభోగాన్** = దేవతల భోగములను **అశ్నన్తి** = అనుభవించుచున్నారు. **తే** = వారు, **విశాలం** = విశాలమైన **తం స్వర్గలోకం** = ఆ స్వర్గములోని భోగములను **భుక్త్వా** = అనుభవించి **పుణ్యే క్షీణే** = (ఆ అనుభవమునకు కారణమైన) పుణ్యము క్షీణించగనే **మర్త్యలోకం విశన్తి** = (తిరిగి)మనుష్యలోకమునకు వచ్చుదురు. **ఏవం** = ఈవిధముగా, **త్రయీధర్మం అనుప్రపన్నాః** = (వేదాంతజ్ఞానములేకనే) మూడువేదముల పూర్వభాగమందు చెప్పబడిన యాగాదిధర్మములనే అనుష్ఠించువారు **కామకామాః** = (వాటిలో చెప్పబడిన) కోరబడు స్వర్గాదులనే కోరుచున్నవారై **గతాగతం లభన్తే** = (అల్పము, అస్థిరము అయిన) స్వర్గాదులనే పొంది మరల మరల తిరిగి వచ్చుచున్నారు.

వ్యా. "**మహాత్మానః మాం జ్ఞాత్వా అనన్యమనసః భజన్తి**"[9.13][మహాత్ములు నన్ను తెలిసికొని వేరొకదానిపై మనసు పోకుండ నామీదనే భక్తికలిగియుంటారు] అని ఆరంభించి జ్ఞానులై, భగవదనుభవాన్నే ప్రయోజనంగా గల మహాత్ముల భజనకీర్తనాది స్వరూపనిరూపకధర్మాలను (ప్రత్యేకమైన ధర్మాలను) ఇంతవరకూ వివరించాడు. ఇక 22వ శ్లోకంనుండి వారి నిరూపితస్వరూపవిశేషణాలను (ఇతరమహత్త్వములను)చెప్పబోతూ, వారికి వ్యతిరేకమై, అల్పఫలాలను కాంక్షించే అజ్ఞానుల ప్రత్యేకమైన లక్షణాలను ఇక్కడ చెప్పుతున్నాడు. "**పరం భవం అజానన్తః**"[9.11] అని ఎత్తుకొనిన అజ్ఞానులలో ఒకరకమైన వీరి అజ్ఞానాన్ని ఈ శ్లోకంలో తెలుపుతున్నాడు. (**త్రైవిద్యాః**)వేదాంతంలో ఊనికలేకుండా, ఋగ్యజుస్సామములనే మూడువేదాల్లో పూర్వభాగంలో చెప్పబడిన ధర్మాలలోమాత్రమే ఊనికతోనున్నవారు. మూడువేదాలనే మూడువిద్యల సమాహారం త్రివిద్య అనబడుతుంది. ద్విగుసమాసంగనుక త్రివిద్యం అని ప్రథమావిభక్తి, నపుంసకలింగం వస్తున్నది. "**అకారాన్తోత్తరపదో ద్విగుః స్త్రియాం ఇష్టః**"[అష్టా.2.4.17, వా.1556][సమాసంలో ఉత్తరపదం(తరువాతి పదం) అకారాన్తమైన ద్విగుసమాసంలో స్త్రీలింగం వస్తుంది] అన్న వార్తికంప్రకారం "త్రివిద్యా" అని స్త్రీలింగం రావాలికదా అంటే, ఈ సామాన్యవిధికి విధినిషేధాన్ని చూపే "**పాత్రాద్యన్తస్య న**"[వార్తికం.1559][పాత్రం మొదలైనవాటిని చివరనగల పదాలకు స్త్రీలింగం రాదు, నపుంసకలింగమే వస్తుంది]అనే వార్తికంప్రకారం పఞ్చపాత్రమ్, చతుర్యుగమ్, త్రిభువనమ్ మొదలైన పదాలకివలె త్రివిద్యం అనే వచ్చింది. త్రివిద్యంలోమాత్రం ఊనికతో ఉన్నవారు త్రైవిద్యులు.

**మద్భక్తికారితకీర్తనాదిభిర్జ్ఞానయజ్ఞేన చ మదేకప్రాప్యా మామేవోపాసతే। త్రైవిద్యాస్తు వేదప్రతిపాద్యకేవలేన్ద్రాదియాగశిష్టసోమాన్ పిబన్తః, పూతపాపాః-స్వర్గాదిప్రాప్తివిరోధిపాపాత్పూతాః,**

---

వక్ష్యమాణానుసన్ధానాచ్చ విద్యాం విశింషన్ సమాసార్థం చాహ-**ఋగ్యజు**రితి॥ తిస్రో విద్యాస్సమాహృతాః ఇతి ద్రష్టవ్యమ్। ద్విగుసమాసత్వాత్ త్రివిద్యమిత్యేకవద్భావనపుంసకత్వే। *అకారాన్తోత్తరపదో ద్విగుః స్త్రియాం భాష్యతే(అష్టా.వా.2.4.17) ఇత్యస్య *పాత్రాదిభ్యః ప్రతిషేధో వక్తవ్యః ఇత్యపవాదః। తదధీతే తద్వేద(అష్టా.4.2.59) ఇత్యణ్ప్రత్యయవివక్షయాऽऽహ-**త్రివిద్యానిష్ఠా** ఇతి సర్వవేదవిషయత్వేవిరోధాత్కర్మమాత్రవిషయత్వజ్ఞాపనాయ-**కేవల**శబ్దః। తదేవ విశదయతి-**నతు త్రయ్యన్తనిష్ఠా** ఇతి। విషయవ్యవస్థాపనాయ పూర్వోక్తానాం మహాత్మనామితి వేదైకదేశభూతోపనిషన్నిష్ఠత్వం సర్వస్యాపి వేదస్య తత్తద్ద్వారా భగవత్పరత్వస్వీకారం చ వదన్, యథావస్థితజ్ఞానాధీనపురుషార్థవిశేషాభిలాషతదుపాయనిష్ఠతామాత్రేణ విశేషాత్సిద్ధాన్తాన్తరనిష్ఠత్వభ్రమం చ వ్యుదస్యన్, కేవలత్రయీనిష్ఠవృత్తవ్యాఖ్యానవసరే తద్వ్యవచ్ఛేద్యమఖిలం దర్శయతి-**త్రయ్యన్తనిష్ఠా హీ**తి। ఏతేన ప్రకరణాన్తరేషు *చతుర్థీం విద్యా ఇతి మోక్షసాధనభూతా త్రయ్యన్తవిద్యైవోచ్యతే ఇతి దర్శితమ్। యథాऽऽహ జనకాయ యాజ్ఞవల్క్యః- ఏషా తేऽన్వీక్షకీ విద్యా చతుర్థీ సాంపరాయికీ (భా.మో.319.43) ఇతి *చతుర్థీ రాజశార్దూల విద్యైషా సాంపరాయికీ(35)ఇతి చ। **వేదప్రతిపాద్యే**తి-కర్మభాగమాత్రప్రతిపాద్యేత్యర్థః। మహాత్మనామపి విద్యాఙ్గకర్మగతసోమపానసద్భావాత్తద్వ్యవచ్ఛేదాయోక్తం-**కేవలేన్ద్రాదియాగశిష్టే**తి। అయజ్ఞశిష్టసోమపానస్యాధర్మత్వాద్యాగశిష్టత్వోక్తిః। *స్వర్గతిం ప్రార్థయన్తే ఇత్యనన్తరమభిధానాత్తత్ప్రతిబన్ధకపాపనిరాసకత్వమాత్రమేవాత్ర సోమపానస్యేత్యభిప్రాయేణ **స్వర్గాదిప్రాప్తివిరోధిపాపాత్పూతా** ఇత్యుక్తమ్ । స్వర్గశబ్దోపలక్షణార్థత్వజ్ఞాపనాయాదిశబ్దః । పాపస్య పూతత్వం నామ నిరస్తత్వమ్; తదేవ హి పురుషస్య పూతత్వమిత్యభిప్రాయేణ

---

'**తదధీతే తద్వేద**" [అష్టా. 4. 2. 59] అనే సూత్రంప్రకారం త్రివిద్యని తెలిసికొని అధ్యయనం చేసి దాని అర్థంలో ఊనికగలవాడు అనే అర్థంలో 'అణ్'ప్రత్యయం వచ్చి త్రైవిద్యః అని అవుతున్నది. మూడు వేదాలలోమాత్రం ఊనికతోనున్నవారు అనటంచేత వేదాంతంలో ఊనికలేనివారు అనికూడా స్పష్టమౌతుంది. వేదాంతనిష్ఠులైన మహాత్ములుమాత్రం వెనుకచెప్పినట్లుగా వేదపూర్వభాగం ఉత్తరభాగం అనే తేడా లేకుండా అన్నిభాగాలచేతను తెలియబడేవాడిని నేనే అని తెలిసికొని, నాయందు అంతులేని భక్తిచేత కలిగేదని 14వ శ్లోకంలో చెప్పబడిన కీర్తనం, నమస్కారం మొదలైనవాటివలనను, 15వ శ్లోకంలో చెప్పపబడిన జ్ఞానయజ్ఞంచేతను, నన్నొక్కడినే ప్రాప్యముగా భావించి నన్నే ఉపాసిస్తున్నారు. త్రైవిద్యులవలె నన్ను తెలిసికొనకనే స్వర్గాదులను ప్రాప్యములుగా భావించి దానికొఱకు ఇంద్రాదిదేవతలనుమాత్రమే ఉపాసించుటలేదు అని భావం. రాబోయే పదాల్లో ఈ భావాన్నే వివరిస్తున్నాడు. ఇట్లు వేదంలో స్వర్గాదిసాధనమైన పూర్వభాగాన్నిమాత్రం త్రివిద్యం అని చెప్పినట్లుగా, మోక్షసాధనమైన ఉత్తరభాగాన్ని (వేదాంతభాగాన్ని) "చతుర్థీ విద్యా" [నాలుగవ విద్య] అని చెప్పటం ఉన్నది. "**ఏషా తేన్వీక్షకీ విద్యా చతుర్థీ సాంపరాయికీ**"[మహాభా. మో. 319. 46] "**చతుర్థీ రాజశార్దూల! విద్యైషా సాంపరాయికీ**"[మహాభా. మో. 319. 35] అనేప్రమాణాలు గమనీయములు. (**సోమపాః**) ఇంద్రుడు మొదలైనవాళ్ళ నుద్దేశించి చెయ్యబడిన పూర్వభాగంలో చెప్పబడిన యాగముల శేషమైన సోమరసమును త్రాగుచున్నవారు, మహాత్ములైన ఉపాసకులకు భక్తికి అంగముగా యాగములు చేయుట, సోమరసమును త్రాగుట, గలదు కాని వారు "ఈ యాగాలు అంతర్యామియైన నారాయణునికి ఆరాధనముగానున్నవి" అని భావించి చేయుదురు. త్రైవిద్యులుమాత్రము, ఇంద్రాది దేవతలకే ఆరాధనమని భావించి చేయుదురు. కేవలము సోమపానము అధర్మమైనను త్రైవిద్యులు ఇంద్రాది దేవతల ఆరాధనము భావించి చేయుయాగములలో వేదవిహితముగనుక అది స్వర్గసాధనమగుచున్నది. (**పూతపాపాః**) ఈ సోమపానముచేత స్వర్గమును పొందుటకు ఆటంకముగనున్న పాపములు తొలగినవారు. తరువాత చెప్పినట్లు వీరు ప్రార్థించుట స్వర్గమును పొందుటకే గనుక దానికి సాధనమైన

**తైః కేవలేన్ద్రాదిదేవత్యతయానుసంహితైర్యజ్ఞైర్వస్తుతస్తద్రూపం మామిష్ట్వా, తథావస్థితం మామజానన్తః స్వర్గతిం ప్రార్థయన్తే। తే పుణ్యం దుఃఖాసంభిన్నం సురేన్ద్రలోకం విశాలం స్వర్గలోకం భుక్త్వా పాపాత్పూతా** ఇతి నిర్దేశః। పాపాన్ముక్తా ఇత్యర్థః। స్వర్గాద్యర్థినాం తత్త్వతో భగవజ్జ్ఞానాభావస్య సాక్షాద్భగవద్యాజినాం భగవత్ప్రాప్తేః కేవలేన్ద్రాదియాగానామపి వస్తుతః పరమపురుషారాధనరూపత్వస్య తజ్జ్ఞానాభావాచ్చతేషాం వైకల్యస్య *యేత్వన్యదేవతాభక్తాః(9.23) ఇత్యాదిశ్లోకత్రయేణ వక్ష్యమాణత్వాత్, *యజ్ఞైర్మామిష్ట్వేతత్పరమపురుషస్య స్వానుసన్ధానమాత్రమూలం వచః; న పునర్యజమానానుసన్ధానమూలమితి జ్ఞాపనాయోక్తం తైరిత్యాది **అజానన్త** ఇత్యన్తమ్। అనుష్ఠానస్య ఫలకామనాపూర్వకత్వేపి యజ్ఞానన్తరమేవ హి ఫలం దేహీతి దేవతాం ప్రతి ప్రార్థనం; అతః ఇష్ట్వా ప్రార్థయన్తే ఇతి క్రమోపపత్తిః। పుణ్యక్రియా తజ్జన్యాత్‌దృష్టయోర్లోకసామానాధికరణ్యఅయోగాత్సురేంద్రలోకస్య ఫలమాత్రరూపస్య పావనత్వేనాశ్రుతత్వాత్ప్రభూత- దుఃఖాసంభిన్నత్వస్య చ శ్రుతత్వాత్పుణ్యప్రతిక్షేప్యపాపకార్యదుఃఖనివృత్తిపరోऽయం పుణ్యశబ్ద ఇత్యభిప్రాయేణోక్తం- **దుఃఖాసంభిన్న**మితి। పుణ్యసాధ్యసుఖమయత్వలక్షణాయాం వా దుఃఖనివృత్తిరర్థసిద్ధా

యాగములలో వీరుచేసే సోమపానము స్వర్గానికి అడ్డుగానున్న పాపాలనే పోగొట్టుతున్నవని గ్రహించవలెను. (**యజ్ఞైః**) ఇంద్రుడు మొదలైన దేవతలనుగురించియే చేయ్యబడిన వేదోక్తమైన యజ్ఞములతో. (**మాం ఇష్ట్వా**) నన్ను ఆరాధించి. వీరు తెలిసికొనకోయినను, ఆ యాగములు ఆ దేవతలకు అంతర్యామినైన నాకే నిజానికి ఆరాధనలైనాయని భావం. ఈ యథార్థాన్ని తెలియకనే వీరికి అల్పమైన ఫలం లభిస్తున్నది. ఈ విషయాన్ని తరువాత 23,24,25వ శ్లోకాల్లో ప్రకటించబోతున్నాడు కృష్ణపరమాత్మ. (**స్వర్గతిం ప్రార్థయన్తే**) ఇంద్రాది దేవతలనుండి స్వర్గాన్ని కోరుతున్నారు. స్వర్గం కావాలనే ఆలోచన యాగాన్ని చేసినతరువాతనే "స్వర్గాన్ని మాకు ఇయ్యవలెను" అనినోటితో కోరటం కుదురుతుందిగనుక, "ఇష్ట్వా ప్రార్థయన్తే" [యాగాన్ని చేసి కోరుతున్నారు] అని చెప్పబడింది. ఇక్కడ శ్లోకంలోను, భాష్యంలోనూ స్వర్గమన్నది అటువంటిఅల్పములైన ఫలాలకికూడా ఉపలక్షణం. (**తే పుణ్యం సురేన్ద్రలోకం ఆసాద్య**) వారు ఈ ఐహికదుఃఖమిశ్రముకాని దేవేంద్రలోకాన్ని పొంది. పుణ్యకర్మగాని, దానివలన లభించే దేవతాప్రీతిగాని దేవేంద్రలోకంతో ఒకే విభక్తితో చెప్పటం కుదరదు. దేవేంద్రలోకం జీవుడిని శుద్ధిపరుస్తుందని శాస్త్రాల్లో ప్రసిద్ధిలేదుగనుక ఇక్కడ పుణ్యశబ్దానికి "పావనం" (పరిశుద్ధిపరిచేది) అని అర్థం చెప్పటమూ కుదరదు. కనుక, ఇక్కడ పుణ్యశబ్దం పుణ్యఫలమైన ఈ లోకంలోనే అతడికి దుఃఖరాహిత్యాన్ని కల్పిస్తున్నదని చెప్పుకోవాలి. లేదా, పుణ్యశబ్దం పుణ్యఫలమైన సుఖాన్ని సూచిస్తున్నదని భావించాలి. సుఖమయమైన దేవేంద్రలోకమని అర్థంతో ఈ లోకంలో దుఃఖమే లేనిది అని అర్థాత్ సిద్ధిస్తుందనికూడా చెప్పవచ్చు. ఈ శ్లోకానికి పూర్వార్ధంలో "**యజ్ఞైరిష్ట్వా**" అని పుణ్యకర్మలు చెప్పబడుతున్నాయి గనుక ఇక్కడ పుణ్యం అనేపదం లక్షణతో "పుణ్యసాధ్యం" అని అర్థమిస్తున్నదని తీసుకొంటే, పూర్వార్ధంలో చెప్పిన అర్థాన్నే తిరిగి చెప్తున్నదనే పునరుక్తి దోషం వస్తుంది. (**దివి దివ్యాన్ దేవభోగాన్ అశ్నన్తి**) దేవేంద్రలోకంలో అక్కడక్కడున్న ప్రదేశాలలో చాలా గొప్ప ఆశ్చర్యకరమైన దేవభోగాలను అనుభవిస్తున్నారు. "**సురేన్ద్రలోకమాసాద్య**" [దేవేంద్రలోకాన్ని పొంది] అని చెప్పిన తరువాత తిరిగి 'దివి' అన్నపదం ఆ లోకాన్ని పూర్తిగా చెప్పకుండా, అందులోనున్న ప్రదేశాలనే చెప్పియుండాలి. ఇక్కడ '**దివ్యాన్**' అన్నదానిని "**దివి భవాన్**" అని విడదీసి, ఈ లోకంలోని భోగాలకంటే ఎక్కువగా మైకం కమ్మించే దేవలోకభోగాలని చెప్తున్నది. "**దేవభోగాన్**" అన్నపదానికి 'దేవతలకు భోగ్యమైన వాటిని" అని అర్థం వస్తుంది. భూమిమీదనున్న యాగపశు హవిస్సు మొదలైనవికూడా దేవతలకు భోగ్యమైనవే గనుక, వాటికంటే వేరైన దేవలోకభోగ్యపదార్థాలనే చెప్పటానికి "**దివ్యాన్ దేవభోగాన్**" అని విశేషించి చెప్పబడింది. ఇదివరకే దేవతలకి భోగ్యంగా ఉండే వస్తువులను కొత్తగా అక్కడకు చేరినవారు ఎలా అనుభవించగలరు? అంటే, స్వరూపంచేతా, కాలంచేతనూ మితంగా ఉన్నప్పటికీ, చాలా విస్తారమైన భోగాలుగనుక, తమని ఆరాధించి దేవలోకానికి వచ్చినవారికి దేవతలు తమ భోగాలలో కొన్నిటిని వేరుచేసి ఇస్తున్నారని అర్థం చెప్పుకొనవలెను.

**తదనుభవహేతుభూతే పుణ్యే క్షీణే, పునరపి మర్త్యలోకం విశన్తి। ఏవం త్రయ్యన్తసిద్ధజ్ఞానవిధురాః కామ్యస్వర్గాదికామాః కేవలం ప్రాప్య త్రయీధర్మమనుప్రపన్నాః గతాగతం లభన్తే– అల్పాస్థిరస్వర్గాదీ–**

। పుణ్యసాధ్యత్వలక్షణాయాం త్వర్థతః పునరుక్తిస్స్యాత్। సురేంద్రలోకం ప్రాప్యేత్యుక్తేఽపి పునః దివీతి నిర్దేశో విచిత్రభోగాశ్రయతత్తదవాన్తరప్రదేవవిశేష- విషయో భవితుమర్హతీతి–**తత్రతత్రే**త్యుక్తమ్। **దివ్యా**నితి మోహనత్వాయ భౌమభోగవైలక్షణ్యకథనమ్। **దివ్యాన్**–దివి భవాన్; **దేవభోగాన్**– దేవానాం భోగ్యానిత్యర్థః। దేవభోగ్యపశుపురోడాశాది భౌమవ్యవచ్ఛేదార్థం చ **దివ్య**శబ్దః । దేవా హి స్వరూపతః కాలతశ్చ పరిమితాన్ స్వభోగాన్ స్వయాజిభ్యస్సంవిభజన్తే। అశ్నన్తి– భుఞ్జతే, అనుభవన్తీత్యర్థః। భుక్త్వేతి హ్యనూద్యతే। విశాలమిత్యనేన భౌమభోగాపేక్షయా పృథుత్వసూచనమ్। స్వర్గలోకం భుక్త్వేతి–స్వర్గలోకసంభవాన్ భోగాననుభూయేత్యర్థః। నహిస్వర్గానుభవాద్బన్ధకపుణ్యాన్తరక్షయః; కర్మశేషేణ విశిష్టజాత్యాదిప్రాప్తిశ్శ్రూయత ఇత్యభిప్రాయేణోక్తం– **తదనుభవహేతుభూతే**తి। ఏతేన స్వర్గేఽపి పాతభీతస్య(వి.పు.6.5.50) ఇత్యాది దర్శితమ్ మర్త్యశబ్దేన భూలోకేప్యస్థిరత్వం ద్యోతితమ్ । ఏవం శబ్దాభిప్రేతేన ప్రకారేణ త్రయీశబ్దస్య తత్ర సంకోచం, కామకామత్వే హేతుం చ దర్శయతి– ఏవం **త్రయ్యన్తసిద్ధజ్ఞానవిధురా** ఇతి। అనువాదోఽయం స్వరూపతో మోక్షానుగుణస్యాపి ధర్మస్య ప్రకారవిశేషాత్పునరావృత్తిహేతుత్వమితి జ్ఞాపనార్థః। పూర్వః కామశబ్దః కర్మణి వ్యుత్పన్న

(**అశ్నన్తి**) తింటున్నారు అని అర్థంవచ్చినా, అనుభవిస్తున్నారు అనే అర్థం చేసుకోవాలి. తరువాతి శ్లోకంలో "**భుక్త్వా**"(అనుభవించి) అనేగదా చెప్పబడుతోంది! "**అన్నవర్తమ్ మానోక్కమ్ ఉణ్డు ఆఙ్గు అణిముఱువల్, ఇన్నముతమ్ మాన్దియిరుప్పర్** – అటువంటి దేవకాంతయొక్క లేడిచూపులవంటి చూపులను అనుభవించి, దానితోబాటు అందమైన చిరునవ్వు అనే అమృతాన్ని పానంచేస్తూ (మైకంలో) ఉంటారు" (పెరియతిరుమడల్–36) అన్నప్పుడు తిరుమంగైయాళ్వారు కూడా అనుభవించి అనే అర్థంలోనే "**ఉణ్డు**"(తిని) అనే పదాన్ని ప్రయోగించేరు. (**దివి దేవభోగాన్ అశ్నన్తి**) ఇక్కడ పెరియతిరుమడల్‌లోనే "**అఱత్తిన్ వఴి ముయన్ఱ అన్నవర్తామ్ కణ్డీర్కళ్, ఆయిరక్కణ్ వానవర్కోన్**" అని మొదలుపెట్టి "**ఇన్నముతమ్ మాన్దియిరుప్పర్. ఇతువన్రే అన్న అఱత్తిన్ పయనావతు** – మధురమైన అమృతాన్ని అనుభవించియున్నారు. ఇదిగదా ఆ లోకపు ప్రయోజనము!" అని పెరియతిరుమడల్ కణ్ణిలు(పెద్ద ప్రబంధంలో ద్విపదవంటి రెండేసి పాదాలుగా ఉన్నవాటిని కణ్ణి అంటారు) అనుసంధేయాలు. 20

21. ఇక తరువాతి శ్లోకంలో వీరు అనుభవించే సుఖములను చూపుతున్నారు. (**తే తం విశాలం స్వర్గలోకం భుక్త్వా**) వారు ఆ విస్తారమైన స్వర్గలోకంలో కలిగే భోగములను అనుభవించి. "విశాలమ్" అన్నది ఈ ఐహికభోగాలకంటె ఎక్కువైనవి, విశాలమైనవి అని చూపుతున్నది. "స్వర్గలోకం" అన్నది స్వర్గలోకంలో కలిగే అనుభవాలను చెప్తున్నది. (**పుణ్యే క్షీణే మర్త్యలోకం విశన్తి**) స్వర్గానుభవానికి కారణమైన పుణ్యం నశించినప్పుడు, మనుష్యులు నివసించేభూలోకానికి తిరిగి వస్తున్నారు. స్వర్గానుభవం వలన ఇతడి సమస్తపుణ్యాలూ నశిస్తాయి అని ఏ శాస్త్రంలోనూ చెప్పబడలేదు.. దానికి బదులుగా స్వర్గాన్ని అనుభవించిన తరువాతమిగిలిన పుణ్యకర్మలతో భూమికి వచ్చి, మంచి కుటుంబంలోపుట్టుతున్నాడు అని శాస్త్రాలు చెప్తున్నవి. కనుక, పుణ్యం నశించినప్పుడు అని ఇక్కడ చెప్పటం, "స్వర్గాన్ని అనుభవించటానికి కారణమైన పుణ్యం నశించినప్పుడు" అని అర్థం వస్తుంది. ఇట్లా పుణ్యం నశించినప్పుడు స్వర్గానుభవం పూర్తి అవుతుందన్నది స్వర్గానుభవం చేసినవాడికే తెలుస్తుంది గనుక, "**స్వర్గేపి పాతభీతస్య క్షయిష్ణో ర్నాస్తి నిర్వృతిః**[వి.పు. 6.5.50] [స్వర్గంలోకూడ 'పుణ్యంతగ్గగానే స్వర్గాన్నివదలి పడిపోతామ"ని భయపడే స్వర్గానుభవం అనుభవించేవాడికి ఆనందం లేదు] అన్నప్రకారం, స్వర్గంలో ఇతడు అనుభవించే ఆనందమూ ఒక ఆనందంగా తోచటంలేదన్నవిషయం దీనివలన తెలుపబడుతున్నది. "**మర్త్యలోకం**" అన్నపదంచేత మరణాన్ని పొందటమే సహజమైనదిగా గల భూలోకంలోనూ స్థిరమైన జీవితంలేదని తెలుపబడుతున్న దన్నమాట. (**ఏవం త్రయీధర్మం అనుప్రపన్నాః**) ఈ విధంగావేదాంతజ్ఞానంలేక, వేదంలోని పూర్వభాగంలో చెప్పబడిన యాగాదిధర్మాలను మాత్రం అనుష్ఠించేవారు. "**ఏవమ్**" అన్నది "త్రైవిద్యాః" అని వెనుకటి శ్లోకంలో

**ననుభూయ పునఃపునర్నివర్తన్త ఇత్యర్థః ॥20,21 ॥**

**భా॥ మహాత్మానస్తు నిరతిశయప్రియరూపమచ్ఛిన్తనం కృత్వా మామనవధికాతిశయానన్దం ప్రాప్య న పునరావర్తన్త ఇతి తేషాం విశేషం దర్శయతి–**

**అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే ।**
**తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్॥ 22**

ఇత్యాహ– **కామ్యస్వర్గాదికామా** ఇతి। మోక్షస్యాపి ఫలతయా కామ్యమానత్వాత్తతోఽత్ర సఙ్కోచాయ స్వర్గాదిశబ్దః। కేవలశబ్దేన త్రయ్యన్త(సిద్ధాన్త)సిద్ధ స్వాఙ్గిభూతపరమధర్మరాహిత్యోక్తిః। గతం చాగతం గతాగతం; తదేవ లభన్తే। నహి గమనాగమన–మాత్రం దోష ఇత్యత్రాహ–**అల్పే**తి। అనుభవదశాయామప్యల్పత్వాత్ *యథా పశురేవం స దేవానాం (బృ.3.4.10) ఇతి ప్రక్రియయాఽతిశయితబ్రహ్మాదిసుఖానుసన్ధానేన దుఃఖత్వమ్; తస్య చాస్థిరత్వానుసన్ధానాద్దుఃఖతరత్వమ్; తత్ప్రధ్వంసాగమే తు దుఃఖతమత్వమ్; ఘటీయన్త్రన్యాయేన పునఃపునరావృత్త్యధీనగర్భవాసవ్యాధినిరయాదిసంభవం తు దుఃఖం వక్తుమపి దుస్సహమ్; తచ్చాసంఖ్యాతప్రవాహమితి భావః॥ 20,21 ॥

చెప్పబడినట్లు, వేదాంతజ్ఞానం లేకుండా, వేదంలోని పూర్వభాగంలో చెప్పబడిన కర్మలను మాత్రము పట్టుకొని(చేస్తూ) ఉన్నవారు అని చూపుతున్నది. ఈ కర్మలనే భగవదారాధనమైయున్నవి అనే వేదాంతజ్ఞానంతోబాటు చేస్తే, అవి తిరిగిరాని మోక్షానికి కారణమవుతున్నాయి. ఈ శ్లోకంలో భూలోకానికి తిరిగి వస్తారని చెప్పినందున వీరు వేదాంతజ్ఞానం లేనివారన్నదిసిద్ధం. (**కామకామాః గతాగతం లభన్తే**) వారు కోరుకొనే స్వర్గాది అల్పాస్థిరఫలములలో కోరికగలవారు, ఆ స్వర్గాదిఫలాలను అనుభవించి, తిరిగి తిరిగి ఈ భూలోకానికి వెనుకకు వస్తున్నారు. "**కామకామాః**"అన్నదానిలో మొదటి కామశబ్దం "**కామ్యన్తే ఇతి కామాః**" [కోరబడుతున్నవిగనుక స్వర్గాదులు కామములు అనబడుతున్నవి] అనే కర్మణివ్యుత్పత్తిచేత కోరబడే ఫలాన్ని చెప్పుతున్నది. ఇక్కడ వీరు కోరుకొనేది స్వర్గాదులే గనుక, వాటిని చెప్పుతున్నది. "**గతాగతమ్**' అనే శబ్దం పోయేదాన్నే చెప్పినా, ఇక్కడ అల్పత్వాన్ని చెప్పే ప్రకరణం గనుక, వీరు పొందే ఫలములు అస్థిరాలుగను, అల్పములుగను ఉన్నవి అని చూపుతున్నది. 'పుణ్యం సురేన్ద్రలోకం" అని వెనుకటి శ్లోకంలో చెప్పినట్లు స్వర్గానుభవంలో ఈ ఇహలోకదుఃఖములు లేవు అనిన్నీ, సుఖమే ఉన్నదనిన్నీ తేల్చినపుడు, ఇది అల్పం అని ఎలా చెప్పేరు? అంటే, ఈ స్వర్గం మొదలైనవాటిని అనుభవించేటపుడుకూడా, "**యథా పశురేవం స దేవానామ్**" [బృ. 3. 4. 10][స్వర్గానికి పోయినవాడు దేవతలకు పశువువలె, దేవతలకు దాస్యవృత్తి చేసేవాడు] అనిన ప్రకారం దేవతలకు లొంగి నడుచుకొనవలెనుగనుక, తన సుఖంకంటే గొప్పదైన బ్రహ్మాదిసుఖాన్ని అనుసంధించుకొనటంవలన, ఈ స్వర్గసుఖం దుఃఖంగానే ఉన్నది. అదికూడా స్థిరంకానిది అని తెలుచుకొనినప్పుడు చాలా పెద్ద దుఃఖం అవుతున్నది. అది నశించినపుడు చాలాచాలా దుఃఖం అవుతుంది. ఏతాపుబానవలె స్వర్గానికీ, భూమికీ మారి మారి వస్తూ, మళ్ళీమళ్ళీ గర్భవాసం, వ్యాధి, నరకం మొదలైనవాటిని పొంది, సహించలేనంతగా ఎన్నో దుఃఖాలను అనుభవించటానికి కారణమౌతున్నది. ఇట్లు ప్రవాహంగా కలిగే దుఃఖాలను చూసినపుడు ఈ స్వర్గసుఖం అల్పమన్నదాంట్లో సందేహమేమిటి? "**గతాగతం కామకామా లభన్తే**" అనే భాగం ఇంతవరకు తెలుపుతున్నది. ఇట్లు జ్ఞానులకు వ్యతిరేకులుగా, అల్పఫలాలను కోరుకొనే అజ్ఞానుల లక్షణాలు వివరించబడినవి. 20,21

22.ప్రతిపదార్థం:**అనన్యాః** = (నన్ను తలుచుకొనటం తప్ప) వేరు ప్రయోజనము లేనివారై, **మాం చిన్తయన్తః** = నన్ను తలంచుకొనుచున్నవారై, **యే జనాః** = ఏ మహాత్ములు ***(మాం)పర్యుపాసతే*** = నన్ను (సమస్త కల్యాణగుణములతో, సమస్తవిభూతితో) పూర్తిగా ఉపాసిస్తుంటారో **నిత్యాభియుక్తానాం తేషాం** = నాతో ఎల్లప్పుడును చేరియుండటాన్నే కోరుతూన్నవారికి **అహం** = నేను, **యోగక్షేమం** = (నన్ను పొందటమనే) యోగాన్ని, (మరియొకసారి సంసారానికి తిరిగి రాకపోవటమనే) క్షేమాన్ని, **వహామి** = ప్రసాదింతును.

భా॥ **అనన్యాః-అనన్యప్రయోజనాః, మచ్చిన్తనేన వినాత్మధారణాలాభాత్, మచ్చిన్తనైక**

22.తా.చం.॥ ఉపాయస్యాపి సుఖరూపతయా ఫలస్య చ నిత్యనిర్దోషనిరతిశయానన్దతయా మహాత్మనాం విశేషోऽభిధీయత ఇత్యాహ-**మహాత్మానస్త్వితి** । అనన్యత్వవిశేషణవశాచ్చిన్తనస్య నిరతిశయసుఖరూపత్వసిద్ధిః। **మా**మిత్యాదినా యోగక్షేమశబ్దవివక్షితముక్తమ్। యద్యపి *యే త్వన్యదేవతా(23) ఇతి వక్ష్యమాణాపేక్షణేऽనన్యదేవతా ప్రతీతిః; తథాऽపి ప్రకృతకామ్యవ్యవచ్ఛేదార్థత్వాదుపాయసహచరం తతోऽన్యత్ఫలం వ్యవచ్ఛేత్తుం **అనన్య**శబ్దః। అత ఏవైకత్వానుసన్ధానపరత్వం చాయుక్తమితి దర్శయతి- **అనన్యప్రయోజనా** ఇతి తత్ర హేతుమాహ- **మచ్చిన్తనేన వినే**తి । *అనన్యాశ్చిన్తయన్త ఇతిసమభివ్యాహారసామర్థ్యాచ్చిన్తనాదన్యస్య నిషేధసిద్ధిః। నిర్విశేషణస్య జనశబ్దస్యాకృతిగణతుల్యే

వ్యా. వెనుకటి రెండు శ్లోకాల్లో చెప్పబడిన అజ్ఞానులకు పూర్తిగా వ్యతిరేకులైనవారును, జ్ఞానులలో శ్రేష్ఠులైన మహాత్ముల మహత్తును ఈ శ్లోకంలో మళ్ళీ ఆరంభిస్తున్నాడు. "వారికి సాటిలేని ప్రియమైన నన్ను తలుచుకొనటం అనే భక్తియే ఉపాయమైయున్నది, ఆ ఉపాయంచేతనే పొందే ప్రయోజనమూ అంతులేనిపరత్వము గల ఆనందస్వరూపినైన నన్ను అనుభవించటమైయున్నది. ఆ అనుభవంకూడ ఈ సంసారమండలానికి తిరిగి రావటమనేది లేని నిత్యవిభూతిలోనే జరుగుతుందిగనుక నాశంలేనిదిగా ఉంటుంది. ఈ విధంగా ఉపాయ దశ అనిగాని ఫలదశ అనిగాని తేడా లేకుండాశ్రేష్ఠతమమైన మహత్త్వాన్ని పొందియున్నారు ఈ మహాత్ములని ఈ శ్లోకంలో చెప్తున్నాడు. (**అనన్యాః చిన్తయన్తః**) నన్ను తలుచుకొనటం అనే భక్తిని కలిగియుండేవారు "**అనన్యమనసః భజన్తి**" (9.13) అన్నప్పుడు చెప్పబడినట్లు తమ భక్తిని, మోక్షసాధనంగా భావించకుండా,స్వయంప్రయోజనంగా భావించే సిద్ధోపాయనిష్ఠులు ఇక్కడకూడా అనన్యచింతకశబ్దానికి ముఖ్యార్థమైన మహాత్ములవుతారు. ఆ దశని పొందటానికి మోక్షసాధనంగా విధించబడిన భక్తియోగాన్ని సాధ్యోపాయంగా గ్రహించిన ఉపాసకులను అనన్యచిన్తక శబ్దానికి అర్థంగా తీసుకొనేటప్పుడు "నన్నుతప్ప వేరు ప్రయోజనాన్ని తెలియనివారు" అని అర్థం చెప్పవలెను. వీరుకూడా కాలక్రమంలో "**ఉలకు పడైత్తుణ్డ ఎన్దై అఱైకழల్ శుడర్ పూన్దామరై శూడుదఱ్కు, అవరవరుయిర్ ఉరుకియుక్క, నేరియ కాతల్ అన్బిలిన్ పూన్దేఅల్, అముదవెళ్ళమ్** - అన్ని లోకాలను సృష్టించి, ప్రళయకాలంలో తన కడుపులో పెట్టుకొని రక్షించిన నాస్వామి అయిన పరమాత్మయొక్క శబ్దిస్తున్న అందెలుగల శ్రీపాదాలనే, ప్రకాశిస్తున్న అందమైన తామరపూవును, అలంకరించుకొనటానికి ఎంతగానో ఆశించిన ఈ ఆత్మ కరిగి ద్రవించిపోగా, దానివలన కలిగిన భక్తిరూపమైన ప్రేమ, ఆ భక్తివలన కలిగిన పరమభక్తిరూపమైన ప్రీతిలోనున్న మాధుర్యం అనేవీటిని గల మాధుర్యపు ప్రత్యేకత అనే సముద్రం" (తిరువాశిరియం-2) అనబడే భక్తిప్రవాహంలో మునిగి, "**ఉలకమ్ మూన్ఱినోడు నల్వీడు పెఱినుమ్, కొళ్వతెణ్ణుమో తెళ్ళియోర్ కుఱిప్పే** - మూడులోకాలలోనూ గొప్పదైన పురుషార్థమైన మోక్షాన్ని పొందినా, స్వచ్ఛమైన జ్ఞానంగల మహాత్ముల అభిప్రాయం పొందాలని ఆశించదు కదా!" (తిరువాశిరియం-2) అని చెప్పినట్లుగా, భక్తిని మోక్షసాధనంగా భావించటం తొలగిపోయి, స్వయం-ప్రయోజనంగా భావించటం మొదలౌతుంది గనుక, "**ఎన్నై నినైయామలిరున్దాల్ ఆత్మధారణత్తై పెఱాదవర్కళాయ్, ఎనతు నినైవాకిఱ భక్తియైయే పయనాకక్కొణ్డవర్కళ్** - నన్ను తలుచుకొనకపోతే ప్రాణాలు నిలువనివార్లై, నన్ను తలంచుకొనటమనే భక్తి కలగటానినే ప్రయోజనంగాగలవారు" అని **అనన్య**శబ్దానికి భాష్యంలో అర్థం చెప్పబడింది. అనన్యశబ్దంచేత విశేషించబడిందిగనుక చింతనమనే భక్తి, తననుతప్ప వేరుదేనినికూడ ప్రయోజనంగా భావించటమే సాధ్యంకాని సాటిలేని సుఖరూపమైనది అని స్పష్టమౌతున్నది. తరువాతి శ్లోకంలో "యే త్వన్యదేవతాభక్తాః" అని దేవతాంతరభక్తులను ఎత్తుకొనటంవలన ఇక్కడ 'అనన్యాః' అన్నపదం వారికి ప్రతికోటిని చెప్పేదై, ఇతరదైవములకు నమస్కరించనివారిని చెప్తున్నదని కనిపిస్తున్నదే అంటే, రాబోయే శ్లోకంలో చెప్పబడేవారికంటే, వెనుకటి రెండు శ్లోకాల్లో చెప్పబడినవారికంటెను, వేరైనవారినిఇక్కడ చెప్తుతున్నదని గ్రహించటమే స్వారస్యంతోకూడినది. కనుక, క్రూరమైన కాయక్లేశరూపమైన ఉపాయాలను అనుష్ఠించి, క్షుద్రఫలములైన స్వర్గాదులను పొందేవారివలె కాకుండా,

**ప్రయోజనాః మాం చిన్తయన్తో యే మహాత్మానో జనాః పర్యుపాసతే- సర్వకల్యాణగుణాన్వితం సర్వవిభూతియుక్తం మాం పరిత ఉపాసతే, అన్యూనముపాసతే, తేషాం నిత్యాభియుక్తానామ్-మయి నిత్యాభియోగం కాంక్షమాణానాం, అహం మత్ప్రాప్తిలక్షణం యోగం, అపునరావృత్తిరూపం క్షేమం చ**

జనే ప్రయోగాత్తద్వ్యవచ్ఛేదాయ ప్రకరణసిద్ధముక్తం **యే మహాత్మానో జనా** ఇతి। తేషామేవ హి జననసాఫల్యమితి భావః। *పర్యుపాసతే ఇత్యత్ర ప్రయుక్తస్య పరీత్యస్యోపసర్గస్య నైరర్థక్యాయోగాత్తదర్థే పరిత ఇతి వివక్షితే తస్యైవ ప్రమాణాన్తరసిద్ధవిశేషం దర్శయతి-**సర్వకల్యాణే**తి। ప్రతీకోపాసనవ్యవచ్ఛేదార్థమిదముక్త మిత్యభిప్రాయేణాహ -**అన్యూన**మితి। అఖణ్డితగుణవిభూతికమిత్యర్థః। అత్ర *అహమిత్యనేన పరమోదారత్వసౌశీల్యాదిగుణవివక్షా।న హి మోక్షకాంక్షిణామానుషఙ్గికభోగ- ప్రదానేఽపి మోక్షానుపయుక్తశరీరయాత్రాదిరూపౌ యోగక్షేమౌ దాతవ్యావిత్యభిప్రాయేణాహ-**మత్ప్రాప్తీ**తి। అలబ్ధలాభో యోగః; లబ్ధరక్షణం క్షేమః। సమాహారార్థత్వాదేకవద్భావః।

సాధనమైన భక్తియే సాటిలేనిసుఖరూపమై, ప్రాప్యము, అంతులేని ఆనందమరూపము లభించినవారు వీరు అని అనన్యశబ్దానికి అర్థం చెప్పుకొనటమే స్వరసమైనది. ముందువెనుకల ప్రకరణాలకు కుదరదు గనుక, అనన్యచిన్తనశబ్దంచేత జీవబ్రహ్మైక్యానుసంధానం చెప్పబడుతున్నట్లు గ్రహించటంకూడా తగిలేదు. కనుక, "చింతననే పరమప్రయోజనంగా గలవారు" అని అర్థం చెప్పటమే తగినది. (**యే జనాః**) జన్మలాభాన్ని పొందిన మహాత్ములు ఎవరో. ఇది మహాత్ములను చెప్పే ప్రకరణంగనుకజనశబ్దం జననాన్ని పొందే అందరినీ చెప్పకుండా, జన్మసాఫల్యమనే జన్మప్రయోజనాన్ని పొందిన మహాత్ములనే చెప్పుతున్నది. "**అన్ఱు నాన్ పిఱన్దిలేన్ పిఱన్దపిన్ మఱన్దిలేన్** – వెనుక చెప్పిన రెండు దివ్యదేశాలలో రుచి కలగనిఆనాటివరకూ నేను జ్ఞానం లేనివాడిని-జన్మించిన ప్రయోజనాన్ని పొందలేదుగనుక నేను జన్మించినట్లు కాదు. నేను జ్ఞానం పొందినపిదపనే (జన్మకి సార్థకత వచ్చింది, ఆ తరువాత ఆఘట్టాన్నే) మరవలేదు" (తిరుచ్చం.64) అని అన్నటువంటివారుగదా వీరు! (**యే మామ్ పర్యుపాసతే**) ఏ మహాత్ములు నన్ను పరిపూర్ణంగా ఉపాసిస్తున్నారో. "పరితః ఉపాసతే పర్యుపాసతే" అంటే సమస్తకల్యాణగుణములోకూడినవాడుగను, సమస్త- సంపదలు నిండడుగానున్న ఉభయవిభూతినాథుడుగానున్నవాడుగను నన్ను ఉపాసిస్తున్నారని భావం. సర్వేశ్వరుడి విభూతులలో ఏకదేశమైన ఒక అచేతనాన్నో, చేతనపదార్థాన్నో ప్రాప్యంగా ఉపాసించే ప్రతీకోపాసకులవలె కాకుండా, పరిపూర్ణమైన పరబ్రహ్మాన్నే ప్రాప్యంగా ఉపాసిస్తున్నారని భావం. (**నిత్యాభియుక్తానాం తేషాం**) నాతో ఎల్లప్పుడూ చేరియుండటాన్నే కోరేవారికి. ఈ విభూతిలోనున్నంతవరకూవీరిని ఎల్లప్పుడూ పరమాత్మతో చేరియున్నవారుగనే చెప్పటం సాధ్యంకాదుగనుక, "**ఆశంసాయాం క్తః**" అనే వ్యాకరణప్రసిద్ధిని బట్టి, సర్వేశ్వరుడితోఎల్లప్పుడు చేరియుండటాన్నే కోరేవారు అని అర్థం గ్రహించబడింది. (**అహం**) గొప్పదైన ఔదార్యం, సౌశీల్యం, సౌలభ్యం, వాత్సల్యం, స్వామిత్వం, జ్ఞానం, శక్తి, వీర్యం, తేజస్సు మొదలైన గుణములుగల నేను. (**యోగక్షేమం వహామి**)నన్ను పొందటమనే యోగాన్నీ, మరల నన్ను విశ్లేషించి, సంసారమండలానికి తిరిగి రావకపోవటమనే క్షేమాన్నీ ప్రసాదిస్తాను. లభించని ప్రయోజనం లభిస్తే అది యోగం అనబడుతుంది. లభించినదానిని స్థరం చేసుకొనటం క్షేమం అని అనబడుతుంది. ఇక్కడ సర్వేశ్వరుడినే ఫలంగా గల మహాత్ములను గురించిన ప్రకరణంగనుక, సర్వేశ్వరుడిని పొందటం వారికి యోగమౌతున్నది. సంసారమండలానికి తిరిగి వస్తే, ఆ యోగం స్థిరం కాకుండాపోతుంది గనుక, ఆవిధంగా తిరిగి రాకుండునట్లు చేయటం క్షేమమౌతున్నది. కనుక, ఇక్కడ యోగక్షేమశబ్దంచేత ఇహలోకఫలములు లభించటమూ, వాటిని స్థిరంగాచెయ్యటమూ అర్థంగా చెప్తిఏ అది బాగుండదు. ఆనుషంగికంగా ఈ ఇహలోకఫలాలను సర్వేశ్వరుడు ప్రసాదించినా, వీరు వాటిని ప్రాప్యముగా భావించరుగదా!. (**వహామి**) ప్రసాదిస్తున్నాను అని భావం. (**అహం వహామి**) ఇది నిజానికితనకే లాభం అని తెలుపుతున్నాడు. ఈ విధంగా తనను తలంచుకొనటం తప్పి వేరొకదానిని ఎరుగని మహాత్ములకు తానే తనకి లాభంగా తనని వారికి అందించి,

వహామి ॥ 22 ॥

**యే త్వన్యదేవతాభక్తా యజన్తే శ్రద్ధయాऽన్వితాః ।**
**తేऽపిమామేవ కౌన్తేయ యజన్త్యవిధిపూర్వకమ్ ॥ 23**

**భా॥ యే త్విన్ద్రాదిదేవతాభక్తాః కేవలత్రయీనిష్ఠాః శ్రద్ధయాऽన్వితాః ఇన్ద్రాదీన్ యజన్తే;**

**వహామి**-దదామీత్యర్థః ॥ 22

23.తా.చం.॥ సర్వాసామపి దేవతానాం భగవచ్ఛరీరత్వాత్ *త్రైవిద్యా మామ్(20) ఇత్యుక్తప్రకారేణ వస్తుత-స్స్వసమారాధనమితి జానన్ భవాన్ కిం న కేవలకర్మిణామపి మోక్షరూపయోగక్షేమం ప్రయచ్ఛతీత్యత్రోత్తరముచ్యతే-

మళ్ళీ సంసారమండలానికి తిరిగి రానట్లుగా చేసి, నిత్యమైన బ్రహ్మానందాన్ని ప్రసాదిస్తున్నట్లు చెప్పటంద్వారా వెనుక రెండు శ్లోకాలలో చెప్పబడినవారికి, వీరికి ఉన్న అత్యంతభేదాన్ని చూపేదన్నమాట. 22

23.ప్రతిపదార్థం: **కౌన్తేయ** = కుంతీపుత్రా! **యే తు** = ఎవరైతే **అన్యదేవతాభక్తాః** = (ఇంద్రుడు, శివుడు, బ్రహ్మ మొదలైన) ఇతరదేవతలయందు భక్తికలిగినవారై **శ్రద్ధయా అన్వితాః** = శ్రద్ధతో **యజన్తే** = (ఆ దేవతలనే ఆరాధించదగినవారని భావించి)యాగాదులచే ఆరాధించుచున్నారో, **తే అపి** = వారుకూడ **మాం ఏవ** = (వారికి అంతర్యామిగానున్న) నన్నే **అవిధిపూర్వకం** = (సర్వేశ్వరుడు అంతర్యామిగానున్నాడను జ్ఞానముతో యాగాదులను చేయాలని) వేదవిధులలో విధించినట్లుకాకుండ **యజన్తి** = యాగము మొదలైనవాటిని చేయుచున్నారు.

వ్యా."**అందరు దేవతలును నీకు శరీరంగనుక**" అని 20వశ్లోకంలో చెప్పినట్లుగా నిజానికి నీ ఆరాధనం అని తెలిసిన నువ్వు ఇంద్రాదులను గురించి యాగం చేసేవారికికూడా మోక్షరూపమైన యోగక్షేమాన్ని జ్ఞానులకువలె ఎందుకు ప్రసాదించుట లేదు?" అనే అర్జునుడి మనోభావాన్ని తెలిసికొని, దానికి సమాధానం ఇక వచ్చే రెండు శ్లోకాలలో చెప్తున్నాడు. (**యే తు**) '**తు**'శబ్దం అర్జునుడికి వచ్చిన సందేహాన్ని తొలగించటానికి వచ్చినది ఈ శ్లోకం అని చూపుతున్నది. లేదా,వెనకటి శ్లోకంలో ఎత్తుకొనబడిన జ్ఞానులకంటే అత్యంతభిన్నమైన కర్మనిష్ఠులగురించి ఈ శ్లోకం చెప్పుతున్నదని చూపటానికనికూడా చెప్పవచ్చు. (**అన్యదేవతాభక్తాః**) నాకంటె ఇతరులైన ఇంద్ర, రుద్రాది అన్యదేవతలకు భక్తులుగానున్నవారు ఈ దేవతలకు అంతర్యామి నారాయణుడు అని తెలియని వేదపూర్వభాగమాత్ర-నిష్ఠులు వీరు అని దీనివలననే తెలుస్తున్నది. (**శ్రద్ధయా అన్వితాః యజన్తే**) భగవద్గీత 7.21,22 శ్లోకాల్లో చెప్పబడిన పద్ధతిలో ఆ దేవతలను శ్రద్ధగా యాగాదులచేత ఆరాధించుచున్నారు. వేదాంతార్థజ్ఞానం లేని ఇంద్రాదుల భక్తులుగనుక ఈ యాగాలు ఇంద్రాదులకే ఆరాధనలుగానున్నవి అనే భావనతో వాటిని చేస్తున్నారని దీనివలన తెలుస్తున్నది. (**తేऽపి మామేవ యజన్తి**) వారుకూడా 7.7;9.4 మొదలైన గీతాశ్లోకాలలో చెప్పబడినట్లు సమస్తచేతనాచేతనములు నాకు శరీరములే గనుక, ఆ ఇంద్రాది దేవతలుకూడా నన్ను అంతర్యామిగా గలవారుగనుక, ఇంద్రాదిశబ్దాలుకూడా అంతర్యామియైన నన్నే చెప్పుతాయిగనుక, నిజానికి నన్నే ఆరాధిస్తున్నారు. ఇట్లు ఇంతవరకును అర్జునుడి శంకయే అనువదించబడింది. ఇక "అట్లు నిన్నే ఆరాధించే వారికి నువ్వు ఎందుకు మోక్షాన్నిప్రసాదించటం లేదు?" అనే ప్రశ్నకి చివరిపదంతో సమాధానం చెప్తున్నాడు, (**అవిధిపూర్వకమ్**) వేదవిధిప్రకారంకాకుండా వారు నన్ను ఆరాధిస్తున్నారు గనుకనే, వారికి ఆరాధనయొక్క సంపూర్ణమైన ఫలం లభించలేదని భావం. "**విధిఃస్వజ్ఞానద్వారా యస్య పూర్వః-కారణం, తద్విధిపూర్వకమ్; తదన్యదవిధిపూర్వకమ్**" [వేదవిధి అనేది తెలిసి దేనికి ముందుగా- కారణంగా ఉన్నదో, అది వేదవిధిపూర్వకం; దానికంటే వేరైనది అవిధిపూర్వకము] అని దీనికి విగ్రహవాక్యం. వేదాంతవాక్యాలు ఇంద్రాదిదేవతలను యాగాదికర్మలతో ఆరాధించదగినవారుగా చెప్పేటప్పుడు, వారు ఆరాధ్యుడనైన నా శరీరములై నందుననే వారికి ఆరాధనలో అన్వయం ఉన్నట్టు చెప్తున్నాయి. దేవతలకి అంతర్యామియైన పరమపురుషుడికే ఆ కర్మలు ప్రత్యక్షంగా(సహజంగా అనిగాని ముఖ్యంగా అనిగాని) ఆరాధనమౌతున్నదనిన్నీ, ఆ పరమపురుషుడికి

**తేఽపి పూర్వోక్తేన న్యాయేన సర్వస్య మచ్ఛరీరతయా మదాత్మకత్వేనేన్ద్రాదిశబ్దానాం చ మద్వాచిత్వాద్వస్తుతో మామేవ యజన్తే, అపి త్వవిధిపూర్వకం యజన్తే। ఇన్ద్రాదీనాం దేవతానాం కర్మస్వారాధ్యతయా అన్వయం యథా వేదాన్తవాక్యాని చతుర్హోతారో యత్ర సంపదం గచ్ఛన్తి దేవైః (య.ఆ.3.11.21) ఇత్యాదీని విదధతి; న తత్పూర్వకం యజన్తే। వేదాన్తవాక్యజాతం హి పరమపురుషశరీరతయాఽవస్థితానామిన్ద్రాదీనా-మారాధ్యత్వం విదధత్ ఆత్మభూతస్య పరమపురుషస్యైవ సాక్షాదారాధ్యత్వం విదధాతి। చతుర్హోతారః-అగ్నిహోత్రదర్శపూర్ణమాసాదీని కర్మాణి, యత్ర-పరమాత్మన్యాత్మతయాఽవస్థితే సత్యేవ తచ్ఛరీరభూతై-రిన్ద్రాదిదేవైః, సంపదం గచ్ఛన్తి-ఇన్ద్రాదిదేవతానామారాధనాన్యేతాని కర్మాణీతీమాం సంపదం (ఇమం సంబన్ధం)? గచ్ఛన్తీత్యర్థః॥ 23 ॥**

---

*యేత్విత్యాది శ్లోకద్వయేన। తుశబ్దశ్శఙ్కానివృత్త్యర్థః । *అన్యదేవతాభక్తాః ఇత్యేతత్సమభివ్యాహారఫలితం **ఇన్ద్రాదీ**నితి। **పూర్వోక్తేన న్యాయే**నేతి। *మయి సర్వమ్(7.7) ఇత్యాదౌ, అస్మిన్నప్యధ్యాయే *మయా తతమిదం సర్వం(4) ఇత్యాదౌ చేతి భావః । మామేవ యజన్తీత్యన్తం శఙ్కితానువాదరూపం; శేషం తు విధేయరూపమిత్యభిప్రాయేణాహ-**అపి త్వి**తి। విధిస్స్వజ్ఞానద్వారా యస్య పూర్వః-కారణం, తద్విధిపూర్వకమ్; తదన్యదవిధిపూర్వకమ్। కథమవిధిపూర్వకత్వం విహితానామిత్యత్రాహ-**ఇన్ద్రాదీనామి**తి। **తత్పూర్వకమి**తి-తథావిధవిధ్యనుసన్ధానపూర్వకమిత్యర్థః। యథా విదధతీత్యుక్తమ్ వివృణోతి-**వేదాన్తే**తి। ఇన్ద్రాదీనామారాధ్యత్వమాత్రం కర్మభాగే ప్రతిపాదితమ్; తేషామేవ యథావస్థిత స్వరూపం వేదాన్తేష్వితి న విరోధః। **సాక్షాది**తి-నిరుపాధికమిత్యర్థః, ప్రధానతయేతి వా। హవిరుద్దేశ్యపరమపురుషవిశేషణతయేన్ద్రాదీనాముద్దేశ్యా-నుప్రవేశః; యథా ప్రతర్దనవిద్యాదిషూపాస్యానుప్రవేశ ఇతి భావః। *చతుర్హోతారః ఇత్యుపాత్తవాక్యస్య కథం ప్రస్తుతార్థతా; తత్రాహ-**చతుర్హోతార** ఇతి। ఉపలక్షణతామభిప్రేత్యోక్తమ్-**అగ్నిహోత్రదర్శపూర్ణమాసాదీనీ**తి। *అన్తః ప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా(య.ఆ.3.10.2) ఇత్యాదిప్రసిద్ధః యత్ర శబ్దార్థ ఉచ్యతే- **పరమాత్మనీ**త్యాదినా। *యస్యాదిత్యశ్శరీరమ్ (బృ.7.7.9) ఇత్యాదివాక్యానుసన్ధానేన తచ్ఛరీరభూతేత్యాదికముక్తమ్ । కర్మణాం దేవైస్సాధ్యా సంపత్ తదారాధనత్వరూపా

---

శరీరంగానున్నందువలననే ఇంద్రాదులకుకూడా ఆరాధనలో అన్వయం కలుగుతున్నదనిన్నీ వేదాంతవాక్యాలు చెప్పుతున్నవిగనుక, పూర్వభాగంలో ఇంద్రాదిదేవతలను ఆయా కర్మలచేత ఆరాధించదగినవారుగా చెప్పటంతో విరోధం లేదు. పూర్వభాగంలో ఇంద్రాదులకు యాగాలతో ఆరాధించబడటం చెప్పబడుతున్నది. వేదాంతాల్లో ఆ ఇంద్రాదులు పరమపురుషుడిని అంతర్యామిగా గలవారు అని వారి స్వరూపం స్పష్టపరచబడింది. కనుక, ఏ విరోధమూలేదు. ప్రతర్దనవిద్య మొదలైన బ్రహ్మవిద్యలలో సర్వేశ్వరుడే ఉపాసించబడేవాడైనప్పటికీ, ఉపాస్యుడైన ఆయనయొక్క శరీరంగా ఇంద్రాదులు అన్వయించుతున్నట్లుగనే, ఇంద్రుడు మొదలైనవారిని ఉద్దేశించిన యాగాల్లో కూడా, హవిస్సుకి ముఖ్యోద్దేశ్యుడైన పరమపురుషుడికివిశేషణంగా ఇంద్రాదిదేవతలు అన్వయిస్తున్నారు అని భావం. ఈ అర్థాన్ని వేదాంతవాక్యాలు ఎక్కడ చెప్పేయి అంటే, "అన్తఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా" [య.ఆ. 3.10.2] [సర్వవ్యాపియైన పరమాత్మ జీవులలో ప్రవేశించి నియమించుచున్నాడు] 'యస్య ఆదిత్యశ్శరీరమ్" [బృ.7.7.9] [ఎవనికి ఆదిత్యుడు శరీరమో] మొదలైన వేదాంతవాక్యాలు ఆదిత్యుడు మొదలైన సమస్తదేవతలకీ పరమాత్మే అంతర్యామి అని చూపుతున్నాయి. ఈ వాక్యాలన్నింటికీ వర్తించి "చతుర్హోతారో యత్ర సంపదం గచ్ఛన్తి దేవైః" [యజు.ఆర.3.11.21], [అగ్నిహోత్రము, దర్శపూర్ణమాసము మొదలైన కర్మలు – పరమాత్మైనవాడు అంతరాత్మగా ఉన్నందుననే అతడికిశరీరమైన ఇంద్రాది దేవతలతో "ఈ కర్మలు ఇంద్రాది దేవతలకు ఆరాధనమైనవి" అనే సంపదను పొందుతున్నవి] అనే వేదవాక్యం, "పరమపురుషుడు అంతర్యామి" అనే జ్ఞానంతోనే ఇంద్రాదిదేవతల నుద్దేశించి యాగాలని చేయవలెనని విధిస్తున్నదిగదా! (కౌన్తేయ!) మహాజ్ఞానియైన కుంతికి పుత్రుడవు నువ్వు. అటువంటి నువ్వు ఈ వేదాంతజ్ఞానంతో స్వధర్మాన్ని అనుష్ఠించవలెనుకదా! అనిభావం. ఈ విధంగా వేదాంతవిధి

భా॥ అతస్త్రైవిద్యా ఇన్ద్రాది శరీరస్య పరమపురుషస్యారాధనాన్యేతాని కర్మాణి; ఆరాధ్యశ్చ స ఏవేతి న జానన్తి, తే చ పరిమితఫలభాగినః చ్యవనస్వభావాశ్చ భవన్తి; తదాహ-

**అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ।**
**న తు మామభిజానన్తి తత్త్వేనాతశ్చ్యవన్తి తే ॥ 24**

ऽతిశయ ఏవ; స చాన్తతః ఫలసాధనత్వప్రకారే పర్యవసిత ఇత్యభిప్రాయేణాహ- **ఇన్ద్రాదిదేవతానా** మిత్యాది ॥23॥

24.తా.చం.॥ అవిధిపూర్వకత్వవివరణరూపతాం, తథావిధస్యాత్యన్తనైష్ఫల్యశఙ్కాపరిహారరూపతాం చ *అహం హీతి శ్లోకస్య దర్శయతి-**అత** ఇతి । సర్వశబ్దేనేన్ద్రాద్యుద్దేశేన క్రియమాణానామిత్యభిప్రేతమ్। ఆరాధ్యశ్చేతి భోక్తృశబ్దాభిప్రేతోక్తిః। *చ్యవన్తీత్యనేన కుతశ్చిదితి సిద్ధమ్, తచ్చ తత్తత్కర్మసాధ్యమస్థిరం ఫలమేవేతి *యాన్తీత్యనన్తర-శ్లోకవశాద్వాక్యాన్తరాచ్చ లబ్ధమ్; తదాహ-**పరిమితే**త్యాదినా। ఫలస్య పరిమితత్వం దేశతః కాలతస్స్వరూపతశ్చ।

ప్రకారం సర్వేశ్వరుడిని దేవతలకి అంతర్యామిగా అనుసంధించనందున, ఆ యాగాలకు ఫలంగా వారికి సర్వేశ్వరుడు మోక్షాన్ని ప్రసాదించటం లేదని చెప్పబడింది. 23.

24.ప్రతిపదార్థం: **అహం ఏవ హి** = నేనేగదా, **సర్వయజ్ఞానాం** = అన్ని యాగములకును **భోక్తా చ** = (వాటిని) అనుభవించువానిగను, **ప్రభుః చ** = (వాటికి)ఫలమునిచ్చువానిగకూడ ఉన్నాను **మాం** = (ఇటువంటి) నన్ను **తే తు** = పూర్వభాగమాత్రనిష్ఠులు మాత్రము **న తత్త్వేన అభిజానన్తి** = ఉన్నదానిని ఉన్నదున్నట్లుగా(అనగా అంతర్యామిగా) తెలిసికొనలేదు. **అతః చ్యవన్తి** = కనుక ముఖ్యఫలమునుండి జారిపోవుచున్నారు.

వ్యా. '**అవిధిపూర్వకమ్**" అని వెనుకటి శ్లోకంలో చెప్పినదానిని ఈ శ్లోకంలో వివరిస్తున్నాడు. కేవల-పూర్వభాగనిష్ఠులు 'ఇన్ద్రాదిదేవతలకు అంతర్యామియైన పరమపురుషుడికి చేసే ఆరాధనములుగానున్నవే ఈ కర్మలు; వీటిచేత ఆరాధించబడినవాడును, ఆ పరమపురుషుడే" అనితెలియక పరిమితములు అల్పములు అస్థిరములు అయిన ఫలాలనుపొందుతూ, అనన్తస్థిరఫలమైన మోక్షంనుండి క్రిందికి జారిపోతున్నారు అంటున్నాడు ఈ శ్లోకంలో. (**అహమేవ హి సర్వయజ్ఞానాం భోక్తా**)నేనేగదా ఇంద్రాదులనుద్దేశించి పూర్వభాగాలలో విధించబడే సమస్తయాగాలనూ అనుభవించేవాడను.(**భోక్తా**) ఆయా యాగాలచేతసహజంగానూ, ముఖ్యముగానూ ఆరాధించబడేవాడను నేనే గనుక, నేనే వాటిని అనుభవించేవాడను అని భావం. "**శెయ్‌కైప్పయన్ ఉణ్బేనుమ్ యానేయెన్నుమ్... శెయ్యకమలకణ్ణన్ ఏఱక్కొలో** -ఈ కర్మల(యాగముల)ఫలానికి భోక్తకూడా నేనే అంటాడు, ఎఱ్ఱతామరలవలెయున్న నేత్రములుగల సర్వేశ్వరుడు ఆవేశించెనేమో!" [ తి.వా.మొ. 5.6.4 ]అని భావనాప్రకర్షచేత చెప్పినప్పుడు నమ్మాళ్వారు దీనిని వివరించేరు. (**అహమేవ హి ప్రభుః చ**) నేనేగదా ఆ సమస్తయాగములకు ఫలాన్నిచ్చే ప్రభువుగాకూడా ఉన్నాను. "**గతిర్భర్తా ప్రభుః**" (9.18) వంటి స్థలాలలో చెప్పినట్లు "నియమించేవాడు" అని 'ప్రభు"శబ్దానికి అర్థంగా తీసుకొంటే, "అన్ని యజ్ఞాలను నియమించేవాడు" అని చెప్పటంలో ప్రకరణస్వారస్యం ఉండదు గనుక, "అన్ని యజ్ఞాలకును ఫలాన్నిచ్చేవాడు కావటంతో ప్రభువుగానున్నవాడు" అని అర్థంచెప్పటమే తగిన అర్థం. (**తే తు మాం న తత్త్వేన అభిజానన్తి**) వెనుకచెప్పిన కేవలపూర్వభాగనిష్ఠులు ఈవిధంగా నన్ను అన్ని యజ్ఞాలకూ ఆరాధ్యుడనిన్నీ, ఫలప్రదుడనిన్నీ యథావస్థితంగా అంటే ఉన్నదానిని ఉన్నట్లుగా తెలిసికొనలేదు. (**అతః చ్యవన్తి**) అందువలన ఆ కర్మలకు ముఖ్యఫలమైన మోక్షమునుండి క్రిందికి జారిపోయి అల్పాస్థిరములైన ఫలములను పొందుచున్నారు, నిజానికివారు చేసేకర్మలన్నీ నన్నే ఆరాధించేవి అయినా, వారు దానిని తెలియనందున ముఖ్యఫలమైన మోక్షమును పొందుటలేదు. నా పరమకరుణచేత వారు కోరే అల్పాస్థిరఫలాలనే ఆ దేవతలద్వారా నేనే ఇస్తున్నాను- అని వెనుకటి శ్లోకపు అవతారికలో నిద్రఅనే అజ్ఞానంనుండి లేపబడిన అర్జునుడి సందేహానికి సమాధానం చెప్పేడు. "**అతః తత్త్వేన చ్యవన్తి**" అని అన్వయించి, తత్త్వేన అనే పదం మోక్షాన్ని చెప్పేదనిన్నీ,

**భా॥ ప్రభురేవ చ- తత్ర తత్ర ఫలప్రదాతా చాహమేవేత్యర్థః ॥24 ॥**

**భా॥ అహో మహదిదం వైచిత్ర్యమ్, యదేకస్మిన్నేవ కర్మణి వర్తమానస్సఙ్కల్పమాత్రభేదేన**

అతస్తద్భాగినాం చ్యవనస్వభావతా। ప్రభుశబ్దస్యాత్ర *గతిర్భర్తా ప్రభుః (18) ఇత్యాదిష్వివ శాస్తృత్వాదివివక్షావ్యుదాసాయ యోగ్యమర్థమాహ-**తత్రతత్రే**తి। **సూత్రం** చ *ఫలమత ఉపపత్తేః (3.2.37) ఇతి। యథేన్ద్రాద్యారాధనతయా ప్రయోగేఽపి తత్రతత్ర ఫలప్రదోఽహమ్, న తథామదారాధనత్వేఽన్యః ఫలప్రద ఇత్యేవకారార్థః॥ 24 ॥

25.తా.చం.॥ ఏకస్యైవ కర్మణః కథం భోగమోక్షవిరుద్ధఫలసాధనత్వమిత్యత్ర సఙ్కల్పాఖ్యసహకారివైచిత్ర్యాత్ తదుపపత్తిరితి ప్రాప్యవైషమ్యం యాన్తీతి శ్లకేన ప్రదర్శయత ఇత్యభిప్రాయేణాహ- **అహో మహది**తి। సఙ్కల్పభేదాత్

పంచమీవిభక్త్యర్థంలో తృతీయావిభక్తివచ్చినట్లు చెప్పుకున్నా, ఈఅర్థమే సిద్ధిస్తుంది. "**ఫలమత ఉపపత్తేః**" [బ్ర.సూ.- 3.2.37] [భోగమోక్షఫలములు పరమాత్మనుండే లభిస్తున్నాయి, అట్లు గ్రహించటమే తగియుంటుంది గనుక] అని ఈ విషయం బ్రహ్మసూత్రాలలో చెప్పబడింది."**అహమేవ భోక్తా చ ప్రభుః**" అన్నదాంట్లో ఉన్న ఏవకారానికి- ఇంద్రాదులను ఉద్దేశించి చేసిన యాగాదులకు ఆరాధ్యుడినై ఫలాన్నిచ్చేవాడను నేనే అని చెప్పినట్లు నాగురించి ఆరాధనలకు ఆరాధ్యుడినై ఫలాన్నిచ్చేవాడు వేరే ఎవరూలేరు అనిభావం. '**హి**' అనేపదంచేత వెనుకటి శ్లోకవ్యాఖ్యానంలో ఎత్తుకొనబడిన వేదాంతవాక్యాలలో ఈ అర్థం ప్రసిద్ధమైయున్నదని చూపుతున్నాడు. ఈవిధంగ ఇంద్రాదిదేవతలనుద్దేశించి చేసిన యాగాలు పరమపురుషుడికి ఆరాధనలౌతున్నవని తెలిసినవారికే మోక్షఫలమూ, ఆవిధంగా తెలియనివారికి అల్పాస్థిరఫలాలూ లభిస్తాయి అని చెప్పబడినట్లైంది. 24.

25. ప్రతిపదార్థం:- **దేవవ్రతాః** = '(ఇంద్రాది)దేవతలనుద్దేశించి యాగములను చేయుదము' అనే సంకల్పం చేసినవారు **దేవాన్** = దేవతలను **యాన్తి** = పొందుతారు **పితృవ్రతాః** = 'పితృదేవతలను ఉద్దేశించి యాగము చేద్దాం'అని సంకల్పించినవారు **పితౄన్** = పితృదేవతలను **యాన్తి** = పొందుతారు, **భూతేజ్యాః** = "భూతాలను ఉద్దేశించి యాగం చేద్దాం'అని సంకల్పించినవారు **భూతాని** = ఆభూతాలను **యాన్తి** = పొందుతారు. **మద్యాజినః అపి** = (ఆ యగాలతోనే) నన్ను ఆరాధించేవారు **మాం యాన్తి** = నన్ను పొందుతారు.

వ్యా.- "ఒకే కర్మ అల్పాస్థిరభోగాలకి, ఆ స్థిరఫలమైన మోక్షానికీ సాధనంకావటం ఎలా సాధ్యమౌతుంది?" అనే ప్రశ్నవస్తే, వారివారి సంకల్పభేదంవలన ఈవిధంగా ఫలభేదం కలుగుతుంది అని ఈ శ్లోకంలో చూపుతున్నాడు. "ఆహా! ఇది ఎంతపెద్ద విచిత్రమో! ఒకే విధమైనకర్మని అనుష్ఠించేవారిలో - వారి సంకల్పం ఒక్కటి మాత్రం వేరు అయితే కొందరు అత్యల్పమైనఫలాన్ని పొంది సంసారంలో కొట్టుకుంటూంటారు, మరికొంతమంది అనన్తానన్దస్వరూపుడైన పరమపురుషుడిని పొందటమనే మహానన్దాన్ని పొంది, సంసారానికి తిరిగి రావటమే లేకుండా మోక్షసామ్రాజ్యంలో నిత్యానన్దాన్ని అనుభవిస్తూంటారే!" అని లోకులు అనుకొనేటట్లు తన అద్భుతాన్ని కృష్ణపరమాత్మ ఈ శ్లోకంలో చూపుతున్నాడు. జ్యోతిష్టోమం, కారీరి మొదలైన యాగాలలో స్వర్గాన్ని పొందటం, వర్షాలు పడటం, మొదలైన ఫలాలను కోరేవారు వారివారి సంకల్పభేదంతో అత్యంతభిన్నమైన ఫలాలను పొందటం చూస్తున్నాం. అదేవిధంగా ఈ అద్భుతంకూడా అని భావం. (**దేవవ్రతాః దేవాన్ యాన్తి**) "దర్శపూర్ణమాసాది యజ్ఞాలతో ఇంద్రుడు మొదలైన దేవతలని ఉద్దేశించి యాగం చేద్దాం" అని ఇంద్రాది దేవతలనుద్దేశించి యాగం చేస్తామని సంకల్పించినవారు ఆవిధంగానే ఇంద్రాదిదేవతలను పొందుతున్నారు. ఇక్కడ ఈవిధంగా సంకల్పించటంలో భేదంవలననే ఫలంలో భేదం వస్తున్నదిగనుక, "వ్రత"శబ్దం సంకల్పాన్ని చెప్తున్నదని గ్రహించాలి. '**దేవవ్రతాః**' అన్నసమాసానికి '**దేవేషు వ్రతం యేషాం తే దేవవ్రతాః**' అని విగ్రహవాక్యం. తరువాతనున్న **భూతేజ్యాః** అన్నదానికి "**భూతాన్ ఉద్దిశ్య ఇజ్యాః యేషాం, తే భూతేజ్యాః**" (భూతములను ఉద్దేశించి యాగములు చేసేవారు

కేచిదత్యల్పఫలభాగినశ్చ్యవనస్వభావాశ్చ భవన్తి; కేచనానవధికాతిశయానన్దపమపురుషప్రాప్తిరూపఫల- భాగినోఽపునరావర్తినశ్చ భవన్తీత్యాహ-

యాన్తి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాన్తి పితృవ్రతాః ।
భూతానియాన్తి భూతేజ్యాః యాన్తిమద్యాజినోఽపి మామ్ ॥ 25

భా॥ వ్రతశబ్దస్సఙ్కల్పవాచీ; దేవవ్రతాః-దర్శపూర్ణమాసాదిభిః కర్మభిః ఇన్ద్రాదీన్యజామహ ఇతి ఇన్ద్రాదియజనసఙ్కల్పా యే, త ఇన్ద్రాదీన్ దేవాన్ యాన్తి। యే చ పితృయజ్ఞాదిభిః పితౄన్ యజామహ ఇతి పితృయజనసఙ్కల్పాః; తే పితౄన్ యాన్తి। యే చ యక్షరక్షఃపిశాచాదీని భూతాని యజామహ ఇతి భూతయజనసఙ్కల్పాః, తే భూతాని యాన్తి । యే తు తైరేవ యజ్ఞైః దేవపితృభూతశరీరకం పరమాత్మానం భగవన్తం వాసుదేవం యజామహ ఇతి మాం యజన్తే, తే మద్యాజినో మామేవ యాన్తి। దేవాదివ్రతాః దేవాదీన్ ప్రాప్య తైస్సహ పరిమితం భోగం భుక్త్వా తేషాం వినాశకాలే తైస్సహ వినష్టా భవన్తి। మద్యాజినస్తు మాం- అనాదినిధనం సర్వజ్ఞం సత్యసఙ్కల్పం అనవధికాతిశయాసంఖ్యేయ-

విచిత్రఫలసాధనత్వం జ్యోతిష్టోమాదిష్వపి సిద్ధమ్ । **వ్రతశబ్దస్సఙ్కల్ప**వాచీతి । అత్ర సఙ్కల్పవిశేషాద్ధి ఫలభేద ఇతి భావః। *దేవవ్రతాః ఇత్యాదౌ యజనం *భూతేజ్యేత్యత్ర వ్రతం చాపేక్షయా మేలితమ్। భూతశబ్దస్యాత్రప్రాణిమాత్రాది- పరత్వవ్యుదాసేన రాజసతామసయాజ్యవర్గప్రదర్శనాయ-**యక్ష**త్యాదికమ్ । న దేవయజనపితృయజనాదివత్ క్రియాస్వరూపభేదోఽత్రేతి జ్ఞాపనాయ **తైరేవే**త్యుక్తమ్। వాక్యాన్తరవిహితదేవయజనాద్యనువాదేన ఫలవిశేషోఽత్ర ప్రదర్శ్యతే, న తు జ్యోతిష్టోమాదివాక్యవత్ఫలార్థోపాయవిధానం క్రియత ఇతి జ్ఞాపనాయ యత్తచ్ఛబ్దవిన్యాసేన వ్యాఖ్యాతమ్। దేవేషు వ్రతం యేషాం తే దేవవ్రతాః; భూతానుద్దిశ్యేజ్యా యేషాం తే భూతేజ్యాః। తత్తత్ప్రాప్యభేదవచనం తత్తత్సమానదేశకాలసమాన భోగత్వార్థమితి దర్శయతి **దేవాదివ్రతా** ఇతి। అనాదినిధనమిత్యనేన ప్రాప్యానిత్యత్వనిబన్ధనాయాః పునరావృత్తేః ప్రతిక్షేపః; భూతేజ్యులు) అని విగ్రహం. నాలుగు పాదాల్లోనూ ఏకరూపంగానే ఉండాలిగనుక, మొదటి రెండు పాదాల్లో తరువాతి రెండుపాదాల్లో ఉన్న యాగాన్నీ, వెనకనున్న పాదాల్లో ముందున్న పాదాల్లోనున్న వ్రతశబ్దాన్నీ చేర్చుకొని అర్థం చెప్పుకొనాలి. (**పితృవ్రతాః పితౄన్ యాన్తి**) "పితృయజ్ఞం మొదలైనవాటితో పితృదేవతలని గురించి యాగం చేద్దాం" అని సంకల్పించినవారికి పితృదేవతలని పొందుతారు. (**భూతేజ్యాః భూతాని యాన్తి**) "భూత- యజ్ఞాలతో యక్షులు, రాక్షసులు, పిశాచాలు మొదలైన భూతగణాలగురించి యాగం చేద్దాం" అని సంకల్పించినవారు భూతాలని పొందుతున్నారు. యాగం చేయదగినవారిని గురించినది గనుక ఇక్కడ "భూత"శబ్దం పంచభూతాలనో, జీవరాశులనో ఉద్దేశించకుండా, రాజస,తామసజనులచేత ఉపాసించబడే వెనుకచెప్పుకొన్న భూతగణాలను చెప్తున్నది. (**మద్యాజినః అపి మాం యాన్తి**) "ఆ దేవయజ్ఞాలతోనూ, పితృయజ్ఞాలతోనూ, భూతయజ్ఞాలతోనూ, ఆ దేవతలు, పితృదేవతలు, భూతగణాలకు అంతర్యామిగా నున్న పరమాత్మ, జ్ఞానాదిగుణపూర్ణుడయిన వాసుదేవుడుని ఉద్దేశించి యాగం చేద్దాం" అని నన్ను ఉద్దేశించి యాగం చేస్తామని సంకల్పించినవారు నన్నే పొందుతున్నారు. నాలుగుపాదాల్లోనూ క్రమంగా "దేవతలను పొందుతున్నారు", "పితృదేవతలను పొందుతున్నారు", "భూతాలను పొందుతున్నారు", "నన్నే పొందుతున్నారు" అని చెప్పటం, "దేవ,పితృ,భూతములను ఉద్దేశించి యాగాలను చేసేవారు వారివారిని పొంది, వారివారికి చెందిన పరమితమైన భోగాలను వారితో అనుభవించి, వారు నశించేటప్పుడు వారితోబాటు నశిస్తారు. నన్ను ఉద్దేశించి యాగం చేసినవారుమాత్రం, ఆవిధంగా కాకుండా, నేను, ఆది,అంతము లేనివాడనుగనుకనూ, వారియొక్క విరోధులను తెలిసికొనగల సర్వజ్ఞుడనుగనుకనూ వారి ఇష్టములను నెరవేర్చగలశక్తిగలవాడినై, పరమపదంలో నన్నుపొందినవారిని "ఎప్పటికిని సంసారంలోకి

**కల్యాణగుణగణమహోదధిం అనవధికాతిశయానన్దం ప్రాప్య న పునర్నివర్తన్త ఇత్యర్థః ॥ 25 ॥**

**భా॥మద్యాజినామయమపి విశేషోఽస్తీత్యాహ-**

***పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి ।***
***తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః ॥ 26***

**భా॥ సర్వసులభం పత్రం వా పుష్పం వా ఫలం వా తోయం వా యో భక్త్యా మే ప్రయచ్ఛతి-అత్యర్థమత్ప్రియత్వేన తత్ప్రదానేన వినాత్మధారణమలభమానతయా తదేకప్రయోజనో యో మే పత్రాదికం**

---

**సర్వజ్ఞ**మిత్యనేన విరోధ్యజ్ఞాననిమిత్తాయాః; **సత్యసఙ్కల్ప**మిత్యనేన త్వశక్తిమూలాయా భగవత్స్వాతన్త్ర్యశఙ్కితాయాశ్చ । భక్తాన్నావర్తయేయమిత్యపి సఙ్కల్పోఽస్య సత్య ఏవేతి భావః । స్వరూపతశ్చ పరిమితత్వప్రయుక్త- భోగాల్పత్వవ్యుదాసాయ **అనవధికే**త్యాది విశేషణద్వయమ్ । ఏతేనాన్యవైతృష్ణ్యహేతుతయా స్వేచ్ఛోపాధికపునరావృత్తి- వ్యుదాసః॥ 25 ॥

26.తా.చం.॥ సమానేఽప్యాయాసే ప్రాప్యవైషమ్యముక్తమ్; అథోపాయవైషమ్యముచ్య ఇత్యాహ- **మద్యాజినా**మితి । మద్యజనశీలానామిత్యర్థః। **అయమపీ**తి । ఉపాస్యసౌలభ్యాతివయప్రయుక్తోపాయసౌకర్యరూప ఇత్యర్థః। పత్రపుష్పఫలానాం ప్రాయశో హేతుకార్యభావాత్క్రమవిన్యాసః। తస్య తత్కాలానురూపం యథాసంభవం కిమపి లభ్యమితి భావః। పత్రాదీనాం సమాసాకరణాదసముచ్చయాచ్చ పరస్పరనైరపేక్ష్యం సూచితమ్;తద్ద్యోతనాయ-**పత్రం వే**త్యాది వికల్పకరణమ్। ఏకైకేన తుష్యతి భగవానితి హ్యుచ్యతే *అన్యత్పూర్ణాదపాం కుమ్భాదన్యత్పాదావనేజనాత్। అన్యత్కుశల-

---

తిరిగి పంపను" అని సత్యసంకల్పంగలవాడినిగనుకను, అనన్తమైన పరత్వంగల ఆనందస్వరూపుడనుగనుకనూ, నన్ను గురించి యాగం చేసినవారు ఏకారణంచేతనూకూడా తిరిగి రారు. శ్రేష్ఠతమమైన బ్రహ్మానందాన్ని అనుభవించటంవలన తమంతట తాము తిరిగి రారు" అని భావం. ఈ శ్లోకం, వెనుకటి రెండు శ్లోకాలూ, మహాభారతంలో శాంతిపర్వంలో మోక్షధర్మంలోనున్న "**చతుర్విధా మమ జనాః**" అని ఆరంభమయే మూడున్నర శ్లోకాలలో తెలుపబడింది అని 8వ అధ్యాయం 23,24 శ్లోకాల అవతారికల్లో, కైవల్యసిద్ధాంజనం 75వ పేరాలో, విస్తారంగా నిరూపించబడింది. అది ఇక్కడకూడా అనుసంధేయం. ఈ విధంగా ఈ శ్లోకంతో సంకల్పభేదంవలన ఫలభేదం కలుగుతున్నదని నిరూపించబడింది. 25.

26.ప్రతిపదార్థం:-*యః* = ఎవరు *పత్రం* = తులసి మొదలగు ఆకునుగాని *పుష్పం* = పువ్వునుగాని *ఫలం* = ఫలమునుగాని *తోయం* = నీటినిగాని *మే* = నాకు *భక్త్యా* = ప్రేమతో *ప్రయచ్ఛతి* = సమర్పించుచున్నాడో *ప్రయతాత్మనః* = పరిశుద్ధమైన మనసుగల అతడి *భక్త్యుపహృతం తత్* = అటువంటి ప్రేమతో పెట్టిన ఆ పదార్థమును *అహం* = నేను *అశ్నామి* = తినుచున్నాను.

వ్యా.- వెనుకటి శ్లోకంలో ఒకేవిధమైనప్రయత్నం చేసేవారికి సంకల్పభేదంచేత ఫలములు చాలా భిన్నమైనవిగా ఉంటాయని చూపేడు. ఈ శ్లోకంలో "నన్ను ఆరాధించటానికి యజ్ఞం మొదలైన పెద్ద ప్రయత్నాలను చేయనక్కరలేదు. నేను ఆరాధనకి అతిసులభుడను" అని చూపుతున్నాడు. నమ్మాళ్వారు "**పరివతిలీశనైప్పాడి**"(తి.వా.మొ.1.6.) అని మొదలయ్యే తిరువాయ్మొழிలో ఈ శ్లోకాన్నే వివరించేరు. (**పత్రం పుష్పం ఫలం తోయమ్**) ఆకునుగావచ్చును, పూవునుకావచ్చును, పండునుకావచ్చును, నీరునుగావచ్చును. సర్వేశ్వరునిచేత సృష్టించబడిన ఈ లోకంలో ఇవన్నీ అన్నికాలాల్లోనూ, యథేష్టంగా లభిస్తాయిగనుక ఎవరూ సర్వేశ్వరుని ఆరాధించటానికి వీటిని సులభంగా పొందవచ్చునని భావం. చెట్టు మొదట్లో చిగుర్చి తరువాతపువ్వు పూచి, ఆ తరువాత కాయకాచి, చివరికి పండుగా పక్వమౌతుంది గనుక "పత్రం పుష్పం, ఫలం" అనిచెప్పబడింది. సమాసం కాలేదుగనుకను, 'చ'కారాన్ని మధ్యలో పెట్టలేదుగనుకనూ ఆకుగాని, పువ్వుగాని, పండుగాని ఏదైనా ఒకటి చాలును అని తెలుపబడుతున్నది. "**అన్యత్పూర్ణాదపాం కుంభాత్ అన్యత్పాదావనేజనాత్ । అన్యత్కుశలసంప్రశ్నాన్న చేచ్ఛతి జనార్దనః॥**"[భార.ఉ.87.13] [ఒక పూర్ణకుంభాన్నే

**దదాతి; తస్య ప్రయతాత్మనః-తత్ప్రదానైకప్రయోజనత్వరూపశుద్ధియుక్తమనసః, తత్- తథావిధ-భక్త్యుపహృతం, అహమ్-సర్వేశ్వరో నిఖిలజగదుదయవిభవలయలీలోఽవాప్తసమస్తకామస్సత్యసఙ్కల్పో**

---

సంప్రశ్నాన్న చేచ్ఛతి జనార్దనః॥ (భా.ఉ.87.13) ఇతి। సర్వాభావేఽపి తోయం లభ్యమిత్యభిప్రాయేణ తస్య పశ్చాదుక్తిః। న హ్యేతద్విత్తవ్యయాదిసాధ్యతయా దరిద్రాదీనాం దుర్లభమిత్యభిప్రాయేణ **సర్వసులభమి**త్యుక్తమ్। అన్యత్ర చాహుః- *పత్రేషు పుష్పేషు ఫలేషు తోయేష్వక్రీతలభ్యేషు సదైవ సత్సు। భక్త్యేకలభ్యే పురుషే పురాణే ముక్త్యై కిమర్థం క్రియతే న యత్నః॥ (గా.పూ.219.34; న. పు.) ఇతి। య ఇతి సామాన్యనిర్దేశేన సాపరాధనిరపరాధజడాజడాదివిభాగమపి న పశ్యామీత్యభిప్రేతమ్। వక్ష్యతి హి యేఽపి స్యుః పాపయోనయః, స్త్రియో వైశ్యాః(32) ఇత్యాది। భక్త్యేత్యనేన దృష్టాదృష్ట-ప్రత్యవాయపరిహారఫలాన్తరహేతుత్వవ్యవచ్ఛేదః; తద్వ్యఞ్జయతి-**అత్యర్థే**తి। ప్రయతాత్మశబ్దం వ్యాఖ్యాతి- **తత్ప్రదానే**తి।

---

పాదాలకి పరిచర్యనో, కుశలప్రశ్నం చేయటమో తప్ప మరిదేనినీ కృష్ణుడు ఆశించడు] అని చెప్పబడిందికదా! ఫలానా ఆకు, ఫలానా పువ్వు, ఫలానా పండు అని విశేషించి చెప్పలేదుగనుక, ఈయనకు పనికిరాని ఆకులేదు, పువ్వు లేదు, పండు లేదు, ఏది లభిస్తే దానినే ఇవ్వవచ్చును అని తెలుపబడుతున్నది. "పురివతువుమ్ పుకై పూవే- సమర్పించేదీ కేవలం ఏదో ఒకపొగ, ఏదో ఒక పువ్వు" [తిరువాయ్‌మొழி1. 6. 1] అన్నారు నమ్మాళ్వారు. ఇక్కడ ఈడువ్యాఖ్యానంలో ఉన్న ఒక ఐతిహ్యం ఇక్కడ అనుసంధేయం. అదేమి అంటే- ఎండిపోయిన ఆకులతో పొగవేసినా సరిపోతుంది, అని భట్టరువారు తమ శిష్యులైన నంజీయరువారితో అన్నారట. అప్పుడు నంజీయర్ "న కణ్టకాలికాపుష్పం దేవాయ వినివేదయేత్" అని శాస్త్రం చెప్పుతున్నదే అని సందేహం వెలిబుచ్చితే, ఆ ముళ్ళగోరింటపువ్వును నిషేధించటానికి కారణం ఆపువ్వునుకోస్తే తన ఆశ్రితుడు ఆపువ్వును కోయటానికి వెళ్ళి దాని ముళ్ళు గుచ్చుకొని బాధపడటం పెరుమాళ్ళు సహించలేరు గనుక ఆ పువ్వును వద్దన్నారే తప్ప అది పెరుమాళ్లకు పనికిరాదని కాదు అని సమాధానం చెప్పేరట. (**తోయం**) వెనుక చెప్పిన మూడింటి తరువాత నీటిని తీసికొనటం ఇది అందరికీఅతిసులభంగా లభించేదిగదా అనే భావంతోనే. దీనిని పొందటానికి ధనం ఖర్చుపెట్టటమో, శరీరం శ్రమ పడటమో పెద్దగా అవసరం లేదుగనుక, "పరమదరిద్రుడు, శక్తిలేనివాడూకూడా పెరుమాళ్ళకు జలాన్ని సమర్పించవచ్చునను గదా!" అని. "**పత్రేషు పుష్పేషు ఫలేషు తోయేష్వక్రీతలభ్యేషు సదైవ సత్సు। భక్త్యేకలభ్యే పురుషే పురాణే ముక్త్యై కిమర్థం క్రియతే న యత్నః॥**" [గారుడ.పూర్వఖట్టం219.34][ఆకు, పువ్వు, పండు, నీరు అనేవి వెలగలవికాక సులభంగా పుష్కలంగా ఎప్పుడూ లభించినప్పుడు భక్తి ఒక్కదానితోనే పొందదగిన పురాణపురుషుడిని గురించి (వీటిని సమర్పించటంద్వారా) మోక్షంకొఱకు సంసారులచేత ఆ ప్రయత్నం ఎందుకు చెయ్యబడుట లేదు?] అని చెప్పబడుతున్నదికదా! (**యః**)ఎవడు. ఈవిధంగా సర్వసామాన్యంగా ఎవడు అని చెప్పటంచేత, పాపం చేసినవాడు, పాపాలు లేనివాడు, అజ్ఞాని, జ్ఞాని మొదలైన భేదాలు లేకుండా ఎవడైనా సరే, ఈ పరమాత్మను ఈ సులభమైన వస్తువులను సమర్పించి ఆశ్రయించవచ్చు, అని తెలుపబడుతున్నది. "మాం హి పార్థ" అని ఆరంభమయే 32వ శ్లోకంలో దీనిని మున్ముందు కృష్ణుడే చెప్పబోతున్నాడుగదా! "పునత్తినైక్కిళ్ళి పుతువవికాట్టి ఉన్ పొన్నడి వాழ்కవెన్ఱు, ఇనక్కుఱవర్ పుతియతుణ్ణుమ్ ఎழிల் మాలిరుఞ్జోలై ఎన్దాయ్- మెట్టభూములలో పండిన చోళ్లను పిండి చేసి, నీస్పృహణీయమగు పాదములకు మంగళమగుగాక అని మంగళాశాసనమును గుంపులుగుంపులుగా వచ్చిన కుఱవిజాతివారు చేసి, కొత్త హవిస్సును ఆరగింపుచేయగా, ఆ కొత్తపణియారమును ఆరగించిన అందమైన మాలిరుంశోలైలో వేంచేసినతండ్రీ!"[పెరియాళ్వార్ తిరుమొழி 5. 3. 3]అని జాతిలో తక్కువవారైన కుఱవివారు కోరి సమర్పించేవాటినికూడా ఆశతో స్వీకరించేవాడు తిరుమాలిరుఞ్జోలైతండ్రి అని పెరియాళ్వారుకూడా చూపేరు కదా! దూర్వాసమహర్షి శిష్యులతో భోజనము చేయుటకు వచ్చినప్పుడు ద్రౌపది కృష్ణుడికిఒక ఆకుకూర ఆకును తినుటకున్నదని ఇచ్చినది. వేదప్రయోజనమును

**అనవధికాతిశయాసంఖ్యేయకల్యాణగుణగణస్స్వాభావికానవధికాతిశయానన్దస్వానుభవే వర్తమానోఽపి,**

*తస్య తామ్రతలౌ తాత చరణౌ సుప్రతిష్ఠితౌ। సుజాతమృదురక్తాభిరఙ్గులీభిరలంకృతౌ। ప్రయతేనమయా మూర్ధ్నా గృహీత్వా హ్యభివన్దితౌ॥ (భార.వ.188.133) ఇత్యాదిష్వివ ప్రయోజనాన్తరరాగరూపాశుద్ధివిరహః ప్రయతత్వమిత్యర్థః। పుణ్యేష్వపి ఫలాభిసన్ధిరేవ హి మనసోఽశుద్ధిః। తదప్యాహుః తపో న కల్కోఽధ్యయనం న కల్కః స్వాభావికో వేదవిధిర్న కల్కః। ప్రసహ్య చి(వి)త్తాహరణం న కల్కస్తాన్యేవ భావోపహతాని కల్కః॥ (భార.ఆ.1.301) ఇతి। *భక్త్యుపహృతమితి పునః కీర్తనం భగవదాదరణీయత్వే హేతురయమేవేతి జ్ఞాపనార్థమ్। తథా చ స్వయమేవాహ- *అణ్వప్యుపహృతం

గొనిన విష్ణుచిత్తులు గోదాదేవి ధరించితీసియిచ్చిన మాలలను సమర్పించేరు. విష్ణుచిత్తులవారు, తొండరడిప్పొడి ఆళ్వారును, పూవులను మాలలుగా కట్టి విక్రయించి బ్రతుకుతున్న మాలాకారుడును, మాలలనే సమర్పించేడుగదా! తిర్యక్కైన గజేంద్రుడు పుష్పాన్నే సమర్పించేడు. కుమ్మరివాడైన కుఱుంబఱుత్తనంబి వాసనలేని మట్టిపుష్పాలను సమర్పించేడు. ఆటవికజాతికి చెందిన శబరి పండ్లను తినిపించింది. విదురుడు సమ్యగ్భోజనమును చేయించేడు. భరద్వాజుడు విందుభోజనం చేయించేడు. పరమదరిద్రుడైన కుచేలుడు అటుకులు సమర్పించేడు. నీటిని ప్రోక్షించి ఈయనకు ప్రేమతో తిరువారాధనమును చేసి అత్యుత్తమమైన ప్రయోజనములను పొందినవారు కోకొల్లలుగా నున్నారు. (**యో మే భక్త్యా ప్రయచ్ఛతి**) ఎవరు నాకు ప్రేమతో అందచేస్తున్నాడో. ఇచ్చేద్రవ్యంలో ఎక్కువ తక్కువలను చూడను. ఇచ్చేవాడి మనసులో ఆర్ద్రత ఉన్నదా లేదా అనే చూస్తానని భావం. (**భక్త్యా ప్రయచ్ఛతి**) నాయందు అతిప్రీతి గలవాడు గనుక ఏదో ఒకదానిని నాకు అని సమర్పిస్తేనే తప్ప తనప్రాణాలు నిలవవు గనుక ఆవిధంగా సమర్పించటమే ప్రయోజనంగా నా శ్రీపాదాలవద్ద ఏదో ఒకదానిని సమర్పిస్తున్నాడని భావం. దీనివలన, ఇహలోక ఫలాలనో మోక్షంలో అంతర్భాగమైన మరుసటి జన్మఫలాలనో, తన పాపపరిహారాన్నో ఫలంగా భావించి ఏదో ఒకదానిని సమర్పించేసేవాడుకాడితడనిన్నీ, స్వయంప్రయోజనభక్తినిష్ఠుడైన మహాత్ముడే ఇక్కడ చెప్పబడుతున్నాడని తెలుస్తున్నది మోక్షోపాయమైన భక్తిని విధించే ఈ ప్రకరణంలో ఈ విధంగా స్వయంప్రయోజనభక్తినే దృఢపరచి, సంపదనుండి ఉపాసకులకు, మోక్షానికి ఉపాయంగా భక్తిని విధించటం, వారినికూడా స్వయంప్రయోజనభక్తినిష్ఠులుగా చేయటానికేనని తెలుస్తున్నది. (**ప్రయతాత్మనః భక్త్యుపహృతం తత్**) పరిశుద్ధమైన మనసుగలవానిచేతనే ఆవిధంగా ప్రేమతో సమర్పించబడిన పత్రంమొదలైన ఆ పదార్థాన్ని. (**ప్రయతాత్మనః**) భక్త్యా అని శ్లోకం పూర్వార్ధంలో మనసులో ఆర్ద్రతని దృఢపరచటంవలన ఇక్కడ ఆత్మశబ్దం మనసుని చెప్పటం ఉచితం. ఆ మనసుకి '**ప్రయత**'శబ్దంచేత చూపబడే పరిశుద్ధి అనేది – తనచేత సమర్పించబడిన పదార్థానికి ప్రయోజనంగా దేనినీ కోరక, తల్లి తండ్రి మొదలైన సమస్తబంధుత్వములు గల ఇతడి శ్రీపాదములకు దేనినైనా సమర్పించటం స్వయంప్రయోజనం అవుతుందని భావించటమే. "**తస్య తామ్రతలౌ తాత చరణౌ సుప్రతిష్ఠితౌ। సుజాతమృదురక్తాభిరఙ్గులీభిరలంకృతౌ। ప్రయతేనమయా మూర్ధ్నా గృహీత్వా హ్యభివన్దితౌ॥** [భార. అర. 188. 133][నాయనా! స్వామియొక్క రెండు శ్రీపాదాలూ స్థిరంగానున్నవి, అవి ఎఱ్ఱని అరిపాదాలు. వాటి వ్రేళ్ళు అందంగా మృదువైన ఎఱ్ఱవిగా ఉన్నవి. (మనసులో దేనినీ ఆశించకపోవటమనే) శుద్ధితోనున్న నేను ఆ పాదాలకు శిరస్సు వంచి నమస్కరించేను] మొదలైన స్థలాలలో ప్రాప్తమైనదీ, చాలా మధురమైనదీ అని గాక, **ఏదో ఒక ప్రయోజనాన్నీ ఆశించి భగవద్విషయంలో అభినివేశం కలిగి ఉండటమే అశుద్ధి** అని చెప్పబడింది గదా! దీనివలన పుణ్యకార్యాలను చేసేటప్పుడు స్వర్గాదిఫలములను ఆశపడటం, కర్మజ్ఞానభక్తులను, పని చేసి కూలి పొందినట్లు మోక్షానికి ఉపాయమైనవని భావించి వాటిలో అభినివేశం చెందటంమనసుకి అశుద్ధిఅని తెలుపబడుతున్నది. "**తపో న కల్కోఽధ్యయనం న కల్కః స్వాభావికో వేదవిధిర్న కల్కః। ప్రసహ్య చి(వి)త్తాహరణం న కల్కస్తాన్యేవ భావోపహతాని కల్కః॥**" [ భార. ఆది. 1. 301][తపస్సు దోషంకాదు. బ్రాహ్మణులకు అతిసహజమైన వేదం నేర్చుకొనటం తప్పుకాదు. వేదాన్ని నేర్పటమూ తప్పుకాదు. ప్రయత్నించి ధనం సంపాదించటం తప్పుకాదు.

భక్తైః(ప్రేమ్ణా భార్యేవ మే భవేత్) మమ భోగాయ జాయతే। భూర్యప్యభక్తోపహృతం న మే (తోషాయ)భోగాయ జాయతే॥ (భాగ.10.81.2)ఇతి। ఫలాభిలాషిణామపి కాచిద్భక్తిరస్తీతి తద్వ్యుదాసాయ తచ్ఛబ్ద ఇత్యభిప్రాయేణ- **తథావిధ-భక్త్యుపహృత**మిత్యుక్తమ్। పత్రాదిక్షుద్రద్రవ్యపరిగ్రహపరిపన్థినః ప్రకారా అహంశబ్దేన వివక్షితా ఇతి దర్శయితుం **సర్వేశ్వర** ఇత్యాదికమ్। అపిశబ్దః ప్రత్యేకమన్వేతవ్యః। **సర్వేశ్వర** ఇతి । యథేన్ద్రాదయస్స్వశక్తివృద్ధయే హవిరాదికం గృహ్ణన్తి; న హి తథాఽహమ్, సర్వగోచరసదాతననియమనశక్తిశాలిత్వాదితి భావః। **నిఖిలజగదుదయవిభవలయలీల** ఇతి। న హి మల్లీలోపకరణాద్బహిర్భూతం పత్రాదికం మహ్యం దీయత ఇతి భావః। **అవాప్తసమస్తకామ** ఇతి। నహి మే అనవాప్తమవాప్తవ్యమస్తీత్యభిప్రాయః। **సత్యసఙ్కల్ప** ఇతి। న హి మమాశక్యం కిఞ్చిదన్యేనోపహృతం స్వీక్రియత ఇతి

కాని ఈ కార్యాలే మనసులో శుద్ధిలేకుండా చేస్తే దోషంగలవే అవుతాయి] అని చెప్పబడింది కదా! (**భక్త్యుపహృతం తత్**) అటువంటి స్వయంప్రయోజనమైన భక్తిచేతనే పొందబడిన ఆ వస్తువును. 'భక్త్యా' అనిపూర్వార్ధంలో చెప్పినదే "**భక్త్యుపహృతం**" అని మరొకసారి చెప్పటంవలన పరమాత్మ ఇతడిమీద అభినివేశం చెందటానికి కారణం ఈ భక్తియే అని తెలుపబడుతున్నది. "**అణ్వప్యుపహృతం భక్తైః(ప్రేమ్ణా భార్యేవ మే భవేత్) మమ భోగాయ జాయతే। భూర్యప్యభక్తోపహృతం న మే (తోషాయ)భోగాయ జాయతే॥**[భాగ. 10.81.2][నాయొక్కభక్తులచేత సమర్పింఎ బడినది అణువైనా, వారి ప్రేమను తలుచుకొంటే ఆ అణువే నాకు చాలా పెద్దదిగా ఉంటుంది. భక్తిలేనివారు ఎంతపెద్దదానిని పెట్టినా, నాకు అది తృప్తినివ్వదు] అని తనంతట తానే అన్నాడు పరమాత్మ. "**ప్రయతాత్మనః భక్త్యుపహృతం తత్**" అని విశేషించినందువలన ప్రయోజనాన్ని ఆశించి సమర్పించబడిన వస్తువులవలన ఈయనకి తృప్తికలుగదు అని తెలుస్తున్నది. "**కళ్ళార్ తుழாయుమ్ కణవళరుమ్, కూవిళైయుమ్ ముళ్ళార్ ముళరియు మామ్బలుమ్ ఎన్ను పుళ్ళాయోరేనముమాయ్ పుక్కిడన్దాన్, ఉళ్ళాతారుళ్ళత్తై యుళ్ళమాయ్ కొళ్ళేమో!**- తేనెలు ప్రవిస్తున్న తులసి, గన్నేరుపుష్పమూ, బిల్వపత్రమూ, ముళ్ళతో నిండిన ముళ్ళగోరింటపువ్వును, తామరపువ్వూ, కలువపువ్వును, కంటికి ఎదురుగా కనిపిస్తే, వీటిని హంసరూపిగానూ, వరాహరూపిగానూ, అవతరించినవాడై పెరుమాళ్ళ శ్రీపాదములకు తగినవని, తలంచనివారి మనసుని మనస్సని భావించము][పెరియతిరుమొழி 11.7.6]అని తిరుమంగైయాళ్వారుకూడా "**నల్లతు కణ్డాల్ నారాయణనుక్కే** - మంచిదేదైనా కనిపిస్తే అది నారాయణుడికి సమర్పించవలసినదే" అని తలంచనివాని మనసు మనసే కాదన్నారుకదా! (**అహం అశ్నామి**) అన్నివిధాలుగానూ బృహత్త్వంగలవాడైనా, నేను ఇటువంటి భక్తిగలవాడు సమర్పించిన అల్పద్రవ్యాన్ని పదిరోజులు ఉపవాసమున్నవాడి వలె అన్నపుపోకనిచూస్తే వెంటవెంటనే ఆవురావురంటూ తిన్నట్లుగా, ఆ ద్రవ్యాన్ని మీదబడి అనుభవిస్తాను. (**అహమ్**) లోకంలోనున్న వస్తువులన్నింటికీ ఈశ్వరుడుగా ఉన్నప్పటికీ, నా వస్తువులలో ఒకదానిని నాకు ఈ భక్తుడు సమర్పించినదాన్ని చూసి అది ప్రేమతో సమర్పించబడింది గనుక నేను దానిమీదపడి అనుభవిస్తాను. ఇంద్రుడు మొదలైన దేవతలు తమశక్తిని పెంచుకొనటానికి తమ భక్తులు సమర్పించే హవిర్భాగాన్ని స్వీకరిస్తున్నారు. సర్వేశ్వరుడినైన నాకు ఒకదానిని పొంది దానితో శక్తిని పెంచుకొనవలసిన అవసరం లేదు. అయినా, చేతనుడి ప్రేమకి లొంగినవాడిని గనుక అతడు ప్రేమరూపమైనభక్తితో సమర్పించినదానిని స్వీకరించి అనుభవిస్తాను. (**అహమ్**) లోకాలన్నింటి సృష్టిస్థితిలయములను లీలగా చేస్తున్నప్పటికీ, ఇతడి మనసులో శుద్ధిని గమనించి నాచేత సృష్టించబడిన ఒక అల్పవస్తువుని సమర్పించినా, దానిని నేను అతి విలువైనదిగా స్వీకరిస్తాను. (**అహమ్**)అన్ని ఇష్టములు నెరవేరిన అవాప్తసమస్తకాముడనైనా, ఇతడు ప్రీతితో సమర్పించినదిగనుక, అలభ్యమైనది లభించినట్లు దానిని నేను స్వీకరిస్తాను. (**అహమ్**) సత్యసంకల్పుడను గనుక సంకల్పమాత్రంచేత దేనినైనా రప్పించగల శక్తివాడినైనప్పటికీ, ఆవిధంగా చెయ్యకుండా, ప్రేమతో ఇతడు సమర్పించినదానితో తృప్తిని పొందుతాను. (**అహమ్**) అంతులేని పరత్వం గల, అసంఖ్యేయకల్యాణగుణగణములను గలవాడిని గనుకను, సహజమైనదీ, అనవధికాతిశయానందాన్నీ, తృప్తినీ పొందిన నాకు, ఇతడు సమర్పించినదానితో ఒక ఆనందం కావలసిన ఆవశ్యకత లేకపోయినా, ప్రేమతో అతడు సమర్పించినదానితో చాలా ఆనందిస్తున్నాను. (**అశ్నామి**)

**మనోరథపథదూరవర్తి ప్రియం ప్రాప్యేవాశ్నామి। యథోక్తం మోక్షధర్మే – యాఃక్రియాఃసంప్రయుక్తాః**

భావః। **అనవధికే**త్యాది। గుణతస్స్వరూపతశ్చ నిరతిశయానన్దతృప్తస్య మే కియదిదం పత్రాదికమితి తాత్పర్యమ్। స్వాభావికశబ్దేనహేతునైరపేక్ష్యమ్, వర్తమానశబ్దేన చానివర్త్యత్వం వివక్షితమ్। *పరిపూర్ణోఽపి భగవాన్ భక్తైర్యత్కిఞ్చిదీరితమ్। సాపేక్షవత్తదాదత్తే తేనప్రీతో దదాత్యలమ్॥(భా.మో.353.64) ఇత్యస్యార్థమభిప్రయన్నాహ-**మనోరథే**తి। *అశ్నామీత్యుపభోగలక్షణా; తేన నివేద్యాభావే పత్రాదికమపి నివేద్యం స్యాదితి వ్యజ్యతే। ఫలాన్తరార్థిజనసమర్పితానాం

ఇతడు నాకు అతిప్రేమతో తత్తరబాటు చెందుతూ నా వస్తువునే నాకు ఇచ్చినట్లుగా నేనుకూడా ఇతడిమీద అతిప్రేమచేత తత్తరబాటుతో ఇంతవరకూ నా మనోరథానికికూడా అభించని ఒక వస్తువు లభించినట్లు మహాతత్తరబాటుతో దానిని స్వీకరిస్తున్నాను "**పరిపూర్ణోఽపి భగవాన్ భక్తైర్యత్కిఞ్చిదీరితమ్। సాపేక్షవత్తదాదత్తే తేనప్రీతో దదాత్యలమ్**॥[భా.మో.353.64] [సర్వేశ్వరుడు అవాప్తసమస్తకాముడయినా, భక్తులచేతసమర్పించ బడిన ఒక అల్పద్రవ్యమునుకూడా తనకి అది లేదుగనుక కావాలని ఆశపడుతున్నవానివలె స్వీకరిస్తున్నాడు, దానితో సంతోషించి భక్తుడికి "చాలు చాలు" అన్నంతవరకూ కటాక్షిస్తూనే ఉంటాడు]అని చెప్పబడింది గదా! ఇక్కడున్న "**అశ్నామి**" అన్నపదం "**అశ-భోజనే**" అనే ధాతువునుండి వచ్చినది గనుక తినుటను చెప్పేదే అయినా, ఆకు, పువ్వు మొదలైనవాటిని తినటం కుదరదు గనుక, ఇక్కడ లక్షణతో అనుభవించటాన్ని చెప్తున్నది. గొప్ప ఆకలితోనున్నవాడికి అల్పం పెట్టినా, ఆకలిచేత కలతచెందినవాడై ఒక పద్ధతి లేకుండనే ఆకలి ఆకలి అంటూ తినే లక్షణం ఉన్నది గనుక, సర్వేశ్వరుడు భక్తిచేత సమర్పించబడిన ద్రవ్యాన్ని అనుభవించేటప్పుడు ఈ రెండు లక్షణాలూ అతడికి ఉంటాయి అని ఈ పదంచేత తెలుపబడుతున్నది. ఈ విధంగా ఇతడు సమర్పించే ద్రవ్యం తాలూకు గొప్పతనమో, సమర్పిస్తున్నవాడి జాతి, విద్య, నడువడి మొదలైన గొప్పతనాలనో లెక్కలోకి తీసుకొనకుండా ఇతడి మనసులోనున్న ప్రేమనే గుర్తించి ఇతడు ఒక పద్ధతిలేకుండా ఇచ్చేదాన్ని శిరసాధరించి దానిని స్వీకరిస్తున్నా డనిన్నీ, ఇటువంటి ప్రేమలేకుండా ఒక ప్రయోజనాన్ని ఆశించి గొప్పగొప్ప కార్యాలను చాలా పెద్దవారు చేసినా, దానిని కాళ్లతో నెట్టుతాడనిన్నీ, "**సాంగానావర్తయన్ వేదాంస్తపస్తేపే సుదుశ్చరమ్। యద్బ్రహ్మా ఋషయశ్చైవ స్వయం పశుపతిశ్చ యత్॥ శేషాంచ విబుధశ్రేష్ఠా దైత్యదానవరాక్షసాః। నాగాః సుపర్ణా గంధర్వాః సిద్ధా రాజర్షయశ్చ తే॥ హవ్యం కవ్యం చ సతతం విధియుక్తం ప్రయుఞ్జతే। కృత్స్నం తు తస్య దేవస్య చరణావుపతిష్ఠతః॥ యాః క్రియాః సంప్రయుక్తాః స్యుః ఏకాన్తగతబుద్ధిభిః। తాః సర్వాః శిరసా దేవః ప్రతిగృహ్ణాతి వై స్వయమ్** ॥[భార.మో. 353.61-64] [అంగములతోకూడిన వేదాలను చదివి బ్రహ్మచేయవలసిన తపస్సును విష్ణువుని ఉద్దేశించి తెలుసుకొంటున్నాడు. అతడును, ఋషులును, పశుపతి అనే శివుడును ఇతరదేవతలును దైత్యులును, దానవులు, రాక్షసులు నాగులు, గరుడులు గంధర్వులు, సిద్ధులు రాజర్షులు ఈ సర్వేశ్వరునిగురించి ఎల్లప్పుడును ఒక పద్ధతిలో హవ్యకవ్యాలను సమర్పిస్తున్నారు. (ప్రయోజనాన్ని ఉద్దేశించి) అవన్నీ సర్వేశ్వరుడి శ్రీపాదాలవద్ద చేరుతున్నవి. (సర్వేశ్వరుడు వాటిని కాలితో నెట్టివేయుచున్నాడన్నమాట) ఆయననుతప్ప, వేరొకప్రయోజనాన్ని తలంచని పరమైకాంతులచేత ప్రేమతో చేయబడిన చిన్నకార్యములన్నీకూడా సర్వేశ్వరుడే తన శిరస్సుతో ధరించి (తలమీద పెట్టుకొని) స్వీకరిస్తున్నాడు.]అనే మహాభారత శ్లోకాల్లో ఘోషించబడింది. ఈడు వ్యాఖ్యానం 1.6 అవతారికలో "యాః క్రియాః" అని ఆరంభమయే శ్లోకం తరువాత వచ్చేటట్లు వివరించబడింది. (**యాః క్రియాః సంప్రయుక్తాః స్యుః**) నాయిక చేష్టలు ప్రేమికుడికి చాలా ప్రీతికరంగా ఉన్నట్లు ఇతడు చేసినదంతా సర్వేశ్వరుడికి స్వీకార్యములుగనే కనబడును. (**ఏకాన్తగతబుద్ధిభిః**) అతడిని ఉద్దేశ్యముగా భావించి, వేరొకదానిని కూడా ఆవిధంగా భావించకపోవటమే ఇతడికి కావలసినది. (**తాః సర్వాః**) ఇతడి చేష్టలలో దేనినీ అతడు వదలలేడు. (**శిరసా ప్రతిగృహ్ణాతి**)ఈ భక్తుడు కాలుతో జరిపి సమర్పించినా అతడు శిరస్సుతో స్వీకరిస్తాడు. (**దేవః**) ఇతరులు తలమీదపెట్టుకొని సమర్పించినా, వాటిని కాలితో స్వీకరించటానికి పెట్టి పుట్టినవాడుగదా

**స్యురేకాన్తగతబుద్ధిభిః। తాస్సర్వాశ్శిరసా దేవః ప్రతిగృహ్ణాతి వై స్వయమ్॥ (353.64) ఇతి ॥ 26 ॥**

**యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్ ।**
**యత్తపస్యసి కౌన్తేయ! తత్కురుష్వ మదర్పణమ్ ॥ 27**

**భా॥ యత్ దేహయాత్రాశేషభూతం లౌకికం కర్మ కరోషి, యచ్చ దేహధారణాయాశ్నాసి,**

తత్సర్వం దేవదేవస్య చరణావుపతిష్ఠతే (భా.మో.353.63) ఇతి భగవత్పాదోపసర్పణముక్త్వా పరమైకాన్తిజనదత్తానాం భగవతాऽత్యాదరేణ శిరసా ప్రతిగ్రహో మోక్షధర్మేऽభిహిత ఇత్యాహ-**యథోక్త**మితి ॥26॥

27.తా.చం.॥ ఉక్తార్థఫలితపరతయా ఉత్తరశ్లోకస్య సంగతిమాహ-యస్మాదితి। మహాత్మనాం విశేష ఉక్తః; అథ తత్పరిగృహీతం భక్తియోగం వక్తుం తదఙ్గభూతం బుద్ధివిశేషమనుశాస్తీత్యభిప్రాయేణ ఇత్థం కుర్విత్యుక్తమ్।

ఇలా చేస్తాడు! (స్వయం) ఐశ్వర్యబలం ఉన్నదిగనుక రాజుగారు తన్న పట్టమహిషియొక్క చెమటయొక్క వాసనను అనుభవించటానికి మనుష్యుడిని నియమించటం కుదరదే తనంతతానే అనుభవించాలిగాని. అదేవిధంగా పరమైకాంతులు సమర్పించినదానిని తానే శిరసావహిస్తున్నాడి భావం. ఈవిధంగా ఈ శ్లోకంతో "మేకతలను తే, కోడిని నరికి తీసుకురా, నీ కుమారుడి తలని నరికి నాకు సమర్పించు" అని తమను ఆశ్రయించినవారిని దుర్లభమైనవాటిని కోరటటంవంటిఇతరదైవాలవలె కాక,ఆశ్రితులు చేసే సులభమైన ప్రీతికరమైన కార్యములను తలమీదపెట్టుకొని స్వీకరించి ఆనందించే స్వామియొక్క స్వారాధ్యత్వం(ఆరాధనకు సులభముగాను సుఖముగాను ఉండుట తెలుపబడింది. 26

27. ప్రతిపదార్థం:-**కౌన్తేయ!** =కుంతీపుత్రా! **యత్ కరోషి** = (లోకంలో బ్రతకటానికి) ఏమి లౌకికకార్యాన్ని చేస్తున్నావో, **యత్ అశ్నాసి** = (ప్రాణాలను నిలుపుకొనటానికి) ఏమి భోజనకార్యాన్ని చేస్తున్నావో, (వేదంలో చెప్పబడినప్రకారం) **యత్ జుహోషి** = ఏ హోమకార్యాన్ని చేస్తున్నావో **యత్ దదాసి** = ఏ దానాన్ని చేస్తున్నావో **యత్ తపస్యసి** = ఏమి తపస్సు చేస్తున్నావో, **తత్** = అదంతటిని **మదర్పణం కురుష్వ** = నాకు అర్పణము చేయుము.

వ్యా. వెనుకటి శ్లోకంవరకు మహాత్ములనడువడి, వారికి లభించే ఫలముయొక్క మహత్త్వమనే ప్రాప్యవైలక్షణ్యము, ఆశ్రయణసౌకర్యము అనేరెండు విశేషాలున్నా చెప్పబడ్డాయి. ఈవిధంగా మహాత్ములైన జ్ఞానులకు నాయొక్క వాక్కుకి, మనస్సుకి కూడ అందని మహత్త్వాలుండటంవలన పరమజ్ఞానియైన కుంతికి కుమారుడయిన నువ్వుకూడా జ్ఞానివై, ఆ మహాత్ములకి చెప్పబడినప్రకారం ప్రీత్యతిశయంవలన నిన్ను, నీకు చెందినవాటిని నాకు సమర్పించి నావిషయమైన సంకీర్తనము, నమస్కారపూర్వకమైన నృత్యము, గానము మొదలైన అర్చనము ప్రణామాదులను ఎల్లప్పుడు చేస్తూ లౌకికకర్మలను, వైదికమయిన నిత్యనైమిత్తికకర్మలను నీకొఅకూ, ఇతరులకొఅకూ చేస్తున్నవని భావించక, నాకోసమని, నేను చేయిస్తున్నవనే అనుసంధానంతో చెయ్యి అని అంటున్నాడు. జ్ఞానులచేత స్వీకరింపబడే భక్తియోగాన్ని వివరించటానికి ముందుగా దానికి అంగమైన ఈ అనుసంధానాన్ని ఈ శ్లోకంలో చెప్పుతున్నాడు. లౌకికకర్మలు స్వభావప్రాప్తములు అర్థప్రాప్తములు అని రెండు వర్గాలు. ఈ లోకంలో బ్రతకటానికి ప్రతిమనుష్యుడు సహజంగాచేసే వ్యాపారం మొదలైన లౌకికకర్మలు స్వభావప్రాప్తములు అనబడుతాయి. ప్రాణం నిలుపుకొనటానికి తప్పకుండాచేసే ఆహారాన్ని తినటం, నీరు త్రాగటం మొదలైన కర్మలను అర్థప్రాప్తములు అనబడుతాయి. శాస్త్రవిధిప్రకారం చేసే వైదికకర్మలు శాస్త్రప్రాప్తములు అనబడుతాయి. ఇవి నిత్యములు నైమిత్తికములు అని రెండు వర్గాలు. ఇటువంటి మూడురకములైన కర్మలను చెప్పే వెనుకచెప్పిన అనుసంధానాన్ని ఇక్కడ విధిస్తున్నాడు కృష్ణపరమాత్మ. ఈ అనుసంధానం కర్మయోగానికి అంగంగా 3వ అధ్యాయంలో 30వ శ్లోకంలో విధించబడింది. భక్తియోగానికి అంగంగా ఇక్కడ విధించబడుతున్నది. (**యత్ కరోషి**) లోకంలో బ్రతకటానికి అవసరమైన ఏ లౌకికకర్మని నువ్వు చేస్తున్నావో. '**కరోషి**' అనే పదం

**యచ్చ వైదికం–హోమదానతపఃప్రభృతి నిత్యనైమిత్తికం కర్మ కరోషి, తత్సర్వం మదర్పణం కురుష్వ– అర్ప్యత ఇత్యర్పణమ్; సర్వస్య లౌకికస్య, వైదికస్య చ కర్మణః కర్తృత్వం, భోక్తృత్వం, ఆరాధ్యత్వం చ యథా మయి సమర్పితం భవతి తథా కురు। ఏతదుక్తం భవతి–యాగదానాదిషు ఆరాధ్యతయా ప్రతీయమానానాం దేవాదీనాం కర్మకర్తృభోక్తుః తవ చ మదీయతయా మత్సఙ్కల్పాయత్తస్వరూపస్థితి–**

---

*యత్కరోషీతి శ్లోకేన స్వభావార్థశాస్త్రప్రాప్తసర్వకర్మసమర్పణవిషయమన్త్రవిశేషోऽపి స్మారితః। ఇమమేవ చ శ్లోకం *యత్కరోమీత్యుపక్రమ్య భగవన్నితి సంబుద్ధ్యా త్వదర్పణమిత్యన్తం మన్త్రమేవ కేచిదనుసన్దధతే। తత్ర *యత్కరోషీత్యేతద్గోబలీవర్దన్యాయాత్సఙ్కుచితం స్వభావప్రాప్తవిషయమిత్యాహ- **యద్దేహే**తి। *అశ్నాసీత్యేతదర్థప్రాప్త- వర్గోపలక్షణమిత్యభిప్రాయేణాహ- **యచ్చ దేహధారణాశ్నాసీ**తి। *యజ్జుహోషీత్యాదేశ్శాస్త్రప్రాప్తసమస్తోపలక్షణత్వముప- లక్షణీయసంగ్రాహకాకారం చ దర్శయతి-**యచ్చ వైదిక**మితి । అత్ర యచ్ఛబ్దాస్సర్వే కరోషీత్యాదిక్రియావిశేషానువాదకాః॥ అర్పణశబ్దస్యభావవాచిత్వే వ్యధికరణబహువ్రీహిక్లేశాత్తత్పురుషత్వోపయికకర్మప్రత్యయాన్తతాం వ్యుత్పాదయతి-**అర్ప్యత ఇత్యర్పణ**మితి। కృత్యల్యుటో బహులమ్ (అష్టా.3.3.113) ఇతి కర్మణి ల్యుట్। మయ్యర్పితం కురుష్వేతి శబ్దార్థః। అన్యత్ర స్థితస్య స్థాయినః తతోऽన్యస్మిన్నివేశనం హి సమర్పణమ్; తచ్చాత్ర క్షణికే కర్మణి కథమిత్యత్రాహ-**సర్వస్యే**తి। నను జీవస్యైవ కర్తృత్వం భోక్తృత్వం చ కర్తా శాస్త్రార్థవత్త్వాత్ (బ్ర.సూ.2.3.33) ఇత్యధికరణే స్థాపితమ్; ఇన్ద్రాదీనాం

---

సాధారణంగా అన్నిపనులని చెప్పేదే అయినా, తరువాత "**అశ్నాసి**" అని ప్రాణం నిలవటానికి చేసితీరవలసిన ఆహారాన్ని తినటం మొదలైన అర్థప్రాప్తకర్మలనీ, "**జుహోషి**" "**దదాసి**", "**తపస్యసి**" అనే పదాలచేత శాస్త్రవిధిప్రకారం చేసే హోమ,దాన,తపస్సులు మొదలైన శాస్త్రప్రాప్తకర్మలను ప్రత్యేకంగా వేరువేరుగా చెప్పటంచేత గోబలీవర్ద న్యాయంతో ఇక్కడ స్వభావప్రాప్తమైన లౌకికకర్మలనిమాత్రమే చెప్పుతున్నాడు. (**యదశ్నాసి**) దేహాన్నినిలబెట్టటానికి ఏ ఆహారాన్ని తినటమనే కార్యాన్ని చేస్తున్నావో. ఇది ప్రాణాన్ని నిలపటానికని చేసే నీరుత్రాగటం మొదలైన ఇతరకార్యాలకికూడా ఉపలక్షణమై, అర్థప్రాప్తమైన(వదలటానికివీలులేని) కర్మలన్నింటినీ చూపుతున్నది. (**యత్ జుహోషి, యత్ దదాసి, యత్ తపస్యసి**) శాస్త్రములలో చెప్పబడి ఏ హోమాన్ని, ఏ దానాన్ని, ఏ తపస్సుని చేస్తున్నావో. ఇది శాస్త్రప్రాప్తమై నిత్యం నైమిత్తికం అనే రెండురకాలైన వైదికకర్మలన్నింటికీ ఉపలక్షణం. ఇక్కడ యచ్ఛబ్దాలు అయిదున్నూ "**కరోషి**" మొదలైన పదాలచేత చెప్పబడే క్రియలనే అనువదిస్తున్నవి. (**మదర్పణం కురుష్వ**) నాకు సమర్పించబడినదిగా చెయ్యి. "**అర్పణ**"శబ్దాన్ని భావప్రధానంగా అర్పణరూపక్రియని చెప్తున్నట్లు తీసుకొంటే, "**మదర్పణ**"శబ్దానికి "**మయి అర్పణం యత్ తత్**" అనే వ్యధికరణబహువ్రీహి సమాసాన్ని చెప్తున్నట్లు తీసికొనవలసివస్తుంది. ఇది క్లిష్టం గనుక, "**అర్ప్యత ఇత్యర్పణం; మయి అర్పణం మదర్పణమ్**" అని తత్పురుష–సమాసంగా తీసికొనటం స్వరసం. "**అర్పణ**"శబ్దంలో "**కృత్యల్యుటో బహుళం**"(అష్టాధ్యాయి. 3.3.113) అనే సూత్రం ప్రకారం కర్మణిల్యుట్ వచ్చింది. సమర్పణమంటే ఒకరివద్ద స్థిరముగా ఉండే పదార్థాన్ని మరొకరికి తీసికొనివచ్చి ఇవ్వటమన్నమాట. ఇక్కడ చేతనుడివద్ద ఒక క్షణకాలమే ఉన్న క్రియని భగవానుడికి ఎలా సమర్పించగలం? అంటే ఇక్కడ అటువంటి సమర్పణం చెప్పబడలేదు. అన్ని లౌకికవైదికకర్మలనీ కలిగిన కర్తృత్వం, భోక్తృత్వం, ఆరాధ్యత్వం అనేవి తనకిగాని మరొకరికిగాని లేవు. సర్వేశ్వరుడికే ఉన్నది అని అనుసంధించటమే ఇక్కడ సమర్పణం అనబడుతున్నది. దీనిమీద ఒక ఆక్షేపం వస్తున్నది – "**కర్తా శాస్త్రార్థవత్త్వాత్**" (బ్ర.సూ. 2.3.33) అనే కర్త్రధికరణంలో జీవుడికే కర్తృత్వము, భోక్తృత్వము ఉంటాయని స్థాపించబడింది. ఆయా యాగాల్లో ఇంద్రాది దేవతలే ఆరాధించబడుతున్నారని ఆయా వేదవాక్యాలలో చెప్పబడింది. దేవతలలో భేదంకూడా దేవతాకాండంలో స్థాపించబడింది. కనుక జీవుడికున్న కర్తృత్వభోక్తృత్వములను ఇంద్రాది దేవతలకి చెప్పబడే ఆరాధ్యత్వాన్నికూడా సర్వేశ్వరుడికే ఉన్నట్టుగా అనుసంధించటం భ్రాన్తిగానే సాధ్యం. కనుక, ఇటువంటి సమర్పణమూ కుదరదే

**ప్రవృత్తితయా చ మయ్యేవ పరమశేషిణి పరమకర్తరి త్వాం చ కర్తారం భోక్తారమారాధకం, ఆరాధ్యం చ దేవతాజాతం, ఆరాధనం చ క్రియాజాతం, సర్వం సమర్పయ; తవ మన్నియామ్యతాపూర్వక మచ్ఛేషతైకరసతామారాధ్యాదేశ్చైతత్స్వభావగర్భతామత్యర్థప్రీతియుక్తోనుసంధత్స్వేతి ॥ 27 ॥**

చారాధ్యత్వం శ్రుతమ్; తథా చ దేవతాభేదో మీమాంసితః; అతన్నిష్ఠస్య తన్నిష్ఠత్వానుసన్ధానే భ్రాన్తిరేవ స్యాత్; తత్కథమీశ్వరే తత్సమర్పణమిత్యత్రాహ- ఏతదుక్తమితి। **పరమకర్తరీ**తి *పరాత్తు తచ్ఛ్రుతేః(బ్ర.సూ.2.3.40) ఇత్యధికరణార్థః స్మారితః। **కర్తారం భోక్తారమారాధక**మితి। క్రియాయాస్తత్ఫలస్య తత్ప్రదాతౄణాం చేతి శేషః। పరమకర్తృత్వాత్కర్తృత్వసమర్పణమ్; పరమశేషిత్వాదారాధ్యత్వాదిసమర్పణమ్। కర్తృత్వాదౌ త్వయి సమర్పితే సాక్షాత్కర్తర్యారాధ్యవిశేషణభూతేన్ద్రాదౌ చ కిమనుసన్ధేయమితి శఙ్కాయాం సమర్పణం శిక్షయతి-**తవే**తి। భక్తిప్రకరణాత్ప్రీతియుక్తత్వోక్తిః ॥27 ॥

అన్నదే ఆ ఆక్షేపం. దీనికి సమాధానం – "యాగం, దానం మొదలైన వైదికకర్మలలో ఆరాధించబడేవారిగా వేదవాక్యాలలో కనబడే దేవతలును, యాగం, దానం మొదలైనవాటిని చేసే చేతనుడనే నువ్వున్నూ నాకు చెందినవారే, నా అధీనమైన స్వరూపస్థితిప్రవృత్తులను గలవారిగా ఉన్నందున పరమస్వామియై పరమకర్తనైన నేనే (క్రియల)కర్తనై, (వాటి ఫలాన్ని) అనుభవించేవాడనై, (ఆ ఫలాన్ని ప్రసాదించే ఇంద్రాదులకు) ఆరాధకుడవైన నిన్ను, ఆరాధించబడే దేవతలను, ఆరాధించటమనే క్రియలను, ఈవిధంగా సమస్తమును సమర్పించుము" అన్నదే ఇక్కడ భావంగనుక ఈ ఆక్షేపానికి అవకాశమే లేదు. కర్తృత్వాధికరణానికి తరువాతిదైన పరాయత్తాధికరణంలో జీవుడి కర్తృత్వం సర్వేశ్వరుడి అధీనమైనది అని స్థాపించబడటం దీన్ని దృఢపరుస్తున్నది. జీవుడు కర్త అయినప్పటికీ సర్వేశ్వరుడే పరమకర్తగా అతడిని చేయిస్తున్నాడుగనుక తనకున్న కర్తృత్వాన్ని ఆయనకి సమర్పించటం తగినదే. జీవుడు కర్మఫలాన్ని అనుభవించేవాడైనా, అతడిని పరమాత్మే అనుభవింపచేస్తూ లీలారసాన్ని పొందే పరమభోక్త సర్వేశ్వరుడే గనుక భోక్తృత్వాన్నికూడా ఆయనకే సమర్పించటం కుదరుతుంది. దేవతలు ఆరాధించబడేవారే అయినప్పటికీ, వారికి అంతర్యామిగానున్న పరమాత్మకే యథార్థంగా ఆ కర్మలు ఆరాధనమైనవి గనుక దేవతలకున్న ఆరాధ్యత్వాన్ని సర్వేశ్వరుడికి సమర్పించటంకూడా కుదురుతుందని గమనించదగును. ఈవిధంగా కర్తృత్వమూ, భోక్తృత్వమూ, ఆరాధ్యత్వమూ అనేవాటిని పరమకర్తయైన పరమశేషియైన నీకు సమర్పించితే ప్రత్యక్షంగా కార్యాలను చేసే నా విషయంగానూ ఆరాధ్యుడవైన నీకు విశేషణమైయుండే ఇంద్రాది దేవతల విషయంగానూ ఏమి అనుసంధానం చేయాలి అంటే, కర్త అయిన నీ విషయంలో సర్వేశ్వరుడనైన నాచేత నియమించబడేవాడుగా ఉండటం నాకు శేషభూతుడుగా ఉండటాన్నే సహజంగా కలిగి ఉండటాన్ని అనుసంధించుకొనవలెను. ఆరాధించబడే ఇంద్రాది దేవతలుకూడా ఈ రెండులక్షణాలు గలవారే అని అనుసంధించుకొనాలి. భక్తియోగం అనుష్ఠించేవాడుగనుక, నాయందు అతిప్రీతితో ఈ అనుసంధానములను చేయవలెను అని భావం. "స్వభావప్రాప్తమై, అర్థప్రాప్తమై, శాస్త్రప్రాప్తములైన అన్నికర్మలను సమర్పించటంగా చెప్పే *ఒక మంత్రం ఈ శ్లోకంవలన తెలుపబడుతున్న"దని, "యత్కరోమి యదశ్నామి, యజ్జుహోమి, దదామి యత్। యత్తపస్యామి భగవన్! తత్కరోమి త్వదర్పణమ్॥" అని ఈ శ్లోకాన్నే ఒక మంత్రంగా కొందరు అనుసంధిస్తారు" అని తాత్పర్యచంద్రికలో చూపబడింది. (**కౌన్తేయ!**) పరమజ్ఞానియైన కుంతికి కుమారుడవు నీవు గనుక నువ్వుకూడా, జ్ఞానియైన భక్తియోగనిష్ఠుడవై, దానికి అంగమైన ఈ అనుసంధానాన్ని చేయవలెను అని భావం. ఈవిధంగా, ఈ శ్లోకంతో భక్తియోగానికి అంగమైన అనుసంధానం వివరించబడినది. 27

28.ప్రతిపదార్థం:–ఏవం = ఈ విధముగా సంన్యాసయోగయుక్తాత్మా = (వెనుకచెప్పినవిధముగా నాకు

*"కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాత్మనా వా ప్రకృతేః స్వభావాత్। కరోమి యద్యత్సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి॥" అని అందరూ అనుసంధించే శ్లోకమే ఇక్కడ చెప్పబడినదని భావించవలెను.

**శుభాశుభఫలైరేవం మోక్ష్యసే కర్మబన్ధనైః ।**
**సంన్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి॥ 28**

**భా॥ ఏవం సంన్యాసాఖ్యయోగయుక్తమనాః ఆత్మానం మచ్ఛేషతామన్నియామ్యతైకరసం, కర్మ చ సర్వం మదారాధనమనుసందధానో లౌకికం వైదికం చ కర్మ కుర్వన్ శుభాశుభఫలైరనన్తైః ప్రాచీన-**

28.తా.చం.॥ *సంన్యాసయోగయుక్తాత్మేత్యయం ఫలవిధానార్థః పూర్వశ్లోకార్థానువాదః; న తు జ్ఞానకర్మ-యోగాదిపర ఇత్యభిప్రాయేణాన్వయమాహ- **ఏవం సంన్యాసాఖ్యే**తి। యోగశబ్దోऽత్రానుసన్ధానపరః। తదేవ ప్రకృతసమర్ప-ణానువాదినా సంన్యాసశబ్దేన విశేష్యతే। ఆత్మానమిత్యాది తద్వివరణమ్। లౌకికమిత్యాది స్వభావార్థప్రాప్తయోస్సామాన్య-రూపమ్। **శుభాశుభఫలైః**-అనుకూలప్రతికూలఫలైరిత్యర్థః। **అనన్తై**రితి బహువచనాభిప్రేతకథనమ్। సమర్పణబుద్ధ్యా క్రియమాణస్య బన్ధకత్వాభావాత్తద్వ్యవచ్ఛేదాయ **ప్రాచీన**శబ్దః। అభిమతగతినివృత్తిహేతుర్హి బన్ధనమిత్యభిప్రాయేణ

సర్వకర్మలను సమర్పించినట్లు అనుసంధించుట అనెడి)సంన్యాసయోగముతోనున్న మనసు గలవానిగ కర్మమును చేయుటచేత **శుభాశుభఫలైః** = మంచి చెడు ఫలములను ఇచ్చునట్టి, **కర్మబన్ధనైః** = (అపరిమితమైన) పుణ్యపాపకర్మలనెడి బంధములనుండి, **మోక్ష్యసే** = విడిపడుదువు **విముక్తః** = వాటినుండి విడిపడినపిదప **మాం ఉపైష్యసి** = నన్ను పొందుదువు.

వ్యా. వెనుకటి శ్లోకంలో అనుసంధానంతోనున్న భక్తియోగానికి ఫలాన్ని ఈ శ్లోకంలో విధిస్తున్నాడు కృష్ణపరమాత్మ. (**ఏవం సంన్యాసయోగయుక్తాత్మా**) వెనుకటి శ్లోకంలో చెప్పబడిన సమర్పణానుసంధానంచేసే మనసు గలవాడు. ప్రకరణబలంచేత వెనకటి శ్లోకంలో చెప్పబడిన సమర్పణను '**సంన్యాస**'శబ్దమూ, అనుసంధానాన్ని "**యోగ**"శబ్దమూ చెప్తున్నాయని గ్రహించటం ఉచితం. అవి సన్యాసాశ్రమాన్నో కర్మయోగం, జ్ఞానయోగం మొదలైన వాటినో చెప్తున్నట్లు అనుకొనటం ప్రకరణవిరుద్ధంగనుక, కుదరదు. '**యోగ**'శబ్దం అనుసంధానాన్ని చెప్పటంవలన '**యోగయుక్తాత్మా**' అన్నప్పుడు '**ఆత్మన్**'శబ్దం ఇక్కడ అనుసంధానంచేసే మనసుని చెప్తున్నది. ఇట్లు తన ఆత్మను నాకు స్వభావంచేతనే శేషముగాను, నాచే అచిత్తువలె నియమించబడు పరతంత్రవస్తువువలె, యాగాది కర్మలను నాకు ఆరాధనముగా నున్నవనియు అనసంధించుకొనుచు స్వభావప్రాప్తకర్మము, అర్థప్రాప్తకర్మము అని రెండురకముల లౌకికకర్మమును, శాస్త్రప్రాప్తకర్మమనెడి వైదికకర్మను, చేయువానిగా వెనుటి శ్లోకములో చెప్పబడిన అధికారి ఈ పదముచేత చెప్పబడుచున్నాడన్నమాట.(**శుభాశుభఫలైః కర్మబన్ధనైః మోక్ష్యసే**) అనుకూల, ప్రతికూల ఫలములు గలవాడు, లెక్కకుమించినవిని అగు వెనుక చేసినకర్మలనెడి బంధక(సంసారములో కట్టియుంచునవి) కర్మనుండి విడిపడుచున్నావు. (**శుభాశుభఫలైః మోక్ష్యసే**) అనాదికాలంనుండీ చేస్తూవచ్చిన పుణ్యపాపకర్మలనుండి, క్రమంగా వాటివలన కలిగే స్వర్గాద్యనుకూలఫలములనుండిన్నీ, నరకాది ప్రతికూలఫలములనుండిన్నీ, విడిపడుతున్నావు అని అర్థం. దీనివలన పుణ్యఫలమైన స్వర్గం మొదలైనవి కూడా బంగారు సంకెలలవంటివై వాటిని ఛేదించుకొని, కాల్చివేయదగినవే అని చూపబడింది. "**ఫలైః**" అని బహువచనంతో ఈ ప్రతికూల, అనుకూల ఫలములు లెక్కకు మించివిగా ఉన్నాయని తెలుపబడుతున్నది. (**కర్మబన్ధనైః మోక్ష్యసే**) అనాదికాలంనుంచీ చేస్తూవచ్చిన పుణ్యమనీ, పాపమనీ రెండురకాలవిగా ఉన్నకర్మలు, చేతనుడిని సంసారంలో బంధించి ఉన్నవి, పూర్వకర్మలు గట్టిగా పట్టుకొనియున్నవాటిని ఛేదించుకొని వాటినుండి విడిపడుతావు. వెనుకటి శ్లోకంలో చెప్పబడిన అనుసంధానం, భక్తియోగం మొదలైన కర్మలు ఇతడిని సంసారమునుండి విడిపించేవిగనుక, వాటిని చెప్పకుండా, "**కర్మబన్ధనైః**" అనేపదం ఇతడినిసంసారంలో కట్టియుంచేవే అయి, సర్వేశ్వరుడిని ఇతడుపొందటానికి ఆటంకములుగానున్న ప్రాచీనకర్మలను చూపుతున్నది. మున్ముందు "**మాముపైష్యసి**" (నన్ను పొందుదువు) అని చెప్పటంచేత సర్వేశ్వరుడిని పొందటానికి ఆటంకములుగా నున్న సమస్తకర్మలును ఇక్కడ చెప్పబడుతున్నవని

**కర్మాఖ్యైర్బన్ధనైర్మత్ప్రాప్తి విరోధిభిః సర్వైర్మోక్ష్యసే; తైర్విముక్తో మామేవోపైష్యసి ॥ 28**

**29. భా॥ మమేమం పరమమతిలోకం స్వభావం శృణు-**

---

**మత్ప్రాప్తివిరోధిభి**రిత్యుక్తమ్। తేనోపాయవిరోధివ్యవచ్ఛేదశ్చ। ఏతేనైవ శుభఫలస్యాపి కర్మణోऽతిశయితఫలప్రతిబన్ధకత్వాత్ హేయత్వం నిర్వ్యూఢమ్। *మాముపైష్యసీత్యేతత్సామర్థ్యాత్ **సర్వై**రిత్యుక్తమ్। *మోక్ష్యసే ఇత్యుక్త ఏవార్థః *విముక్తః ఇత్యనూద్యత ఇత్యపౌనరుక్త్యాభిప్రాయేణాహ-**తైర్విముక్త** ఇతి। అత్ర విముక్తిశబ్దస్య జీవన్ముక్తిపరత్వం వదన్తస్తదసంభవాదేవ నిరసనీయాః। కర్తృత్వఫలప్రదత్వాదివత్ఫలత్వమపి స్వస్యైవేత్యభిప్రాయేణ **మామేవోపైష్యసీ**త్యుక్తమ్। యద్వా క్రమేణ ప్రాప్త్యా విలమ్బవ్యవచ్ఛేదార్థ ఏవకారః। *మామేవైష్యసి(34) ఇతి చ వక్ష్యతే॥ 28 ॥

---

తెలుస్తున్నది. దీనివలన భక్తియోగమనే ఉపాయానికి ఆటంకముగానున్న కర్మలను మాత్రము తొలగించే కర్మ, జ్ఞానయోగములకంటే ఈ అనుసంధానానికి ఉన్న వైశిష్ట్యంకూడా తెలుపబడుతున్నది. తన ఆత్మనే ప్రాప్యంగాగల కైవల్యనిష్ఠునకువలె కర్మలనుండి విడిపడటంచేత కలిగే ఆత్మానుభవంమాత్రం ఫలం కాదు, నన్నే పరమప్రాప్యంగాగల భక్తి ఉన్నందువలన నన్ను పొందటమనే పరమఫలాన్ని పొందుదువు అని ముమ్మందు చూపుతున్నాడు- (**విముక్తో మాముపైష్యసి**)- ఈ అనుసంధానంతోనున్న భక్తియోగాన్ని అనుష్ఠించటం వలన, వెనుక చెప్పినట్లు కర్మలనుండి విడిపించబడినవాడివి అవుతావు, నీకు ప్రాప్యమైన నన్నే పొందుదువు అని అర్థం. "మోక్ష్యసే" అనటంచేత అనిష్టనివృత్తి, "మాముపైష్యసి" అన్నందువలన ఇష్టప్రాప్తి, చెప్పబడుతున్నవి. కనుక, పునరుక్తి లేదు. "విముక్తః బన్ధనైః జీవన్నేవ,పతితే శరీరే మాం ఆగమిష్యసి" [నీవు ఈ లోకంలో ప్రాణాలతోనున్నప్పుడే కర్మలనుండి విడిపించబడుతున్నావు, శరీరం పడిపోయినవెంటనే నన్ను పొందుతావు]అని "మోక్ష్యసే" అన్నదానికిజీవన్ముక్తిపరంగా శంకరులు అర్థం చెప్పేరు. అద్వైతులున్నూ శరీరంతోనున్నప్పుడు కర్మలనుండి విడిపడటం కనబడనందున ఇది కుదరదు. కనుక, ఇక్కడ చెప్పబడే అనిష్టనివృత్తీ, ఇష్టప్రాప్తీ సూక్ష్మశరీరంకూడా తొలగిపోయినతరువాతనే అని గ్రహించాలి. తరువాత భక్తిని విధించే 34వ శ్లోకంలో "మామేవైష్యసి" అని ఏవకారంతో చెప్పటాన్నిబట్టి "మాం ఉపైష్యసి" అని ఇక్కడనున్నదానికీ, "మామేవ ఉపైష్యసి" అని ఏవకారాన్ని చేర్చి భాష్యం చెప్పేరు భాష్యకారులు. కర్తృత్వం, ఉపాయత్వం, ఫలిత్వం (ఫలాన్ని అనుభవించేవాడుగా ఉండటం) అనేవి నాకేఉన్నట్లు ఫలత్వమున్నూ (ఫలమైయుండటం) నాకే ఉన్నదని చెప్పటం ఏవకారానికి అర్థం. లేదా, కర్మలనుండి విడిపడినతరువాత కొంతకాలం ఆత్మానుభవం మొదలైనవాటిని చేసి, తరువాత నన్ను పొందటం అనేది లేదు. కర్మలనుండి విడివడినవెంటనే నన్ను పొందుదువు అనే ఏవకారానికి అర్థమని చెప్పవచ్చును. వెనుకటి శ్లోకంలో చెప్పబడిన అనుసంధానానికే పరమమోక్షమనే ఫలం కలుగుతుంది అని ఈ శ్లోకంలో చెప్పబడుతున్నది. యథార్థంగా ఈ అనుసంధనమనేది సాధనభక్తినిష్ఠుడిని స్వయంప్రయోజన-భక్తినిష్ఠుడిగానూ, సిద్ధోపాయనిష్ఠుడిగానూ చెయ్యటానికే సాధనభక్తికి అంగంగా ఇక్కడ విధించబడుతున్నది. సర్వేశ్వరుడి ఇష్టం ఫలించి ఈ విధంగా అనుసంధించే ఉపాసకుడు "ప్రాప్తా, ప్రాపకుడూ ప్రాప్తికి సంతోషించేవాడూ ఆయనే" అని తెలిసికొని పరార్థానుభవకైంకర్యనిష్ఠుడైనముఖ్యప్రపన్నుడైతే, అతడికి ఈ అనుసంధానమే పరమమోక్షానికి ప్రత్యక్షకారణమౌతున్నది. ఆవిధంగా తెలియని ఉపాసకుడికి ఈ అనుసంధానంతోబాటు భక్తియోగం ఎన్నోకొన్ని జన్మలతరువాత ప్రారబ్ధకర్మం ముగిసినతరువాత అంతిమస్మృతిని కలిగగించి భగవత్ప్రాప్తి అనే ఫానికి కారణమౌతుంది. ఇతడివిషయంలో భక్తియోగమనే అంగియొక్క ఫలం ఈ అనుసంధానమనే అంగంలోకి తెచ్చిపెట్టి చెప్పబడుతున్నదని గ్రహించవలెను. ఈ విధంగా, వెనుకటి శ్లోకంలో చెప్పిన అనుసంధానంచేత ఈ జన్మచివరగాని, ప్రారబ్ధకర్మ నశించగాగాని ఇతడు భగవత్ప్రాప్తిని పొందుతాడు అని చూపబడింది.

28

29.ప్రతిపదార్థం: **అహం** = నేను **సర్వభూతేషు** = అనేకరకములుగానున్న సమస్త జీవరాశుల విషయమందును

**సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః ।**
**యే భజన్తి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్ ॥ 29**

భా॥ దేవతిర్యఙ్మనుష్యస్థావరాత్మనాఽవస్థితేషు జాతితశ్చాకారతస్స్వభావతో జ్ఞానతశ్చాత్యన్తోత్కృష్టాపకృష్టరూపేణ వర్తమానేషు సర్వేషు భూతేషు సమాశ్రయణీయత్వే సమోఽహమ్; అయం

29.తా.చం.॥ దుర్లభసులభోత్కృష్టాపకృష్టాదిద్రవ్యతారతమ్యాదర్శనేన స్వీకారః *పత్రమితి శ్లోకేన ప్రోక్తః। తేన సౌలభ్యముక్తం భవతి। యత్కరోషీత్యాదినా క్రియమాణస్య సర్వస్య బుద్ధివిశేషమాత్రేణ తదారాధనత్వసంపత్త్యా తదేవ దృఢీకృతమ్। అథ భక్తియోగాధికారిప్రశంసనపరే సమోఽహమితి శ్లోకే తు జాత్యాకారాదితారతమ్యానాదరేణ భక్తైస్వస్యైకరస్యముచ్యతే। తేన సౌశీల్యముక్తం భవతి। కంసాదినిగ్రహాదక్రూరాద్యనుగ్రహాత్ *తత్కురుష్వ మదర్పణమ్,

**సమః** = (నన్ను ఆశ్రయించు విషయములో) అందరికినీ సమముగా నున్నాను. **మే** = నాకు **న ద్వేష్యః అస్తి** = (తక్కువవాడు అను కారణముచే) ఆశ్రయించదగనివాడు ఎవడును లేడు. **న ప్రియః(అస్తి)** = (గొప్పవాడు అను కారణముచేత) ఆశ్రయించదగినవాడు అనుచు ఎవడును లేడు. **యే తు** = ఎవరైతే **మాం** = నాపై **భక్త్యాభజన్తి** = భక్తియే ప్రయోజనముగా ప్రేమను చూపుదురో, **మయి తే** = నాలో వారు ఉంటున్నారు **తేషు చ** = వారిలోకూడ **అహం అపి** = నేనును ఉంటున్నాను(నాకంటె ఉన్నతులవద్ద ఎట్లుండవలెనో అట్లుంటున్నాను.)

వ్యా. 26వ శ్లోకంలో 'లభించటానికి దుర్లభమైనదో, సులభమైనదో, గొప్పదో, తక్కువదో' అని సమర్పించిన ద్రవ్యంతాలూకు ఎక్కువ తక్కువలను పరిశీలించక స్వీకరిస్తున్నాడు అనే సౌలభ్యం చెప్పబడింది. తరువాతి శ్లోకంలో చేస్తున్న కర్మలన్నీ "కృష్ణుడికే" అనే భావనతో చేయబడినందుననే అతడికి ఆరాధనమౌతాయని చెప్పటంద్వారా ఆ సౌలభ్యం దృఢపరచబడింది. భక్తిని కలిగి భక్తియోగం అనుష్ఠించే అధికారిని శ్లాఘించే ఈ శ్లోకంచేతనున్నూ, తరువాతి శ్లోకముచేతనున్నూ జన్మము, ఆకారము స్వభావం జ్ఞానం నడువడి అనేవాటిచేత ఎంత తక్కువవాడైనా, స్వయంప్రయోజనభక్తిని గలవాడైతే అతడిమీద తన ప్రీతిని చూపుతున్నాడు. దీనివలన ఉన్నతుడా, తక్కువవాడా అనే తేడా లేకుండా అందరితోనూ కలసిపోయే స్వభావమైన సౌశీల్యగుణం చూపబడుతున్నది. ఇది లోకంలో మరెవరిలోనూ కనబడనిది, సర్వేశ్వరుడొక్కడికే ఉన్న ఒక మహాగుణం. ఈ రెండు శ్లోకాలలో రెండవదానిలో నడువడిలో తక్కువవారినిగురించి చెప్పబడిందిగనుక, ఈ శ్లోకంలో జన్మ, ఆకారం(శరీరాకృతి), స్వభావం(ఆత్మగుణాలు), జ్ఞానం, మొదలైనవాటిచేత అల్పులనుగురించి చెప్పుతున్నాడని గ్రహించవలెను. (**సమోఽహం సర్వభూతేషు**) దేవతలు, తిర్యక్కులు(జంతువులు, పక్షులు), మనుష్యులు, స్థావరాలు (చెట్లు, పుట్టలు కొండలు, తీగలు) అనే నాలుగురకాల పుట్టుకలలో పుట్టినవారై, జాతిచేతను, శరీరాకృతిచేతను ఆత్మగుణాలైన స్వభావంచేతను, జ్ఞానంచేతను చాలా గొప్పతనం, తక్కువతనం అనే లెక్కలేకుండా సమస్తజీవరాశులును నన్ను ఆశ్రయించేవిషయంలో నేనుసమమైయుండేవాడను. అనగా అందరూ నాకు సమానులే. (**సర్వభూతేషు**) లోకంలోనున్న జీవరాశులు దేవమనుష్యతిర్యక్, స్థావరములనే నాలుగురకములు.ప్రతిరకంలోనూ ఎన్నో వేరువేరు అవాంతరజాతులున్నాయి. దేవతలలో వసువులు, ఆదిత్యులు, రుద్రులు, మొదలైన జాతులు, మనుష్యుల్లో బ్రాహ్మణ, క్షత్రియ మొదలైన జాతులున్నూ, తిర్యక్స్థావరాల్లో లెక్కకు మించిన జాతులున్నూ కనబడుతున్నాయి. ఒకే జాతికి చెందినవారిలోకూడా జన్మచేతను, అందమైనది, కురూపి, స్త్రీ, పురుషుడు, చక్కగా అమరిన అంగములుగలవాడూ, దానికి విరుద్ధంగా అంగములుబాగుగా లేనివారు– ఈవిధంగా ఆకారాలచేతను, సత్వగుణం ఎక్కువగానున్నందున మంచిగుణాలు గలవాడు, రజస్తమోగుణాల ఆధిక్యంచేత చెడుగుణాలుగలవాడూ వంటి స్వభావభేదాలూ జ్ఞానంచేతనూ ఎన్నో ఎక్కువ తక్కువలు ఉన్నాయి. ఈ విధంగా వివిధరకాలుగానున్న జీవరాశుల విషయంలోకూడా నేను సమమైనవాడను అంటున్నాడు. "ఇది ఎలా సాధ్యం? కంసుడు మొదలైనవారిని ఇతడు నిరసించటం,

**జాత్యాకారస్వభావజ్ఞానాదిభిర్నికృష్ట ఇతి సమాశ్రయణే న మే ద్వేష్యోఽస్తి-ఉద్వేజనీయతయా న త్యాజ్యోఽస్తి। తథా సమాశ్రితత్వాతిరేకేణ జాత్యాదిభిరత్యన్తోత్కృష్టోఽయమితి తద్యుక్తతయా సమాశ్రయణే న కశ్చిత్ప్రియో**

*మాముపైష్యసీత్యాద్యుక్తేశ్చ జాతా రాగద్వేషశఙ్కా ప్రతిక్షేప్యేత్యభిప్రాయేణాహ-**మమే**తి। అహంశబ్దోఽత్ర స్వేతర-వ్యవచ్ఛేదపర ఇత్యభిప్రాయేణ **అతిలోక**మిత్యుక్తమ్। సమోఽహమిత్యస్య ప్రతిశిరోభూతం వైషమ్యం సర్వశబ్దేన వివక్షితమిత్యభిప్రాయేణాహ-**దేవే**తి । జాతితః- దేవత్వమనుష్యత్వబ్రాహ్మణత్వక్షత్రియత్వాదేః; ఆకారతః-అభిరూపస్త్రీత్వపుంస్త్వసమవిషమాఙ్గత్వాదేః ।వక్ష్యతి హి *యేఽపి స్యుః పాపయోనయః, స్త్రియో వైశ్యాస్తథా శూద్రాః(32)ఇతి। *స్వభావతః ఇత్యనేన సాత్త్వికరాజసత్వాదికం వివక్షితమ్। దేవాదీనాం భగవత్సమాశ్రయణం *తదుపర్యపి బాదరాయణ స్సమ్భవాత్‌వాత్(బ్ర.సూ.1.3.25) ఇత్యధికరణే సమర్థితమ్; తిరశ్చామపి గజేన్ద్రవానరేన్ద్రాదిషు పుణ్యాధిక్యనిబన్ధన-జ్ఞానవిశేషవత్త్వ ప్రథితమ్। తస్మాత్తిర్యగధికరణావిరోధః। స్థావరేష్వపి శాపాదిజాతేషు క్వచిత్ జ్ఞానం మర్షయః కథయన్తి। తతశ్చ మనోవృత్తిరూపం సమాశ్రయణం తత్రాపి సంభవేదేవ। *న మే ద్వేష్యోఽస్తి న ప్రియః ఇత్యస్య ప్రతిషేధస్య ప్రసజ్గసాకాంక్షత్వాజ్జాత్యాదిభిర్నికర్షోత్కర్షౌ ప్రతిషేధ్యప్రసఞ్జకతయోక్తావిత్యాహ-**ఉద్వేజనీయతయా న త్యాజ్యోఽస్తీ**తి, **న సంగ్రాహ్యోఽస్తీ**తి చ। సమాశ్రయణాధీనప్రియత్వప్రతిషేధభయాత్-**సమాశ్రితత్వాతిరేకేణే**త్యుక్తమ్ । యది, న

అక్రూరుడు మొదలైనవారిని అనుగ్రహించటం చూస్తున్నాం, మొదటి శ్లోకంలోనే "మాముపైష్యసి" అని ఈ జీవరాశులలో కొందరే తనను పొందుతారని చెప్పుతున్నాడే, అంటే, ఇక్కడ అన్నిరకాల్లోనూ అందరినీ సమంగానే చూస్తాను అని కృష్ణపరమాత్మ చెప్పలేదు. ఆశ్రయించే విషయంలో అందరూ నాకు ఒక్కటే, ఎవరికైనా ఆశ్రయం నావద్ద ఉంటుంది అని చెప్తున్నాడన్నమాట. "**యో మే భజన్తి తు మాం భక్త్యా**" అనే ఉత్తరార్ధంనుండే స్పష్టమౌతున్నది. (ఎవరు నామీద భక్తితో నన్ను ఆశ్రయించగోరుతారో వారందరూ నాకు సమానమే) అన్నాడన్నమాట. "మాం హి పార్థ!వ్యపాశ్రిత్య" అన్న 32వ శ్లోకంలోకూడా స్త్రీలు, వైశ్యులు, శూద్రులు మొదలైన హీనజన్మగలవారుకూడా తనను ఆశ్రయించే విషయంలోసమమైనవారు అని చూపుతున్నాడుగదా! దేవతలుకూడా ఇతడియందు భక్తిని కలిగి ఆశ్రయించవచ్చును అన్నది బ్రహ్మసూత్రంలో దేవతాధికరణంలో (1.3.7) స్థాపించబడింది గదా! గజేంద్రుడు, సుగ్రీవుడు మొదలైన తిర్యక్కులు పుణ్యాధిక్యతచేత జ్ఞానాన్ని కలిగి, ఇతడిని ఆశ్రయించేరు అన్నది ఇతిహాసపురాణ సిద్ధం. కనుక పూర్వమీమాంసలో తిర్యగధికరణంలో తిర్యక్కులకు యాగాదులను అనుష్ఠించి ఉత్తమగతిని పొందటం కుదరదు గనుక వాటికి అధికారంలేదని చెప్పటంకూడా పుణ్యంచేత జ్ఞానంపొందలేని ఇతరతిర్యక్కుల విషయంలో అని గ్రహించవలెను. శాపం మొదలైనవాటివలన స్థావరమైయుండే కొందరు చేతనులకు జ్ఞానముంటుందని మహర్షులు చెప్తున్నారు. కనుక అటువంటి స్థావరాలుకూడా తమ మనోవృత్తి అనే జ్ఞానంచేత సర్వేశ్వరుడిని ఆశ్రయించి విముక్తిని పొందవచ్చును. (**న మే ద్వేష్యోఽస్తి**) "ఇతడు జాతి, ఆకారం, స్వభావం, జ్ఞానం మొదలైనవాటి చేత అల్పుడు" అనే కారణంవలన నన్ను ఆశ్రయించే విషయంలో నాకు ఎవడూకూడా ద్వేషించవలసినవాడు కాడు. ఇటువంటివాడునన్ను ఆశ్రయించవచ్చినట్లైతే నేను విసుగుచెంది అతడిని వదలలేను అని భావం. (**న ప్రియః**) అదే విధంగా "నన్ను ఆశ్రయించటానికి ముందు జాతి మొదలైనవాటిచేత చాల గొప్పవాడితడు" అని ఆ గొప్పజాతి మొదలైనవాటి కారణంగా నన్ను ఆశ్రయించే విషయంలో నాకు ఎవడును ప్రియమైనవాడు కాడు. ఆశ్రయించేటప్పుడు జాత్యాదుల ఔన్నత్యం కారణంగా నేను ఎవరినీ స్వీకరించను అని భావం. "**దేవానాం దానవానాం చ సామాన్యమధిదైవతమ్। సర్వదా చరణద్వంద్వమ్**" [దేవతలకును అసురరాక్షసులకును ఎల్లప్పుడును సామాన్యమైనవి సర్వేశ్వరుని శ్రీపాదములు] అని జితంతాస్తోత్రంలోనూ, "ఈడుమ్ ఎడుప్పుమిల్ ఈశన్ - దోషం కారణంగా వదలివేయటం, గుణములుకారణంగా స్వీకరించటం లేవుగనుక అందరికీ సాధారణమైన సంబంధంగల సర్వేశ్వరుడు" [తి.వా.మొ. 1.6.4]అని నమ్మాళ్వారులూ, "పొతునిన్ఱ పొన్నఙ్కళల్- సర్వజన-సాధారణమైన కోరదగిన అందమైన శ్రీపాదములు" [మూ.తిరువం. 88] అని పేయాళ్వారులును ఈ అర్థాన్ని

**కస్తి న సంగ్రాహ్యోస్తి। అపి త్వత్యర్థమత్ప్రియత్వేన మద్భజనేన వినాత్మధారణాలాభాత్ మద్భజనైక-ప్రయోజనా యే మాం భజన్తే; తే జాత్యాదిభిరుత్కృష్టా అపకృష్టా వా మత్సమానగుణవద్యథాసుఖం**

ప్రియత్వహేతుతయా ప్రసిద్ధాజ్జాత్యాదిభిరుత్కర్షాత్ప్రియత్వమ్; కుతస్తర్హి? యది న కుతశ్చిత్, *స చ మమ ప్రియః ఇత్యాదివిరోధ ఇతి శఙ్కానిరాకరణార్థస్తుశబ్ద ఇత్యభిప్రాయేణాహ-**అపి త్వి**తి। భక్త్యా భజన్తి ఇత్యనయోః పౌనరుక్త్య-పరిహారాయాన్వయమాహ- **అత్యర్థే**తి। *యే ఇత్యేతదుత్కర్షాపకర్షానియమాభిప్రాయమిత్యాహ-**తే జాత్యాదిభి**రితి। తుల్యానామివాన్యోన్యమైకరస్యమిహ *మయీత్యాదినా వివక్షితమిత్యభిప్రాయేణోక్తమ్ **మత్సమానగుణవద్యథాసుఖ**మితి। నను స్వామిత్వేన త్వామనుసంధాయ భజతాం కథం త్వయి సమానగుణవద్వృత్తిరిత్యస్యోత్తరం *తేషు చాప్యహమి-

సాదించటం జరిగింది. ఇక ఈ శ్లోకం పూర్వార్ధంలో చెప్పబడిన విషయాలనుగురించి ఈ క్రింది ఆక్షేపం వస్తున్నది. అదేమిటంటే- పుణ్యాధిక్యతకి ఫలమైప్రీతికి కారణమైనదిగా శాస్త్రములలోనూ, లోకంలోనూ ప్రసిద్ధిచెందిన ఉత్తమమైన జాత్యాదులవలన నీకు ప్రీతి కలుగకపోతే, నీకు ప్రీతి దేనివలన కలుగుతుంది? దేనివలననూకూడా కలగదు అంటే "**స చ మమ ప్రియః**"(7.17) అని జ్ఞానిని నీకు చాలా ప్రియమైనవాడినిగా చెప్పటం కుదరదుగదా!" అన్నదే ఆ ఆక్షేపం. దానికి సమాధానం చెప్తున్నది శ్లోకపు ఉత్తరార్ధంలో-- (**యే తు**) **తు**శబ్దం ఆక్షేపానికి పరిహారాన్ని చూపుతున్నది. (**యే తు మాం భక్త్యా భజన్తి తే మయి**) ఎవరు నాయందు అతిప్రీతిగలవారైయుండటంచేత నామీద భక్తిలేనిదే బ్రతుకలేరో, భక్తినే పరమప్రయోజనంగా కలిగి నామీద ప్రీతితోయుంటారో, వారు జాత్యాదులచేత గొప్పవారైనా, తక్కువవారైనా నాకు సమానమైన గుణములు కలిగియున్నవారివలె తాము కోరినట్లు నాతో కలసిమెలసియుందురు. ""**భక్త్యా భజన్తి**" అని అన్నందువలన, భక్తిని మోక్షసాధనంగా భావించి ఉపాసించే ఉపాసకులకంటెను గొప్పవారై భక్తిని స్వయంప్రయోజనముగా భావించే మహాత్ములనే కృష్ణపరమాత్మ మనసులో పెట్టుకొనియుంటాడు అనిన్నీ, ఉపాసకజ్ఞానులుకూడా అటువంటి స్వయంప్రయోజనభక్తినిష్ఠులు కావటానికే వారికి సాధనభక్తిని విధిస్తున్నాడు అనిన్నీ తెలుస్తున్నది. దీనిని దృష్టిలో ఉంచుకొనే, గీతాభాష్యంలో భగవద్రామానుజులుకూడా ఈ ప్రకరణంలో చాలా శ్లోకాల్లో "**భజనైకప్రయోజనాః**" (భక్తినే ప్రయోజనముగా గలవారు) అనే పదాన్ని ప్రయోగించేరు. "నిన్ను స్వామిగా భావించి భక్తితోనున్నవారు నీపై నీతోసమానమైన గుణముగలవారివలె నిన్నే కోరుట ఎట్లు సంభవము?" అనే ప్రశ్నవస్తే, "నేను వారితో ఎలా వ్యవహరిస్తానో అడగండి" అని సమాధానం చెప్పబోతున్నాడు- (**తేషు చాపి అహమ్**)సౌశీల్యంలో పరాకాష్ఠలో ఉన్నవాడుగనుక (26వ శ్లోకభాష్యవ్యాఖ్యానములలో ఎత్తుకొని వివరించబడిన "యాః క్రియాః" అని ఆరంభమయే శ్లోకంలో చెప్పినట్లుగా) నాకంటె గొప్పవారివిషయంలోవలె నేను వారిపట్ల వ్యవహరింతును. కనుక నేను సర్వేశ్వరుడు జగత్కారణుడు మొదలైన గొప్పతనాలను అనుసంధించుతూ, భయపడకుండా, వారుకూడా నాతో సమానమైన గుణాలు గలవారివలె తాము కోరుకొనినట్లు నాతో వ్యవహరిస్తారు. నేను, వారూ మామధ్యనున్న పితాపుత్రసంబంధం, భర్తృభార్యాసంబంధం అనే సంబంధాలను తెలిసినవారుగనుక ఒకరితోనొకరు ఈ విధంగా కలసిపోయి ఉండటంలోదోషమేమీ లేదు అని భావం. "**మయి తే**" అన్నప్పుడు లేని **చ**కారం "**తేషు చాపి**" అన్నప్పుడున్నది. ఈ '**చ**'కారం ప్రాధాన్యంకొఱకై "నాకంటె గొప్పవారివిషయంలోవలె వారితో వ్యవహరింతును" అనే భావాన్ని తెలుపుతున్నది. "**యే భజన్తి**" అని సాధారణంగా యచ్ఛబ్దంతో ఎత్తుకొనటంచేత, జాతిచేత తక్కువవారు కూడా సాధనభక్తిని కలిగియుండవచ్చును అనితెలుపబడుతున్నదిగనుక, "**జాత్యాదిభిః ఉత్కృష్టా అపకృష్టా వా**" అని భాష్యవాక్యప్రయోగం. "ఈవిధంగాతీసుకొన్నట్లైతే అపశూద్రాధికరణవిరోధం వస్తుందే" అంటే, ఉత్కృష్టజన్మలో భక్తియోగాన్ని ఆరంభించి తరువాతవచ్చే హీనజన్మలోకూడా ఆ భక్తికలిగినవారికి తమకు తగిన వర్ణాశ్రమధర్మాలను అనుష్ఠించటంద్వారా సర్వేశ్వరుడిమీద భక్తిని కలిగి ఉండవచ్చునుగనుక విరోధం లేదు. ఇట్లు జన్మ, ఆకారం స్వభావం , జ్ఞానం, నడువడి అనేవాటివలన ఎంత అల్పుడైనా స్వయంప్రయోజన భక్తిని కలిగి ఆశ్రయిస్తే వాడి

**మయ్యేవ వర్తన్తే । అహమపి తేషు మదుత్కృష్టేష్వివ వర్తే ॥ 29 ॥**

**భా॥ తత్రాపి-**

**అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్ ।**
**సాధురేవ స మన్తవ్యస్సమ్యగ్వ్యవసితో హి సః ॥ 30**

**భా॥ తత్రతత్ర జాతివిశేషే జాతానాం యస్సమాచార ఉపాదేయః పరిహరణీయశ్చ;**

త్యనేనోచ్యత ఇత్యభిప్రాయేణాహ-**అహమపీ**తి। సౌశీల్యాతిరేకతో మత్తోప్యుత్కృష్టానివాహం శిరసా దేవః ప్రతిగృహ్ణాతి (భా.మో.353.64) ఇత్యుక్తప్రక్రియయా సంభావయామి; తతశ్చ తే మత్పరమేశ్వరత్వాద్యనుంధాననిబద్ధనసాధ్వస-విధురాస్సుఖం మాం సేవన్త ఇతి భావః। అహం చ తే చాన్యోన్యం పిత్రాదిష్వివ న్యస్తభరా ఇతి పిణ్డితార్థః। స్వజాతిప్రతి-నియతధర్మైర్భజనాన్నాపకృష్టజాతినిర్దేశవిరోధః ॥ 29 ॥

30.తా.చం.॥ ఏవం సమాశ్రయణస్వీకారే జాత్యాద్యపకర్షోఽకిఞ్చిత్కర ఇత్యుక్తమ్; తతోఽప్యుపరి వృత్తాపకర్షో-ఽప్యకిఞ్చిత్కర ఇత్యుచ్యతే అపి చేదితి శ్లోకేనేత్యభిప్రాయేణాహ-**తత్రాపీ**తి। బ్రాహ్మణాద్యాచారః శూద్రాదేరధర్మః;

విషయంలో కృష్ణపరమాత్మ తనకంటే గొప్పవారివిషయంలోవలె అతడితో వ్యవహరించటమనే సౌశీల్యగుణాధిక్యతని చూపేడన్నమాట. ఈ సౌశీల్యంతాలూకు పరాకాష్ఠను ఉపాయాన్తరపరులైన సాధనభక్తినిష్ఠులవిషయంలో కూడా చూపటం చూచి, "**అథ మృదితకషాయాః కేచిదాజానదాస్యత్వరితశిథిలచిత్తాః కీర్తిచిన్తానమస్యాః। విదధతి నను పారం భక్తినిఘ్నా లభన్తే, త్వయి కిల తతమే త్వంతేషు రఙ్గేన్ద్ర కిం తత్॥** (శ్రీరం.స్త86) [శ్రీరంగనాథా! (కర్మజ్ఞాన-యోగాలవలన భక్తియోగం ఆరంభించటానికి ఆటంకములుగా ఉండే) పాపాలు తొలగినవారు సహజదాస్యపు తొందరపాటుగలవారు, మనస్సుశిథిలమైపోయిన భక్తియోగనిష్ఠులైనవారు కొందరు సంకీర్తనం, చిన్తనం, నమస్కారము అనేవాటిని చేస్తున్నారు. వారుకూడ, (దీనిఫలముగా) పరమపదాన్ని పొందుతున్నారు. వారు దేవరవారి విషయంలో సమానగుణాన్ని కలిగియున్నవారివలె కోరుకొనినప్రకారము వ్యవహరిస్తున్నారుగదా! (ఇది తగియున్నది) దేవరవారు వారివిషయంలో దేవరవారికంటె ఉన్నతులవిషయంలోవలె వ్యవహరిస్తారని (భగవద్గీతలో) సాదించియున్నారుగదా! అది ఎట్లుకుదురును? (ఈసౌశీల్యము ఒకరికి స్థిరముగాదని భావం.]అని భట్టరువారు అభినివేశంతో సాదించేరు. 29.

30.ప్రతిపదార్థం:-**సుదురాచారః అపి** = చాల హీనమైన నడువడిగలవాడైనను, **మాం** = నన్ను **అనన్యభాక్** = వేరు ప్రయోజనమును కోరనివాడై **భజతే చేత్** = భక్తితో నన్ను భజించువాడైనచో **సః** = అతడు **సాధుః ఏవ** = శ్రేష్ఠులైన జ్ఞానులతో సమానమైనవాడని **మన్తవ్యః** = ప్రశంసించదగినవాడగును (ఎందుకనగా) **సః** = అతడు **సమ్యక్** = బాగుగా **వ్యవసితః హి** = (నాయందు)స్థిరమైన అభినివేశముగలవాడు గదా!

వ్యా.- జన్మ, ఆకారం, స్వభావం, జ్ఞానం అనేవాటిచేత ఎంత తక్కువవారైనా, వారికి స్వయంప్రయోజన భక్తి ఉంటే, వారియందు తనకంటెను గొప్పవారివలె తానువారితో వ్యవహరించటం వెనుకటి శ్లోకంలో చూపేడు. ఆ తరువాత, నడువడివలన ఎంత తక్కువవాడైనా, తనమీద స్వయంప్రయోజనభక్తిగలవాడుగా వ్యవహరిస్తే, అతడిని శ్రేష్ఠులైన జ్ఞానులతో సరిసమానమైనవాడుగా భావించదగినవాడు అని ఈ శ్లోకంలో అంటున్నాడు. "**కొన్జేన్ పల్లుయిరై కుఱికోళ్ ఒన్ఱిలామైయినాల్, ఎన్జేనుమ్ ఇరన్దార్క్కు ఇనితాక ఉరైత్తఱియేన్, కున్జేయ్ మేకమతిర్ కుళిర్మామలై వేఙ్గడవా! అన్జే వన్దడైన్దేన్ అడియేనై ఆట్కొణ్డరుళే**- వివేకమనేది ఏమాత్రమూ లేనందున పలుప్రాణులను వధించి అంతంచేసేను. యాచించినవారికి మధురంగా ఎప్పుడూ సమాధానాలు చెప్పి ఎఱుగను, కొండలవంటి మేఘాలు ఉరుములు ఉరుముతూ, చల్లని శ్రేష్ఠమైన తిరువేంకటాచలంమీద వేంచేసియున్నస్వామీ! ఆక్షణంలోనేవచ్చి నిన్నాశ్రయించేను, దాసుడిని రక్షించిపాలించుమా" [పెరియ తి.మొ. 1. 9. 3] అని తిరుమంగై యాళ్వారు ఈ మహాగుణాన్ని తమవిషయంలో చూపమని ప్రార్థించేరుగదా!. (**సుదురాచారోపి**) ఆయా

**తస్మాదతివృత్తోప్యుక్తప్రకారేణ మామనన్యభాక్ భజనైకప్రయోజనో భజతే చేత్, సాధురేవ సః– వైష్ణవాగ్రేసర ఏవ సః; మన్తవ్యః–బహుమన్తవ్యః, పూర్వోక్తైస్సమ ఇత్యర్థః । కుత ఏతత్? సమ్యగ్వ్యవసితో హి**

---

శూద్రాద్యాచారశ్చ బ్రాహ్మణాదేః; ఏవం బ్రాహ్మణస్య నిషిద్ధం మధుమాంసాదికం శూద్రస్య న నిషిధ్యతే; శూద్రస్య నిషిద్ధం చ కపిలాక్షీరాదికం బ్రాహ్మణస్య ప్రశస్తమ్; అతస్స్వజాతినియమాద్యపేక్షయా దురాచారత్వం దోష ఇత్యభిప్రాయేణాహ–**తత్రతత్రే**తి। విహితాకరణం నిషిద్ధకరణం చేత్యుభయమపి దురాచార ఇతి జ్ఞాపనాయ **ఉపాదేయః పరిహరణీయ**– శ్చేత్యుక్తమ్। అత్ర *చేదిత్యస్య నైరర్థక్యాదిపరిహారాయ దురాచారోऽపి భజతే చేదిత్యన్వయః ప్రదర్శితః। **ఉక్తప్రకారణే**తి। సతతకీర్తనాదినేత్యర్థః। ప్రకరణవిశేషితోऽనన్యభాగిత్యసార్థో **భజనైకప్రయోజన** ఇతి। తేనైవ దేవతాన్తరభజనప్రసఙ్గో దూరనిరస్తః। యథోచ్యత– *బ్రహ్మాణం శితికంఠం చ యాశ్చాన్యా దేవతాస్స్మృతాః। ప్రతిబుద్ధా న సేవన్తే యస్మాత్పరిమితం ఫలమ్। (భార.మో.350.36) ఇతి। నను *ఆచారప్రభవో ధర్మో ధర్మస్య ప్రభురచ్యుతః (వి.సహ.) ఆచారహీనం న పునన్తి వేదాః(వాసిష్ఠ.6.3) *సన్ధ్యాహీనోऽశుచిర్నిత్యమనర్హస్సర్వకర్మసు (దక్ష.2.22) ఇత్యాదిషు

---

వర్ణాలలో(జాతులలో) జన్మించినవారికి శాస్త్రాల్లో ఎటువంటి నడువడిని కలిగి ఉండాలో, ఎలాంటి నడువడిని కలిగి ఉండకూడదని చెప్పబడిందో, వాటిని మీరినవాడుగా ఉన్నప్పటికీ. బ్రాహ్మణుడికి మధువు మాంసము మొదలైనవాటిని తినటం త్రాగటం త్యజించవలసినవి, క్షత్రియుడు మొదలైన ఇతరవర్ణాలవారికి అది త్యజించ వలసినది కాదు. నల్లనిగోవు(కపిలగోవు)పాలను త్రాగటం శూద్రుడికి నిషేధించదగినది. అదే బ్రాహ్మణుడికి స్వీకరించదగినది. వీటినన్నింటినీ దృష్టిలో ఉంచుకొనే "**తత్రతత్ర జాతివిశేషే జాతానాం యస్సమాచార ఉపాదేయః పరిహరణీయశ్చ**" అని భాష్యప్రయోగం. (**మాం అనన్యభాక్ భజతే చేత్**) వేరొక ప్రయోజనాన్ని ఆశించక భక్తినికలిగి ఉండటమే ప్రయోజనంగా కలిగి, ఈ అధ్యాయపు ఆరంభంనుంచీ చూపిన రీతిలో నాయందు భక్తిగలవాడైతే. "**అపి చేత్**" అనే పదాలు ఇట్లా విడదీసి అన్వయించినందున పునరుక్తిదోషం లేదు. (**అనన్యభాక్**) వెనుకటి శ్లోకాల్లోవలె భక్తినే ప్రయోజనంగా భావించి మోక్షమంతర్భవించిన వేరు ఏ ప్రయోజనాన్నీ ఆశించకుండా, భక్తిగల మహాత్ముడైన జ్ఞానిని చెప్పుతున్నది. ఇతరప్రయోజనాలను వేటినీ ఆశించనివాడుగనుక ఆ ప్రయోజనాలనే ప్రసాదించే ఇతరదేవతలను ఇతడు స్వప్నంలోకూడా ఊహించడని చెప్పకనే తెలుస్తున్నది. "**బ్రహ్మాణం శితికంఠం చ యాశ్చాన్యా దేవతా స్స్మృతాః। ప్రతిబుద్ధా న సేవన్తే యస్మాత్ పరిమితం ఫలమ్॥**" [భార. శాం. మో. 350. 36] [బ్రహ్మనూ, శివుడినీ, ఇతరదేవతలూ జ్ఞానులు సేవించరు. (ఎందుకనగా), వారినుండి లభించే ఫలం పరిమిత మైనదిగనుక] అని మహాభారతంలోకూడా ఈ అర్థమే చెప్పబడిందిగదా!. (**సాధురేవ సః**) వైష్ణవాగ్రేసరులలో ఒకడుగా ఎన్నదగినవాడే అతడు. "**ఉపమానం అశేషాణాం సాధూనాం యః సదాభవత్**" [వి.పు. 1. 15. 156][ఏ ప్రహ్లాదుడు సమస్తసాధుజనులకీ ఉపమానమైనాడో] అని సాధుశబ్దం శ్రేష్ఠులైన జ్ఞానులనుగురించి చెప్పుతున్నదని పరాశరులు తెలిపేరుగదా! "**సాధవః క్షీణదోషాః స్యుః**" [వి.పు. 3. 11. 3][ దోషం క్షీణించినవారు సాధుజను లగుదురు], "**జన్మాన్తరసహస్రేషు తపోజ్ఞానసమాధిభిః। నరాణాం క్షీణపాపానాం కృష్ణే భక్తిః ప్రజాయతే**" [పాంచరాత్రం][వేలజన్మలలో అనుష్ఠించిన కర్మజ్ఞానభక్తియోగాలవలన పాపాలు తొలగిన మనుజులకు కృష్ణుడిమీద భక్తి కలుగుతుంది] అని చెప్పినట్లు పాపాలు తొలగిపోయినవాడికే సర్వేశ్వరుడిమీద భక్తి కలుగుతుంది. "**ఆచారప్రభవోధర్మః ధర్మస్య ప్రభురచ్యుతః**"[వి. సహ. నామ][ధర్మమనేది మంచి నడువడినుండి పుడుతుంది. అచ్యుతుడు ధర్మానికి ప్రభువు] అని సర్వేశ్వరుడుకూడా ఆచారమునుండి కలిగే ధర్మానికి ప్రభువు అనబడుతాడు. "**ఆచారహీనం న పునన్తి వేదాః**"[వాసిష్ఠస్మృతి6. 3] [ఆచారం(మంచి నడువడి)లేనివాడిని వేదాలు పరిశుద్ధిచేయవు] "**సన్ధ్యాహీనోऽశుచిర్నిత్యం అనర్హస్సర్వకర్మసు**"[దక్షస్మృ. 2. 22][సంధ్యావందనం చెయ్యనివాడు ఎల్లప్పుడూ పరిశుద్ధి లేనివాడే. ఏ కర్మ చెయ్యటానికీ అతడికి అర్హతలేనివాడేనని శాస్త్రములు నిందిస్తున్నవి. ] అని ఆచారం(మంచి నడువడి)లేనివాడు

**సః-యతోస్య వ్యవసాయస్సుసమీచీనః। భగవాన్ నిఖిలజగదేకకారణభూతః పరం బ్రహ్మ నారాయణ-చరాచరపతిరస్మత్స్వామీ మమ గురుర్మమ సుహృత్ మమ పరమం భోగ్యమితి సర్వైర్దుష్ప్రాపోయం**

సత్సు దురాచారస్య కేనాకారేణ సాధుత్వమిత్యత్రాహ-**వైష్ణవాగ్రేసర** ఇతి। అనన్యభజనం వైష్ణవాగ్రేసరత్వే ప్రయోజకమ్। నను *సాధవః క్షీణదోషాస్స్యుః (వి.పు.3.11.3) ఇతి భగవత్పరాశరవచనాత్ క్షీణపాపానాం చ కృష్ణభక్తిస్మరణాత్సాధుశబ్దోఽత్ర కథం వైష్ణవాగ్రేసరపర ఉక్తః, ఆచారశూన్యస్య శిష్టాపరిగ్రహాదసాధుత్వమేవేత్యత్రోత్తరం *మన్తవ్యః ఇత్యుచ్యత ఇతి దర్శయతి-**బహుమన్తవ్య** ఇతి। అర్థసిద్ధబోద్ధవ్యతామాత్రకథనం నిరర్థకమ్; సంపూర్వస్య మనిధాతోశ్చ బహుమతిరిత్యర్థః; ఉపసర్గార్థశ్చ ధాతులీనా ఇతి భావః। అపరిగ్రహే సతి, ఖల్వసాధుత్వశఙ్కా; న తు సోస్తీత్యాహ- **పూర్వోక్తైస్సమ** ఇతి। *విష్ణురేవ భూత్వా(యజు.2.1.3.16)ఇత్యాదౌ సామ్యేఽప్యేవకారః ప్రయుజ్యత ఇతి భావః ।పూర్వోక్తైర్మహాత్మభిరిత్యర్థః। నను స్వాచారదురాచారయోః పుష్కలవికలోపాయయోర్న తావదుపాయతస్సామ్యమ్; తత ఏవ న ఫలతోఽపీతి శఙ్కాయాం *సమ్యగిత్యాదికమవతారయతి-**కుత ఏత**దితి। **యత** ఇతి । హిర్హేతావితి భావః। వ్యవసాయస్య సమీచీనతాం ప్రాధాన్యతోవ్యవసేయవిషయవిశేషేణ విశదయతి-**భగవాని**తి। భగవాన్ ఉభయలిఙ్గకః । **నిఖిలజగదేకకారణభూత** ఇత్యనేన బ్రహ్మత్వసాధకం శ్రౌతం లక్షణముక్తమ్ । తేన *జ్ఞాత్వా భూతాదిమవ్యయమ్(13)ఇతి పూర్వోక్తం చ స్మారితమ్। సామాన్యశబ్దస్య విశేషే పర్యవసానం *నారాయణ పరం బ్రహ్మ (నా)ఇత్యాది తత్త్వనిర్ణాయకవాక్యం చాభిప్రేత్య-**పరం బ్రహ్మ నారాయణ** ఇత్యుక్తమ్। *చరాచరపతిః *పతిం విశ్వస్యాత్మేశ్వరమ్ (నా) పతిం పతీనామ్ (శ్వే.6.7) ఇత్యాది ద్రష్టవ్యమ్। ఏవం పరత్వవ్యవసాయః। అథ సౌలభ్యాధ్యాయః **అస్మత్స్వామీ**తి। నహ్యహం తద్విభూతేర్బహిర్భూతః; స్వశేషభూతం మామసౌ స్వయమేవ లబ్ధుముపక్రాన్త ఇతి భావః। ఏవం పదద్వయేన సాంసిద్ధికసంబన్ధో దర్శితః, అత్యన్తమూర్ఖస్య మమ సమ్యగ్జ్ఞానప్రదాయీ మహోపకారకోయమిత్యభిప్రాయేణ **మమ**

దేనికిని అర్హత లేనివాడని శాస్త్రాలు నిందిస్తున్నాయి. అటువంటప్పుడు ఇతడిని "సాధు" అని ఎలా అంటున్నారు? అని అంటే, ఇతరప్రయోజనాన్ని తలవని భక్తి సర్వేశ్వరుడి కృపచేత ఇతడికి కలిగింది గనుక, ఇతడి దురాచారం అసత్సమమైంది. ఇతడు వైష్ణవుల అగ్రభాగంలో నిలిచేవాడుగా లెక్కించబడుతున్నాడు. కర్మజ్ఞానభక్తియోగాలను అనుష్ఠించి దానివలన పాపాలు తొలగినవారికిభక్తి కలగటం ఒకరకం. ఆ కర్మజ్ఞానభక్తియోగాల స్థానంలో సర్వేశ్వరుడి కృపయుండి, భక్తి కలగటం రెండవరకం. వీటిలో ఇతడు రెండవరకానికి చెందినవాడు అని గ్రహించవలెను. "**దురాచారోపి సర్వాశీ కృతఘ్నో నాస్తికః పురా। సమాశ్రయేదాదిదేవం శ్రద్ధయా శరణం యది॥ నిర్దోషం విద్ధి తం జన్తుం ప్రభావాత్ పరమాత్మనః॥**" (సాత్వతసంహిత16. 23,24) [చాలకాలంగా దురాచారు-డైనప్పటికీ, దేనిని తినేవాడయినా చేసినమంచిని మరచిపోయి అపకారంచేసే కృతఘ్నుడైనా, నాస్తికుడైనా, ఆదిదేవుడైన నారాయణునిశ్రద్ధతో ఉపాయముగా ఆశ్రయించితే, ఆ మనుష్యుడిని పరమాత్మయొక్క ప్రభావంచేతనే దోషములేనివానిగా భావించుము]అని శాస్త్రాల్లో ఘోషించబడుతున్నది గదా! కనుకనే ఇతడు సాధుకోటిలో స్వీకరింపబడేవాడే అగును. (**సాధురేవ**) "**విష్ణురేవ భూత్వా**"[యజు. 2. 1. 3. 16][విష్ణువునకు సమమైనవాడుగా అయి] మొదలైనస్థలములలో ఏవకారం సామ్యాన్నిచెప్పేదిగా ఉన్నది గనుక ఇక్కడకూడా సాధువులతో సమమైన వాడుగా అవుతున్నాడని అర్థం. (**సః మన్తవ్యః**) ఈ విధంగా వైష్ణవుల ముందువరుసలో నిలచేవాడుగనుక అతడు ప్రశంసింపదగినవాడగును. ఆచారం లేని మనుష్యుడు సర్వేశ్వరుడినే సమస్తముగా భావించే జ్ఞానిగా అయితే, "సాదుకోటియుళ్ కొళ్ళప్పడువారే- సాధుకోటిలోనివాడుగా లెక్కపెట్టబడుతాడు [పెరియా. తి. మొ. 3. 6. 11]అని పెరియాళ్వారు సాదించినప్రకారం సాధుజనులచేత ప్రశంసించబడేవాడైనాడని అర్థం. (**మన్తవ్యః**) 'సాధుజనుడనే భావించదగినవాడు' అని అర్థం చెప్పితే, '**మన్తవ్యః**' అనే శబ్దం అర్థం లేనిదై, అవసరంలేనిదౌతుంది గనుక "సమ్మన్తవ్యః" అని అర్థం తీసికొనబడి, బహుమంతవ్యుడు (ప్రశంసించదగినవాడు) అని అర్థం గ్రహించ బడింది. 'సమ్' అనే ఉపసర్గ లేదే అంటే, ఉపసర్గల అర్థంకూడా ధాతువులోనే అంతర్భవించి ఉన్నదిగనుకను,

ప్రయుజ్యత ఇతి భావః



**వ్యవసాయస్తేన కృతః, తత్కార్యం చానన్యప్రయోజనం నిరన్తరం భజనం తస్యాస్తి, అతస్సాధురేవ; బహుమన్తవ్యశ్చ । అస్మిన్ వ్యవసాయే తత్కార్యే చోక్తప్రకారభజనే సంపన్నే సతి తస్య ఆచారవ్యతిక్రమ**

**గురు**రిత్యుక్తమ్। అనన్తమహాపరాధశాలిని మయ్యపి శోభనహృదయోఽయమిత్యభిప్రాయేణ **మమ సుహృ**దిత్యుక్తమ్ । అతిక్షుద్రదుఃఖమిశ్ర- నశ్వరసుఖకరణసఙ్గినో వే నిరతిశయనిర్దోషనిత్యసుఖసాగరం స్వాత్మానం ప్రకాశితవానిత్యభిప్రాయేణ **మమ పరం భోగ్యమి**త్యుక్తమ్ । గురుత్వసుహృత్త్వే ప్రాపకత్వార్థే; భోగ్యత్వం తు ప్రాప్యత్వార్థమ్ । సర్వైర్దుష్ప్రాపే ఇతి -ఆచారబహులేష్వపి తాదృశో వ్యవసాయో న దృశ్యతే; ఆకరేఽపి శిలాశకలమనుపాదేయమ్; అవకరేఽపి రత్నమాదరణీయమితి భావః। బహూనాం జన్మనామన్తే (7.19) ఇతి హ్యేవంవిధో వ్యవసాయ ఉక్తః। స్మరన్తి చ శ్రీపౌష్కరే చ యే జన్మకోటిభిస్సిద్ధాః అనేకజన్మసంసారచితే పాపసముచ్చయే ।నాక్షీణే జాయతే పుంసాం గోవిన్దాభిముఖీ స్థితిః ఇతి । శ్రీశుకం ప్రతి జనకశ్చాహ- *జ్ఞానం చ వ్యవసాయశ్చ ద్వౌ పరప్రతిపాదకౌ । వ్యవసాద్భృత బ్రహ్మానాసాదయతి తత్పరమ్॥ (భా.మో.334.47) ఇతి। వ్యవసాయమాత్రేణ కథం భజమానైస్సమానత్వమిత్యత్రాహ- **తత్కార్యం చే**తి। *భజతే మామిత్యత్రవ్యవసాయోఽన్తర్గతః, వ్యవసిత ఇత్యత్రాప్యర్థాద్భజనమ్; అనన్యభజనమూలబహుమన్తవ్యత్వ-హేతుతయా హి వ్యవసాయోఽయముక్త ఇతి భావః। అవికలానుష్ఠాయివద్వికలానుష్ఠాయీ కథం బహుమన్తవ్య

ఉపసర్గ దానిని బహిర్గతంచేసిచూపటం మాత్రం చేస్తున్నదిగనుక, అర్థస్వారస్యాన్ని భావించి, ఉపసర్గ లేకపోయినా, ఈవిధంగా అర్థం గ్రహించబడింది. ఇక ఆతరువాత ఒక ఆక్షేపం రావచ్చును. "మంచి ఆచారం మంచి ఫలానికి ఉపాయమౌతుంది. దురాచారం అల్పమైన ఫలాలనే కలిగిస్తుంది అలాంటప్పుడు, దురాచారపరుడూ మంచిఫలాన్ని పొందుతున్నాడని ఎలాచెప్పగలం?" అని ఆక్షేపం. దీనికి "ఇతడు తన దురాచారం మొదలైన అనిష్టాలను తొలగించుకొనటానికి, శ్రేష్ఠమైన ఫలాన్ని పొందటానికీ, తనప్రయత్నాన్ని ఉపాయంగా తీసికొనక, తన తండ్రిగా, రక్షకుడిగా, శేషిగా భర్తగా మొదలైన బంధుత్వాలుగల సర్వేశ్వరుడినే ఉపాయంగా స్వీకరించేదుగనుక, ఇతడికి దోషాలు తొలగిపోయి, మంచి ఫలాన్ని కలిగించటానికి ఆటంకమేమీ లేదు" అనే పరిహారాన్ని చివరిపాదంతో చూపుతున్నాడు- (**సమ్యక్ వ్యవసితో హి సః**) ఇతడి అధ్యవసాయం చాల విశేషమైనదిగదా! అది ఎటువంటిది? అంటే, ఇతడు సర్వేశ్వరుడిని, సమస్తకల్యాణగుణములు నిండుగాగలిగియుండటం, హేయగుణాలేవీ లేకపోవటం అనే ఉభయలింగములుగల భగవానుడు అని తెలుపుతున్నాడు. "**జ్ఞాత్వా భూతాదిం అవ్యయమ్**"(9.13) అన్నప్పుడు చెప్పినట్లుగా, సమస్తలోకానికీ కారణమైన పరమాత్మవస్తువుగనుక, పితాపుత్రసంబంధం గలవాడని తెలిపియున్నాడు. "**నారాయణ పరంబ్రహ్మ**"(తై.నా. 11) మొదలైన వేదవాక్యములలో చెప్పినట్లుగా సర్వవ్యాపకత్వం, సర్వాధారత్వం, ప్రాప్యత్వం, ప్రాపకత్వం, మొదలైన ఎన్నో గొప్పతనాలు తెలిపే నారాయణుడు అనే ప్రత్యేకమైన నామధేయంగల పరమాత్మవస్తువు అని తెలుపుతున్నాడు. "**పతిం విశ్వస్య ఆత్మేశ్వరమ్**"[తై.నా. 11][లోకానికంతటికీ స్వామియై తనకుతాను ఈశ్వరుడైయున్నవాడు నారాయణుడు] "**పతిం పతీనామ్**"[శ్వే. 6. 7][స్వాములందరికి స్వామియైన వాడు] అని వేదాంతాలు ఘోషిస్తున్న ప్రకారమే స్థావరాలూ, జంగమాలూ అయిన అందరికీ స్వామియైనవాడు అని తెలుపబడుతున్నది. ఈ విధంగా ఇట్లా పరత్వానికి కావలసిన గుణాలుగలవాడే కాకుండ, సౌలభ్యానికి కావలసిన గుణములు గలవాడని తెలుపుతున్నాడు. "ఇతడు నాకు స్వామికదా! నన్ను ఉభయవిభూతికీ బాహ్యమైనవాడని భావిస్తున్నాడా? సొత్తునైన నన్ను పొందటం ఇతడికి కదా లాభం" అని అలవాటుగా చెప్పదగిన సర్వస్వామిత్వం గలవాడు అని తెలుపుతున్నాడు. "ఈ విధంగా,పరత్వానికి అంగములైన గుణాలను గలవాడు కావటమే కాకుండా, సౌలభ్యానికి అంగాలైనగుణములను గలవాడనికూడా తెలుపుతున్నాడు. "ఇతడు నాకు స్వామిగదా! నన్ను ఉభయవిభూతులకూ బాహ్యమైనవాడనిఅనుకొంటున్నాడా? తన సొత్తునైన నన్ను పొందటం తనలాభమేగదా!" అని సామాన్యంగా చెప్పేవిధంగా సర్వస్వామిత్వం గలవాడని తెలుపుతున్నాడు. "ఈవిధంగా సహజమైన సంబంధంగలవాడవటమే కాకుండా, "**అతియాతన అతివిత్త అత్తా**- తెలియనివాటిని తెలిపి, ఈ

**స్వల్పవైకల్యమితి న తావతానాదరణీయః, అపి తు బహుమన్తవ్య ఏవేత్యర్థః ॥ 30 ॥**

ఇత్యత్రాహ-**అస్మిన్నితి**। తాదృశే పురుషేస్వల్పవైకల్యనిమిత్తో- ऽనాదర ఏవ మహాపరాధస్స్యాదితి భావః। *స్మృతసంభాషితో వాऽపి పూజితో వా ద్విజోత్తమ(ఇ.స.32), *స చ పూజ్యో యథా హ్యహమ్ (గా.పూ.219) ఇత్యాదిప్రమాణసూచనాభి-

ఉపకారాలకి కారణమైన సంబంధం గలవాడా!" (తి.వా.మొ. 2.3.2) అన్నప్రకారంఏమీ తెలియని మూఢుడనైయున్న నాకు మంచి జ్ఞానాన్ని ప్రసాదించిన మహోపకారుడైన ఆచార్యుడే గదా ఈయన" అనిన్నీ తెలిపేడు. "**సుహృత్ నారాయణః**" అని చెప్పినట్లుగా, నేను కొన్నివేల తప్పులు చేస్తే చూస్తూండే నేత్రములు లేనివాడై, నాకు హితాన్నే కోరే స్నేహితుడు గదా ఇతడు" అని తెలుపుతున్నాడు. చాలా అల్పములు, దుఃఖమిశ్రితములు, నశించిపోయేవిగా నున్న సుఖములను ఆశించిన నాకు అనంతమై దోషములులేని నిత్యమైన మహానందసాగరమైన తనను తానే చూపిన పరమభోగ్యవస్తువుగదా ఇతడు అనే భావంలో ఉన్నాడు. ఇతని నిశ్చయం ఇటువంటిదిగనుక, చాల శ్రేష్ఠమైన దన్నమాట. "ఈవిధంగా అన్నివిధములైన సంబంధములను గలవాడును ప్రాప్యముగను ప్రాపకముగను నన్ను తెలిసికొనిన ఈ నిర్ణయము అందరికిని లభించదు. ఈ నిశ్చయమువలన ఇతరప్రయోజనమును దేనినికూడా ఆశించక ఎల్లప్పుడును నాపై భక్తిని కలిగియుండుట అను మహత్త్వము ఇతడికి గలదు. అట్టివాడు వైష్ణవాగ్రేసరుడే, అందరిచేతను ప్రశంసింపబడువాడు. ఇటువంటి నిశ్చయము, దానివలన కలిగే భక్తియు ఇతనికి ఉన్నపుడు. ఇతనికున్న దురాచారం లెక్కించదగని దోషమే. దానితో ఇతడిని అనాదరించటం తగదు. మంచి ఆచారం గలవారు కొందరివిషయంలోకూడా ఇటువంటి నిశ్చయం కనబడలేదు. "వజ్రముల సొరంగంలో ఉన్నాకూడా చిల్లపెంకుని దూరంగా విసిరివేయటమూ, పెంటకుప్పలో ఉన్నా మాణిక్యాన్ని ఎలాగ తీసుకొనటమూ చేస్తే అదే పెద్దలకి అందం. '**బహూనాం జన్మనామన్తే..... స మహాత్మా సుదుర్లభః**"(7.19)) అన్నప్పుడు నేనుకూడా ఇటువంటి మహాత్ముడు నాకుకూడా దుర్లభుడు అని చెప్పియున్నాను. కనుక, ఇతడు ప్రశంసిందగినవాడే, ఇతడిమీద ఎవడైనా దోషంచూస్తే అతడు చాల అల్పుడు" అని సర్వేశ్వరుడి మనోగతం. "**యే జన్మకోటిభి స్సిద్ధాః తేషామన్త్రేత్ర సంస్థితిః॥** (పౌష్కర సంహిత. 38.305)) (ఎవరుకోట్లజన్మములలో శ్రుతిస్మృతులనుండి జ్ఞానభక్తుల వృద్ధిని పొందియున్నారో వారే (ప్రపత్తి శాస్త్రమైన) ఈ పాంచరాత్రంలో స్థిరముగా నున్నారు) "**అనేకజన్మసంసారచితే పాపసముచ్ఛయే। నాక్షీణే జాయతే పుంసాం గోవిన్దాభిముఖీ స్థితిః**" [ఈ సంసారములో ఎత్తిన ఎన్నో జన్మలలో సంపాదించిపెట్టుకొనిన పాపరాసులు నశించకపోతే మనుష్యుడికి "గోవిందుడే సమస్తము" అనే నిశ్చయజ్ఞానం కలుగదు] "**జ్ఞానం చ వ్యవసాయశ్చ ద్వౌ పరప్రతిపాదకౌ। వ్యవసాదృతే బ్రహ్మ నాసాదయతి తత్పరమ్॥** [భార. మోక్షధర్మం334. 47 శుకులతో జనకుడి వాక్యం][జ్ఞానమూ నిశ్చయించటం అనే రెండూ పరమాత్మను పొందించేవి. వీటిలో నిర్ధారించటానికి శక్తి లేని జ్ఞానమాత్రంచేత పరమాత్మను పొందటం సాధ్యంకాదు.] "**స్మృతస్సంభాషితో వాపి పూజితోవా ద్విజోత్తమ!**"[ఇతిహాససముచ్చయం32] బ్రాహ్మణోత్తమా! (దురాచారమున్నవాడైనా నా భక్తుడు) తలుచుకొనటానికీ, మాటాడటానికి, పూజించటానికీ తగినవాడు]

**మద్భక్తజనవాత్సల్యం పూజాయాంచానుమోదనమ్। స్వయమభ్యర్చనంచైవ మదర్థే డమ్భవర్జనమ్॥**
**మత్కథాశ్రవణే భక్తిఃస్వరనేత్రాఙ్గవిక్రియా । మమానుస్మరణమ్, నిత్యం యచ్చ మాం నోపజీవతి॥**
**భక్తిరష్టవిధాహ్యేషా యస్మిన్ మ్లేచ్ఛేపి వర్తతే। స విప్రేన్ద్రో మునిః శ్రీమాన్ స యతిః స చ పణ్డితః॥**
**తస్మై దేయం తతో గ్రాహ్యం స చ పూజ్యో యథాహ్యహమ్।** [గారుడం 219.6-9] [(1) నా భక్తుల మీద వాత్సల్యం, (2) నా ఆరాధనని ఆమోదించటం, (3) తానే నన్ను ఆరాధించటం, (4) నా విషయంలో ఆడంబరం లేకుండా ఉండటం,(5) నా కథలను వినటంలో ప్రీతి, (6) (నా కథలని వింటూన్నప్పుడు గొంతు గద్గదమవటం, కన్నీరు చిప్పిలటం, శరీరం గగుర్పాటు చెందటం (7) ఎల్లప్పుడు నన్ను తలుచుకొనటం, (8) నానుండి వేరొకప్రయోజనాన్నైనా ఆశించకపోవటం- అనే ఈ ఎనిమిదివిధాలైన భక్తి అనేది మ్లేచ్ఛుడిలో ఉన్నా,

భా॥ నను నావిరతో దుశ్చరితాన్నాశాన్తో నాసమాహితః। నాశాన్తమానసో వాపి ప్రజ్ఞానేనైన మాప్నుయాత్॥ (కఠ. 2.24) ఇత్యాదిశ్రుతేః ఆచారవ్యతిక్రమ ఉత్తరోత్తరభజనోత్పత్తిప్రవాహం నిరుణద్ధీ-త్యత్రాహ-

క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాన్తిం నిగచ్ఛతి।
కౌన్తేయ! ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి ॥ 31

భా॥ మత్ప్రియత్వకారితానన్యప్రయోజనమద్భజనేన విధూతపాపతయైవ సమూలోన్మూలిత-

ప్రాయేణ నిగమయతి-**అపి తు బహుమన్తవ్య ఏవే**తి॥30॥

31.తా.చం.॥ అస్యన్యేషాం బహుమన్తవ్యః, స్వస్య తు కార్యాసిద్ధిరితి శఙ్కాపూర్వకమనన్తరశ్లోకమవతారయతి - **నను నావిరత** ఇతి। న కేవలం ప్రాప్తిమాత్రనిషేధశ్రుతౌ; అపి తు ప్రజ్ఞానస్యాపి నిషేధోఽభిప్రేత ఇత్యభిప్రాయేణోక్తమ్-**ఉత్తరోత్తరభజనోత్పత్తిప్రవాహం నిరుణద్ధీ**తి। తథాచోచ్యతే- *పాపం ప్రజ్ఞాం నాశయతి క్రియమాణం పునఃపునః।

వాడు బ్రాహ్మణశ్రేష్ఠుడే. అతడు ముని, అతడే ధనవంతుడు, అతడే పండితుడు, అతడికి జ్ఞానాన్ని ఉపదేశించవచ్చును, అతడినుంచి ఉపదేశాన్ని పొందవచ్చును, అతడు నావలెనే పూజింపదగినవాడు]ఇత్యాది ప్రమాణాలును, తిరుమాలైప్రబంధంలోని "మేమ్పొరుళ్" అని ఆరంభమయే 38వ పాశురంతరువాతనున్న భాగవతప్రభావాన్ని తెలిపే పాశురాలును, ఇక్కడ అనుసంధేయాలు. ఈవిధంగా, ఆచారంలో ఎంతహీనమైనవాడైనా, వేరు ప్రయోజనాలని కోరకుండా పరమాత్మమీద ప్రేమతో భక్తిని కలిగినవాడుశ్రేష్ఠుడు అని కృష్ణపరమాత్మ సాదించినట్లు అయినది. 30.

31.ప్రతిపదార్థం:-నా విషయమైన స్వయంప్రయోజనభక్తిని కలిగియున్నవాడు దురాచారపరుడైనను) **క్షిప్రం** = తొందరలోనే **ధర్మాత్మా భవతి** = (ఆటంకము తొలగిపోయిన)భక్తియోగములోననే అభినివేశమును పొందిన మనసుగలవాడగుచున్నాడు. **శశ్వచ్ఛాన్తిం** = స్థిరమైన దురాచారనివృత్తిని **నిగచ్ఛతి** = చక్కగా పొందుచున్నాడు. **కౌన్తేయ** = ఓ కుంతీపుత్రా! **మే భక్తః** = (సర్వేశ్వరుడనైన)నా భక్తుడు **న ప్రణశ్యతి** = నశించదు(అను ఈ అర్థమును) **ప్రతిజానీహి** = (నువ్వే) ప్రతిజ్ఞ చేయుము.

వ్యా.- వెనుకటి శ్లోకంలో "అతీవదురాచారపరుడైనను, నా భక్తుడు అందరిచేతను ప్రశంసింపదగినవాడే" అని చెప్పేడు. ఆ తరువాత "ఇతరులచే ప్రశంసింపబడదగినవాడైనను "**నావిరతో దుశ్చరితాత్ నాశాన్తో నాసమాహితః। నాశాన్తమానసో వాఽపి ప్రజ్ఞానేనైనమాప్నుయాత్॥**" [కఠ. 2.24] [దురాచారమునుండి తొలగక కామక్రోధముల వేగము తగ్గకనే, (పరమాత్మవిషయములో) ఏకాగ్రత లేని అస్థిరమైన మనసుగలవాడును, మనోనిగ్రహము లేనివాడును ఈ పరమాత్మను జ్ఞానముద్వారా(ఉపాసనముచేత) పొందజాలడు] అని దురాచారము జ్ఞానము కలుగుటకు ఆటంకముగానుండునని వేదము చెప్పుచేతను, "**పాపం ప్రజ్ఞాం నాశయతి క్రియమాణం పునః పునః। నష్టప్రజ్ఞః పాపమేవ పునరారభతే ద్విజ! ॥**"[భార. ఉ. 35.73] [పాపం మరలమరల చేయబడినచో జ్ఞానమును నశింపచేయును. బ్రాహ్మణోత్తమా! జ్ఞానము నశించినవాడు మరల మరల పాపమునే ఆరంభించు చున్నాడు]అని స్మృతియు దీనిని బలపరచుచున్నదిగనుక, అతడి దురాచారము మున్ముందు భక్తిని కలిగించి వృద్ధిపొందుటలో ఆటంకమగునుగదా! కనుక ఇతడు కోరిన ఫలమైన భగవత్ప్రాప్తిని పొందుట సాధ్యము కాదే" అనే ప్రశ్నరాగా, దానికి సమాధానమును ఈ శ్లోకములో చెప్పుచున్నాడు. (**క్షిప్రం భవతి ధర్మాత్మా**) వెనుకటి శ్లోకములో చెప్పినట్లు నాపై అభినివేశముపొంది స్వయంప్రయోజనభక్తిని కలిగియున్నందున పాపము తొలగి రజస్తమోగుణములు సమూలముగా నశించి, శీఘ్రముగా ఆటంకము తొలగిన అంగములతోనున్న భక్తియోగములో అభినివేశముపొందిన మనసుగలవాడగుచున్నాడు. (**క్షిప్రమ్**) ఆచారపు లోటు ఇతడి భక్తి పూర్తిగా కలుగుటకు ఆలస్యమును కలిగించలేదని భావం. (**ధర్మాత్మా భవతి**) "**ధర్మస్యాస్య పరన్తప!**" (9.3) అని ఈ అధ్యాయప్రారంభం లోనే ధర్మశబ్దం భక్తిని చెప్పేదిగా ప్రయోగించబడింది. ముందువెనుకల శ్లోకాలలోకూడా భక్తిని గురించిన

**రజస్తమోగుణః క్షిప్రం ధర్మాత్మా భవతి- క్షిప్రమేవ విరోధిరహితసపరికరమద్భజనైకమనా భవతి। ఏవంరూపభజనమేవ హి ధర్మస్యాస్య పరన్తప(3) ఇత్యుపక్రమే ధర్మశబ్దోదితమ్। శశ్వచ్ఛాన్తిం నిగచ్ఛతి- శాశ్వతీం- అపునరావర్తినీం మత్ప్రాప్తివిరోధ్యాచారనివృత్తిం గచ్ఛతి। కౌన్తేయ! త్వమేవాస్మిన్నర్థే ప్రతిజ్ఞాం**

నష్టప్రజ్ఞః పాపమేవ పునరారభతే ద్విజ॥ (భా.ఉ.35.73) ఇతి। ప్రతిబన్ధకరజస్తమోమూలభూతపాపనిరాసాయ హ్యాచారః; తస్మింశ్చ పాపే మద్భజనేన వినివృత్తే సతి నోపాసనప్రతిబన్ధ ఇత్యభిప్రాయేణాహ-**మత్ప్రియత్వే**తి। వికలస్య విలమ్బశఙ్కా- ప్రతిక్షేపార్థః క్షిప్రశబ్దః। ధర్మశబ్దోఽత్ర ప్రకరణాదనన్యభజనపరః। ఆత్మశబ్దశ్చ తత్కారణభూతమనోవిషయః। *అనన్యమనసః మన్మనా భవ ఇతి హి పూర్వాపరమ్; భజనమేవ కథం భజనోత్పత్తిప్రతిబన్ధకనివర్తకమితి చేత్తన్న, పరిపూర్ణభజనస్య సాధ్యత్వాత్, భక్త్యుపక్రమస్య చ హేతుత్వాత్; తదేతదాహ-**క్షిప్రమేవే**త్యాదినా । నన్వత్ర ధర్మశబ్దో వర్ణాశ్రమధర్మమాత్రపరః కిం న స్యాదిత్యత్రాహ-**ఏవం రూపే**తి। సామాన్యశబ్దస్య ప్రాకరణికవిశేషవిషయత్వమేవ న్యాయ్యమ్; ప్రయుక్తశ్చాయమేవ శబ్దః ప్రక్రమే భజనరూపవిశేషవిషయతయేతి భావః। అస్తు భజనప్రభావాత్పాపనివృత్తిః; తథాపి పరితాపరహితబుద్ధి- పూర్వానువృత్తదురాచారసన్తానః కథం న ప్రతిబన్ధక ఇత్యత్రోత్తరం-**శశ్వచ్ఛాన్తిం నిగచ్ఛతీ**తి। **మత్ప్రాప్తివిరోధ్యాచార నివృత్తి**మితి-ప్రకరణవిశేషతశ్శాన్తిశబ్దార్థః। *ప్రతిజానీహి ఇత్యత్ర జ్ఞానమాత్రవిధావుపసర్గస్య నైరర్థక్యాత్, *వాస్తోష్పతే ప్రతిజానీహ్యస్మాన్ (యజు.3.4.10.36) ఇత్యాదిష్వగత్యా నైరర్థ్యస్వీకారాదత్ర చ జ్ఞానవిధేః ప్రయోజనాభావాత్, ప్రతీయమాన -ప్రతిజ్ఞార్థస్యాత్యన్తనిర్ణీతత్వ స్థాపకతయాపేక్షితత్వాచ్చాహ- **కౌన్తేయ త్వమేవాస్మిన్నర్థే ప్రతిజ్ఞాం కుర్వే**తి । ప్రతిజానామీతి

మాటలే మళ్ళీమళ్ళీ వచ్చేయి. కనుక ఇక్కడకూడా "ధర్మశబ్దం"భక్తిని చెప్పటమే ఉచితం. వర్ణాశ్రమధర్మం మొదలైనవాటిని చెప్పేదిగా తీసికొనటం ఈ ప్రకరణానికి కుదరదు. ఆత్మశబ్దంకూడా ఇక్కడ మనసునే చెప్తున్నది. "అనన్యమనసః"(9.13), "మన్మనాభవ"(9.34) అని ముందువెనుకలనున్న శ్లోకాలలో భక్తిగల మనసులని చెప్పటంచేత ఇదే సందర్భోచితంగా ఉంటుంది. "భక్తి కలిగి, వృద్ధిచెందటానికి ఆటంకాన్ని ఎట్లా భక్తే తొలగిస్తుంది?" అన్నట్లైతే భక్తియొక్కఆరంభదశ భక్తి ఇంకా వృద్ధిచెందటానికి ఆటంకాలైనపాపాలను తొలగించటంద్వారా పరిపూర్ణభక్తిని కలిగిస్తుంది గనుక తప్పులేదు. "భక్తియొక్క మహత్త్వంవలన పాపాలు తొలగుతున్నాయనటం బాగానే ఉన్నది, అనుతాపం లేకుండా బుద్ధిపూర్వకంగాచేసే దురాచారాలు భక్తిని అడ్డుకొనకుండా ఎలా కుదురుతుంది?" అంటే, (శశ్వచ్ఛాన్తిం నిగచ్ఛతి) నన్ను పొందటానికి ఆటంకాలుగానున్న దురాచారాలనే మరల తిరిగిరాకుండా తొలగిపోయి, భక్తిప్రభావంచేత దురాచారాలుకూడా తొందరలో సమూలంగా నశిస్తాయని భావం. (కౌన్తేయ! ప్రతిజానీహి) ఓ కుంతీపుత్రా! నువ్వే తరువాత వచ్చే విషయాన్ని గురించి ప్రతిజ్ఞ చెయ్యి. ఏవిషయం? అంటే (న మే భక్తః ప్రణశ్యతి) సర్వేశ్వరుడైన నాపై భక్తికలిగియున్నవాడు దానికి ఆటంకములుగానున్న ఆచారంగలవాడైనప్పటికీ, నశించడనే విషయాన్ని నువ్వే ప్రతిజ్ఞ చెయ్యి అని అంటున్నాడన్నమాట. "నా భక్తుడు నశించడని నువ్వు తెలిసికో అని జ్ఞానమాత్రాన్ని విధించటంచేత "జానీహి" అన్నదే సరిపోతుంది. "ప్రతి" అనే ఉపసర్గం అవసరం లేదు. "వాస్తోష్పతే ప్రతిజానీహ్యస్మాన్" (యజు.3.4.10.36) (వాస్తోష్పతీ, మమ్ములను తెలిసికొనుము") మొదలైన స్థలాల్లో వేరుమార్గం లేదుగనుక "తెలిసికొనుము" అనే అర్థం గ్రహిస్తున్నాం. విషయాన్ని చెప్పితే తెలుసుకొనగల అర్జునుడికి "తెలిసికొనుము" అని విధించటం ప్రయోజనశూన్యమౌతుంది. ప్రకటించ బడినదిగా తెలిసే "ప్రతిజ్ఞ చెయ్యి" అనేఅర్థం- ఈ విషయం అవిచాల్యంగా నిర్ధారించబడింది అని చూపటంచేత ఇక్కడ అవసరమైనదే అవుతుంది. కనుక "ప్రతిజ్ఞ చెయ్యి" అనే అర్థం తీసికొనబడింది. తాను ప్రతిజ్ఞ చెయ్యకుండా "నువ్వే ప్రతిజ్ఞ చెయ్యి అంటే "నేను చెప్పేదాన్ని నువ్వు నిశ్చయమైనదిగా భావించి నీకు కావలసినవారికి ప్రతిజ్ఞ చేసి ప్రకటించు" అని చెప్పటంద్వారాఈ అర్థం పూర్తిగా స్థాపించబడిందని చూపుతున్నది. పైగా, "కృష్ణుడిచేత ఆయుధమెత్తిస్తాను" అని నా దాసుడైన భీష్ముడు చెప్పిన మాటని నిజం చెయ్యటానికి "ఆయుధమెత్తను" అనే నా వాక్కునే ఈభారతయుద్ధంలోనే అసత్యం చేయబోతున్నాను నేను; కనుక, నేను ప్రతిజ్ఞ చేస్తే "అసత్యం చెయ్య సాధ్యమా?" అని చాలామందికి సందేహం రావచ్చు. ఈ సందేహం కలగకపోవటానికి నా భక్తుడైన నువ్వే ఈ అర్థాన్ని ప్రతిజ్ఞ చెయ్యి" అనే భావాన్ని తెలుపుతున్నాడు. "కౌన్తేయ" అనే పిలుపు "నువ్వు పరమజ్ఞానముగల నా

**కురు- మద్భక్తావుపక్రాన్తో విరోధ్యాచారమిశ్రోపి న నశ్యతి; అపి తు మద్భక్తిమాహాత్మ్యేన సర్వం విరోధిజాతం నాశయిత్వా శాశ్వతీం విరోధినివృత్తిమధిగమ్య క్షిప్రం పరిపూర్ణభక్తిర్భవతీతి॥ 31**

స్వప్రతిజ్ఞానాదపి *ప్రతిజానీహీతి శ్రోతురేవ ప్రతిజ్ఞావిధానమత్యన్తస్థార్యాభిప్రాయమితి వ్యఞ్జనాయోక్తం **త్వమేవే**తి। *న మే భక్తఃప్రణశ్యతీత్యయం ప్రతిజ్ఞావిషయ ఇతి జ్ఞాపనాయ **అస్మిన్నర్థే** ఇత్యుక్తమ్ । పరిపూర్ణోపాసకస్య నాశప్రసఙ్గా-భావాత్ *అపి చేత్సుదురాచారః ఇత్యుక్తవిషయత్వాచ్చాహ-**మద్భక్తావుపక్రాన్తో విరోధ్యాచారమిశ్రోऽపీ**తి । ఉపక్రాన్తభక్తిరపి హి భక్త ఇత్యుచ్యతే । భక్తస్య నాశనిషేధః శశ్వదిత్యాద్యుక్తతత్ప్రతికూలనాశముఖేన పరిపూర్తిపర్యవసిత ఇత్యభిప్రాయేణాహ-**అపి త్వి**తి । అత్రోపరిచరాదివృత్తాన్తో గ్రాహ్యః । యథోపరిచరో భగవద్ధర్మమాస్థితః కదాచిద్దేవానామృషీణాం వివాదే పిష్టపశ్వాది మహర్షివిరుద్ధమనృతమభిధాయ నిపతితః క్షిప్రం భగవతోద్ధృతః; యథా చ *ఉపమానమశేషాణాం సాధూనాం యస్సదాऽభవత్ (వి.పు.1.14.156) ఇతి ప్రసిద్ధః ప్రహ్లాదః కదాచిద్భగవన్తం ప్రతియోద్ధుం ప్రవృత్తశ్శీఘ్రం ప్రత్యబుధ్యత; యథా చ పాపిష్ఠః క్షత్రబన్ధుర్భగవన్నామప్రభావాదనన్తరజన్మని జాతిం స్మరన్ తీవ్రనిర్వేదో భగవన్తం శరణముపగమ్య హ్యాముచ్యత। ఇతిశబ్దస్య అస్మిన్నర్థే ఇత్యనేనాన్వయః॥ 31 ॥

మేనత్త కుంతికి కుమారుడివి గనుక నువ్వు ప్రతిజ్ఞచేసినదానిని నేను అసత్యంచేయలేను అనే భావాన్ని చూపుతున్నది. (**మే భక్తః న ప్రణశ్యతి**) నా మీద భక్తిని కలిగియుండటాన్ని ప్రారంభించినవాడు అతడి భక్తికి ఆటంకంగా ఉన్న ఆచారంగలవాడైనా, వాడిని నశించనియ్యను. అతడు దురాచారుడై, భక్తిని కలిగియున్నవాడైతే అతడిని గురించి వెనుటి శ్లోకంలో "**అపి చేత్ సుదురాచారః**" అని చెప్పబడుతున్నవాడుగనుక, భక్తిపూర్ణతని పొందిన అతడికి నాశం కలగటానికి అవకాశమే లేనందున ఇక్కడ భక్తుడు అని కొంచెంభక్తిని కలిగియుండటంతో ఆరంభించిన అతడినికూడా భక్తుడని పిలవటానికి అడ్డు లేదుగదా! (**న ప్రణశ్యతి**) నాశముపొందదు. ఇక్కడ "శరీరం నశించలేదు" అనిచెప్పటం అసంభావితం. "ఆత్మనశించదు" అని చెప్పటం ఈ ప్రకరణానికి అవసరం లేదు. కనుక, పూర్వార్ధంలో చెప్పబడినట్లు ఆటంకాలు నశించినవాడు గనుక భక్తి పరిపూర్ణతను పొందకపోవటం అనే నాశం ఇతడికి లేదు" అనే దీనికి అర్థం చెప్పుకొనవలెను. 'నామీద అతడు చూపించే భక్తియొక్క గొప్పతనంచేత, దురాచారం మొదలైన ఆటంకాలు అన్నీకూడా నశించి అవి మళ్ళీ తిరిగి రాకుండేటట్లు తొలగిపోయి, తొందరలోనే భక్తి పరిపూర్ణతను పొందుతుంది అని చెప్పినట్లైనది. దురాచారమున్నవాడైనా, భక్తుడు భక్తికారణంగానే ఆ చెడు నడువడి తొలగిపోయి, భక్తిపూర్ణతనిపొంది ఉత్తమగతిని పొందినవాడు అనేవిషయాన్ని క్రింది ఇతిహ్యాలు తెలుపుతున్నాయి. (1)మహాభారతం-శాంతిపర్వం(మోక్షధర్మం)345వ అధ్యాయంలో చెప్పబడిన ఉపరిచరవసువృత్తాన్తం- కృతయుగంలో పాంచరాత్రధర్మాన్ని అనుష్ఠించే పరమభాగవతుడైన ఒకరాజు భక్తిమహిమ వలన ఆకాశంలో సంచరించే శక్తిని పొందినందువలన ఉపరిచరవసువు అని పేరు పొందేడు. ఒకప్పుడు దేవతలకు, ఋషులకు యాగం చేస్తున్నపుడు వివాదం తలెత్తింది. కృతయుగంలో పిష్టపశువు( పిండితో చెయ్యబడిన మేక)తో యాగం చెయ్యవలెను అనే యథార్థం చెప్పేరు ఋషులు. మాంసంమీది ఆశతో "ప్రాణాలున్న మేకతోటే యాగం చెయ్యాలి" అని దేవతలవాదం. మధ్యస్థుడైన ఉపరిచరవసువుని న్యాయంచెప్పమని అడిగేరు. ఉపరిచరవసువు దేవతలమీద నున్న పక్షపాతంతో ప్రాణమున్న మేకతోటే యజ్ఞం చెయ్యాలి అని అసత్యాన్ని చెప్పేడు. ఈవిధంగా అసత్యం చెప్పినందువలన అతడి ఆకాశగమనశక్తి పోయి భూమిమీదనే మహాద్వారం ఒకదానిలో పడిపోతాడని ఋషులచేత శపించబడి ఆవిధంగానే పడిపోయినాడు. ఆ తరువాత అతడి విష్ణుభక్తిమహిమవలన తొందరగనే సర్వేశ్వరుడు గరుత్మంతుడిని పంపించి అతడిని భూమిద్వారంనుండి వెలుపలికి తీసి మళ్ళీ ఆకాశంలో సంచరించగలవాడినిగా చేసేడని ఇతిహాసం. (2)"**ఉపమానమశేషాణాం సాధూనాం యస్సదాభవత్**" (వి.పు.1.15.146) (అందరు మంచివారికీ ఎల్లప్పుడు ఉపమానమైనాడు ప్రహ్లాదుడు) అని పేరుపొందిన ప్రహ్లాదుడుకూడా త్రివిక్రముడు మహాబలిని వంచించి లోకాలని కొలుచుకొనేటప్పుడు అతడితో యుద్ధంచేసి, తొందరలోనే ఆ భగవదపచారంలోంచి బయటపడ్డాడని పురాణగాథ. (3) పరమపాపియైన క్షత్రబంధువు సర్వేశ్వరుడి గోవిందనామ సంకీర్తనప్రభావంచేత మరుజన్మలో పూర్వజన్మస్మరణం కలిగి, దానివలన వైరాగ్యం ఏర్పడి సర్వేశ్వరుడిని శరణుపొంది ముక్తిని పొందేడని

మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః ।
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాన్తి పరాం గతిమ్ ॥ 32
కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా ।
అనిత్యమసుఖం లోకమిమం ప్రాప్య భజస్వ మామ్ ॥ 33

భా॥ స్త్రియో వైశ్యాశ్శూద్రాశ్చ పాపయోనయోఽపి మాం వ్యపాశ్రిత్య పరాం గతిం యాన్తి;

32,33.తా.చం.॥ *అపిచేత్సుదురాచారః ఇత్యాగన్తుకపాపోక్తిః; అథ జన్మత ఏవ పాపిష్ఠానాం జాత్యాద్యపకర్షేఽపి స్వసమాశ్రయణమాత్రేణ ఫలసిద్ధిం ప్రాక్ప్రస్తుతాం ప్రపఞ్చ్య తత ఏవ జాత్యాద్యుత్కర్షే భక్తిపౌష్కల్యే చ కైముతికన్యాయముక్త్వా, జాత్యాదిభిరుత్కృష్టస్యం ఫలే నిస్సన్దేహ ఉపాయమాతిష్ఠేత్యుచ్యతే- *మాం హీత్యాదిశ్లోకద్వయేన। స్త్రీవైశ్యశూద్రాణాం పరగతివిరోధితయా శఙ్కితాకారానువాదార్థః పాపయోనిశబ్దః। తత్ర యే పాపయోనయోఽపి స్యురిత్యన్వయః। త్రైవర్ణికస్య విద్యాదిమతోఽపి వైశ్యస్య శూద్రాదిభిస్సహ పాపయోనిత్వేన పరిగణనం సత్రానధికారిత్వాత్

విష్ణుధర్మంలో తెలుపబడిన గాథ. ఇతి "మొయ్త్తవల్వినైయుళ్నిన్ఱు మూన్ఱెళుత్తుడైయ పేరాల్ కత్తిరబందుమన్ఱే పరాఙ్గతి కణ్డు కొణ్డాన్- [తిరుమాలై-4] అనే పాశురవ్యాఖ్యానంలో విస్తారంగా ఎత్తుకొని చెప్పబడినది. ఈవిధంగా ఈ మూడుశ్లోకాలవలన జాతి, రూపు, స్వభావం, జ్ఞానం, నడువడి అనేవాటిచేత ఎక్కువవాడనిగాని తక్కువవాడని గాని తేడా లేకుండా అందరూ తనని ఆశ్రయించి మోక్షసిద్ధిని పొందవచ్చునని నిరూపించేదన్నమాట. 31

32,33.ప్రతిపదార్థం:-**పార్థ** = కుంతీపుత్రా! **స్త్రియః** = స్త్రీలు, **వైశ్యాః** = వైశ్యులు **తథా శూద్రాః** = ఆవిధముగనే శూద్రులును **పాపయోనయః యే అపి స్యుః** = పాపముచే హీనజన్మలు ఎవరు పొందియున్నారో **తే అపి** = వారుకూడ **మాం** = నన్ను **వ్యపాశ్రిత్య** = గొప్పగా నన్ను ఆశ్రయించి **పరాం గతిం** = ఉత్తమమైన గతిని **యాన్తి హి** = పొందుచున్నారుగదా! **పుణ్యాః** = పుణ్యము చేసి శ్రేష్ఠమైన జన్మలెత్తిన **బ్రాహ్మణాః** = బ్రాహ్మణులు **రాజర్షయః తథా** = రాజర్షులును, **భక్తాః** = నాయందు భక్తినిగలవారయినచో (మోక్షమును పొందువారు అని) **కింపునః** = వేరుగా చెప్పవలెనా? (కనుక) **అనిత్యం** = అస్థిరమైనదిని **అసుఖం** = దుఃఖముతో నిండినదిని అగు **ఇమం లోకం** = ఈ లోకమును **ప్రాప్య** = పొందినవాడవుగనుక **మాం భజస్వ** = నాపై భక్తిని కలిగియుండుము.

వ్యా.- "**అపి చేత్సుదురాచారః**" అనే శ్లోకంలో జన్మెత్తిన తరువాత పాపఫలంగా చెడునడువడిగలవాడిని గురించి చెప్పబడింది. తరువాతి శ్లోకంలో అతడు తొందరలో భక్తివైభవంచేత మంచి నడువడికలిగినవాడవుతాడని చెప్పబడింది. ఈ రెండు శ్లోకాలలో పూర్వజన్మలలో చాల పాపం చేసి దానివలన హీనమైన జన్మనెత్తినవారుకూడ నన్ను ఆశ్రయించటంతో వెనుకచెప్పిన మోక్షమనే ఫలమును పొందుతారని చెప్పి, ఈ విధంగా పుణ్యమైన జన్మనెత్తినవారు పూర్ణభక్తిని కలిగినవారై శిరోభూతమైన ఫలమును పొందుతారని చెప్పకనే తెలుస్తున్నదని తెలిపి, జన్మ, నడువడి, మొదలైనవాటితో శ్రేష్ఠుడవైన నువ్వు ఫలంలో సందేహం తొలగినవాడివై నాయందు భక్తికలవాడివి కావలెను అని అంటున్నాడు. (**స్త్రియో వైశ్యాః తథా శూద్రా యే పాపయోనయోపి స్యుః**)పూర్వజన్మలో చేసిన పాపం కారణంగా వేదంలో పూర్తిగానో కొంతమట్టుకో అధికారం లేని స్త్రీలు, వైశ్యులు, శూద్రులు అనే తక్కువజన్మలను పొందినవారును. స్త్రీశూద్రులకు వేదంలో పూర్తిగను, అందులో విధించబడిన భక్తియోగంలోనూ అధికారం లేదు. మొదటి మూడు వర్ణములలో ఒకదానిలో జన్మించినవాడుగనుక వేదంలోనూ, భక్తియోగంలోనూ అధికారం ఉన్నవాడైనా, సత్రయాగంలో వైశ్యుడికి అధికారం లేదుగనుక, అతడుకూడా కొంతమట్టుకు తక్కువ జన్మగలవాడవటంచేత పాపయోనులతో కలిపి చెప్పబడుతున్నాడు. ఋత్విక్కులకే సత్రయాగం చేసే అధికారమున్నది. బ్రాహ్మణులే ఋత్విక్కులుకావచ్చును. "**తస్మాద్వాజపేయయాజీ ఆర్త్విజీనః**"(యజు. 1.3.2.14) అనే వేదవాక్యంలో క్షత్రియుడికి సత్రయాగంలో అధికారం ఉన్నదని చెప్పబడింది గనుక, బ్రాహ్మణక్షత్రియులకే సత్రయాగంలో అధికారమున్నదని ఇక్కడ గుర్తించదగును.

**కిం పునః పుణ్యయోనయో బ్రాహ్మణా రాజర్షయశ్చ మద్భక్తిమాస్థితాః । అలస్త్వం రాజర్షిరస్థిరం తాపత్రయాభిహతతయా అసుఖం చేమం లోకం ప్రాప్య వర్తమానో మాం భజస్వ॥ 32,33 ॥**

। ఋత్విజ ఏవ హి సర్వే సత్రేషు యజమానాః, ఆర్త్విజ్యం చ బ్రాహ్మణస్య, స చ సత్రాధికారరూప ఉత్కర్షః *తస్మా-ద్వాజపేయయాజ్యార్త్విజీనః (యజు.1.3.2.14)ఇతి క్షత్రియస్యాపి శ్రుతః। పాపయోనిశబ్దప్రతిశిరస్త్వాత్పుణ్యశబ్దోऽత్ర పుణ్యయోనిపరః ప్రదర్శితః। *కిం పునరిత్యాది కైముతికన్యాయాదనాయాసత్వవచనమ్। రాజర్షిప్రదర్శనమర్జునస్య ఫలలసిద్ధిప్రతిపాదనార్థమిత్యభిప్రాయేణాహ-**అతస్త్వమితి**। రాజర్షిశబ్దేన సామర్థ్యం వ్యఞ్జితమ్; **అస్థిరమి**త్యాదినా త్వరితత్వమ్ అనిత్యశబ్దస్య *సతతవిక్రియా ఇత్యుక్తప్రకారేణ క్షరణస్వభావవిషయత్వజ్ఞాపనాయాస్థిరశబ్దః। అసుఖశబ్దస్యాత్ర పర్యుదాసవృత్త్యా దుఃఖపరతాం సాంసారికసుఖస్యాపి, దుఃఖకోటినివేశాత్సుఖరాహిత్యపరత్వం చాభిప్రేత్యాహ-**తాపత్రయే**తి। *ఇమమిత్యనేన అతిక్షుద్రత్వం నిర్దిష్టమ్। ప్రాప్యేత్యస్యానువాదరూపతాజ్ఞాపనాయ **ప్రాప్యవర్తమాన** ఇత్యుక్తమ్ । ఏవ మనిత్యత్వాత్సుఖత్వక్షుద్రత్వానుదర్శనాద్భజనవైముఖ్యనివృత్తిర్భవతీత్యభిప్రాయః ॥32,33॥

(**మాం వ్యపాశ్రిత్య**) నన్ను విశేషంగా ఆశ్రయించి; భక్తియోగం అనుష్ఠించటానికి అధికారమున్న వైశ్యులు దానిని అనుష్ఠించటంద్వారా, అందరూ స్వయంప్రయోజనభక్తియందు అభినివేశంకలిగి సర్వేశ్వరుడినే ఉపాయంగా నిశ్చయించుకొనటమనే ప్రపత్తిద్వారా ఆశ్రయించటం ఇక్కడ విశేషంగా ఆశ్రయించటం అనబడుతున్నది. (**తేऽపి, పరాం గతిం యాన్తి**) వారుకూడా ఉత్తమమైన మోక్షమును పొందుతారు. "**కత్తిరబన్దుమన్త్రే పరాంగతి కణ్డు కొణ్డాన్**" – క్షత్రబంధువుగదా పరగతియైన మోక్షమును పొందేడు"[తిరుమాలై-4] అన్నారు తొండరడిప్పొడియాళ్వారుకూడా. (**యాన్తి హి**) పాపయోనులలో జన్మించినవారును నన్ను ఆశ్రయించితే పరమపదాన్ని పొందుతున్నారు అన్నది శబరి, అజామీళుడు, ధర్మవ్యాధుడు, ఘంటాకర్ణుడు, దధిభాండుడు, గజేంద్రుడు క్షత్రబంధువు మొదలైనవారి విషయంలో ఇతిహాసపురాణప్రసిద్ధంగదా అని భావం. (**పార్థ**) కుంతీపుత్రుడవైన నువ్వుపుణ్యజన్మని పొందినవాడవుగనుక నన్ను ఆశ్రయించి పరమపదాన్ని పొందటం సులభం అని భావన.

రెండవ శ్లోకంలో ఈ భావాన్ని వివరిస్తూ తనమీద భక్తినికలిగియుండుటను విధించేడు. (**కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా**) ఈవిధంగా పాపయోనులే నన్ను ఆశ్రయించి పరమపదాన్ని పొందుతూండగా, బ్రాహ్మణులు, రాజర్షులు అనే పుణ్యజన్ములు (పుణ్యముచేత కలిగిన జన్మములు గలవారు) నాయందు భక్తికలిగినవారు పరమపదాన్ని పొందుతున్నారని వేరుగా చెప్పనవసరము లేదుగదా! "**పాపయోనయః**" అని వెనుకటి శ్లోకంలో చెప్పినదానికి వ్యతిరేకంగనుక, ఇక్కడున్న పుణ్యశబ్దానికి పుణ్యజన్ములు అని అర్థం. "**కిం పునః**"(వేరే చెప్పవలెనా?) అన్నది వారు చాల సులభంగా తనని పొందుతారని చూపటానికి. '**రాజర్షయః**" అని రాజఋషులను చెప్పటం– రాజర్షియైన అర్జునుడును పుణ్యజన్మగలవారికి చెందినవాడేగనుక, తనపై భక్తిని కలిగియుండి ఆశ్రయించి సులభంగా మోక్షాన్ని పొందవచ్చును అని తెలుపటానికే. ఈవిధంగా ఇంతవరకు స్వయంప్రయోజనభక్తియొక్క గొప్పతనాన్ని విస్తారంగా తెలిపిన తరువాతకూడ అర్జునుడుకూడా స్వయంప్రయోజన-భక్తియందు అభినివేశంతో "నీమీద ఫలాన్ని ఆశించని భక్తితో ఉండాలని నువ్వు చెప్పినట్లు యుద్ధం చేస్తాను" అని చెప్పనందున, ఇతడికి సాధనభక్తిని ఉపదేశించి దానికి అంగమై క్షత్రియధర్మమైన యుద్ధంలో దిగేటట్లు చేయాలని భావించి సాధనభక్తిని విధిస్తున్నాడు శ్లోకం ఉత్తరార్ధంలో. (**అనిత్యం అసుఖం లోకమిమం ప్రాప్య**) కనుక, రాజర్షియైన నువ్వుకూడ అస్థిరమైన ఆధ్యాత్మికం (శరీరసంబంధంచేత కలిగేది), ఆధిభౌతికం (పంచ భూతములవలన కలిగేది), ఆధిదైవికం(దేవతలచేత కలిగేది) అనే మూడురకాలైన తాపాలచేత పీడింప బడుతున్నందున దుఃఖమయమై చాల తక్కువదైన ఈ లోకంలో జన్మించటంవలన. రాజర్షిశబ్దంచే సాధనభక్తిని అనుష్ఠించటానికి ఇతడికి సామర్థ్యం ఉన్నదని తెలుపబడింది. "**అనిత్యం....ప్రాప్య**' అనే పదసముచ్చయంతో

**భా॥ భక్తిస్వరూపమాహ-**

**మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।**
**మామేవైష్యసి యుక్త్వైవమాత్మానం మత్పరాయణః ॥ 34**

**॥ ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు రాజవిద్యారాజగుహ్యయోగో నామ నవమోఽధ్యాయః ॥**

**భా॥ మన్మనా భవ- మయి సర్వేశ్వరేశ్వరే, నిఖిలహేయప్రత్యనీకకల్యాణైకతానే, సర్వజ్ఞే,**

34.తా.చం.॥ *భజస్వేత్యుక్తభక్తిస్వరూపనిష్కర్షోఽనన్తరం క్రియత ఇతి సంగతిం దర్శయతి**భక్తిస్వరూపమాహే**తి। సామాన్యేన సర్వాసు పరవిద్యాసూపాస్యతయా తదుపయుక్తతయా చ ప్రమాణశతైః ప్రతిపాదితాః స్వరూపరూపగుణాదయోఽత్రాస్మచ్ఛబ్దేన వివక్షితా ఇత్యభిప్రాయేణాహ-**మయీ**తి। *తమీశ్వరాణాం పరమం మహేశ్వరం

భక్తిఫలమైన మోక్షాన్ని పొందటానికి అర్థిత్వం ఉన్నదని చూపబడుతున్నది. అర్థిత్వసామర్థ్యాలు గలవాడుగదా సాధనంలో దిగవచ్చును. (అనిత్యం ఇమం లోకం) సతతవిక్రియా అని విష్ణుపురాణంలో చెప్పినట్లు ఎల్లప్పుడును వికారం చచెందుతూండేదిగనుక అస్థిరమైన ఈ లోకాన్ని. (అసుఖం ఇమం లోకం) సుఖానికి వ్యతిరేకమైన దుఃఖమయమైన ఈ లోకం. న సుఖం- అసుఖం. విరోధి అనే అర్థంలో నఞ్ వస్తుంది. ఇక్కడ అనుభవించబడే చిన్నచిన్న సుఖాలు దుఃఖాన్ని కలిగించేవే గనుక దుఃఖమయమని భావం. (ఇమం లోకం) మన కంటికెదురుగనే దర్శింపజేసే అతి తక్కువదైన ఈ లోకాన్ని. (ప్రాప్య) దీనినిపొంది. ఇందులో ఉంటూండి, దుఃఖాన్ని అనుభవించుఉన్నవాడుగనుక అని భావం. (మాం భజస్వ) నాయందు భక్తిని కలిగి నన్ను ఆశ్రయించు. ఈ విధంగా, అస్థిరమైనదీ, దుఃఖమయమైనదీ చాల హీనమైనదీ అయిన ఈ లోకాన్ని చూస్తూంటే, నాయందు స్థిరమైన అభినివేశం లేని స్థితి తొలగిపోయి నువ్వు భక్తియోగాన్ని ఆరంభించు అని భావం. ఈవిధంగా పాపజన్మలెత్తినవారలారా! నన్ను ఆశ్రయించి పరమపదాన్ని పొందినపుడు, పుణ్యజన్మనెత్తిన రాజర్షివి నువ్వు. అటువంటి నువ్వు అస్థిరమూ, దుఃఖమయమూ అతిహీనమైన ఈ లోకాన్ని వదలి పరమపదాన్ని పొందటం సులభంగనుక, దానికొఱకు నావిషయమైన సాధనభక్తిని కలిగి భక్తియోగాన్ని అనుష్ఠించు అని భక్తియోగం విధించబడిందన్నమాట. 32,33

34. ప్రతిపదార్థం:-మన్మనా భవ = నాయందు విచ్ఛేదములేకుండా నీ మనసును ఉంచువానిగ కావలెను. మద్భక్తః భవ = (దానికంటెను)నాపై అతిప్రీతిగలవాడవు కావలెను. మద్యాజీ భవ = (దానికంటెను) నన్ను ఆరాధించువానిగ నీవు కావలెను. మాం = నాకు నమస్కురు = నమస్కారాదులు చేయుము. మత్పరాయణః = నన్నే ఉత్తమమైన ఆశ్రయముగా గలవాడివై ఏవం = ఈ విధముగా ఆత్మానం యుక్త్వా = మనసును పరిపక్వము చేయుటద్వారా మాం ఏవ ఏష్యసి = నన్నే పొందుదువు.

వ్యా.- వెనుకటి శ్లోకపు చివరలో "భజస్వ" అని విధించబడిన సాధనభక్తియొక్క ప్రత్యేకలక్షణములను ఈ శ్లోకంలో వివరిస్తున్నాడు. (మన్మనా భవ) నావిషయముపై మనసును త్రిప్పియుంచుము. భక్తిని వివరించే ఈ శ్లోకంలో ఆరు స్థలాల్లో "మాం, మత్" అనే పదాలద్వారా పరమాత్మ తనను గురించి చెప్తున్నాడు. కనుక, వేదాంతాలలో సాధనభక్తిని విధించే పరవిద్యలలో నూటికి మించిన వాక్యాలలో ఉపాసింపదగినవి అనిన్నీ, దానికి ఉపకరించేవిగానూ చెప్పబడే తన స్వరూపం, రూపం, గుణాలు, విభూతులు మొదలైనవాటినన్నింటినీ ఈ ఆరు అస్మచ్ఛబ్దాలతో తెలుపుతున్నాడు అని తెలుస్తున్నది. ఆవిధంగా తెలుపబడే మహత్త్వాలు ఏవి అంటే- (1) "తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్"[శ్వే. 6.7][ఈశ్వరులకందరికీ మీదివాడైనమహేశ్వరుడైన అతడిని], "న తస్యేశే కశ్చన"[తై.నా. 1.9] [ఆ పరమాత్మవస్తువును నియమించేఈశ్వరుడు ఎవడును లేడు]మొదలైన ప్రమాణాల్లో చెప్పబడే సర్వేశ్వరుడనైన నాయందే భక్తి కలిగియుండవలెను. ఈవిధంగా అందరినీ నియమించగల వాడుకాకుండా శ్రేష్ఠతమమైన ఫలాన్ని ప్రసాదించటం కుదరదుగదా! ఈ అండాన్ని నియమించినా, మిగతా

**సత్యసఙ్కల్పే, నిఖిలజగదేకకారణే, పరస్మిన్ బ్రహ్మణి, పురుషోత్తమే, పుణ్డరీకదలామలాయతాక్షే, స్వచ్ఛ-**

(శ్వే.6.7), *న తస్యేశే కశ్చన (నా) ఇత్యాదేరర్థమాహ-**సర్వేశ్వరేశ్వర** ఇతి। న హ్యసమర్థసేవయా కిఞ్చిల్లభ్యతే; నచ బ్రహ్మాణ్డాన్తరాదేరనీశ్వరా బ్రహ్మేశానాదయోఽపి మోక్షదానశక్తా ఇతి భావః। క్షేత్రజ్ఞస్యేశ్వర్జ్ఞానాద్విశుద్ధిః పరమామతా (యా.స్మృ3.34)ఇతి హ్యుచ్యతే। హేయాస్పదస్య గుణరహితస్య చ భజనీయత్వాభావాదితరవ్యావృత్త్యర్థం సగుణనిర్గుణశ్రుతీనాం విషయవ్యవస్థయోభయలిఙ్గత్వమాహ-**నిఖిలే**తి। సమస్తానిష్టనివర్తకత్వాదనన్తభోగ్యమయత్వాచ్చాయమేవోపాస్య ఇతి భావః। అనన్తమఙ్గలగుణోపలక్షణకతయా ధ్యేయలక్షణజగత్కారణత్వమోక్షప్రదత్వోపయికం గుణద్వయం **సర్వజ్ఞే సత్యసఙ్కల్ప** ఇత్యుక్తమ్। *యస్సర్వజ్ఞస్సర్వవిద్యస్య జ్ఞానమయం తపః। తస్మాదేతద్బ్రహ్మ నామరూపమన్నం చ జాయతే (ము.1.1.9) ఇతి, *సత్యకామస్సత్యసఙ్కల్పః (ఛాం.8.7.1) ఇతి చ। అనిష్టనివృత్త్యాదౌ చాస్యాజ్ఞాతం

అండాలన్నింటినీ, నిత్యవిభూతినీ నియమించగలశక్తిలేని బ్రహ్మ, రుద్రుడు మొదలైనవారిచేతను మోక్షం ఇయ్యబడలేదుగదా! అందువలననే "**క్షేత్రజ్ఞస్యేశ్వరజ్ఞానాద్విశుద్ధిః పరమా మతా**"[యాజ్ఞవల్క్యస్మృతి. 3. 94] [జీవుడికి ఈశ్వరుడిని తెలిసికొనటంచేతనేమంచి పరిశుద్ధి అనే మోక్షం కలుగుతుంది] అని చెప్పబడుతున్నదని భావం. (2) అన్ని హేయాలకు ఎదిరియైన వాడు, సమస్తకల్యాణగుణాలకు ఏకైకస్థానమైనవాడినైన నామీద భక్తిని కలిగియుండవలెను. హేయములుగలవాడు ఇతరులను కష్టాలనుండి తప్పించలేడు. కల్యాణగుణములు లేనివాడు మోక్షము అనే మంచి ఫలమును ఇవ్వలేడు. కనుక, వీరిపై భక్తిని కలిగియుండ దగినవారు కారు. ఉభయలింగములనబడే ఈ రెండులక్షణాలుగల పరమాత్మవస్తువే ఉపాసించబడదగినదని శాస్త్రాలు చెప్పుతున్నవి. ఈ రెండు మహత్త్వములే లేని –హేయగుణాలుగలవారు, కల్యాణగుణములకు స్థానము కాని బ్రహ్మ, రుద్రుడు మొదలైన ఇతరదేవతలకంటె శ్రీమన్నారాయణుని వేరుగా చెప్పుతున్నవి. శాస్త్రాలలో పరమాత్మవస్తువుగురించి చెప్పేటప్పుడు సమస్తకల్యాణగుణములుగలవాడని ఎన్నో వాక్యాలు చెప్పుతున్నవి. **నిర్గుణం**(గుణాలు లేనివాడు) అని కొన్ని వాక్యాలు సాధారణంగా చెప్పుతున్నవి. మరికొన్ని వాక్యాలు హేయగుణములు ప్రాకృతగుణాలైన సత్వరజస్తమోగుణాలు పరమాత్మయందు లేవు అని చెప్పుతున్నవి. మొదటి రెండురకాలైన వాక్యాలలో కనబడుతున్న వైరుధ్యాన్ని పరిహరించవలసిన బాధ్యత అందరిమీదను ఉన్నది. వేదం పరమాత్మవద్దనున్నదని తానే చెప్పిన కల్యాణగుణాలను నిర్గుణవాక్యాలతో తానే త్రోసివేస్తున్నదని అద్వైతులు చెప్పటం కుదరదు. కనుక **నిర్గుణం** అన్న రెండవరకం వాక్యాలలో సాధారణంగా త్రోసివేయబడేగుణాలు మూడవరకం వాక్యాలలో చెప్పబడి త్రోసివేయబడేహేయగుణాలూ, ప్రాకృతగుణాలే కావాలి అన్నది సామాన్యవిశేషన్యాయాన్నిబట్టి చూసినప్పుడు తెలుస్తుంది. కనుకనే, హేయగుణరాహిత్యంమాత్రమే కాకుండా ఇతరుల హేయగుణాలను తొలగించగలవాడును, లెక్కకుమించిన కల్యాణగుణములు గలవాడుగనుకనే అనంతమైన ప్రియత్వముగలవాడయిన ఇతడే ఉపాసింపబడదగినవాడని అర్థం. (3,4) సమస్తమును తెలిసిన సర్వజ్ఞుడూ, అప్రతిహతమైన సత్యసఙ్కల్పముగల సత్యసంకల్పుడనయిన నాపైనే భక్తిని కలిగియుండవలెను. సర్వజ్ఞత్వము, సత్యసంకల్పత్వము అనే రెండూ అసంఖ్యేయమైన కల్యాణగుణాలన్నింటికీ ఉపలక్షణం. చేతనుడి అనిష్టములను తొలగించటం, సమస్తమూ తెలిసిన సర్వజ్ఞుడుగనుకనే ఇతడికి సాధ్యం. శ్రేష్ఠతమమైన మోక్షాన్ని ప్రసాదించటానికి అప్రతిహతమైన సంకల్పం గల సత్యసంకల్పుడికే సాధ్యం కనుక, ఉపాసింపబడదగిన పరమాత్మవస్తువునకు ఈ రెండుగుణములు ఉండి తీరాలి. అంతేకాదు, జగత్కారణవస్తువే ఉపాసింపదగినది. అందుచేతే, "**యస్సర్వజ్ఞస్సర్వవిత్ యస్య జ్ఞానమయం తపః। తస్మాదేతద్బ్రహ్మ నామరూపమన్నం చ జాయతే**"[ముం. **1. 1. 9**][ఏ పరమాత్మ సమస్తవస్తువుల స్వరూపస్వభావములను తెలిసినవాడో, ఎవని జగత్సృష్టి మొదలైన తపస్సు సంకల్పమయమైయున్నదో అతడినుండి భోగ్యముగను, భోక్తగను ఉన్నందున అన్నమనబడేవాడై, చాలా పెద్దది గనుక "బ్రహ్మ"అనబడే ఈ లోకం నామరూపములు గలదిగా నున్నది],"**సత్యకామః సత్యసఙ్కల్పః**"[ఛాం. 8. 7. 1] [సత్యమైన కల్యాణగుణములను,

**నీలజీమూతసఙ్కాశే, యుగపదుదితదినకరసహస్రసదృశతేజసి, లావణ్యామృతమహోదధౌ, ఉదార పీవరచతుర్బాహౌ, అత్యుజ్జ్వలపీతామ్బరే, అమలకిరీటమకరకుణ్డలహారకేయూరకటకభూషితే, అపార**

సహకారిసాపక్షత్వం చ నాస్తీతి భావః ఇత్యుక్తమ్। *యతో వా ఇమాని భూతాని జాయన్తే ఇత్యుపక్రమ్య *తద్విజిజ్ఞాసస్వ (భృ) *కారణం తు ధ్యేయః (అథర్వ) ఇత్యాద్యభిప్రాయేణ నిఖిలజగదేకకారణ ఇత్యుక్తమ్। నిఖిలశబ్దేనావ్యక్తాదేర్బ్రహ్మ-రుద్రాదేశ్చ సంగ్రహః। వ్యోమాతీతనిర్గుణవాదాదినిరాకరణం, సామాన్యవిశేషశబ్దయోరైకరస్యం చాభిప్రేత్య **పరస్మిన్ బ్రహ్మణి పురుషోత్తమ** ఇత్యుక్తమ్। అనేన సర్వాత్మకత్వం సర్వవిలక్షణత్వం చావిరుద్ధముపదర్శితం భవతి। నారాయణానువాకం పురుషసూక్తాదికం చ స్మారితమ్। ఏతావతా విశిష్టం స్వరూపముక్తమ్? అథ సర్వశాఖాదిపఠిత-పురుషసూక్తాదిసిద్ధం శుభాశ్రయప్రకరణప్రపఞ్చితం చ విగ్రహతద్గుణాదికముచ్యతే। *తస్య యథా కప్యాసం

అప్రతిహతమైన సంకల్పముగలవాడు] అని ఉపనిషత్తులు చెప్పుతున్నవి. (5) సమస్తలోకానికీ ఏకైకకారణమైన నాయందే భక్తిని కలిగియుండవలెను. "**యతో వా ఇమాని భూతాని జాయన్తే, యేన జాతాని జీవన్తి, యత్ప్రయన్త్యభిసంవిశన్తి, తద్విజిజ్ఞాసస్వ, తద్బ్రహ్మేతి**" [తై.భృ.] [దేనినుండి ఈ జీవరాశులు సృష్టింపబడుతున్నవో, దేనిచే సృష్టింపబడిన ఇవి జీవించుచున్నవో, ప్రళయకాలంలో దేనిని ఇవి పొందుచున్నవో, అదియే బ్రహ్మమని తెలిసికొనుము.] "**కారణం తు ధ్యేయః**" [అథర్వశిఖ][కారణవస్తువే ధ్యానింపబడదగినది] అని ఉపనిషత్తులు జగత్కారణవస్తువునే ఉపాసించదగునని చెప్పుతున్నవి. కాని ఒక అండానికి కారణమైన బ్రహ్మ మొదలైనవారో, ఉపాదానకారణమాత్రమైన మూలప్రకృతి మొదలైనవో సమస్తలోకమునకు ఏకైకకారణం అనే మహత్త్వం పొందినవి కావుగనుక ఉపాసింపబడదగినవికావు. బ్రహ్మ, రుద్రుడు మొదలైనవారిని తనలోగల సమస్తలోకాలకీ ఉపాదానము, నిమిత్తము, సహకారి అనే మూడురకముల కారణమైన నారాయణుడు ఒక్కడే ఉపాసింపబడదగినవాడు అని భావం. (6,7) పరబ్రహ్మముగను, పురుషోత్తముడుగ ఉన్న నామీదనే భక్తిని కలిగి యుండవలెను. పరబ్రహ్మము అనుటచే ఇతడు సమస్తవస్తువులను వ్యాపించియున్నవాడు గనుక "సమస్తము ఇతడే" అని చెప్పదగినట్లు చాల పెద్దవానిగనున్నవాడు అని తెలుపబడుతున్నది. అట్లైనచో సమస్తపదార్థములలో ఉండేదోషములు ఇతడికి చేరును గదా! అని అనుమానం వస్తే, ఇతడు చేతనులనందరికంటెను, శ్రేష్ఠమైనవాడు హేయప్రత్యనీకుడు, గనుక, లోకంలోనున్న దోషాలు ఇతడిని స్పృశించలేవు అని చూపుతున్నది పురుషోత్తమశబ్దము. పరబ్రహ్మశబ్దంచేత "**నారాయణ పరంబ్రహ్మ**" అని చెప్పే నారాయణానువాకమున్ను, **పురుషోత్తమ**శబ్దంచేత పురుషసూక్తంకూడా చెప్పుతున్న పరమాత్మవస్తువు ఇతడే అని చూపబడుతున్నది. అందుచేత ఆయా శాఖలలో చెప్పబడిన సామాన్యశబ్దాలు పురుషోత్తముడు, నారాయణుడు అనబడే ఇతడినే చెప్పుతున్నవి అని తెలుపబడుతున్నది. ఈ రెండు శబ్దములు చాలా పెద్దవాడు ఇతడే అని చూపటంవలన ఇతడికంటే, పెద్దవాడు ఒకడున్నాడు అని చెప్పే శైవుల వ్యోమాతీతవాదం త్రోసిపుచ్చబడినది. ఈ రెండు శబ్దాలూ గుణములచేతకూడా అతిపెద్దవాడు ఇతడే అని చూపటంవలన నిర్గుణవాదమూ నిరసించ బడినది. ఇట్లా భక్తినిష్ఠులు ఉపాసించవలసిన కల్యాణగుణాలతో నున్న స్వరూపముయొక్క మహత్త్వాలు వివరించబడినవి. ఇక అన్ని వేదాలలోనూ చెప్పబడిన పురుషసూక్తము మొదలైన వాటినుండి స్పష్టమైనదీ, శుభాశ్రయమైన దివ్యమంగళవిగ్రహం, దాని గుణాలు, తిరువాభరణాలును, ఉపాసింపబడదగినవాడుగనుక వాటి మహత్త్వము తరువాత అనుభవించబడుతున్నది. (8) తామరరేకులవంటి పొడవైన విశాలమైన రెండు దివ్యనేత్రములుగల నాపైనే భక్తిని కలిగియుండవలెను. "**తస్య యథా కప్యాసం పుణ్డరీకమేవమక్షిణీ**" [ఛాం.1.6.7] [ఆ పరమాత్మకు సూర్యునిచే వికసింపచేయబడిన తామరలవంటి రెండు నేత్రములున్నవి]అని అంతరాదిత్యవిద్యాప్రకరణంలో తామరలవంటి నేత్రములుగల ఇతడే ఉపాసించబడ దగినవాడని ఉపనిషత్తు ఉద్ఘోషిస్తున్నది. దీనివలన ఎనిమిది నేత్రములుగల బ్రహ్మ, మూడు నేత్రములుగ రుద్రుడు,

**కారుణ్యసౌశీల్యసౌన్దర్యమాధుర్యగామ్భీర్యౌదార్యవాత్సల్యజలధౌ, అనాలోచిత విశేషాశేషలోకశరణ్యే,**

పుణ్డరీకమేవమక్షిణీ (ఛాం.1.6.7) ఇత్యాద్యుక్తపరత్వచిహ్నమాహ- **పుణ్డరీకదలామలాయతాక్ష** ఇతి। స్వచ్ఛేత్యాదినా *నీలతోయదమధ్యస్థా (నా) ఇత్యాదికమనుసంహితమ్। స్వచ్ఛత్వం మణిముకురసలిలకాచాదివద్వ్యవహితప్రకాశ ప్రతిబిమ్బాదియోగ్యః ప్రసాదవిశేషః। *దివి సూర్యసహస్రస్య (11.12) ఇత్యాది వక్ష్యమాణం *తమేవ భాన్తం(ముం.2.2.10)ఇత్యాదిశ్రుతిం చాభిప్రేత్యోక్తం **యుగపది**త్యాది। యద్వా, తేజఃప్రాచుర్యం ప్రతికూలైర్దుష్ప్రేక్షత్వం చాభిప్రేత్య **యుగపది**త్యాదికముక్తమ్। **లావణ్యే**త్యాదినా తు తస్యైవానుకూలభోగ్యత్వాకర్షకత్వాదికమభిప్రేతమ్। చక్షురానన్దజనకస్తేజోవిశేషో హి లావణ్యమ్। తత ఇదముచ్యతే-*లోచనైరనుజగ్ముస్తే తమాదృష్టిపథాత్పునః। మనోభిరనుజగ్ముశ్చ కృష్ణం ప్రీతిసమన్వితాః ॥ అతృప్తమనసామేవ తేషాంకేశవదర్శనే । క్షిప్రమన్తర్దధే శౌరిశ్చక్షుషాం ప్రియదర్శనః॥ (భా.స.2.26) *అమృతస్యేవ నాతృప్యన్ ప్రేక్షమాణా జనార్దనమ్। *నహి తస్మాన్మనః కశ్చిచ్చక్షుషీ వా

పన్నెండు నేత్రములుగల కుమారస్వామి మోక్షమును కోరువారిచేత ఉపాసించబడదగినవారు కారని తెలుస్తున్నది. (9) చాల స్పష్టమైన నీలమేఘమువంటి తిరుమేనిగల నాయందే భక్తికలిగియుండవలెను. "**నీలతోయదమధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా**" [తై.నా.11] [నీలమేఘములో నున్న మెరుపుతీగవలె ప్రకాశించే సర్వేశ్వరుడి తిరుమేని] అని నారాయణానువాకంలో ఈ దివ్యమంగళవిగ్రహము సమస్తమైన విద్యలలోనూ ఉపాసింపబడదగినదిగా ఎత్తుకొనబడినది. నీలమణి, అద్దము, జలము, ముత్యపుచిప్ప, మొదలైనవాటివలె కాంతిగలదియు, ఇతర పదార్థములను ప్రతిఫలింపజేయగలదిగానుండుటచే ఈ తిరుమేని స్వచ్ఛముగా నున్నది. అందువలననే 'నీలమేఘములోనున్న మెరుపుతీగ వంటిది' అని ఉభయవేదములలోను, '**శుగ్రుమ్ ఒళివట్టమ్ శూళ్న్దు శోతి పరన్దెఙ్గుమ్**- కాంతిగల మండలమనునది నాలుగప్రక్కలను చుట్టుముట్టి అన్ని దిక్కులలోను జ్యోతిస్సు వ్యాపించి" (పెరియా.తి.మొ.1.4.3) అని పెరియాళ్వారిచేత వర్ణింపబడినది, (10) ఒకే సమయంలో వెయ్యిమంది సూర్యులు ఉదయించినట్లగ నున్న జ్యోతిస్సుగల తిరుమేనిగల నాయందే భక్తిని కలిగియుండవలెను. "**ఆదిత్యవర్ణమ్**" అని పురుషసూక్తములోను, "**తమేవ భాన్తం అనుభాతి సర్వం, తస్య భాసా సర్వమిదం విభాతి**"[ముం.2.2.10] [కాంతిగల అతడిని అనుసరించియే కాంతులుగల సమస్తజ్యోతులును ప్రకాశించుచున్నవి] అని ముండకోప-నిషత్తులోనున్నూ, "**దివిసూర్యసహస్రస్య భవేద్యుగపదుత్థితా। యది భాస్సదృశీ సా స్యాద్భాసస్తస్య మహాత్మనః**" [11.12] [ఆకాశంలో ఒకే సమయంలో వెయ్యిమంది సూర్యులు ఉదయించినట్లుగ మహాత్ముడైన ఆ కృష్ణుని తేజస్సు ఉన్నది] అని భగవద్గీతలోనూ ఈ విషయం చెప్పబడిందిగదా! అందుచేత తిరుమేనియొక్క మిక్కిలి తేజస్సును, శత్రువులచే చూడబడలేని లక్షణమును తెలుపబడుచున్నది (11) లావణ్యామృతసముద్రమైన నాపైనే భక్తిని కలిగియుండవలెను దీనివలన అందరికన్నులును, మనసును ఆర్ద్రమగును, అనుకూలములకు పరమభోగ్యమైనది స్వామియొక్క తిరుమేని అని తెలుపబడుతున్నది. లావణ్యమనగా తిరుమేనియొక్క సముదాయ శోభ. అనగా, స్వామి విగ్రహములో ఏ అవయవమును చూచినను అది ఇతరావయవములతో చక్కగా తగినట్లుండి మొత్తముపైన చూడచక్కని విగ్రహము అనిపించటమే లావణ్యం. అంటే తిరుమేని అంతా వ్యాపించి, కంటికి మహానందమును కలిగించు తేజఃప్రవాహమే లావణ్యమని చెప్పబడును. "**లోచనైరనుజగ్ముస్తే తమాదృష్టిపథాత్ పునః। మనోభిరనుజగ్ముశ్చ కృష్ణమ్ ప్రీతిసమన్వితాః॥ అతృప్తమనసామేవం తేషాం కేశవదర్శనే। క్షిప్రమన్తర్దధే శౌరిశ్చక్షుషాంప్రియదర్శనః॥**" [భార.సభా.2.26] [కృష్ణునిపై ప్రేమగలవారి చూపు అతడు మరలువరకును నేత్రములతో అతడిని అనుసరించుచునేయుండును. (కనపడకపోయిన తరువాత కూడ ) మనసుచేతను, అతడిని అనుసరింతురు. చాల ప్రియమైన దృశ్యముగల కృష్ణుడు ఈ విధముగా అతడిని చూచుటయందు తృప్తిని పొందని మనసుగల వారియొక్క నేత్రములకు అంతలోనే కనబడకపోయినాడు] అను లావణ్యంవలన పడేపాట్లు

**సర్వస్వామిని తైలధారావదవిచ్ఛేదేన నివిష్టమనా భవ। తదేవ విశినష్టి-మద్భక్తః-అత్యర్థమత్ప్రియత్వేన**

నరోత్తమాత్। నరశ్శక్నోత్యపాక్రష్టుమతిక్రాన్తేఽపి రాఘవే॥ (రా.అ. 17.15) ఇతి। బాహూనాముదారత్వ మౌర్జిత్యమభిమత-ఫలప్రదత్వం చ। యత్ర రూపాన్తరం న విశిష్టం, తత్ర వక్తుర్వసుదేవనన్దనస్య రూపం వివక్షితమ్; తచ్చ సర్వావతారోప-లక్షణమ్। చతుర్భుజత్వం భగవతః కృష్ణస్య పరరూపస్య సాంసిద్ధికమ్; ద్విభుజత్వం సహస్రభుజత్వాదికం చామార్యమిత్యాశయేనోక్తమ్ **చతుర్బాహో**వితి। అథవాఽపి చతుర్భుజం భుజైశ్చతుర్భిస్సముపేతమేతద్రూపమ్ విశిష్టం దివి సంస్థితం చ। భూమౌ గతం పూజయతాప్రమేయం సదా హి తస్మిన్నివసామి దేవాః॥ (భా.మౌ.5.34) ఇత్యాదికమిహభావ్యమ్। శ్రుత్యాదిప్రసిద్ధం దివ్యామ్బరయోగమాహ-**అత్యుజ్జ్వలే**తి। మూర్ధాదిపాదాన్తదివ్యావయవగత సమస్తాభరణవర్గోపలక్షణతయా కిరీటాద్యుక్తిః। *ధ్యేయస్సదా ఇత్యుపక్రమ్య *కేయూరవాన్ *మకరకుణ్డలవాన్ కిరీటీ (నార.62.17)ఇత్యాదికమాహ ద్రష్టవ్యమ్। అపారేత్యాదినా సౌలభ్యోపయోగినోఽమితాస్సున్దరత్వాదిమిశ్రా- స్సమాశ్రయ-

ఇతిహాసాలలో వర్ణించబడినాయిగదా! (12) చాలఔదార్యముగల గుండ్రని, బలిష్ఠములైన పొడవైన నాలుగు భుజములుగల నాపైననే భక్తిని కలిగియుండవలెను. "**చతుర్ణాం పురుషార్థానాం దాతా దేవః చతుర్భుజః**" [నాలుగు భుజములుగల నారాయణుడు నాలుగుపురుషార్థములను ప్రసాదించువాడు] అని చెప్పినట్లు నాలుగు పురుషార్థాలను ప్రసాదించటానికే ఇతడు నాలుగు శ్రీహస్తములను గలిగియున్నాడని ప్రసిద్ధి. ఈ శ్రీహస్తములు గుండ్రముగా బలముగా, పొడవుగా నుండి చాల ఉదారములైనవిగనుక ఇతడు ఆశ్రితుల విరోధులను పోగొట్టి, మోక్షముతోబాటు సమస్తఫలములను ప్రసాదించువాడు అని స్పష్టమగుచున్నది. కొన్ని సమయములలో రెండు శ్రీహస్తములతో విశ్వరూపమును చూపునపుడు వేయిశ్రీహస్తములతో నున్నను, కృష్ణునికి పరరూపమునకువలె నాలుగు శ్రీహస్తములతో నుండుటయే సహజము. "**అథవాపి చతుర్భుజమ్**" అనిన్నీ, "**భుజైశ్చతుర్భిస్సముపేత-మేతద్రూపం విశిష్టం దివిసంస్థితం చ। భూమౌ గతం పూజయతాప్రమేయం సదా హి తస్మిన్ నివసామి దేవాః॥**" [భార.మౌసల.5.34][నాలుగు శ్రీహస్తములతోకూడి భూమిపైనున్న ఈరూపమే పరమపదమందును ఉన్నది. దేవతలారా! ఇంత అని చెప్పుటకు అలవిగాని ఈ రూపమును ఆరాధించుడు. నేను అందు సర్వదాయున్నాను] అని చెప్పబడినది గదా! (13) బాగాప్రకాశించే పీతాంబరం గల నా యందే భక్తిని కలిగియుండుడు. "**మాహారజనం వాసః**" అని శ్రుతిలోనును, వేయికిమించిన ఇతిహాసపురాణముల లోను పరమాత్మ పీతాంబరుడని తెలుపబడినది గదా! (14) దోషములులేని కిరీటము, మకరకుండలములుహారము భుజకీర్తులు, కంకణములు మొదలైన లెక్కకుమించిన దివ్యాభరణములచేత అలంకరించబడిన నాపైననే భక్తిని కలిగియుండవలెను. శ్రీపాదములనుండి కిరీటమువరకును లెక్కలేనన్ని తిరువాభరణములచే అలంకరించబడినందున ఇతడే సర్వలోకచక్రవర్తి అని తెలియు చున్నది. అటువంటి ఇతడిపై భక్తిని కలిగియుంటేనే శిరోభూతమైన ప్రయోజనము లభించునని స్పష్టమగుచున్నది. అందుచేతనే "**ధ్యేయస్సదా సవితృమణ్డలమధ్యవర్తీః, నారాయణ స్సరసిజాసనసన్నివిష్టః। కేయూరవాన్ మకరకుణ్డలవాన్ కిరీటీ హారీ హిరణ్మయవపుః ధృతశంఖచక్రః॥** [నారసింహపురాణం 62.17] [భుజకీర్తులు గలవాడును మకరముకుండలములు ధరించినవాడును, కిరీటమును హారమునుగలవాడును,స్వర్ణమయమైన తిరుమేనిగలవాడును శంఖచక్రములను ధరించినవాడును తామరపుష్పమందు ఆసీనుడైయున్న నారాయణుడు సూర్యమండలము మధ్యలో ఎల్లప్పుడు ధ్యానింపదగినవాడు అని చెప్పబడింది. (15) అనంతమైన కారుణ్యము, సౌశీల్యము, సౌందర్యము, మాధుర్యము, గాంభీర్యముగల మనసుగలవాడు. ఔదార్యము, వాత్సల్యము మొదలైన గుణములకు మహోదధియైన నాపై భక్తిని కలిగి ప్రవర్తించవలెను. కరుణ, సౌశీల్యము, వాత్సల్యము సౌలభ్యము మొదలైన ఆత్మగుణాలు ఈతడిని ఆశ్రయించుటకు సులభమైనవాడని చూపుతున్నాయి. గాంభీర్యము, ఔదార్యము మొదలైన ఆత్మగుణాలు- ఆశ్రితులరుచిని తెలిసికొనివారికి అన్నిఫలాలనీ ప్రసాదించగలడని చూపుతున్నాయి. సౌందర్యం, మాధుర్యంవంటి దివ్యవిగ్రహగుణాలు ఇతడు ఉపాసించటానికి అతి ప్రియమైనవాడు అని తెలుస్తున్నది.

**యుక్తో మన్మనా భవేత్యర్థః। పునరపి విశినష్టి-మద్యాజీ-అనవధికాతిశయప్రియమదనుభవకారిత మద్యజనపరో భవ। యజనం నామ పరిపూర్ణశేషవృత్తిః। ఔపచారిక సాంస్పర్శికాభ్యవహారికాది-**

ణీయత్వేఽత్యన్తాపేక్షితాస్స్వరూపరూపయోర్గుణా ఉక్తాః। *సర్వలోకశరణ్యాయ (రా.యు.17) *సుదుష్టో- వాప్యదుష్టో వా(రా.యు.18) విభీషణో వా సుగ్రీవ యది వా రావణస్స్వయం (రా.యు.18.37) ఇత్యాదిక మనుసన్ధాయ కారుణ్యాది ఫలితమాహ- **అనాలోచితేతి**। ఆశ్రితసంరక్షణం స్వలాభం మత్వా ప్రవర్తత ఇత్యభిప్రాయేణోక్తం - **సర్వస్వామినీతి**। *కృష్ణస్య హి కృతే భూతమిదం విశ్వం చరాచరం (భా.సభా.42.23) ఇత్యుక్తమ్। *నిదిధ్యాసితవ్యః (బృ.6.5.6) *ధ్యాయీత (ముం.2.2.6) *ధ్రువా స్మృతిః (ఛాం.7.26.2) *ఆవృత్తిరసకృదుపదేశాత్ (బ్ర.సూ.4.1.1) ఇత్యాద్యనుసన్ధానేన మనశ్శబ్దస్యాత్ర ధ్యానాఖ్యమనోవృత్తివిశేషవిషయతామాహ-**తైలధారేతి**। *మయ్యేవ మన ఆధత్స్వేతి(12.8) వక్ష్యతే। తత్ర *మామేవైష్యసీతి సాధ్యగతావధారణాత్సాధనేఽప్యవధారణం వివక్షితమితి గమ్యతే। తే చానన్యమనస్త్వాదికం సిద్ధమ్। తతశ్చ తైలధారాదివదవిచ్ఛేదోపి ఫలిత ఇతి భావః। *యమేవైష వృణుతే తేన లభ్యః (కఠ.2.23) ఇతి శ్రుత్యుపబృంహణతామభిప్రేత్యాహ-**తదేవేతి** । భక్తేరపి జ్ఞానవిశేషరూపత్వాద్విశేషకత్వముపపద్యత

ఇటువంటి అసంఖ్యేయమైన గుణములుగల ఇతడిపైననే భక్తిని కలిగియుండాలని చెప్పకనే తెలుస్తున్నది. (16) గొప్పవాడు, తక్కువవాడు అనే భేదాన్ని లెక్కచేయకనే లోకానికంతటికీ శరణ్యుడుగానున్న నాపైననే భక్తిని కలిగి ఉండాలి. కారుణ్యం మొదలైన వెనుకచెప్పిన గుణాలుండి సర్వేశ్వరుడికి ఈ మహత్త్వం సిద్ధించింది. "**నివేదయత మాం క్షిప్రం విభీషణముపస్థితమ్। సర్వలోకశరణ్యాయ రాఘవాయ మహాత్మనే॥**" [రా.యు. 17.15] [లోకులందరి వల్లనూ శరణుపొందదగినవాడై, సకలకల్యాణగుణాభిరాముడైన శ్రీరాముడికొఱకు వచ్చి శరణుపొందిన విభీషణుడనే పేరుగల నన్ను తొందరగా తెలియచేయండి] "**సుదుష్టోవాప్యదుష్టోవా కిమేష రజనీచరః। ఈదృశం వ్యసనం ప్రాప్తం భ్రాతరం యః పరిత్యజేత్॥**"[రా,యు. 18.5] [చాలా దోషంతో ఉన్నా దోషం లేనివాడైనా ఎవడు ఈ రాక్షసుడు ఈ విధమైన దుఃఖాన్ని పొందిన సోదరుడిని పూర్తిగా వదలివేసినాడో, అట్టివాడివలన ఏమి ప్రయోజనం? అటువంటి ఈ విభీషణుడు నన్నేకదా వదలలేదు]"**ఆనయైనం హరిశ్రేష్ఠ! దత్తమస్యాభయం మయా। విభీషణో వా సుగ్రీవ! యది వా రావణః స్వయమ్॥**" [రా.యు. 18.34] [ఓ వానర రాజా! నాచేత ఈ విభీషణుడికి అభయం ఇయ్యబడింది, సుగ్రీవా విభీషణుడైనా, రావణుడైనాసరే ఇతడినిపిలుచుకొని రండి] మొదలైన ప్రమాణాలు ఇక్కడ అనుసంధించుకొనదగినవి. (17) సర్వస్వామియై నాపైననే భక్తిని కలిగియుండవలెను చేతనులందరూ ఇతడికి సొత్తు గనుకనూ, ఇతడికి వారందరూ తనసొత్తుగనుకనూ, వీరు అనుష్ఠించే భక్తియోగానికి ఇతడే పూర్తిని కలగజేసి, తనను పొందేటట్లుగాచేస్తాడని భావం. '**కృష్ణస్య హి కృతే భూతమిదం విశ్వం చరాచరమ్**" [భార.సభా. 42.23][ చేతనాచేతనములతో నిండిన ఈ లోకం కృష్ణుడికోసమే ఏర్పడిందిగదా!] అనే ప్రమాణం ఇక్కడ అనుసంధించదగినది. ఈ విధంగా, ఈ 17 మహత్త్వములను గల రూపగుణవిభూతులతో చేరియున్న స్వరూపం ఇక్కడున్న ఆరు మచ్ఛబ్దాలతో యథోచితంగా చెప్పబడుతున్నది. (**మన్మనా భవ**) అనే పదసముచ్చయంతో "ఇటువంటి నాపైన తైలధారవలె విచ్ఛేదం లేకుండామనసును ఉంచవలెను" అని అంటున్నాడు. "**ద్రష్టవ్యః. ..నిదిధ్యాసితవ్యః**"[బృ. 3.5.6][(పరమాత్మ) ప్రత్యక్షంగా కనబడినట్లుగా ధ్యానించదగిన వాడు] "**ధ్యాయీత**" [ముం. 2.2.2][ పరమాత్మను ధ్యానించవలెను] "**సత్త్వశుద్ధౌ ధ్రువా స్మృతిః**"[ఛాం. 6.26.2] [మనస్సు శుద్ధి పొందగనే (పరమాత్మవిషయంలో) స్థిరమైన తలంపు అనే ధ్యానం కలుగుతున్నది], "**ఆవృత్తిరసకృదుపదేశాత్**" [బ్ర.సూ. 4.1.1][(పరమాత్మవిషయమైన వేదనం (అనబడే జ్ఞానం) అనేకసారులు చేయబడవలెను. (దానినే ధ్యానమనీ, ఉపాసనం అనీ, శ్రుతి) ఉపదేశించటంవలన.] అనే ప్రమాణాలనుండి ధ్యానరూపమైన జ్ఞానమే మోక్షసాధనమని తెలుస్తున్నది. ఈ విషయాన్నే కృష్ణుడుకూడా మున్ముందు "**మయ్యేవ మన ఆధత్స్వ**" [12.8] [నాయందు మనసును సమాధిదశలో స్థిరముగా నిలపి] అని ఏకారాన్ని చేర్చి చెప్పబోతున్నాడు. ఇక్కడకూడా

**సకలభోగప్రదానరూపో హి యాగః। యథా మదనుభవజనితనిరవధికాతిశయప్రీతికారితమద్యజనపరో భవసి, తథా మన్మనా భవేత్యుక్తం భవతి। పునరపి తదేవ విశినష్టి- మాం నమస్కురు-అనవధికాతిశయ-ప్రియమదనుభవకారితాశేషశేషవృత్తావపర్యవస్యన్ మయి అత్యన్తం (అన్తరాత్మని) అతిమాత్ర ప్రహ్వీభావ-**

---

ఇత్యభిప్రాయేణాహ-**అత్యర్థే**తి। స్వతంత్రార్థాన్తరవిధానశఙ్కానిరాసాయాహ-**పునరపీ**తి। భక్తిస్వరూపవిశేషనిష్కర్షపరత్వా-త్తదసాధారణశాస్త్రవిశేషప్రతిపాదితపూజావిశేషపరోఽయం యజనశబ్ద ఇత్యభిప్రాయేణాహ-**యజనం నామే**తి। శేషవృత్తిః కైఙ్కర్యమ్ । ఇదం చ *పత్రం పుష్పమ్(26) ఇత్యాదినా ప్రదర్శితస్య భగవచ్ఛాస్త్రప్రపఞ్చితస్య సంగ్రహశాసనమ్। అతోఽత్ర యజిర్దర్శపూర్ణమాసాదివిషయ ఇతి న భ్రమితవ్యమ్। *యజ దేవపూజాయామిత్యేవ చ పఠ్యతే। *దేవతాముద్దిశ్య ద్రవ్యత్యాగో యాగః ఇతి చాహుః।అగ్నిహోత్రాదివ్యతిరిక్తేష్వపి పఞ్చమహాయజ్ఞాదిషు యజిర్నిరూఢః। అన్యత్రాపి *కృష్ణో వాక్యైరిజ్యతే సంమృశానైః (భా.అను.28.6) ఇత్యాదయః ప్రయోగాః । అతోఽత్ర భగవచ్ఛాస్త్రాదిప్రపఞ్చితవిషయోఽయం

---

"మామేవ ఏష్యసి" అని సాధ్యంలో ఏకారాన్ని చేర్చి చెప్పుతున్నాడు. కనుక, సాధనాన్ని చెప్పే "మన్మనా భవ" ఇత్యాది వాక్యాలలోకూడా "సర్వం వాక్యం సావధారణమ్" [ అన్ని వాక్యాలూ సామాన్యంగా ఏకారంచేర్చబడినవే] అన్నట్లు ఏకారం ఉన్నదని భావించాలి. ఈ విధంగా నామీదనే నీ మనస్సును పెట్టు అని చెప్పినట్లు తెలుతున్నది. దీనివలన ఎల్లప్పుడును వేరైన దేనిమీదనూ మనస్సు పోకుండచూసుకొనాలని తెలుతున్నది. అందుకనే "తైలధారవలె నాపైనే మనసును (విచ్ఛేదంలేకుండా) ఉంచవలెను అని చెప్పుతున్నట్లు తరువాత చూపుతున్నాడు- (మద్భక్తః భవ)నామీద ప్రీతికలిగియుండేవాడిగా నువ్వుకావాలి. ధ్యానమనేది విచ్ఛేదంలేని స్మృతిసంతానరూపమైన జ్ఞానం. అందులో ప్రేమకలిస్తే అది భక్తి అవుతున్నది. ఇట్లా నామీద చాలాప్రేమగలవాడివై, మనస్సుతో నన్నే ధ్యానం చేయుము అని చెప్పినట్లైనది. వేదాంతాల్లో జ్ఞానం, వేదనం, ఉపాసనం అనే శబ్దాలతో చెప్పబడినప్పటికీ, భక్తిశబ్దంతో ఈసాధనం చెప్పబడలేదే? అంటే, "నాయమాత్మా ప్రవచనేన లభ్యః నమేధయా నబహునా శ్రుతేన। యమేవైష వృణుతే తేన లభ్యః తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్॥"[ముం. 3. 2. 3][ఈ పరమాత్మ కేవల శ్రవణమనన ధ్యానాలవలన పొందబడేవాడు కాడు. ఎవడిని ఈ పరమాత్మ వరిస్తున్నాడో, అతడివలననే ఈయన పొందబడగలడు. అతడికే ఈ పరమాత్మ తన స్వరూపరూపాలను దర్శింపజేస్తున్నాడు. ] అనే ఉపనిషద్వాక్యంనుండి మోక్షసాధనమైన ధ్యానం భక్తిరూపంగానే ఉన్నదని స్పష్టమైంది. ఎలా అంటే, ఎవడు ఈ పరమాత్మకి చాలా ప్రియమైనవాడో అతడే ఇతడిచేత వరింపబడదగిన వాడు. ఏ జీవుడికి ఈ పరమాత్మ అతిప్రియమైనవాడో అతడే ఈ పరమాత్మకి చాలా ప్రియమైనవాడు అన్నది చెప్పకనే తెలుస్తున్నది. కనుక, మోక్షసాధనమైన ధ్యానం భక్తిరూపమైనదని ఈ శ్రుతినుండి స్పష్టమౌతున్నది. "మద్భక్తః" అని ఈ శ్రుతినే ఉపబృంహణం చేస్తున్నాడు. ఈ భక్తిరూపమైన ధ్యానం తన ఆరాధనంగా పరిణమించవలెను అని చూపుతున్నాడు తరువాత. (మద్యాజీ భవ) నన్ను ఆరాధించేవాడవు కావలెను. అంతులేనిప్రీతితో నన్ను ధ్యానంచేస్తే నన్ను ఆరాధించటంలో అభినివేశంచెందకుండా ఉండలేనివాడవుతావు అని భావం. "యజ-దేవపూజాయామ్" అని ధాతువుగనుక, ఇక్కడ సాధనభక్తిస్వరూపాన్ని నిష్కర్షించే ప్రకరణానుసారంగా దేవదేవుడైన ఇతడిని పాంచరాత్రం మొదలైన శాస్త్రాలలో చెప్పినప్రకారం ప్రత్యక్షంగా ఆ దేవదేవుడినే ఆరాధించటాన్ని చూపుతున్నది. కనుక, ఇంద్రాదులకు అంతర్యామిగా ఇతడిని ఆరాధించేయాగాలను ఇక్కడచెప్పటం కుదరదు. ఇక్కడచెప్పబడే యాగమనేది పరిపూర్ణ-శేషవృత్తి అనే కైంకర్యం. "పత్రం పుష్పం ఫలం తోయం"[9. 26] మొదలైనవాటిలోను, ఈ గీతలోకూడా, ఈ తిరువారాధనం తెలుపబడింది. యాగశబ్దంచేత ప్రసిద్ధిచెందిన అగ్నిహోత్రాదులకంటె భిన్నమైన పంచ మహాయజ్ఞాలు యాగములు అని చెప్పబడటంచేతను, "దేవతాం ఉద్దిశ్య ద్రవ్యత్యాగో యాగః" [ఒక దేవతని ఉద్దేశించి ఒక ద్రవ్యాన్ని సమర్పించటాన్ని యాగము]అని యాగలక్షణం చెప్పబడుతున్నదిగనుకను, "కృష్ణో వాక్యైరిజ్యతే

**వ్యవసాయం కురు। మత్పరాయణః-అహమేవ పరమయనం యస్యాసౌ మత్పరాయణః, మయా వినాఽఽత్మధారణసంభావనయా మదాశ్రయ ఇత్యర్థః। ఏవమాత్మానం యుక్త్వా మత్పరాయణస్త్వమేవ-మనవధికాతిశయప్రీత్యా మదనుభవసమర్థ మనః ప్రాప్య మామేవైష్యసి । ఆత్మశబ్దో హ్యత్ర మనోవిషయః। ఏవంరూపేణ మనసా మాం ధ్యాత్వా మామనుభూయ మామిష్ట్వా మాం నమస్కృత్య మత్పరాయణో**

యజిరిత్యభిప్రాయేణాహ-**ఔపచారికే**తి। ఔపచారికాః నీరాజనాదయః; సాంస్పర్శికాః-స్రక్చన్దనాదయః; ఆదిశబ్దేన సాందృష్టికదీపాదిగ్రహణమ్। *మద్యాజీత్యనేన బాహ్యక్రియాపరేణ మన్మనస్త్వం కథం విశేష్యత ఇత్యత్రాహ-**అథే**తి। పునరపీత్యాద్యపి పూర్వవత్. పూర్వోక్తాదధికరూపత్వం దర్శయితుమ్ అపర్యవస్యన్నిత్యన్తముక్తమ్. అత్యన్తశబ్దేన దాస్యస్య స్వరూపప్రాప్తతా వివక్షితా । అతిమాత్రశబ్దేన తస్య నిరతిశయభోగరూపత్వం సూచితమ్ । త్రివిధప్రణతిసంగ్రహాయ ణమధాతుస్వరూపనిరూపణేన ప్రహ్వీభావశబ్దః । *ప్రేక్షావతః ప్రవృత్తిర్యా ప్రహ్వీభావాత్మికా స్వతః। ఉత్కృష్టం పరముద్దిశ్య తన్నమః పరిగీయతే॥(అహి.52.10) ఇతి హి నమశ్శబ్దో వివృతః। జ్ఞానవిశేషకత్వవ్యక్త్యర్థం **వ్యవసాయ**శబ్దః । పరాయణః ఇత్యత్ర పరశ్శబ్దవిశేషణసామర్థ్యాదవధారణం వివక్షితమిత్యభిప్రాయేణ **అహమేవే**త్యుక్తమ్। ఫలితమాహ- **మయా వినే**తి।

---

**సంమృశానైః**" [భార.అను.28.6] [కృష్ణుడు అతడిని శ్లాఘించే వాక్యములతో ఆరాధింపబడుతున్నాడు] ఇత్యాది స్థలాలలో చెప్పిన మాటలతో స్తుతించటం వాక్యయజ్ఞం అని చెప్పబడటంచేతను, పాంచరాత్రాదిశాస్త్రాలలో చెప్పినవిధిలో ఆరాధించటంకూడా యజ్ఞమని చెప్పటంలో దోషంలేదు. అంటే (1) ఔపచారికం అనబడే కుంభహారతి మొదలైన ఉపచారాలను సమర్పించటం, (2) సాంస్పర్శికం అనబడే ధరించటానికి మాలలు, చందనం మొదలైనవాటిని సమర్పించటం, (3) ఆభ్యవహారికం అనబడే తినటానికి మధురమైన వంటకం, తిరుప్పణియారం మొదలైనవాటిని సమర్పించటం, (4) సాందృష్టికం అనబడే కనబడటానికి చక్కని దీపాదులను సమర్పించటం మొదలైన అన్నివిధాలైన భోగాలను ప్రసాదించే పరిపూర్ణమైన తిరువారాధనమే యాగశబ్దానికి ముఖ్యార్థమని భావం. (**మద్భక్తో మద్యాజీ మన్మనా భవ**) నన్ను అనుభవించటంవలన అంతులేని ప్రేమచేత కలిగిన నా తిరువారాధనంలోనే అభినివేశంచెందిన వాడుగా అయేటట్లు మనసుని త్రిప్పటం అన్నది మొత్తంమీద తాత్పర్యం. దీనివలన, "యాగమనబడే బాహ్యక్రియ (బయటికి తెలిసేటట్లు చేయటం) అనే ఆరాధనం మనసుని పెట్టటం అనే మనోవృత్తికి విశేషణం ఎలా అవుతుంది?" అనే సందేహంకూడా తొలగించబడింది. మరొకసారి, దీనికంటే ఒక విశేషాన్ని చెప్తున్నాడు – (**మాం నమస్కురు**) అంతులేని మధురమైన విశేషాన్నిగల నా అనుభవంచేత కలిగిన వర్ణించటానికి అసాధ్యమైన ప్రేమచేత కలిగిన సమస్తకైంకర్యములను చెయ్యటంతో ఆగకుండా, నామీద నీస్వరూపానికి తగినదీ, మహాప్రీతికరమైన (మనోవాక్కాయములచేత) నమస్కరించటానికి నిశ్చయించుకొనుము. "**ణమ ప్రహ్వీభావే**" అనే ధాతువునుండి వచ్చిన నమస్కారశబ్దం ఇక్కడ మనోవాక్కాయాలు మూడింటితో నమస్కారం చేయటాన్ని చెప్పుతున్నది. "**ప్రేక్షావతః ప్రవృత్తిర్యా ప్రహ్వీభావాత్మికా స్వతః। ఉత్కృష్టం పరముద్దిశ్య తన్నమః పరిగీయతే॥**" [అహిర్బుధ్న్య సంహిత.52.10] [మహాజ్ఞానియైనవాడొకడు గొప్పవాడయిన వేరొకరిని గురించి చేసిన నమస్కరించటమనే క్రియ ఏదైతే ఉన్నదో అది నమః అనబడుతున్నది.] అనిగదా నమశ్శబ్దం వివరించబడి యున్నది. "**మన్మనా భవ**" అని చెప్పబడిన జ్ఞానవిశేషాన్ని చెప్పుతున్నది గనుక ఈ నమస్కారశబ్దం నమస్కరించట మనే నిశ్చయాన్ని చెప్పినట్లు అర్థం గ్రహించబడింది.

ఇక శ్లోకం ఉత్తరార్ధంచేత పూర్వార్ధంలో చెప్పబడిన సాధనాన్ని అనువదిస్తూ, ఆ సాధనంవలన లభించే ప్రయోజనాన్ని చూపుతున్నాడు. (**మత్పరాయణః**) నన్నే శ్రేష్ఠతమమైన ప్రాప్యంగా భావించినవాడు, "ఎవరికి నేనే ఉత్తమమైన అయనమో (ప్రాప్యమో) అతడు మత్పరాయణుడు" అని వ్యుత్పత్తి. నన్ను విశ్లేషించి ప్రాణాలు నిలిచి బ్రతకటమే సాధ్యంకానంతగా నన్ను ఆశ్రయించినవాడు అని భావం. "**నారాయణం...పరాయణమ్**' అని

**మామేవ ప్రాప్యసీత్యర్థః। తదేవం లౌకికాని శరీరధారణార్థాని వైదికాని చ నిత్యనైమిత్తికాని కర్మాణి మత్ప్రీతయే మచ్ఛేషతైకరసో మయైవ కారిత ఇతి కుర్వన్ సతతం మత్కీర్తనయతననమస్కారాదికాన్ ప్రీత్యా కుర్వాణో మన్నియామ్యం నిఖిలజగన్మచ్ఛేషతైకరసమితి చానుసన్ధానోత్యర్థప్రియమద్గుణగణం**

ఏషైవ భక్తేః పరమా కాష్ఠా ప్రాప్తేరవ్యవహితపూర్వభావినీతి ఫలాభిలాషజ్ఞాపనార్థప్రదర్శనం **మనః ప్రాప్యేతి**। యుజిరత్ర యోగార్థస్సమాధ్యర్థో వా। *మన్మనా భవ ఇత్యుక్తార్థపరత్వమ్। *ఏవమాత్మానమిత్యనువాదేన ప్రతీయత ఇత్యభిప్రాయేణాహ-**ఆత్మశబ్దో హీతి**॥ మనసోఽత్ర నిర్దేశో ధ్యానాదికరణత్వేనేతి ప్రదర్శయన్ శ్లోకస్య పిణ్డితార్థమాహ-**ఏవంరూపేణేతి**। నిరతిశయప్రీతిమతేత్యర్థః। ధ్యానాదికం *మద్భక్త ఇతి విశేషణాద్భోగరూపమిత్యభిప్రాయేణ **మామనుభూయే**త్యుక్తమ్। అథ సుఖగ్రహణాయాధ్యాయాప్రధానార్థభూతసాఙ్గోపాఙ్గఫలశిరస్క-భక్తిస్వరూపం సంక్షేపేణ నిష్కృష్య వదన్నుపసంహరతి **-తదేవ**మితి। తత్-తస్మాదిత్యర్థః; తవ దుఃఖబహుళసంసారసాగరపతితత్వాత్, మమ చ పరత్వసౌలభ్యాదియుక్తస్య సమస్తదుఃఖసాగరోత్తరేణసాంయాత్రికత్వాత్, ఉపాయస్య చాత్యన్తసుకరత్వాదిగుణయుక్తత్వాదిత్యర్థః। **ఏవ**మితి-పూర్వ-గ్రన్థైరుక్తప్రకారేణేత్యర్థః। లౌకికానీత్యాది కుర్వన్నిత్యన్తం *యత్కరోషి ఇత్యాదేరర్థః; మన్నియామ్యమిత్యాదికం మయా తతమిత్యాదేరభిప్రేతకథనమ్; **అత్యర్థప్రియమద్గుణగణ**మితి *సమోఽహమ్, *పత్రం పుష్పమ్ ఇత్యాదేరర్థః। గుణానుసన్ధానాద్భక్తేః పురుషసాధ్యత్వం యుజ్యత ఇత్యభిప్రాయేణాహ- **మద్గుణగణం చానుసన్ధాయాహరహరుక్తలక్షణ**

---

ఉపనిషత్తు చెప్పినదానిని వివరిస్తున్నాడు. ఈ శబ్దంచేత సాధనభక్తి అనేది, విశ్లేషిస్తే ప్రాణాలు నిలవవన్నంతగా నున్న స్వయంప్రయోజనభక్తిగా పరిణమించాలనే సర్వేశ్వరుడి మనోగతం అని తెలుస్తున్నది. (ఏవ మాత్మానం యుక్త్వా) ఈ విధంగా అంతులేనివిశేషప్రేమతో నన్ను అనుభవించగల మనసుని పొంది, (యుక్త్వా) 'యుజి' ధాతువనేదానికి యోగం(చేరుట), ధ్యానం అనబడే ఈ రెండుఅర్థాలు ఉన్నప్పటికీ, వెనుక చెప్పినట్లు స్వయంప్రయోజనభక్తిని ఇతడు పొందటమే సర్వేశ్వరుడి మనోగతం గనుక ఇక్కడ "ధ్యానం" అనేఅర్థంకాకుండా "పొందటం" అనే అర్థంలో చెప్పబడుతున్నది అనే గ్రహించవలెను. ఆత్మశబ్దం "మన్మనా భవ" అనే పదాన్ననుసరించి మనసుని చెప్పుతున్నది. (మామేవ ఏష్యసి) ఇటువంటి స్వయంప్రయోజనభక్తిగలవాడివిగా నువ్వు ఉన్నట్లైతే దానివలననే నన్ను పొందుతావు. వెనుక చెప్పిన అంతులేని ప్రేమగల మనసుతో నన్ను ధ్యానించి, నన్ను అనుభవించి, నన్ను తిరువారాధించి నాకు నమస్కరించి, నన్నే పరమప్రాప్యంగా గలవాడివై నన్నే పొందుతావు అన్నది ఈ శ్లోకానికి తాత్పర్యార్థం.

ఇక ఈ అధ్యాయానికి తాత్పర్యార్థం – నువ్వు దుఃఖంతో నిండిపోయిన సంసారసాగరంలో మునిగినావు గనుకనూ, పరత్వం సౌలభ్యం మొదలైన గుణములుగల నేను సమస్తదుఃఖసాగరంనుండి చేతనులను ఒడ్డుకి చేర్చి, సరియైన మార్గంలో నడిపించేవాడిని గనుకనూ, ఉపాయమనే భక్తియోగమూ చేయటానికి అతిసులభమైనది అనిన్నీ చెప్పబడే మహత్త్వంగలదిగనుకనూ, నాచేత 'యత్కరోషి'(9.27) అనే శ్లోకంలో చెప్పబడినట్లు ఈ శరీరం ప్రాణాలను నిలబెట్టుకొనటానికి చెయ్యవలసిన లౌకికకర్మలనూ, వేదశాస్త్రాలలో విధించబడిన నిత్యనైమిత్తికకర్మలనూ, నాకు శేషంగా ఉండటాన్నే స్వభావంగా గలవాడివై, నా సంతోషంకొఱకే నాచేతనే చేయించబడినది అనే భావనతో చేయవలెను. అంతేకాక, "సతతం కీర్తయన్తః"(9.14) అని చెప్పబడినపద్ధతిలో నా విషయమైన సంకీర్తనం, అర్చనం మొదలైన ప్రయత్నాలు, నమస్కారాదికార్యాలను ప్రీతితో చేయవలెను. "మయా తతమ్"(9.4) అని చెప్పబడినట్లు నాచేత నియమించబడే సమస్తలోకమూ నాకు సహజమైన శేషమని అనుసంధించేవాడివై "సమోహం సర్వభూతేషు"(9.29), "పత్రం పుష్పమ్"(9.26) మొదలైనవాటిలో చెప్పబడినట్లు మహాప్రియమైన నాయొక్క గుణగణాలను అనుసంధించేవాడవై "మన్మనా భవ"(9.34) అని ఇక్కడనూ, "ఇతి

**చానుసన్ధాయాహరహరుక్తలక్షణమిదముపాసనముపాదదానో మామేవ ప్రాప్స్యసి ॥ 34 ॥**

**॥ ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శ్రీమద్గీతాభాష్యే నవమోఽధ్యాయః॥ 9 ॥**

---

**మిదముపాసనముపాదాన** ఇతి । *ఇతి మత్వా భజన్తే మామిత్యాదికమన్త్రానుసంహితమ్। **అహరహరి**త్యాదికం *మన్మనాః ఇత్యాదేర్వివక్షితమ్। ఆప్రయాణత్వసిద్ధ్యర్థం **అహరహరి**త్యాద్యుక్తమ్। **ఉక్తలక్షణ**మితి- అనన్యప్రయోజననమస్కారాది ప్రేరకమదేకధారకత్వదశాపర్యన్తనిరతిశయప్రీతిరూపమిత్యర్థః॥ 34 ॥

ఇతి శ్రీమద్భగవద్గీతాభాష్యటీకాయాం తాత్పర్యచన్ద్రికాయాం నవమోఽధ్యాయః॥

---

**మత్వా భజన్తే మామ్**"(10.8) అని తరువాతి అధ్యాయంలో వివరించినట్లు ఇతరప్రయోజనాన్ని తలవనైనా తలవని నమస్కారాదులను చేయించేదై, నన్నే ధారకుడిగాగల స్థితిని కలిగించేంతవరకూ అంతులేని మధురంగా ఉండే ఈ ఉపాసనను ఆయుస్సున్నంతవరకూ ప్రతిదినమూ అనుష్ఠించేవాడివిగానున్నందువలన నన్నే పొందుతావు అన్నమాట. ఈ విధంగా భక్తిస్వరూపాన్ని వివరించి తొమ్మిదవ అధ్యాయం పూర్తి అయింది.

శ్రీకృష్ణస్వామిదాసునిచేత సులభమైన తమిళంలో రచించబడి శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి శిష్యపరమాణువు శ్రీనివాసాచార్య రామానుజ దాసుడిచేత తెలుగులో అనువదించబడిన గీతార్థవివరణంలో తొమ్మిదవ అధ్యాయం సంపూర్ణమైనది.

# గీతాశ్లోకార్థసంగ్రహం
## తొమ్మిదవ అధ్యాయం.

| శ్లో. | అర్థం |
|---|---|
| 1. | వేదాంతరహస్యమైన సాధనభక్తిని ఉపదేశించాలని కృష్ణుడు ప్రతిజ్ఞ చేయటం. |
| 2. | కర్మ,జ్ఞానయోగాలకంటే భక్తియోగానికి ఉన్న విశేషం. |
| 3. | శ్రద్ధలేనందువలన భక్తియోగాన్ని అనుష్ఠించనివారు మోక్షం పొందక సంసారంలోనే తిరుగుతూ ఉంటారు |
| 4-10 | భక్తియోగమనే ఉపాయంతో పొందబడే (ప్రాప్యమనే) సర్వేశ్వరుడి మహత్త్వము, మనుష్యుడిగా అవతరించినదశలోకూడా పరత్వము. |
| 4,5. | పరమపురుషుడు ఇతరపదార్థాలవలన తెలియక వాటిని సంకల్పమాత్రంచేతనే ధరించేవాడై నియమించేవాడై, సృష్టించేవాడై సమస్తానికీ శరీరియై శేషియై యుండేవాడు. |
| 6. | సమస్తపదార్థాల స్థితి ప్రవృత్తులు తన అధీనమైనవని కృష్ణుడు దృష్టాన్తం చూపి నిరూపించటం. |
| 7. | వాటి ఉత్పత్తి ప్రళయాలు తన అధీనమేనని చెప్పటం. |
| 8. | సమష్టి, వ్యష్టిరూపమైయున్న సృష్టి ప్రకారాన్ని తెలుపటం. |
| 9. | హెచ్చుతక్కువలు సృష్టి మొదలైనవాటిచేత తనకి వైషమ్యనైర్ఘృణ్యాలు (పక్షపాతం, కరుణారాహిత్యం) కలుగవని నిరూపించటం. |
| 10. | నాయకుడైన తనచేత నిలబెట్టబడియే మూలప్రకృతి లోకాన్నంతటినీ సృష్టిస్తున్నదని చెప్పటం. |
| 11,12. | ఆసురస్వభావమున్నవారు వెనుకచెప్పిన తన మాహాత్మ్యాన్ని తెలియని అజ్ఞానులై నశించి పోతున్నారని చెప్పటం. |
| 13. | స్వయంప్రయోజనభక్తినిష్ఠులైన మహాత్ముల గొప్పదనం. |
| 14, 15. | సాధనభక్తినిష్ఠులైన ఉపాసకజ్ఞానుల గొప్పదనం. |
| 16-19. | ఉపాసనానికి అంగంగా అద్వితీయుడైన తానే కార్యదశలో ఈ లోకంలోనున్న అనేకపదార్థాలను శరీరంగా కలిగియుండటం, వాటి సత్తాస్థితిప్రవృత్తులు తన అధీనమైనవని నిరూపించటం. |
| 20,21. | జ్ఞానులకు ప్రత్యక్షంగా వ్యతిరేకులై, అల్పఫలాలనుకోరే అజ్ఞానుల లక్షణాలను వివరించటం. |
| 22. | తనను తలుచుకొనటం తప్ప మరొకదానిని దేనినీ తెలియని మహాత్ముల యోగక్షేమాలను తానే భరిస్తాడని చెప్పటం. |
| 23. | వేదాంతవిధిప్రకారం ఇతరదేవతలకు అంతర్యామిగా తనను తెలిసికొనక, వారియందు భక్తిని కలిగియుండేవారికి అందువలననే మోక్షం లభించటం లేదు.. |
| 24. | దేవతలగురించిన యాగాలు పరమపురుషుడికే ఆరాధనములని తెలిసినవారికి మోక్షమూ, ఆవిధంగా తెలియనివారికి అల్పాస్థిరఫలములే లభిస్తాయి. |
| 25. | వెనుక చెప్పినట్లు ఫలములలో భేదం వారివారి సంకల్పభేదములవలననే కలుగుతాయి. |
| 26. | తాను ఆరాధించబడటానికి అతిసులభుడని నిరూపించటం. |
| 27. | భక్తియోగానికి అంగమైనది అనుసంధానం. |
| 28. | ఆ అనుసంధానానికి ఫలం. |
| 29,30. | జన్మం, ఆకారం స్వభావం, జ్ఞానం, నడువడి అనేవాటివలన ఎంతఅల్పుడైనా, స్వయంప్రయోజన-భక్తిని కలిగియుంటే, అతడిమీద కృష్ణపరమాత్మయొక్క అభినివేశం ఉంటుంది. |

| | |
|---|---|
| 31. | నడువడిలో లోటుపాట్లుగలవాడైనా భక్తిగలవాడైతే తొందరోనే ధర్మాత్ముడై మంచి ప్రయోజనాన్ని పొందుతాడు. |
| 32-33. | వెనుకటి జన్మలలో చేసిన పాపాధిక్యంవలన అల్పజన్మ ఎత్తినవారుకూడా తనను ఆశ్రయించటం తోటే మోక్షంపొందేటప్పుడు, ఉత్తమజన్మనెత్తినవారు తనను ఆశ్రయించి మోక్షాన్ని పొందటం నిశ్చయమని చెప్పి అర్జునుడిని భక్తియోగాన్ని అనుష్ఠించమని విధించటం. |
| 34. | సాధనభక్తికి ఉన్న ప్రత్యేకలక్షణాలను వివరించటం. |
| | తొమ్మిదవ అధ్యాయానికి గీతాశ్లోకార్థసంగ్రహం పూర్తి అయినది. |